ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

3-12-2022 శనివారం సంపుటి : 28 సంచిక : 303, పేజీలు : 10+6 వెల : 6.50


కేంద్రమాజీ మంత్రి చిన్మయానంద అరెస్టుకు ఆదేశం
న్యూయార్క్, సింగపూర్ అత్యంత ఖరీదైన నగరాలు
5లో



# ముంచుకొస్తున్న 'ముందస్తు'!

ప్రభాతవార్త, విశాఖపట్నం: ముందస్తు ఎన్నికల విషయమై ఆంధ్రప్రదేశ్‌లో చాలా కాలంగా చర్చ జరుగుతోంది. అయితే సీఎం జగన్ తీసుకుంటున్న నిర్ణయాలన్నీ ఎన్నికలను ఎదుర్కోవడానికన్నట్టుగానే ఉన్నాయి. మరో ఐదారు నెలల్లో ఎన్నికలు ఎదుర్కోవడానికి ఉన్న పార్టీలు ఏం చేస్తాయో అన్నీ జగన్ చేస్తున్నారు. జిల్లాల్లో పర్యటిస్తూ పార్టీ నేతల్ని గడప గడపకు పంపుతున్నారు. అధికార యంత్రాంగాన్ని ఎన్నికలకు తగ్గట్టుగా ప్రక్షాళన చేస్తున్నారు. ఎలా చూసినా ముందస్తు ఎన్నికలసన్నాహాలేనన్న వాదన గట్టిగా వినిపిస్తోంది. మరోసారి గెలవాలంటే తప్పకుండా ముందస్తు ఎన్నికలకు వెళ్ళాలని ప్రశాంత్ కిషోర్ టీం సలహా ఇచ్చిందన్న వాదన వైసీపీలో కొంత కాలంగా ప్రచారం జరుగుతోంది. ఇందులో భాగంగానే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో ముందస్తు సన్నాహాలు ప్రారంభించారని చెబుతున్నారు. గతంలో తెలంగాణలో కేసీఆర్ అనుసరించిన విధానాన్నే పాటిస్తూ షెడ్యూల్ కన్నా ఆరునెలల ముందే ఎన్నికలకు వెళ్ళాలని, వైసీపీ అధినేత జగన్ భావిస్తున్నట్టు తెలుస్తోంది. దానికి సన్నాహకంగా బస్సు యాత్ర చేపట్టాలని అనుకుంటున్నట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

### ఈ కోణంలోనే జగన్ నిర్ణయాలు?
### వచ్చే ఏప్రిల్, మేలో ఎన్నికలు!
### 6నెలలు ముందుగా ఎన్నికలు మంచిదన్న పికె టీమ్!

ఎమ్మెల్యే అభ్యర్థుల ఎంపికపై కూడా పీకే టీమ్ సర్వే మొదలుపెట్టింది. కొందరు ఎమ్మెల్యేలు ప్రజల నుంచి నిరసన సెగ ఎదుర్కొంటున్నారు. వీరందరి జాబితాను పీకే టీమ్ సిద్ధం చేసినట్లు విశ్వసనీయ సమాచారం.

**ముందుగానే అభ్యర్థులను ఖరారు చేస్తున్న అధిష్ఠానం:** రానున్న ఎన్నికల్లో గెలుపు గుర్రాలు ఎవరన్న దానిపై ఇప్పటికే ముఖ్యమంత్రి అన్ని వర్గాల నుంచి నివేదికలు రప్పించుకుని కసరత్తు మొదలు పెట్టారు. ఇందులోభాగంగా నియోజకవర్గాలకు ఎన్నికల పరిశీలకులుగా సీనియర్లను నియమించుతూ కసరత్తు మొదలు పెట్టారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని నియోజకవర్గాల్లో సమీక్షలు నిర్వహిస్తూ అభ్యర్థులను ప్రకటిస్తున్నారు. టెక్కలి వంటి చోట్ల వర్గ పోరు ఉన్నా అభ్యర్థిని ఖరారు చేశారు. అధిష్టానం వైఖరి ఏంటన్నది ఇప్పటికే నియోజకవర్గాల్లో అగ్రశ్రేణి నాయకత్వానికి అర్థం అయిపోయినట్టుంది. అందుకే ఎవరు ఉంటారో ఎవరు పోతారో అంతా అధినేత ఇష్టం అంటూ నాయకులు వరుసగా హింట్లు ఇస్తూనే ఉన్నారు. అటు అధినేత జగన్‌కూడా ఇదే విషయాన్ని ఇప్పటికే పలు మార్లు స్పష్టం చేశారు. ఎవరూ తమకు టికెట్ ఖాయం అనే భావనలో ఉండోద్దని.. జగన్ స్పష్టం చేస్తున్నారు. ప్రజల్లోకి వెళ్ళి మంచిమార్కులు తెచ్చుకున్న వారికే టికెట్‌అంటూ కుండబద్దలు కొట్టేశారు.

ఇటీవల చోటు చేసుకున్న పరిణామాలు ముందస్తు ఊహాగానాలకు మరింత ఊతమిస్తున్నాయి. ఇందులో భాగంగానే ఆయన గడప గడపకు మన ప్రభుత్వం, సామాజిక న్యాయ భేరి బస్సు యాత్ర వంటి కార్యక్రమాలకు పిలుపునిచ్చారు. తాజాగా బీసీ నేతలతో రాష్ట్ర వ్యాప్తంగా సదస్సులు నిర్వహించబోతున్నారు. ప్రతిపక్షాల పొత్తు ≫2



# రేపు నేవీ డే అద్భుతంగా రిహార్సల్స్

### జనసంద్రమైన సాగర తీరం
### రానున్న రాష్ట్రపతి ముర్ము
### నగరంలో భారీభద్రతా ఏర్పాట్లు



జ్ఞానాపురం (విశాఖపట్నం), డిసెంబరు 2, ప్రభాతవార్త: తూర్పు నావికాదళం నేవీ డే రిహార్సల్స్‌ను అద్భుతంగా ప్రదర్శించారు. డిసెంబరు 4వ తేదీన విశాఖ బీచ్‌లో భీకరదాడులు నిర్వహించేలా నేవీ పలు ప్రదర్శనలు నిర్వహించేందుకు సర్వసన్నాహాలు పూర్తి చేసింది. ఏటా డిసెంబరు 4వ తేదీన నిర్వహించే నేవీ డేను ఈ ఏడాది కూడా తూర్పు నౌకాదళం సముద్రతీరంలో నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసింది. దేశ తొలి పౌరురాలు, రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము సమక్షంలో నేవీ తన యుద్ధ తంత్రాలను ప్రదర్శించనున్నారు. నేవీ నిర్వహించనున్న ప్రదర్శనలో ఏపి ముఖ్యమంత్రి జగన మోహన్‌రెడ్డి కూడా పాల్గొననున్నారు. ఆపరేషన్ డెమో పేరుతో నిర్వహిస్తున్న నేవీ ≫2

# విదేశీ నిధుల దారి మళ్లింపు?

### విజయవాడలోని అక్కినేని మహిళా ఆసుపత్రిలో ఇడి సోదాలు
### హాస్పిటల్ చైర్‌పర్సన్ డాక్టర్ మణిని అదుపులోకి తీసుకున్న అధికారులు

విజయవాడ,డిసెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:విజయవాడలో అక్కినే ఉమెన్స్ ఆస్పత్రిలో శుక్రవారం ఈడి సోదాలు చేసింది.విదేశీ నిధులు అక్రమంగా దారి మళ్ళింపు చేసారనే ఆరోపణలపై ఈడి ఈ సోదాలు చేసినట్లు సమాచారం. అమెరికా వైద్యురాలిగా ఉంటూ విజయవాడల అక్కినేని మణి విజయవాడలో తన ఇంటి పేరిట ఉమెన్స్ ఆస్పత్రిని స్దాపించారు.శిశు వైద్యం,స్త్రీ ప్రసూతి,ఇతర మహిళా సంబంధిత వ్యాధులకు చికిత్స అందించే అంశంలో విజయవాడలో గుర్తింపులో ఉన్న ఆస్పత్రుల్లో ఒకటి.ఈ ఆస్పత్రికి డాక్టర్ మణి చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. మంగళగిరికి సమీపంలో ఉన్న ఎన్ఆర్ఐ ఆస్పత్రిలో గతంలో ఆమె డైరెక్టర్‌గాను వ్యవహరించారు.అయితే డాక్టర్ మణి విదేశీ నిధులను తన ఆస్పత్రి ద్వారా మళ్ళించినట్లు పలు అభియోగాలు వెల్లువెత్తాయి. కోవిడ్ సమయంలో చికిత్స తీసుకున్న 1500 మంది రోగుల వివరాలను రికార్డులో నమోదు చేయకుండానే.వారి నుంచి భారీ ఫీజు వసూలు చేసినట్లు ఆస్పత్రిపై అభియోగాలు ఉన్నాయి. ఇందుకు సంబంధించిన అనామతు వివరాలను ఈడి స్వాధీనం చేసుకుంది.కొంత మంది ఉదో యగుల సమకారంతో కోవిడ్ రోగులనుంచి వసూలు చేసిన ఫీజులను ప్రైవేటు ఖాతాల్లోకి జమచేసి నట్లు ఆరోపణలున్నాయి.

ఈ క్రమంలో ఆస్పత్రిపై ఈడి అధికా రులు దాడి చేసారు. అభియోగాలకు బలం చేకూర్చే పలు రికార్డులను, డిస్కులను ఈడి అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. దాడుల సమయంలో అధికారులు ఆస్పత్రి సిబ్బంది నుంచి సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.ఆస్పత్రి కార్యాలయంలోకి,చైర్మన్ గదిలోకి ఎవ్వరిని అనుమతించలేదు.ఇదే సందర్భంలో ఎన్ఆర్ఐ ఆస్పత్రితోను సంబంధాలపై ఈడి అధికారులు ఆరా తీసారు.చైర్మన్ మణిని అదుపులోకి తీసుకుని రహస్య ప్రదేశంలో విచారిస్తున్నట్లు సమాచారం. ఆమెతో పాటు ఇదే ప్రదేశంలో ఎన్ఆర్ఐ ఆస్పత్రి మాజీ డైరెక్టర్లు నిమ్మగడ్డ ఉపేంద్రనాధ్,ఉప్పాల శ్రీనివాసరావు, నళిని మోహన్‌లను ఈడీ అధికారులు విచారిస్తున్నారని సమాచారం!



శిలాఫలకాన్ని ఆవిష్కరించిన సీఎం వైఎస్ జగన్

# జాతీయస్థాయి పర్యాటక కేంద్రంగా చిత్రావతి రిజర్వాయర్

### పర్యాటకులకు ఆహ్లాదకర వాతావరణం ఏర్పాటు
### రూ.5.60కోట్లతో అభివృద్ధి పనులను ప్రారంభించిన సిఎం జగన్

పులివెందుల, డిసెంబరు 2, ప్రభాతవార్త : పులివెందుల నియోజకవర్గం లింగాల మండలం పార్నపల్లె వద్ద ఉన్న చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయరు(సీబీఆర్)ను ఉన్నత ప్రమాణాలతో కూడిన మౌలిక వసతులను కల్పించి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. రెండు రోజుల జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయరు (సీబీఆర్) చేరుకుని పర్యాటక శాఖ ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. అక్కడున్న ప్రజలు, నాయకులకు సీఎం అభివాదం చేస్తూ ముందుకు సాగారు. రూ.4.10కోట్ల పాడా నిధులతో అధునాతనంగా సీబీఆర్‌ను ప్రముఖ పర్యాటక కేంద్రంగా దేశంలోనే ఉన్నత ప్రమాణాలతో వైఎస్ ఆర్‌లేక్‌వ్యూరెస్టారెంట్,పార్కుతోపాటు రూ.1.50 కోట్ల పాడా నిధులతో నాలుగుసీట్ల స్పీడ్ బోటు, 18సీట్ల ఫ్లోటింగ్ జెట్టి పర్యాటక బోటింగ్ సిస్టమ్ అభివృద్ధి పనులకు సంబంధించి శిలాఫలకాలను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. అలాగే లేక్‌వ్యూ పార్కులోఏర్పాటు చేసిన దివం ≫2



ప్రత్తిపాడు జాతీయ రహదారిపై జరిగిన ప్రమాదంలో కాలిపోతున్న వాహనం

# రొయ్యల కంటైనర్‌ను ఢీకొన్న ఇసుకలారీ

### ప్రత్తిపాడు జాతీయ రహదారిపై ఘోర ప్రమాదం
### నలుగురు సజీవ దహనం

ప్రత్తిపాడు,డిసెంబరు 2, ప్రభాతవార్త: ప్రత్తిపాడు మండలంలోని ధర్మవరం జాతీయ రహదారిపై గురువారం అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.కడియం నుండి ఇసుకలోడుతో తుని వైపు వెళ్తున్న లారీ అదుపుతప్పి డివైడర్‌ను దాటి రాజమహేంద్రవరంవైపు రొయ్యల లోడుతో వెళ్తున్న కంటైనర్‌ను ఢీకొట్టింది.దీంతో ఒక్కసారిగా వాహనాల క్యాబిన్‌లలో మంటలు చెలరేగాయి.ఈ ప్రమాదంలో నలుగురు వ్యక్తులు సజీవ దహనం అయ్యారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన కంటైనర్ డ్రైవర్ వినోద్‌కుమార్,పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం యనమదుర్రుకు చెందిన సూపర్‌వైజర్ కాళి పెద్దిరాజు,కృష్ణా జిల్లా కోదూరు మండలం మెరకగుంటపాలెంకు చెందిన లారీ డ్రైవర్ జన్ను శ్రీను,ఇసుకలారీలో ఉన్న గుర్తు తెలియని మరో వ్యక్తి కాలిబూడిదయ్యారు. మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రత్తిపాడు ప్రభుత్వ ఆస్పత్రికి తర ≫2

# కానిస్టేబుల్ ఆత్మహత్య



రామకృష్ణ (ఫైల్)

నంద్యాల క్రైం, డిసెంబరు 2, ప్రభాతవార్త: నంద్యాల పట్టణంలోని మూడవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ రామకృష్ణ (35)అనే పోలీస్ అదే పోలీసు ≫2



# చరమాంకానికి జాబిల్లి యాత్ర!

### 11న సముద్రంలోకి జారనున్న ఓరియన్

న్యూఢిల్లీ, డిసెంబరు 2: నాసా ప్రయోగించిన ఆర్టెమిస్-1లోని ఒరియన్ స్పేస్ క్రాఫ్ట్ భూమిపైకి తిరుగు ప్రయాణానికి సిద్ధమైంది. దీనిని ఆర్టెమిస్-1 ప్రాజెక్టులో భాగంగా నవంబరు 16న ప్రయోగించారు. నవంబరు 25న చంద్రుడి వైపు సుదూర ప్రాంతానికి ఇది చేరుకొంది. తాజాగా తిరుగు ప్రయాణం మొదలుపెట్టిన ఒరియన్ డిసెంబర్ 11వ తేదీన భూమిపై సముద్రంలోపడుతుంది. ఈ ప్రయోగంలో ముఖ్యంగా ఒరియన్ ఉష్ణ కవచాల మన్నికను పరీక్షించనున్నారు. ఇది గంటకు దాదాపు 39,400 కిలోమీటర్ల వేగంతో భూ వాతావరణంలోకి ప్రవేశించనుంది. స్పేస్ స్టేషన్ నుంచి వ్యోమగాములు భూమిపైకి వచ్చే వేగం కన్నా ఇది చాలా అధికం. ఇది భూమి పైకి తిరుగు ప్రయాణం మొదలుపెట్టే ముందు 10 చిన్న ఉపగ్రహాలను విడుదల చేయనుంది. ఇవి చంద్రుడి దక్షిణ ధ్రువంపై మంచును గుర్తించడం వంటి పనులు చేయనున్నాయి. భవిష్యత్తులో జరిగే ఆర్టెమిస్ ప్రాజెక్టుల్లో మనుషులు అక్కడే ల్యాండ్ అవ్వనున్నారు. ఈ ప్రయోగం ≫2



# సున్నపురాయి గనిలో ఘోర ప్రమాదం ఏడుగురు దుర్మరణం

### శిథిలాలకింద మరికొందరు

రాయ్‌పూర్,డిసెంబరు 2:చత్తీస్‌గఢ్‌లో ఘోర ప్రమాదంజరిగింది. బస్తర్‌జిల్లాలోని ఓ గని కుప్పకూలి ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. గని ఒక్కసారిగా కూలిపోవడంతో అందులోనుంచి సున్నపురాయిని వెలికితీస్తున్న ఏడుగురు కూలీలు శిథిలాల కింద చిక్కుకుపోయారు. దాంతో ఊపిరి ఆడక చనిపోయారు. అయితే చనిపోయిన వారిలో ఆరుగురు మహిళలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈఘటన నాగర్నార్ పోలీస్‌స్టేషన్‌పరిధిలోని మల్గావ్‌గ్రామంలో జరిగింది. వెంటనే పోలీసులు అప్రమత్తం అయ్యారు. ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఐదుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతిచెందారు. మరో ఇద్దరు ఆసుపత్రికి తరలిస్తుండగా ప్రాణాలు కోల్పోయినట్లు పోలీసులు తెలిపారు. ప్రాథమిక సమాచారం ప్రకారం అక్కడే ఏడుగురు మాత్రమే మట్టిన తవ్వుతున్నారు. వారంతా చనిపోయా ≫2



# జగన్ బటన్ నొక్కితే తాడేపల్లి ప్యాలెస్‌లోకి మద్యం, ఇసుక ఆదాయం

### తాడేపల్లిగూడెం బహిరంగ సభలో చంద్రబాబు

తాడేపల్లిగూడెం,డిసెంబరు 2,ప్రభాతవార్త: జగన్ బటన్ నొక్కగానే మద్యం, ఇసుక ఆదాయం తాడేపల్లి ప్యాలెస్‌లోకి వెళుతుందని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమంలో భాగంగా పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం ఎన్టీఆర్ చౌక్ లో శుక్రవారం రాత్రి 10.45గంటల వరకు జరిగిన బహిరంగ సభలో ప్రజలనుద్దేశించి చంద్రబాబు ప్రసంగించారు. తెలుగుదేశానికి కంచుకోట అయిన ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా నుంచే ఇదేం ఖర్మ..మన రాష్ట్రానికి కార్యక్రమం చేపట్టామన్నారు. నేను సినిమా యాక్టర్‌ను కాదు..కొత్త సినిమా రిలీజ్ కాలేదు...అయినా ఇంత జనం వచ్చారని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి వచ్చానన్నారు. జగన్ ప్రభుత్వం ప్రజల మీద భరించలేని బాదుడు మోపుతుందన్నారు. కరెంటు,ఆర్టీసీ,చెత్త పన్ను ఇలా అన్నీ బాదుడే.. బాదుడు అన్నారు. సైకో సి.ఎం.ఊరికో సైకోను తయారు చేస్తున్నాడన్నారు. నేను ప్రజల గుండెల్లో ఉన్నాను, నా పోరాటం ప్రజాపోరాటం అని చంద్రబాబు ప్రకటించారు. 2014లో ఈ జిల్లాలో అన్ని సీట్లు గెలిపించారు, రాష్ట్ర భవిష్యత్తు కోసం మళ్లీ చరిత్ర తిరగ రాయాలన్నారు. ఏ తప్పు చేయని చింతమనేని ప్రభాకర్‌పై ఈప్రభుత్వం 29కేసులు పెట్టింద ≫2



# కెసిఆర్ కుమార్తె కవితకు సిబిఐ నోటీసులు

### లిక్కర్‌స్కాంలో వివరణ కోసం ఇచ్చామన్న అధికారులు

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబరు2: ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో శుక్రవారం రాత్రి కీలక పరిణామం చోటుచేసుకుంది. టిఆర్ఎస్ నాయకురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు సిబిఐ నోటీసులు జారీ చేసింది.సీఆర్‌పీసీ 160 సెక్షన్ కింద ఆమెకు నోటీసులు ఇచ్చింది. ఈనెల 6వ తేదీన ఉదయం 11 గంటలకు విచారణ జరుపుతామని పేర్కొంది. హైదరాబాద్‌లో లేదా ఢిల్లీలో ఎక్కడ అందుబాటులో ఉంటారో తెలిపాలని నోటీసుల్లో పేర్కొంది. కేవలం వివరణ కోసమే నోటీసులు ఇచ్చినట్లు సిబిఐ అధికారులు తెలిపారు. నోటీసులపై ఎమ్మెల్సీ కవిత స్పందిస్తూ తనకు నోటీసులు అందాయని ధృవీకరించారు. ఈనెల 6న సిబిఐ విచారణకు హాజరవుతానని, ఆరోజు తన నివాసంలో అందుబాటులో ఉంటానని సిబికి తెలిపినట్లు కవిత వెల్లడించారు. 6వ తేదీన తన ఇంటి వద్దే సిబిఐ అధికారులకు వివరణ ఇస్తానని ఆమె పేర్కొన్నారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌కు సంబంధించి ఇప్పటికే అమిత్ అరోరా రిమాండ్ రిపోర్టులో కవిత పేరును ప్రస్తావించిన సంగతి తెలిసిందే. ఇదిలా ఉండగా, ముఖ్యమంత్రి కుమార్తె కావడంతో, ఓపదవీ బాధ్యతల్లో ఉన్నందున విచారణకు హాజరై వాంగూల్మాన్ని ≫2



# భారత్ జట్టుకు ఆదోని శర్వాణి

**ఆదోనిరూరల్, డిసెంబరు 2, ప్రభాతవార్త:** ఆదోని పట్టణానికి చెందిన అంజలి శర్వాణి భారత మహిళా క్రికెట్ టీంకు ఎంపికయ్యింది. త్వరలో స్వదేశంలో ఆస్ట్రేలియాతో జరిగే 20-20 మ్యాచ్‌కు టీంలో చోటు దక్కించుకుంది. మిల్టన్ స్కూల్‌లో విద్యనభ్యసించి, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు పులికొండ వెంకటేష్ ఆధ్వర్యంలో క్రికెట్ మెళుకువల నేర్చుకుని అంచెలంచెలుగా ఎదిగి ఇండియా టీంకు ఎంపిక కావడం ఆదోని పట్టణానికి గర్వకారణమని పట్టణ ప్రజలు పేర్కొంటున్నారు. తండ్రి రమణారావు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు కాగా, తల్లి గృహిణిగా ఉన్నారు. కూతురు ఎదుగుదల నేటి బాలికలకు ఆదర్శనీయమని కొనియాడారు.

**హర్షం వ్యక్తం చేసిన క్రికెట్ అసోసియేషన్:** ఆదోని పట్టణానికి చెందిన అంజలి శర్వాణి జాతీయ క్రికెట్ క్రీడాకారిణిగా ఎంపిక కావడం హర్షణీయమని ఆదోని క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు విట్టా రమేష్, ఉపాధ్యక్షులు భూపాల్‌చౌదరి, ముజీబ్ అహ్మద్, మల్లప్ప, సెక్రటరీ పులికొండ రంగస్వామి కొనియాడారు. త్వరలో అంజలి శర్వాణికి క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున సన్మాన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ప్రజలు, వ్యాపారులు ఇతర ప్రముఖులు భాగస్వామ్యం చేసి కనివిని ఎరుగని రీతిలో జాతీయ క్రీడాకారిణికి అభినందన సభ జరుగుతుందన్నారు. మరింతగా రాణించాలని ఆకాంక్షించారు.

# అద్భుతంగా రిహార్సల్స్

>> ప్రదర్శనకు వేలాదిమంది ప్రజలు తరలివచ్చారు. నేవీలో పనిచేస్తున్న నేవీ, సివిలియన్ ఉద్యోగులకు పాసులు అందజేయడంతో వారంతా కుటుంబాలతో సహ డెమో వీక్షించేందుకు హాజరయ్యారు. దీనికోసం నేవీ మలివిడత రిహార్సల్స్‌ను శుక్రవారం బీచ్‌లో నిర్వహించింది. సాగరతీరం యుద్ధ క్షేత్రంగా మారింది. ఆహ్లాదకరమైన సముద్రతీరం భీతిల్లిన యుద్ధ బాంబులతో దద్దరిల్లింది. యుద్ధ విమానాలు, హెలికాప్టర్లు, యుద్ధ నౌకలతో బంగాళాఖాతంలో తూర్పు నావికాదళం సందడి చేసింది. హెలికాప్టర్ నుంచి సముద్రంలో చిక్కుక్కున్న వారిని ఎలా రక్షించాలనేది వీక్షకులకు చూపించారు. ముష్కరులు తీరాన్ని చుట్టుముడితే మన రక్షణదళం ఎలా ప్రతిస్పందిస్తుంది అనేది ఎంతో నేర్పరితో ప్రదర్శించారు. సముద్రతీరాన బాంబుల మోత వినిపించడంతో సందర్శకులు గుండెను అరచేతిలో పెట్టుకుని చూస్తున్నారు. త్రివర్ణపతాకంతో ముఖ్యఅతిథిని గౌరవించే సన్నివేశం ఆహుతులను ఆకట్టుకుంది. తూర్పు నౌకాదళం నుంచి సాగరతీరం వరకు పూర్తిగా రక్షణ వ్యవస్థ అప్రమత్తమైంది. రాష్ట్రపతి పాల్గొంటున్న ఈ కార్యక్రమానికి నేవీతో పాటు రాష్ట్ర పోలీసులు కూడా భారీ బందోబస్తును ఏర్పాటు చేస్తున్నారు. ఆదివారం సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల వరకు నిర్వహించనున్న నేవీ విన్యాసాలకు లక్షల్లో ప్రజలు తిలకించేందుకు హాజరుకానున్న నేపథ్యంలో అవసరమైన అన్ని చర్యలను నేవీ, పోలీసు విభాగాలు తీసుకున్నాయి. వీటన్నింటిని వినియోగిస్తూ శుక్రవారం పూర్తిస్థాయి రిహార్సల్స్ ప్రదర్శనను నేవీ పూర్తి చేసింది.

ఈ ప్రదర్శన తిలకించడానికి విశాఖ నుంచి కాకుండా ఇతర ప్రాంతాల నుంచి కూడా భారీగా తరలివచ్చారు. రక్షణ వ్యవస్థ శత్రువులను ఎలా ఎదుర్కోవాలో అనేది తూర్పు నౌకాదళం ప్రదర్శించింది. పారాచూట్‌ల సహాయంతో సైనికులు ఆకాశం నుంచి మైదానంపైకి వచ్చే సన్నివేశాలు ఆహుతులను అబ్బురపరిచాయి. 1971 ఏడాదిలో భారత నావికాదళం పాకిస్తాన్‌పై జరిపిన యుద్ధంలో గెలుపొందిన సంఘటన నేపథ్యంలో నేవీ ఏటా నేవీ డేను ఒక ఉత్సవంలా సాగిస్తోంది.

# ఏడుగురు దుర్మరణం

>> రు. సంఘటనా స్థలంలో సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయి. బాధితులు గనిలో మట్టిని తవ్వుతుండగా ప్రమాదం జరిగిందని కార్మికులు శిథిలాలకింద చిక్కుకుని ప్రాణాలు కోల్పోయారని స్థానిక అధికారులు తెలిపారు. సంఘటనా ప్రాంతానికి ఎన్‌డీఆర్‌ఎఫ్‌బృందాలు చేరుకుని సహాయక చర్యల్లో పాల్గొన్నాయి. స్థానికులు ఈ గనినుంచి సున్నపురాయిని తవ్వితీస్తున్నట్లు తెలిసింది. ఇది అత్యంత విలువైన ఇసుకరూపంలో ఉన్నది కావడంతో సున్నపురాయి తరహాలో ఉంటుంది. ఈ సున్నపురాయిని గ్రామస్తులు వారి ఇళ్లకు పెయింట్‌వేసుకోవడానికి వినియోగిస్తారు. తరచూ గ్రామస్తులు ఈ గనుల్లో తవ్వకాలు సున్నపురాయిని తీసుకెళుతుంటారు. కొన్నిప్రాంతాలను ఇలాంటి సందర్భాల్లో క్రీడించిన గనుల పైకప్పు కూలి పడుతుంది. శుక్రవారంనాటి ప్రమాదం కూడా అలాంటిదే. గ్రామస్తులు గనుల్లో ఉన్నారు. సున్నపురాయిని తవ్వుకుంటున్న సమయంలో హఠాత్తుగా గనిపైకప్పుకూలి పోయింది. మొత్తంఆరుగురు ఈ శిథిలాల కింద చిక్కుపోయారు. ఇప్పటివరకు ఏడుగురు చనిపోయినట్లు పోలీసులుతెలిపారు. మరికొందరు ఈ శిథిలాల కిందచిక్కుకుని ఉండవచ్చునిఅంచనా.మృతులసంఖ్య పెరిగే ప్రమాదం ఉంది.

## రొయ్యల కంటైనర్‌ను ఢీకొన్ని ఇసుకలారీ

>> లించారు.పెద్దాపురం డీఎస్పీ సుంకర మురళీమోహన్, సీఐ కిషోర్‌బాబు,ఎస్సై సుధా కర్ శోభన్‌బాబులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.ప్రత్తిపాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# కానిస్టేబుల్ ఆత్మహత్య

>> స్టేషన్ లోని పైనున్న విశ్రాంతి గదిలో ఫ్యానుకు తాడుతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. తోటి కానిస్టేబుల్ విశ్రాంతిగదిని చూశారు. ఆత్మహత్యకు పాల్పడిన సంఘటనను చూసిన పోలీసులు హుటాహుటిన నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అప్పటికే మృతిచెందినట్లు డాక్టర్లు నిర్ధారణ చేశారు. కూతవేటు దూరంలో ఉన్న జిల్లా ఎస్పీకి సమాచారం అందడంతో ఎస్పీ రఘువీర్‌రెడ్డి, డిఎస్పీ మహేశ్వరరెడ్డిలు ఆత్మహత్యకు పాల్పడిన స్థలానికి చేరుకొని విచారణ చేశారు. మృతుడు రామకృష్ణ సూసైడ్‌నోట్ ఫోన్‌వీడియోకాల్‌లో మాట్లాడినట్లు పోలీసులు సమాచారం. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. మృతుని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నంద్యాల మూడవ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## సిబిఐ నోటీసులు

>> ఇచ్చే విషయంలో ఆమెకు సిబిఐ వెసులుబాటు ఇవ్వడం గమనార్హం. ఢిల్లీ మద్యం కేసులో భాగస్వామ్యం,అనుమానం ఉన్న 36 మంది పేర్లను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) అమిత్ అరోరా రిమాండ్ రిపోర్ట్‌లో పేర్కొంది. ఈ కేసుతో సంబంధముందున్న అనుమానంతో ఈడీ అరెస్ట్ చేసింది. కోర్టులో హాజరుపరిచిన సందర్భంగా రిమాండ్ రిపోర్టులో తెలుగు రాష్ట్రాలకు చెందిన కల్వకుంట్ల కవిత,శరత్‌చంద్రారెడ్డి,గోరంట్ల బుచ్చిబాబు, బోయినపల్లి అభిషేక్,సృజన్‌రెడ్డి పేర్లు ఉన్న విషయం తెలిసిందే.

```
SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:02/12/22

DAY - SINGAM SERIES  Dr No:163
1st Prize Rs.100000/- 639265
2nd Prize Rs.7000/- 24113
3rd Prize Rs.3500/-
04428 18720 30429 38555 52470
66065 70283 73283 81000 87977
4th Prize Rs.200/-
1384 2429 2908 3883 4332 4790 5235
5667 8121 8309
5th Prize Rs.100/-
0008 1824 3602 5572 5649 6403 6513
6886 7734 8910
6th Prize Rs.50/-
0138 1444 2702 4320 5962 7022 9080
0149 1560 2779 4542 6052 7139 9171
0538 1580 2857 4981 6081 7302 9247
0646 1628 2930 5029 6141 7360 9284
0840 1641 3161 5186 6312 7496 9410
0989 1646 3339 5449 6330 7559 9449
1151 1706 3367 5456 6429 7588 9458
1155 1749 3573 5529 6433 7692 9522
1250 1975 3615 5596 6454 7816 9837
1285 2131 3617 5603 6665 7840 9838
1313 2233 3701 5605 6671 7879
1341 2274 3723 5614 6754 8065
1390 2432 3923 5631 6774 8757
1427 2671 4226 5872 6888 8821
1428 2685 4252 5954 6891 9040

DAY - KUIL SERIES  Dr No:163
1st Prize Rs.100000/- 835117
2nd Prize Rs.7000/- 14004
3rd Prize Rs.3500/-
29330 30188 34652 38419 42237
47001 47173 49246 52545 88234
4th Prize Rs.200/-
0652 2837 4179 4640 5372 6534 8283
9028 9775 9989
5th Prize Rs.100/-
0264 0561 0860 1429 1740 3126 3750
4203 5212 5933
6th Prize Rs.50/-
0002 0885 2317 4146 6048 6996 8648
0003 1013 2562 4293 6052 7108 8820
0093 1116 2611 4548 6066 7158 8843
0191 1124 2943 4624 6129 7710 9130
0231 1249 3036 4721 6131 7720 9137
0300 1281 3366 4923 6297 7777 9302
0431 1368 3384 5115 6317 7903 9432
0469 1577 3429 5219 6368 7971 9737
0479 1669 3432 5428 6377 8066 9897
0501 1704 3447 5544 6403 8214 9939
0617 1721 3477 5565 6447 8272
0737 1731 3542 5604 6481 8280
0761 1910 3547 5730 6545 8297
0784 1958 3616 5747 6552 8398
0823 2011 3627 6004 6881 8645
```

```
ROSA DEER GOLD FRIDAY
DrawDate on:02/12/22

DAY - ROSA SERIES  Dr No:163
1st Prize Rs.100000/- 212872
2nd Prize Rs.7000/- 09605
3rd Prize Rs.3500/-
03578 04876 05110 10815 20440
25038 45102 58341 60283 67006
4th Prize Rs.200/-
0090 0154 0341 0452 0759 1231 5365
5533 9869 9924
5th Prize Rs.100/-
3281 3455 5917 6776 7297 7491 7749
8206 8894 9181
6th Prize Rs.50/-
0086 1314 2810 4550 6436 7839 9083
0269 1588 2821 4790 6447 7908 9232
0337 1713 2877 5106 6688 7934 9464
0658 1905 2882 5203 6955 8075 9476
0743 1933 3046 5345 7073 8088 9549
0894 1985 3083 5425 7117 8164 9668
0937 2061 3157 5554 7127 8285 9671
0953 2137 3284 5869 7156 8336 9756
0989 2190 3411 5969 7282 8352 9798
1025 2321 3457 6060 7289 8497 9891
1066 2341 3548 6112 7505 8548
1074 2419 3695 6206 7554 8576
1086 2610 3714 6218 7575 8680
1137 2660 3986 6318 7630 8924
1274 2717 4248 6399 7722 8972

DAY - DEER SERIES  Dr No:163
1st Prize Rs.100000/- 132946
2nd Prize Rs.7000/- 92847
3rd Prize Rs.3500/-
02024 05928 09955 29288 37131
48154 80793 85425 86940 91825
4th Prize Rs.200/-
0255 0428 3666 4987 5093 5668 7820
8607 8912 8988
5th Prize Rs.100/-
0139 0251 0287 0928 3573 4580 5235
5844 8099 8240
6th Prize Rs.50/-
0020 1641 3337 4696 6009 7737 9471
0084 2105 3438 4825 6242 7886 9510
0388 2186 3607 5165 6272 8053 9511
0527 2370 3693 5245 6429 8097 9576
0544 2411 3992 5381 6603 8184 9692
0573 2426 4099 5600 6741 8196 9706
0836 2488 4142 5628 6758 8470 9730
1022 2538 4173 5677 6998 8480 9821
1054 2609 4287 5723 7316 8680 9828
1097 2622 4421 5743 7474 8729 9872
1109 2790 4443 5765 7506 8800
1111 2804 4559 5838 7509 8963
1334 3147 4573 5881 7611 9070
1506 3166 4638 5918 7708 9248
1591 3228 4666 5948 7726 9439
```

```
THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:02/12/22

DAY - THANGAM SERIES  Dr No:163
1st Prize Rs.100000/- 564683
2nd Prize Rs.7000/- 17077
3rd Prize Rs.3500/-
05931 12733 14560 34367 49806
55782 57077 84045 84889 97785
4th Prize Rs.200/-
0030 0330 3784 5067 5257 5821 5827
6497 7240 9468
5th Prize Rs.100/-
1806 2351 3038 3722 5947 6133 6419
6772 9045 9499
6th Prize Rs.50/-
0009 1807 3338 5066 6205 7573 8805
0145 1900 3386 5164 6261 7589 8874
0146 1911 3443 5216 6303 7706 8932
0169 2034 3690 5299 6444 7827 8990
0187 2092 3778 5361 6457 7902 9271
0418 2098 3805 5384 6647 8048 9287
0481 2175 3857 5426 6712 8068 9333
0551 2191 3991 5531 6729 8090 9607
0653 2199 4588 5681 6743 8132 9747
0909 2211 4707 5703 6798 8366 9922
1352 2476 4802 5800 6828 8444
1397 2760 4820 6052 6896 8462
1471 2859 4944 6095 7132 8492
1678 3021 4970 6124 7171 8665
1739 3049 5037 6190 7380 8730

DAY - VAIRAM SERIES  Dr No:22
1st Prize Rs.50000/- 657941
2nd Prize Rs.7000/- 67953
3rd Prize Rs.3500/-
02425 05292 10335 43849 49169
66814 77425 93812 94953 98572
4th Prize Rs.200/-
1230 1570 2124 3644 5515 5538 5726
7310 7374 9821
5th Prize Rs.100/-
0368 1544 2557 5036 5788 6611 7533
7668 8703 8764
6th Prize Rs.50/-
0085 1950 3353 4324 5696 7061 9121
0203 1964 3476 4483 5768 7270 9183
0209 2016 3505 4665 5784 7314 9353
0357 2183 3796 4679 5863 7565 9672
0546 2272 3819 4826 5974 7676 9813
0590 2326 3889 4844 6058 7701 9845
0653 2378 3982 4856 6074 7710 9866
0698 2590 3999 4865 6154 7718 9904
0765 2797 4001 4937 6204 7965 9962
0808 2946 4023 5031 6295 7997 9997
1072 2952 4035 5147 6542 8466
1407 3120 4057 5587 6731 8487
1526 3189 4259 5600 6794 8605
1780 3224 4276 5615 6857 8630
1854 3250 4302 5635 6885 8790
```

```
NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:02/12/22

DAY - NALLANERAM SERIES  Dr No:163
1st Prize Rs.50000/- 177305
2nd Prize Rs.7000/- 57572
3rd Prize Rs.3500/-
02062 05053 13802 31250 34409
48004 52900 68285 84781 88243
4th Prize Rs.200/-
0102 0326 1447 3233 3440 7332 7449
8877 9742 9966
5th Prize Rs.100/-
0144 2789 3563 4512 5279 6528 6710
6933 9613 9772
6th Prize Rs.50/-
0047 1667 2864 4787 5779 7444 9190
0077 1684 3051 4830 6017 7542 9238
0089 1862 3054 4845 6057 7668 9304
0145 1905 3105 5032 6102 7707 9312
0370 1936 3218 5151 6267 7967 9461
0524 2032 3228 5184 6292 8151 9571
0545 2153 3288 5278 6304 8208 9622
0703 2173 3295 5355 6319 8267 9787
0736 2294 3374 5445 6338 8292 9817
0799 2371 3492 5516 6413 8431 9980
0957 2423 3521 5562 6461 8452
1090 2463 3584 5578 6512 8569
1270 2485 3702 5581 6685 8671
1376 2490 4441 5697 6877 9046
1464 2510 4590 5701 7007 9175

DAY - MANI SERIES  Dr No:22
1st Prize Rs.50000/- 492246
2nd Prize Rs.7000/- 30558
3rd Prize Rs.3500/-
15609 31898 52479 52590 56288
56606 59071 83374 89802 95062
4th Prize Rs.200/-
2484 3234 3862 5383 5603 7315 7778
8326 8922 9753
5th Prize Rs.100/-
2575 3024 4743 5708 6022 6615 8311
8818 9220 9631
6th Prize Rs.50/-
0105 1426 3498 5513 6286 7405 9121
0151 1504 3501 5556 6307 7423 9146
0304 1532 3633 5666 6403 7427 9150
0350 1693 3754 5718 6405 7463 9352
0502 1877 3966 5745 6448 7550 9417
0713 2129 3994 5774 6464 7822 9581
0748 2373 4015 5813 6531 7997 9603
0799 2599 4052 5817 6541 8181 9648
0902 2662 4114 5832 6692 8369 9749
0945 2716 4123 5892 7109 8380 9870
1013 2757 4147 6036 7185 8410
1072 2848 4190 6038 7252 8478
1146 3229 4422 6168 7271 8624
1273 3367 4640 6197 7279 8686
1356 3381 4909 6220 7389 8891
```

```
KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:02/12/22

DAY - KUMARAN SERIES  Dr No:163
1st Prize Rs.50000/- 946715
2nd Prize Rs.7000/- 57276
3rd Prize Rs.3500/-
02447 07922 15116 30954 38141
65103 67192 74055 89062 95646
4th Prize Rs.200/-
1086 1110 2262 2609 3368 3410 3824
6815 6874 8538
5th Prize Rs.100/-
0312 0821 0824 2876 3175 5893 6731
9046 9352 9587
6th Prize Rs.50/-
0051 2198 3122 4709 5845 7243 8878
0190 2225 3177 4752 5907 7449 8955
0336 2229 3438 4777 5983 7483 8985
0467 2256 3450 4991 6196 7743 9016
0505 2401 3526 5002 6281 8016 9023
0572 2424 3811 5056 6282 8214 9226
0921 2456 3830 5130 6394 8295 9308
1090 2655 3898 5213 6434 8418 9328
1470 2671 3933 5216 6541 8494 9616
1560 2685 3996 5263 6577 8506 9926
1604 2750 4021 5310 6597 8537
1671 2827 4098 5399 6997 8547
1783 2840 4143 5649 7047 8586
2055 2849 4275 5747 7103 8634
2069 3042 4318 5782 7174 8830

DAY - VISHNU SERIES  Dr No:163
1st Prize Rs.50000/- 783428
2nd Prize Rs.7000/- 75179
3rd Prize Rs.3500/-
05956 31620 35092 44154 69102
69521 70743 85560 92989 99923
4th Prize Rs.200/-
1244 3789 4234 4462 4628 4752 5939
8494 8867 9398
5th Prize Rs.100/-
0804 2325 2642 2790 4688 4969 4995
6118 7010 8498
6th Prize Rs.50/-
0019 1901 3245 4851 5777 7544 8967
0181 1990 3448 4913 5792 7758 9202
0258 2061 3545 4915 6041 7810 9242
0283 2067 3603 5183 6149 7894 9283
0285 2111 3695 5198 6282 7898 9371
0574 2159 3872 5199 6517 7904 9599
0699 2428 3929 5240 6563 8029 9680
0839 2448 4072 5256 6945 8078 9747
1080 2629 4102 5399 6999 8396 9836
1252 2739 4144 5450 7032 8398 9864
1440 2841 4159 5497 7101 8645
1468 2968 4170 5527 7142 8693
1520 3081 4448 5544 7230 8745
1528 3093 4545 5643 7247 8800
1575 3199 4702 5720 7516 8957
```

```
SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:02/12/22

SWARNALAXMI SERIES  Dr No:163
1st Prize Rs.50000/- 527824
2nd Prize Rs.7000/- 95839
3rd Prize Rs.3500/-
16373 27635 38208 38708 49943
51535 62405 73236 84410 95430
4th Prize Rs.200/-
0788 2489 3819 3934 4047 4428 7881
7949 8309 9421
5th Prize Rs.100/-
0343 1071 1831 1983 3022 5236 7532
8059 8087 9888
6th Prize Rs.50/-
0192 2009 4460 5627 6733 7500 9293
0259 2072 4564 5653 6853 7857 9465
0277 2499 4607 5683 6891 7860 9497
0296 2555 4675 5755 6982 7866 9587
0567 3028 4682 5784 7047 7997 9652
0652 3182 4858 5916 7122 8034 9659
0696 3263 4969 5948 7175 8250 9727
0934 3390 4986 6090 7211 8530 9746
1117 4006 5005 6156 7225 8562 9775
1258 4013 5032 6334 7226 8643 9994
1288 4092 5294 6407 7236 8647
1309 4188 5372 6481 7325 8738
1320 4227 5418 6522 7404 8911
1341 4245 5496 6523 7427 8987
1471 4444 5502 6553 7476 9286

DAY - LION SERIES  Dr No:22
1st Prize Rs.50000/- 672994
2nd Prize Rs.7000/- 48210
3rd Prize Rs.3500/-
15577 26147 37432 48968 61292
61687 72726 83319 94249 94685
4th Prize Rs.200/-
0681 1416 1641 1937 3735 3916 5634
7048 7807 8159
5th Prize Rs.100/-
1576 2078 3635 3986 5129 6148 8374
8946 9119 9776
6th Prize Rs.50/-
0078 0998 3030 3931 5792 7219 8979
0147 1067 3033 3948 5796 7254 9048
0271 1092 3072 4262 5940 7638 9309
0397 1204 3084 4478 5981 7652 9327
0420 1366 3211 4596 6124 7693 9331
0470 1481 3390 4782 6194 7989 9360
0512 1573 3400 4828 6226 8002 9565
0522 1903 3401 4830 6244 8031 9595
0570 1989 3433 4896 6337 8183 9617
0651 2144 3537 5043 6557 8253 9724
0665 2230 3595 5212 6698 8261
0766 2747 3742 5261 6758 8613
0783 2779 3809 5316 6804 8658
0884 2892 3818 5374 6818 8738
0908 2995 3907 5539 7151 8957
```

# ముంచుకొస్తున్న 'ముందస్తు'!

>> రాజకీయాలకు, ముందస్తు ఎన్నికల ద్వారా బ్రేక్ వేయాలనేది జగన్ వ్యూహంగా తెలుస్తోంది. జనసేనతో టీడీపీ కలిస్తే.. బీజేపీ దూరంగా ఉంటుందని, భావిస్తున్న జగన్ ప్రభుత్వ వ్యతిరేకత చీలి విజయం దక్కుతుందని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ పర్యాయం టీడీపీ గెలుపును అడ్డుకుంటే భవిష్యత్‌లో తిరుగుండదనేది జగన్ ఆలోచనగా భావిస్తున్నారు. అందుకే విధేయులైన అధికారుల్ని కీలకమైన పోస్టుల్లో నియమిస్తున్నారు. పోలింగ్ రోజున అధికార యంత్రాంగం కలిసి వచ్చేలా సన్నాహాలు చేసుకుంటున్నారు. విమర్శలు వస్తున్నా ఒకే సామాజిక వర్గానికి పెద్ద పీట వేశారని విమర్శలు వచ్చినా డిఎస్పీ పోస్టింగ్‌లు ఇచ్చిన తీరే దీనికి నిదర్శనం అంటున్నారు.

### వచ్చే ఏప్రిల్, మేలో ఎన్నికలు?

షెడ్యూల్ కంటే ముందుగానే ఎన్నికలకు ముఖ్యమంత్రి జగన్ గంట కొట్టేస్తారని అంచనా.. బహుశా వచ్చే ఏడాది ఏప్రిల్.. మే సమయంలో ఉండవచ్చని కొన్ని వర్గాల విశ్లేషణ. ముందస్తు ఎన్నికల సన్నాహాల్లో భాగంగానే ఈ మధ్య జగన్ హస్‌రెడ్డి పథకాల వేగం పెంచారు. ఉచితాలు కూడా ఉపయోగుతున్నాయి.

మరో వైపు మూడు రాజధానుల మూడు ముక్కలాట జోరు కూడా పెరిగింది. అధికార పార్టీ ఈ సన్నద్ధంలో భాగంగా తన వ్యూహాల పటిష్టం చేసుకోవడంతో పాటు ప్రతిపక్షాల జోరు పెరగకుండా వ్యూహాలువేసే పనిలో కూడా గట్టిగా నిమగ్నం అయింది. ఒక పక్క తెలుగుదేశం నుంచి నాయకులను ఆకర్షించే వ్యూహాలు అమలు చేస్తూనే, మరో పక్క పవన్ కళ్యాణ్ దూకుడుకు కళ్లెం వేయడంపై ఎక్కువ దృష్టి పెడుతోంది అధికార పార్టీ. ప్రస్తుత పనిణా మాలు దీన్నే నిర్ధారిస్తున్నాయి. మరి జగన్ ఆలో చనలు ఎలా ఉన్నాయో.. అసెంబ్లీ రద్దు చేసే వరకూ తెలియదు. ఎందుకంటే ఈ ముం దస్తు వ్యూహం ఎంత సీక్రెట్‌గా ఉంచుకుంటే అంత ప్రయోజనమని అధినేతకు తెలుసు.



చిత్రావతి రిజర్వాయరు అందాలను చూస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

# చిత్రావతి రిజర్వాయర్

>> గత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం వైఎస్ఆర్ లేక్‌వ్యూ రెస్టారెంట్‌లో పర్యాటకుల కోసం అధునాతనంగా నిర్మించిన అతిథి గృహాలను ప్రారంభించారు. అతిథి గృహాల నుండి లేక్‌వ్యూ పాయింట్ నుండి రిజర్వాయరులో ఉన్న జలకళను చుట్టూ ఉన్న ఆహ్లాదకరమైన పచ్చదనాన్ని తిలకించి కొద్దిసేపు ప్రకృతి అందాలను ఆస్వాదించారు. అనంతరం పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పాంటూన్ బోటులో కూర్చుని రిజర్వాయరు నందు ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఇతర నాయకులతో కలిసి లాహిరి లాహిరి లాహిరిలో.. అంటూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బోటులో షికారు చేశారు. బోటు నడిపే వారితో సీఎం మాటామంతి కలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల ప్రాంత ప్రజలకు మా కుటుంబం ఎంతో రుణపడి ఉందని, గత 40 ఏళ్లుగా కష్టసుఖాల్లో మా వెంట ఉండి మేము న్నామని మమ్మల్ని ముందుకు నడిపించారని, ఈ ప్రాంత వాసులకు ఎంత చేసినా తక్కువేనన్నారు. పులివెందుల నియోజకవర్గ ప్రజలకు అతి దగ్గరలోనే అత్యంత ఆహ్లాదకరమైన వాతావరణం అందుబాటులోకి తెచ్చి వారు ఆనందంగా గడిపేందుకు చిత్రావతి రిజర్వాయరు వద్ద ఉన్నత ప్రమాణాలతో కూడిన పర్యాటక కేంద్రం అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. ప్రసిద్ధ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ఈ ప్రాంతం ఎంతో అనువైనదని, ఇక్కడ అన్నిరకాల వనరులు సమృద్ధిగా ఉన్నాయని, జాతీయ స్థాయిలో పర్యాటకులను ఆకర్షించేలా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామన్నారు.

**ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకించిన ముఖ్యమంత్రి :** వైఎస్ఆర్ లేక్‌వ్యూ రెస్టారెంట్‌లో జిల్లా నీటిపారుదల శాఖ వారు ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తిలకించారు. ఈ ఫోటో సెషన్‌లో జిల్లాలోని మేజర్ రిజర్వాయర్లు, ప్రాజెక్టులు, వాటి సామర్థ్యంకు సంబంధించి పూర్తి వివరాలను ఆ శాఖ అధికారులు కూలంకుషంగా ముఖ్యమంత్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్‌బాషా, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, జిల్లా కలెక్టరు విజయ్‌రామరాజు, ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, సీఎం ఓఎస్డీలు ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, జిల్లా ఎస్పీ అన్బురాజన్, జాయింట్ కలెక్టరు సాయికాంత్ వర్మ, పాడా ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జాబిల్లి యాత్ర

>> విజయవంతమైతే 2024లో ఆర్టెమిస్-2 యాత్రను నాసా నిర్వహిస్తుంది. అందులో నలుగురు వ్యోమగాములు ఉంటారు. అయితే వారు చంద్రుడిపై దిగరు. జాబిలి ఉపరితలానికి 9వేల కిలోమీటర్ల దూరంలోని కక్ష్యలో చంద్రుడిని చుట్టి వస్తారు. ఆ యాత్ర విజయవంతమైతే విశ్వంలో మనిషి ప్రయాణించిన అత్యంత ఎక్కువ దూరం అదే కానుంది. 2025లో ఆర్టెమిస్-3 జరుగుతుంది. ఆ యాత్రలో ఒక మహిళ సహా నలుగురు వ్యోమగాములు చంద్రుడి దక్షిణ ధ్రువంపై కాలుమోపుతారు. ఇందుకోసం ఒరాయన్, స్పేస్‌ఎక్స్‌కు అనుసంధానమవుతుంది. అప్పుడు ఒరాయన్‌లోని వ్యోమగాములు ఆ వ్యోమనౌకలోకి ప్రవేశిస్తారు. భూ కక్ష్యలోని డిపో నుంచి స్టార్‌షిప్‌నకు ఇంధనం అందుతుంది. తర్వాతి దశలో గేట్‌వే పేరుతో చంద్రుడి కక్ష్యలో ఒక మజిలీ కేంద్రాన్ని నాసా ఏర్పాటు చేస్తుంది.

**వారం - వర్జ్యం**

3-12-2022 శనివారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
మార్గశిర మాసం, శుక్ల పక్షం, కార్తి జ్యేష్ఠ
దశమి ఉ.08-04; ఉత్తరాభాద్ర ఉ.08-43
వర్జ్యం రా.08-31 ల 10-05
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

# మంత్రి అమర్‌నాథ్‌కు అరుదైన గౌరవం
## మినిస్టర్ ఇన్ వెయిటింగ్ హోదా
## రాష్ట్రపతి పర్యటన బాధ్యతలు అప్పగింత

**విశాఖపట్నం (అల్లిపురం), డిసెంబరు 2, ప్రభాతవార్త:** పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్‌కు అరుదైన గౌరవం లభించింది. ఈనెల 4వ తేదీన భారత రాష్ట్రపతి ముర్ము విశాఖ నగరానికి రానున్నారు. నాలుగో తేదీన విశాఖలో జరగనున్న నేవీ డేకి ఆమె ముఖ్యఅతిథిగా హాజరవుతున్న సంగతి తెలిసిందే రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విశాఖ నగరానికి వచ్చినప్పటి నుంచి తిరిగి వెళ్ళేంతవరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు ఆమె వెంట ఉంటారు. సాధారణంగా రాష్ట్రపతికి గవర్నర్, ముఖ్యమంత్రి విమానాశ్రయంలో స్వాగతం పలకాల్సి ఉంటుంది. రాష్ట్రపతి ఢిల్లీ నుంచి నేరుగా విజయవాడ వస్తారు. అక్కడే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రపతికి స్వాగతం పలుకుతారు. దీంతో విశాఖలో జరిగే రాష్ట్రపతి కార్యక్రమాలను పర్యవేక్షించే బాధ్యతలను రాష్ట్రపరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్‌కు అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. మినిస్టర్ ఇన్ వెయిటింగ్ హోదా కల్పిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. విశాఖ విమానాశ్రయంలో రాష్ట్రపతికి స్వాగతం పలికే దగ్గరనుంచి విశాఖ నుంచి రాష్ట్రపతి తిరిగి వెళ్లేంతవరకు ముఖ్యమంత్రి స్థానంలో ప్రభుత్వ ప్రతినిధిగా అమర్నాథ్ వ్యవహరించనున్నారు. నేవీ డేలో కూడా రాష్ట్రపతితో పాటు మంత్రి అమర్నాథ్ దంపతులు పాల్గొంటారు.

# తాడేపల్లి ప్యాలెస్‌లోకి మద్యం, ఇసుక ఆదాయం

>> న్నారు. అచ్చెన్నాయుడు, చివరకు 72 ఏళ్ల అయ్యన్నపాత్రుడి పై రేప్ కేసు పెట్టారని, ఇది ఈ ప్రభుత్వంలో వేధింపులని వివరించారు. బాబాయ్ ను చంపినవాడు మనకు ముఖ్యమ ంత్రి కావాలా అని ప్రజలను ప్రశ్నించారు. నీ బాబాయ్ ను చంపింది ఎవరో ఇప్పటికైనా చెప్పు, లేకపోతే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని జగన్‌కు చంద్రబాబు సూచించారు. సైకో పాలన వద్దు...సైకిల్ పాలన కావాలి...అంటూ చంద్రబాబు నినాదం ఇచ్చారు. డ్వాక్రా సంఘాలు తన మానస పుత్రిక అని పేర్కొన్నారు. ఆక్వా రంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తాను అధికారంలోకి రాగానే ఆక్వా సాగుకు యూనిట్ రూపాయిన్నరకే విద్యుత్ ఇస్తానని ప్రకటించారు. జగన్ బటన్ నొక్కితే జనం ఖాతాల్లోకి డబ్బులు రావడం కాదు...జగన్ సాయంత్రం కాగానే బటన్ నొక్కుతాడు,..తాడేపల్లి ప్యాలెస్ గేట్లు తెరుచుకుని లారీల కొలదీ డబ్బు మద్యం ఆదాయం తాడేపల్లి ప్యాలెస్ లోకి వెళుతుందన్నారు. ఇసుక ఆదాయం కూడా అక్కడికే వెళుతుందన్నారు. జగన్ కొత్త పథకం రోడ్ల మీద ఉయ్యాల బాట అంటూ రోడ్ల దుస్థితి గురించి చంద్రబాబు ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు. ముద్దులకు మోసపోయారు..ఒక్క ఛాన్స్ అనగానే ఐస్ అయిపోయారు....అంటూ ప్రజలకు వివరించారు. సి.పి.ఎస్. రద్దుపై సమాధానం చెప్పు, లేకపోతే ముఖ్యమ ంత్రి పదవికి రాజీనామా చెయ్యి అంటూ డిమాండ్ చేశారు. నూటికి వెయ్యి శాతం రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వమేనంటూ ధీమా వ్యక్తం చేశారు. సమరానికి సిద్ధం కావాలంటూ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఇక తాడేపల్లిగూడెంలో ఎవరైనా లే అవుట్ వేస్తే ఎకరానికి పది లక్షలు, ఎవరైనా బిల్డింగ్ కట్టుకుంటే డబ్బులు ఇవ్వాలి, బార్ లైసెన్సుకు 15 నుంచి 20 లక్షలు...ఇలా అన్ని పనులకు రేటు కట్టి డబ్బులు వసూలు చేస్తున్న చిలక్కొట్టు సత్యనారాయణ అంటూ ధ్వజమెత్తారు. చిల్లర కొట్టు..చిలక కొట్టు....అంటూ విమర్శించారు. ఇంకా ఎక్కువగా మాట్లాడితే నా మీద రాళ్లు వేయిస్తాడేమో..అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. చంద్రబాబు ప్రసంగం కొనసాగుతుండగా అంబులెన్స్ రావడంతో దానికి దారి ఇవ్వాలంటూ ఆయన జనాన్ని కోరి అంబులెన్స్‌కు దారి చూపించారు. ఇదిలా ఉండగా చంద్రబాబు ప్రసంగిస్తున్న ప్రదేశానికి కూత వేటు దూరంలో పాత ప్రభుత్వాసుపత్రి సందులో వైకాపా కార్యకర్తలు భారీగా మోహరించి నల్ల బెలూన్లు గాలిలోకి వదిలారు. చంద్రబాబు గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పరిస్థితి అదుపు తప్పకుండా పోలీసులు ఉరుకులు, పరుగులు తీసారు. ఒకవైపు చంద్రబాబు ప్రసంగం...మరోవైపు వైకాపా నిరసనలతో కాస్త ఉద్రిక్తత ఏర్పడినప్పటికీ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు సఫలీకృతమయింది. చంద్రబాబుకు ముందు తాడేపల్లిగూడెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి వలవల బాబ్జి మాట్లాడుతూ ఇక్కడ అవినీతి తిమింగలం ఉంది, దానిని తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ సభలో పశ్చిమగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి, ఎమ్మెల్యేలు నిమ్మల రామానాయుడు, రామరాజు, మాజీ మంత్రి పితాని సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గాల ఇన్‌ఛార్జులు పాల్గొన్నారు.



శుక్రవారం కోహిమాలోని రాజ్‌భవన్‌లో నాగాలాండ్ మంత్రులతో మాట్లాడుతున్న ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్

# వార్తాఫలం

**మేషం:** ఆరోగ్య, ఆహార సలహాలు తూచా తప్పకుండా పాటించండి. గృహ యోగం.

**వృషభం:** ఆదాయానికి మించిన ఖర్చు లుంటాయి, సంయమనం పాటించండి.

**మిథునం:** విద్యార్థులకు శుభ యోగం. నూతన వ్యక్తులతో పరిచయం.

**కర్కాటకం:** విశేష వస్తువులు సమకూర్చుకుంటారు. శుభ కార్య చర్చలు ఫలిస్తాయి.

**సింహం:** సాహిత్య సభలు, సమావేశాలకు హాజరవుతారు. గృహ రుణాలు తీరుస్తారు.

**కన్య:** బ్యాంకు రుణాలు మంజూరు. ఆరోగ్య సమస్యలుంటాయి. చర్చలు విఫలం.

**తుల:** కుటుంబంలో ఐకమత్యం కొరవడుతుంది. శుభ వార్తలు వింటారు.

**వృశ్చికం:** శుభ కార్యాలకు హాజరవుతారు. ఎదురు చూస్తున్న సమాచారం తెలుస్తుంది.

**ధనుస్సు:** ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది. ఉద్యోగులకు స్థాన చలనం.

**మకరం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. హోల్ సేల్ వ్యాపారులకు లాభం.

**కుంభం:** సాహస నిర్ణయాలు తీసుకుంటారు.వృద్ధుల ఆరోగ్యం మెరుగవుతుంది.

**మీనం:** వృత్తి రంగాల్లో వున్నవారికి సామాన్యం. చిరు వ్యాపారులకు లాభం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# కరోనా సమాచారం

**ప్రపంచంలో**
మొత్తం బాధితులు
64.87 కోట్లు
మరణాలు-66.42 లక్షలు

**దేశంలో**
తాజా కేసులు - 275
మరణాలు - 2

**తెలంగాణలో**
తాజా కేసులు- 11
మృతులు -0

# మీరందించిన సహకారం మరువలేనిది

**ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా**

**పారదర్శకతతో పరిపాలనను అందిస్తున్నాం**

**మండల నాయకులతో సీఎం జగన్**



లింగాల మండల వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతున్న సీఎం వైఎస్ జగన్

**పులివెందుల, డిసెంబరు 2, ప్రభాతవార్త :** నాన్న చనిపోయాక పులివెందుల నియోజకవర్గంలోని ప్రజలు ముఖ్యంగా లింగాల మండల ప్రజలు అందించిన సహకారం మరువలేనిదని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. రెండురోజుల జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం లింగాల మండలంలోని చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయరు వద్ద పర్యటించిన అనంతరం ఆయన లింగాల మండల వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన వారిని ఉద్దేశించి మాట్లాడుతూ సొంత నియోజకవర్గం ప్రజలు కలవడం ఎన్నటికీ ఆనందాన్ని ఇస్తుందన్నారు. మీరిచ్చిన సహకారంతోనే రాష్ట్ర ముఖ్యమంత్రిగా మనోధైర్యంతో ఈ రోజు నిలిచి ఉన్నానని తెలిపారు. పులివెందుల ప్రాంత అభివృద్ధికి ఎప్పటికీ వెనకాడనని అన్నారు. పాడా అభివృద్ధి పనుల పురోగతి గురించి జిల్లా కలెక్టరు, ముఖ్యమంత్రికి వివరించారు. లింగాల మండలంలో జరుగుతున్న మొత్తం అభివృద్ధి పనుల పురోగతి గురించి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి వివరించారు. అనంతరం పలు అభివృద్ధి అంశాలపై పలువురు నాయకులు సలహాలు, సూచనలు అందించారు. అలాగే పలు అభివృద్ధి పనులపై వినతిపత్రాలను కూడా సీఎంకు అందజేశారు. అనంతరం వారిని ఉద్దేశించి సీఎం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఒక పాలసీ ప్రకారం అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, అన్ని వర్గాల ప్రజలు సమ్మతి, సహకారం అవసరం అన్నారు. గ్రామ సచివాలయాల ద్వారా ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలను ప్రజలకు సంతృప్తి కరంగా అందించడం జరుగుతోందన్నారు. వ్యవస్థ సక్రమంగా జరగాలంటే వివక్షతకు తావివ్వకూడదన్నారు. పరిపాలనను పారదర్శకంగా సాగిస్తున్నప్పుడే ప్రజా వ్యవస్థ పటిష్ఠంగా సాగుతుందన్నారు. అవినీతికి, పక్షపాతానికి తావు లేకుండా కుల, మత, వర్గ ప్రాంతాలకు అతీతంగా అలుపెరుగకుండా అత్యంత పారదర్శకతతో పార్టీ అభివృద్ధికి శ్రమిస్తున్న నాయకులకు, అధికారులకు ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అమృత, బాబురెడ్డి, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కైలాసనదన్‌కు రూ.16లక్షలు విరాళాన్ని అందిస్తున్న దాతలు

## కైలాసనదన్ అతిథిగృహానికి రూ.16లక్షలు విరాళం

**శ్రీకాళహస్తి, డిసెంబరు 2 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయానికి పలువురు దాతలు విరాళాన్ని అందిస్తున్నారు. ఇప్పటికే నిత్యాన్నదానం తోపాటు, గోసంరక్షణకోసం, మరోవైపు దేవస్థానం నిర్మించిన అతిథిగృహాలకు తమ వంతు విరాళాన్ని అందిస్తున్నారు. కాగా శుక్రవారం ఎంతో ఆధునిక రథోత్సవంలో నిర్మించిన కైలాసనదన్ అతిథిగృహం నందు దాతలు భాగస్వామ్యం అయ్యేలా దేవస్థానం విరాళాల స్వీకరణ జరుగుతోంది. శ్రీకాళహస్తి వాస్తవ్యులైన రామమూర్తిస్వామి గతంలో స్వామిఅమ్మవార్ల దర్శనానికి విచ్చేసిన సందర్భంలో ఆలయంలోని పలు సేవా కార్యక్రమాలు మరియు భక్తులు అందజేయు విరాళాలు గురించి తెలిపారు. వెంటనే వారు కైలాసనదన్‌ను పరిశీలించి ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ సమక్షంలో మొదటి బ్లాక్ గదిలోని రూం నంబర్ 5,6 రెండు సింగిల్ రూం గదులకు ఒక్కొక్క గదికి రూ.8లక్షల చొప్పున రెండు గదులకు రూ.16లక్షల విరాళంగా అందించారు. ఈసందర్భంగా ఆలయ చైర్మన్ దాతలకు స్వామిఅమ్మవార్ల ప్రత్యేకదర్శనంతో పాటు పూజలు నిర్వహించుకునేలా ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆలయ ధర్మకర్త అంజూరుతారకశ్రీనివాసులు మాట్లాడుతూ కొత్తగా నిర్మించిన కైలాసనదన్‌లోని రెండు బ్లాక్స్‌లోని 125గదుల్లో 101 సింగిల్‌రూమ్స్, 24సూట్‌రూంలు ఉన్నాయని, సూట్ రూంకు రూ.15లక్షలు, సింగిల్‌రూంకు రూ.8 లక్షలు చొప్పున దాతలు విరాళం చెల్లించి స్వామి అమ్మవార్ల సేవలో భాగస్వామ్యం అయ్యే విధంగా దేవస్థానం అవకాశం కల్పించిందన్నారు. విరాళాలు అందించిన దాతలకు ఏడాదికి 45రోజులు వరకు ఉచితంగా బస వసతి కల్పిస్తామని తెలిపారు. అనంతరం దాతలను దుశ్శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ ఏసి మల్లికార్జునరావు, విజయలక్ష్మి, చెంచురామయ్య, నరసింహగుప్త, చంద్రశేఖర్‌రాజు, ప్రమీలమ్మ, సుధాకర్‌రాజు, కళ్యాణచక్రవర్తి, శివశంకర్, శ్రీనివాస్, అయ్యప్ప మరియు ఆలయాధికారులు పాల్గొన్నారు. కాగా శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా భరద్వాజతీర్థంలో ఉన్న గోశాలలో ఉన్న గోసంరక్షణకు ముప్పాళ్ళ కృష్ణంరాజు దంపతులు మరియు వారి కుటుంబసభ్యులు రూ.30వేలు విరాళాన్ని అందించారు.

# మెరుగైన జీవన నాణ్యతకు పర్యావరణ పరిరక్షణే ధ్యేయం

**పారిశ్రామిక వ్యర్థాల నిర్వహణపై శ్రీసిటీ ప్రతినిధులు**



రాష్ట్రమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో శ్రీసిటీ అధినేత రవీంద్ర సన్నారెడ్డి

**తడ, డిసెంబరు 2 ప్రభాతవార్త:** మెరుగైన జీవన నాణ్యత కోసం సమర్థవంతమైన పర్యావరణ నిర్వహణతో ఆర్థిక వృద్ధిని పెంపొందించాలని శ్రీసిటీ పారిశ్రామికవాడ ప్రయత్నిస్తున్నట్లు ఇక్కడి పలు కంపెనీల ప్రతినిధులు పేర్కొన్నారు. తిరుపతి ఎస్వీ యూనివర్శిటీలో జరుగుతున్న 12వ అంతర్జాతీయ ఎస్‌డబ్ల్యుఎం సదస్సులో వివిధ పరిశ్రమల ప్రతినిధులు వివరణాత్మక ప్రసంగం చేశారు. ఘన వ్యర్థాల సుస్థిర నిర్వహణపై ఈ అంతర్జాతీయ సదస్సు జరుగుతోంది. శ్రీసిటీ ఎండి రవీంద్ర సన్నారెడ్డి ఈ సదస్సులో పాల్గొని ప్రసంగించారు. విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థి, రాష్ట్ర అటవీశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డితో కలిసి శ్రీసిటీ అభివృద్ధి గురించి వివరించారు. పర్యావరణ పర్యవేక్షణ, ఘన వ్యర్థాల నిర్వహణ కోసం తగిన ప్రామాణిక ఆపరేటింగ్ విధానాలతో ఆన్‌లైన్ పర్యవేక్షణ వ్యవస్థను నిర్వహించేందుకు ప్రత్యేకంగా ఓ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందించారు. శ్రీసిటీ చేపడుతున్న పచ్చదనం, పర్యావరణ నిర్వహణ వ్యవస్థల వివరాలను సవివరంగా పేర్కొన్నారు. వ్యాపార అభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా శ్రీసిటీలోని పరిశ్రమలు పనిచేస్తున్నాయని ఈ సందర్భంగా రవి సన్నారెడ్డితో పాటు పరిశ్రమల ప్రతినిధులు చెప్పారు. శ్రీసిటీ పర్యావరణ విభాగం అధికారి డాక్టర్ పి.వెంకటేశ్వరన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటి కార్బన్ న్యూట్రల్ మాన్యుఫ్యాక్చరింగ్ జోన్‌గా గుర్తింపు పొందాలన్న లక్ష్యానికి అనుగుణంగా పనిచేస్తున్నామన్నారు. శ్రీసిటీ వినూత్నమైన హరిత కార్యక్రమాలను అవ లంబించి అమలు పరుస్తున్నదని, స్థిరమైన పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థతో ఈ బహుళ పారిశ్రామికవాడ దేశంలోనే ప్రముఖ వ్యాపార కేంద్రంగా అభివృద్ధి చెందుతుందన్నారు. శ్రీసిటీ చేపడుతున్న చురుకైన సుస్థిరచర్యల ఫలితంగా ఇతర పారిశ్రామిక వాడలకు ఓ మోడల్‌గా పరిగణిం పబడుతోందని ఈ అంతర్జాతీయ సదస్సులో పాల్గొన్న పలువురు ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. ప్రతిష్ఠాత్మకమైన ఇటువంటి సదస్సులో పాల్గొని తమ విధివిధానాలను స్పష్టంగా వివరించి శ్రీసిటీ నిర్వాహకులు తమ పర్యావరణ హితాన్ని చాటుకున్నారు.

## అక్కదేవతల ఆశీస్సులతో ఘాట్‌లో సురక్షిత ప్రయాణం

**ఏడుగురు అక్కదేవతలకు వేడుకగా పూజలు**



**తిరుమల,డిసెంబరు 2ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం ఏడుకొండలపై నుంచి తిరుపతికి దిగే మొదటిఘాట్‌రోడ్డులో ఉన్న ఏడుగురు అక్కదేవతల ఆశీస్సులతో భక్తులు సురక్షిత ప్రయాణం సాగిస్తున్నారని టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. ఇక్కడ కొలువైన దేవతలు మహాశక్తిమంతులని అన్నారు. ప్రతి ఏటా కార్తీకమాసంలో శుక్రవారం టిటిడి రవాణాశాఖ ఆధ్వర్యంలో ఏడుగురు అక్కదేవతలకు వైభవంగా అభిషేకం, పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని, శుక్రవారం ఇక్కడి దేవతలకు ఉదయం విశేషంగా అభిషేకం చేసి పూజలు చేశామన్నారు. అక్కదేవతల గుడిలో ఏడుగురు అక్కదేవతలను ప్రత్యేకంగా పూలతో అలంకరించి పూజలు చేశారు. అనంతరం భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి రవాణా విభాగం జిఎం శేషారెడ్డి, డిఐలు జానకిరామిరెడ్డి, మోహన్, డ్రైవర్లు, భక్తులు పాల్గొన్నారు.

## వెంకన్న అభిషేకసేవలో ప్రముఖులు

**తిరుమల,డిసెంబరు 2ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామిని శుక్రవారం వేకువజామున అభిషేకసేవలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. స్వామివారి అభిషేకసేవలో పాల్గొన్న వారి జీవిత ధన్యమవుతుందని విశ్వాసం. శుక్రవారం తెల్లవారుజామున రాజ్యసభసభ్యులు సిఎం రమేష్, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మహారాష్ట్ర ఎంపిలు శ్రీకాంత్‌షిండే, హేమంత్‌పాటిల్ స్వామివారిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు వీరికి వేదాశీర్వచనం చేసి, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## స్మగ్లర్లపై ఉక్కుపాదం

**వ్యూహాత్మకంగా ఎర్రచందనం అక్రమరవాణా కట్టడి: తిరుపతి టాస్క్‌ఫోర్స్ ఎస్‌పి చక్రవర్తి**

**తిరుపతి,డిసెంబరు 2ప్రభాతవార్తప్రతినిధి:** ఉమ్మడి చిత్తూరుజిల్లాలోనేగాక రాయలసీమ జిల్లాల శేషాచలం అటవీప్రాంతంలో విస్తారంగా ఉన్న ఎర్రచందనం వృక్షాల పరిరక్షణ, స్మగ్లర్లపై ఉక్కుపాదం మోపుతానని , స్మగ్లర్ల కట్టడికి వ్యూహాత్మకంగా వ్యవహరిస్తామని అటవీశాఖ టాస్క్‌ఫోర్స్ నూతన ఎస్‌పి కె.చక్రవర్తి తెలిపారు. శేషాచలం అడవుల నుంచి ఎర్రచందనం అక్రమరవాణా జరగకుండా చర్యలు తీసుకోవడంతోబాటు ఎక్కడెక్కడ నుంచి స్మగ్లర్లు ఎలా ప్రవేశిస్తారనే కోణంలో ఆరా తీసి గట్టి నియంత్రణ చర్యలు తీసుకుంటామన్నారు. స్మగ్లర్ల కట్టడికి ప్రత్యేక వ్యూహాలను, అవసరమైన చర్యలను ఇతర విభాగాల అధికారులతో కలసి రూపొందిస్తామని తెలిపారు. టాస్క్‌ఫోర్స్ నూతన ఎస్‌పిగా నియమితులైన కె,చక్రవర్తి శుక్రవారం ఉదయం తిరుపతిలో బాధ్యతలు చేపట్టారు. టాస్క్‌ఫోర్స్ అధికారులు ఆయనకు స్వాగతం పలికి ఇక్కడి పరిస్థితులను వివరించారు. ఏలూరు ఏఎస్‌పిగా పనిచేస్తూ పదోన్నతిపై ఎస్‌పిగా తిరుపతి టాస్క్‌ఫోర్స్‌కు నియమితులయ్యారు.

# రాష్ట్రపతి ముర్ము రాక ఏర్పాట్లు షురూ!

**అత్యంత భద్రత నడుమ శ్రీవారి దర్శనం**



**తిరుమల,డిసెంబరు 2ప్రభాతవార్తప్రతినిధి:** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తొలిసారిగా తిరుమల వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం మరో రెండు రోజుల్లో రానున్నారు. రాష్ట్రపతి రాకకోసం తిరుపతి జిల్లా యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేపడుతోంది. 15వ రాష్ట్రపతి ద్రౌపదిముర్ము రెండురోజుల రాష్ట్ర పర్యటనలో భాగంగా ఈనెల 4వతేదీ రాత్రి తిరుపతి, తిరుమలకు విచ్చేస్తున్నారు. ఆమె తిరుపతిలోని పలు కార్యక్రమాలతో బాటు కలియుగవైకుంఠవాసుడు శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి వస్తున్నారు. 4వతేదీ రాత్రి 8.40గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకుంటారు. అక్కడ నుంచి రోడ్డుమార్గంలో తిరుమలకు చేరుకుని బసచేస్తారు. 5వతేదీ సోమవారం ఉదయం అతిథి గృహం నుంచి శ్రీవారి ఆలయం వద్దకు చేరుకొంటారు. తిరుమల ఆలయ సాంప్రదాయాన్ని పాటిస్తూ వరాహస్వామిని దర్శించుకున్న అనంతరం శ్రీవారి ఆలయం విచ్చేస్తారు. స్వామివారి దర్శనం చేసుకుని తిరుమల నుంచి ఉదయం 10గంటలకు బయలుదేరి తిరుపతి పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం చేరుకుంటారు. అక్కడ మహిళ సాధికారతపై స్టాల్స్‌ను సందర్శించి ఆడిటోరియంలో విద్యార్థినులు, ఆచార్యులు, అధ్యాపకురాళ్ళతో ముఖాముఖి నిర్వహిస్తారు.

సోమవారం మధ్యాహ్నం 12గంటల కు విమానాశ్రయం చేరుకుని ఢిల్లీకి పయన మవుతారు. రెండు రోజుల తిరుమల,తిరుపతి పర్యటనలో భద్రత పరంగా తీసుకోవాల్సి న జాగ్రత్తలు, దర్శనం, వసతి తదితర ఏర్పాట్లపై తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, జాయింట్ కలెక్టర్ బాలాజీ, తిరుపతి జిల్లా ఎస్‌పి పరమేశ్వరరెడ్డి, టిటిడి సివిఎస్‌ఓ నరసింహకిశోర్, అదనపు ఎస్‌పి మునిరామయ్య, తిరుమల 1టౌన్ సిఐ పి.జగన్మోహన్‌రెడ్డి, ఎస్‌బి సిఐ రామకృష్ణ మాచారి, భద్రత ,రెవెన్యూ, టిటిడి అధికారులు తిరుమల శ్రీవారి ఆలయం, పరిసరాలు,పద్మావతి అతిథి గృహం ప్రాంతాలు పరిశీలించారు. తీసుకో వాల్సి న భద్రత చర్యలపై సమీక్షించారు.

# బస్సెక్కితే గోవిందుని దర్శనం!

**తెలంగాణ ఆర్టీసి**

**వెయ్యిమందికి సదవకాశం**




**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** బస్సెక్కితే ఏడు కొండల వెంకన్న దర్శనం ఎలాగని ఆశ్చర్యపోతున్నారా!ఇది నిజమేనా!?అనే సందేహం పలువురు తెలంగాణ ప్రజల్లో వ్యక్తమవుతోంది. ఇది అక్షరాల నిజం.ఆ దేవదేవుడు,ఆపదమొక్కులవాడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు భక్తులు నానా తంటాలు పడుతున్నారు. నెలరోజుల ముందుగానే తిరుమల యాత్ర నిర్ణయించుకుని, రాజకీయనేతల, ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలు పట్టుకు వచ్చినా తిరుమలలో దర్శనాలు దొరకని పరిస్థితి ఎదురవుతోంది. ఇప్పుడు అలాంటి సమస్య లేకుండా ఆంధ్రప్రదేశ్ నుండేగాక తెలంగాణరాష్ట్రం నుంచి తిరుమలకు వచ్చే భక్తులు ఇప్పుడు ఆర్టీసి యాజమాన్యం ఈ దర్శన సౌకర్యం కూడా కల్పిస్తోంది. ఇందుకు ఆయా ప్రాంతాల నుంచి తెలంగాణ ఆర్టీసి బస్సుల్లో ప్రయాణించడానికి వారంరోజుల ముందు టిక్కెట్ బుక్‌చేసుకుంటే తిరుమల దర్శనం టోకెన్ కూడా జారీచేస్తారు. 300రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లు రోజుకు వెయ్యివరకు తిరుమల తిరుపతి దేవస్థానం తెలంగాణ ఆర్టీసికి కేటాయించింది. టిటిడి యాజమాన్యం తెలంగాణ ఆర్టీసికి వెయ్యిటిక్కెట్లు విడుదల చేస్తుంది. తిరుమలకు రావాలనుకునే భక్తులు ముందుగానే టిక్కెట్ బుక్‌చేసుకుంటే స్వామివారి దర్శనం కూడా లభించేలా చూస్తోంది. ఇప్పుడు తెలంగాణ ఆర్టీసి అధికారులు తిరుమల వెంకన్న దర్శనం భాగ్యంపై విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు.ఇదే విధానంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రరోడ్డురవాణా సంస్థకు కూడా టిటిడి యాజమాన్యం కర్నాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాల నుంచి తిరుమలకు వచ్చే భక్తులకు బస్సు టిక్కెట్‌తోబాటు స్వామివారి దర్శనం టిక్కెట్ కూడా అందిస్తోంది. ఈ అవకాశాన్ని తిరుమలకు వచ్చే భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసి విజ్ఞప్తి చేస్తోంది.

# డెంగ్యూ జ్వరాలతో ప్రజలు

**ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో లేని వైద్యం**

**ప్రైవేట్ ఆసుపత్రుల్లో నిజ నిర్ధారణలేని పరీక్షలు, బిల్లులు మోత**

**ఒకదానికొకటి పొంతనలేని ల్యాబ్ రిపోర్టులు**

**కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన బాధితులు**

**విచారణ చేపట్టిన అధికారులు**



బాధితుడు

**కొత్తపేట, డిసెంబరు2, ప్రభాతవార్త:** వారపు సంతల్లో దుకాణాలులా విచ్చలవిడిగా వెలసిన రక్త పరీక్షాకేంద్రాలు (ల్యాబ్స్) ద్వారా ఒకదానికొకటి ఇస్తున్న పొంతనలేని రిపోర్టులతో ప్రజలు భయభ్రాంతులకు గురి కావడమేకాకుండా ఒళ్ళుగుల్ల చేసుకుంటున్నారని,దీనిని అసరాగా తీసుకుంటున్న ప్రైవేట్ ఆస్పత్రులు ప్రజల డబ్బును విపరీతంగా గుంజుకుంటున్నారని,వీటిని అరికట్టేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.దీనికి సంబందించి కొత్తపేటలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో జరిగిన సంఘటన వెలుగులోకి వచ్చింది.డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం వానపల్లి గ్రామానికి చెందిన ఇళ్ళ చంద్రరావు సాదారణ సమస్యలపై వైద్యం చేయించుకునేందుకు రామా నర్సింగ్ హోమ్‌కు వచ్చాడు.దీంతో అతనికి రక్త పరీక్షలు నిర్వహించిన ఆస్పత్రి వైద్యులు డెంగ్యూ జ్వరం రావడంతో ప్లేట్లేట్స్ కణాలు 35 వేలకు పడిపోయాయని, వెంటనే ఆస్పత్రిలో చేరాలని సూచించారని చంద్రరావు తెలిపారు.చంద్రరావుకు ఏ విదమైన ఆరోగ్య సమస్యలు లేకపోవడంతో రిపోర్ట్ తీరును అనుమానించిన చంద్రరావు బంధువులు కొత్తపేటలోని వేరే ల్యాబ్‌లో రక్త పరీక్షలు చేయించుకోగా 1.50లక్షల ప్లేట్లెట్స్ కణాలు ఉన్నట్లు రిపోర్టు ఇచ్చారన్నారు.ఆ రిపోర్ట్‌ను రామా నర్సింగ్ హోమ్ డాక్టరుకు చూపించడంతో మరళా తమ సొంత ల్యాబ్‌లో పరీక్షలు జరపగా 36వేలు వచ్చినట్లు రిపోర్ట్ ఇచ్చారన్నారు.మళ్లీ అనుమానించిన చంద్రరావు బందువులు రావులపాలెం ల్యాబ్‌లో పరీక్ష చేయించగా 2.60 లక్షల ప్లేటిట్స్ కణాలున్నట్లు రిపోర్ట్ ఇచ్చారన్నారు.ఆస్పత్రి ల్యాబ్ రిపోర్ట్‌కు, ప్రైవేట్ ల్యాబ్ రిపోర్టుకు ఎందుకు తేడా వచ్చిందని డాక్టర్‌ను ప్రశ్నించడంతో పొంతనలేని సమాధానమిచ్చి తప్పించుకున్నారని తెలిపారు. చంద్రరావుతో పాటు, అతని బంధువులు జిల్లా కలె క్టర్‌కు, సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయ దంతో, డాక్టర్ సుమలత ఆధ్వర్యంలో శుక్రవారం విచారణ చేపట్టారు. బాదితులను,డాక్టర్‌ను విచారించి, ల్యాబ్‌ను పరిశీలించారు.అనంతరం డాక్టర్ సుమలత విలేకరులతో మాట్లాడుతూ అస్పత్రి ల్యాబ్‌లో తేడాలున్నట్లు గుర్తించామని,అలాగే ప్రైవేట్ ల్యాబ్‌లలో ఇస్తున్న పొంతనలేని రిపోర్టులపై నివేదిక తయారుచేసి ఉన్నతాధికారులకు అందిస్తానని,దీనిపై సమగ్ర దర్యాప్తు చేయాలని కోరతానని డాక్టర్ సుమలత తెలిపారు.వైద్యం కోసం అస్పత్రికి తెలితే,లేని రోగం కోసం బిల్లులు మోత మ్రోగిస్తున్నారని సామాన్య ప్రజలు ఆవేదన చెందుతున్నారు.ల్యాబ్ రిపోర్టులు ఒకదానికొకటి పొంతనలేకపోవడంతో రోగులను, వైద్యులను సందిగ్ధానికి గురిచేస్తాయన్నారు. దాంతో వైద్యం చేయించుకోవాలా, వద్దా, చేయించుకోకపోతే ప్రాణానికి ప్రమాదం చేకూరుతుందోనని రోగులు ఆందోళనకు గురి అవుతున్నారన్నారు.ల్యాబ్‌లలో ప్రమాణాలు పాటిస్తున్నారా?లేదా?దీనిపై పూర్తి విచారణ జరిపి వైద్యంపై అనుమానాలు తలెత్తకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

# మారిన జగనన్న గోరుముద్ద, విద్యార్థుల్లో ఆనందం



విద్యార్థులకు మధ్యాహ్నభోజనం వడ్డిస్తున్న హెచ్‌ఎం జ్ఞానప్ప

**శ్రీకాళహస్తి, డిసెంబరు 2 ప్రభాతవార్త:** నాడు నేడు పథకంలో భాగంగా కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను కోట్లు వెచ్చించి అభివృద్ధి చేస్తున్నారు. ఈనేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం ఇప్పటికే వారికి జగనన్న విద్యాకానుకలో భాగంగా వారికి బ్యాగు, పుస్తకాలు, షూ, టై, సమవస్త్రాలు అందిస్తున్నారు. అంతేకాకుండా వారికి పౌష్టికాహారం అందించడంలో ప్రభుత్వం దృష్టిసారించింది. గత నెల 25వ తేదీనుంచి కొత్త మెను అందుబాటులోకి వచ్చింది. దీంతో విద్యార్థులు కొత్తమెనుతో మద్యాహ్న భోజనాన్ని సంతోషకరంగా తింటున్నారు. గతంలో కొందరు మద్యాహ్నభోజనం తినకుండా ఇంటి నుంచి క్యారియర్లు తెచ్చుకుని తింటున్నారు. అయితే ప్రతి ఒక్కరు పాఠశాలలోనే భోజనం చేయాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం జగనన్న గోరుముద్దలో కొత్త మెనూ ఏర్పాటు చేశారు. సోమవారం పొంగల్, ఉడికించిన గుడ్డు, కూరగాయలపలావు, గుడ్డుకూర, వేరుశనగచిక్కీ, మంగళవారం పులిహోర, టమోటపచ్చడి, దొండకాయ పచ్చడి, ఉడికించిన గుడ్డు, బుధవారం కూరగాయాల అన్నం, బంగాళాదుంప కుర్మా, ఉడికించిన గుడ్డు, వేరుశనగచిక్కీ, గురువారం సాంబార్‌బాత్, ఉడికించిన గుడ్డు, శుక్రవారం అన్నం, ఆకుకూర పప్పు, ఉడికించిన గుడ్డు, వేరుశనగచిక్కీ, శనివారం ఆకుకూర అన్నం, పప్పు చారు, తీపి పొంగలిగా నిర్ణయించారు. పట్టణంలోని బాబుఅగ్రహారం మున్సిపల్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు తింటున్న భోజనాన్ని 'ప్రభాతవార్త' పరిశీలించి విద్యార్థులు అభిప్రాయాలు తెలుసుకుంది. ప్రతి గురువారం అందిస్తున్న సాంబార్ అన్నం ఎంతో బాగుందని పలువురు విద్యార్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలో అటు ప్రధానోపాధ్యాయుడితోపాటు,ఉపాధ్యా యులు కూడా ఈభోజనాన్నే తినడం గమనించదగ్గ విషయం.

**సాంబర్ అన్నం ఎంతో బాగుంది:మౌనేష్, ఏడో తరగతి:** పాఠశాలలో అందిస్తున్న మద్యాహ్నభోజనం ఎంతో బాగుందని పాఠశాలలోఏడోతరగతి చదువుతున్న విద్యార్థి మౌనేష్ తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థి మాట్లాడుతూ గతంలో ఇంటి నుంచి భోజనం తెచ్చుకుని తినేవారమని మారిన మెనూతో కొత్త భోజనం, కూరలు అందుబాటులోకి రావడం సంతోషంగా ఉందని ఇంట్లోనే తింటున్నట్లు ఉందని సంతోషం వ్యక్తం చేశాడు.దీంతో వారంలో ఒక్కొక్కరకంగా తమకు భోజనాలు కడుపునిండా పెడుతున్నారని ఆనందాన్ని వ్యక్తం చేసింది.

**కొత్త మెనూతో విద్యార్థుల్లో సంతోషం:హెచ్‌ఎం జ్ఞానప్ప:** కొత్త మెనూతో విద్యార్థులో సంతోషం వ్యక్తమవుతోందని బాబుఅగ్రహారం మున్సిపల్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం జ్ఞానప్ప అన్నారు. మారిన కొత్త మెనుతో పాఠశాలలో ఉన్న విద్యార్థులు భోజనాన్ని తింటున్నారని ముఖ్యంగా సాంబార్ అన్నం ఎంతో బాగుందని వివరించారు.దీనితోపాటు ప్రతివారం రోజుకో మెనూతో విద్యార్థులకు భోజనం అందిస్తుండడం సంతోషమన్నారు.దీంతో ఇంటి నుంచి విద్యార్థులు క్యారియర్లు తెచ్చుకునే వారి సంఖ్య పూర్తిగా తగ్గిందన్నారు.తనతోపాటుపాఠశాలలో ఉపాధ్యాయులు కూడా భోజనాన్ని తింటున్నారన్నారు.

# బిసిల ఆత్మబంధువు సిఎం జగన్: ఎంపి విజయసాయి రెడ్డి

**విశాఖపట్నం, డిసెంబరు 2 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి బీసీల ఆత్మబంధువని, రాష్ట్ర చరిత్రలో బీసీ వర్గాలకు అత్యంత ప్రాధాన్యత కల్పించిన సిఎంగా గుర్తింపు తెచ్చుకున్నారని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు ట్విటర్ వేదికగా శుక్రవారం పలు అంశాలు వెల్లడించారు. ఈనెల 7న విజయవాడలో ఇందిరాగాంధీ స్టేడియంలో నిర్వహించనున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జయహో బీసీ మహాసభలో సీఎం జగన్ పాల్గొంటారని అన్నారు. వెనుకబడిన కులాలే తమ ప్రభుత్వానికి, పార్టీకి వెన్నెముకని అన్నారు. ప్రపంచ బ్యాంకు నివేదిక ప్రకారం 2022 సం.లో ప్రవాస భారతీయులు ద్వారా 100 బిలియన్ డాలర్లు అనగా 8 లక్షల కోట్ల రూపాయలు రెమిటెన్స్ రూపంలో భారతదేశానికి అందాయని విజయసాయిరెడ్డి తెలిపారు. ప్రపంచంలోనే 100 బిలియన్ డాలర్ల రెమిటెన్స్ అందుకున్న మొట్టమొదటి దేశంగా భారతదేశం చరిత్ర సృష్టించిందని అన్నారు. అది భారతదేశ ఆర్థిక సామర్థ్యాన్ని, కుటుంబ విలువల్ని తెలియజేస్తుందని అన్నారు. ప్రపంచంలోనే అనేక దేశాలలో సుమారు 3.5 కోట్ల మంది భారతీయులు వివిధ హోదాల్లో పనిచేస్తున్నారని తెలిపారు.

వార్త

మూర్ఖుల పట్ల కృతజ్ఞతగా ఉండాలి తప్ప వాళ్లతో పోటీ పడకూడదు.
-ఎసెన్‌బర్గ్

– మార్క్‌ట్వైన్

# ప్రమాదం అంచున ప్రజారోగ్యం!


మొన్న మలేరియా, నిన్న చికెన్‌గున్యా, డెంగ్యూ, నేడు కరోనా ఇలా ఒక్కొక్క సారి ఒక్కొక్క వ్యాధి ప్రజారోగ్యంపై దాడి చేయడంతో ప్రజలు విలవిల్లాడిపోతున్నారు. దేశ వ్యాప్తంగా కోట్లాది మంది ఈ వ్యాధులబారిన పడుతుంటే లక్షల సంఖ్యలో అసువులు బాస్తున్నారు. ఈ వ్యాధులకు తోడు కేన్సర్,ఎయిడ్స్ వంటి ప్రాణాంతక వ్యాధులు కూడా మరొకపక్క ప్రబలిపోతున్నాయి. ఎంతో ఆధునిక విజ్ఞానం సముపార్జించుకున్నామని విర్రవీగే మానవజాతిపై ప్రకృతి విసురుతున్న సవాలుకు వారూవీరు అనే తేడా లేకుండా అందరూ బలైపోతున్నారు.ఆ శక్తి ముందు మానవుడు ఎప్పటికీ తలదించుకోవాలనే వాస్తవాన్ని చాటుతూ ఈ వ్యాధులు ప్రబలిపోతున్నాయి. పారిశుద్ధ్యం లోపంవల్ల దోమలు వ్యాపించి ఈ విషజ్వరాలు వ్యాపిస్తున్నాయని, వ్యాధిసోకిన వెంటనే చికిత్సప్రారంభిస్తే ప్రాణాపాయం ఉండదని చెపుతున్నారు. చికెన్‌గున్యావల్ల అసలు ప్రాణాపాయం లేదని, కాకపోతే ఆ వ్యక్తికి అప్పటికే ఉన్న రోగాలు మరింత పెరిగి ప్రాణాపాయం ఉండవచ్చునేమో కానీ కేవలం చికెన్‌గున్యా వల్ల ప్రాణాలుపోయే అవకాశం లేదని డాక్టర్లు అభిప్రాయపడుతున్నారు. ఇక డెంగ్యూ ఇటీవల మళ్లీ విజృంభిస్తున్నది. వేల సంఖ్యలో ఆస్పత్రుల పాలవుతున్నారు.ఈ డెంగ్యూవ్యాధి ఇప్పటికిప్పుడు కొత్తగా వచ్చింది కాదు.ఎన్నో ఏళ్ల నుంచి ఉన్నది. ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించినంత వరకు 1997లో మొదటి కేసునమోదు అయింది.ఆ తర్వాత అప్పుడప్పుడు ఈ వ్యాధితో ఎంతో మంది బాధపడుతున్నా, అసువులు వీడుతున్నా గుర్తించిన సందర్భాలు లేవు. 2003లో ఐదుగురు చనిపోగా, 2004లో 230మందికి ఈ వ్యాధి సోకి ఒకరు చనిపోయినట్లు, కానీ 2005 వచ్చేసరికి 21 మంది చనిపోయినట్లు రికార్డులు స్పష్టం చేస్తున్నాయి.ఇటీవల కాలంలో డెంగ్యూ విస్తరిస్తున్నది. ఇక కరోనా గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. కరోనా సృష్టించిన బీభత్సం నుండి ఇంకా మానవజాతి పూర్తిగా కోలుకోలేదనే చెప్పొచ్చు. వ్యాధిసోకి చికిత్స పొందినవారు నేటికీ పూర్తిగా ఆరోగ్యవంతులు కాలేకపోతున్నారు. ఈ వ్యాధి నియంత్రణకు టీకాలు వచ్చిన తర్వాత కొంతమేరకు ఫుల్‌స్టాప్ పెట్టించగలిగారని చెప్పొచ్చు. కానీ నిన్న మొన్న చైనాలో మళ్లీ ఈ కరోనా విజృంభిస్తుందనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇప్పటికే నలభైవేల మందికిపైగా ఈ వ్యాధికి గురయ్యారని, రోజుకు కొత్తగా నాలుగైదువేల మంది ఈ వ్యాధిబారిన పడుతున్నట్లు వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి.ఇకపోతే ఈ విషజ్వరాలే కాదు గుండెజబ్బులు, కిడ్నీరోగాలు, ఇతర వ్యాధులకు డాక్టర్లు, వైద్యం ఉన్నా వాటికి అయ్యే వ్యయం సామాన్యులు అందుకోలేనంతగా పెరిగిపోయింది, పెరిగిపోతున్నది. వైద్యం ఒక వ్యాపారంగా రూపాంతరం చెందింది. కార్పొరేట్‌రంగం ప్రవేశించినప్పటి నుంచి వైద్యం అనేది బీదాబిక్కి బడుగు వర్గాలకేకాదు మధ్యతరగతి వారికి కూడా అందని ద్రాక్షపండుగా తయారైంది.రోగిని,రోగాన్ని పరిశీలించి, పరీక్షించి వైద్యం అందించే రోజులు పోయి రోగిజేబును చూసి వైద్యం చేసే రోజులు దాపురించాయి. సొంత డబ్బు, లేక బ్యాంకుల నుంచి అప్పోసొప్పో చేసి నక్షత్రపు హోటళ్లస్థాయికి మించి ఆస్పత్రులను నిర్మించడం,ఆ తర్వాత పెట్టుబడిని వడ్డీతోసహా రాబట్టడం కోసం చేయరాని, చేయకూడని పనులు చేయడానికి వెనుకాడడం లేదు. ఈ సంపాదన ఆరాటపుపోటీలో నైతికవిలువలు పాటించడంలేదు. అందరూ అలాగే వ్యవహారిస్తున్నారని చెప్పడం లేదుకాని, అధికశాతం ఆమార్గంలోనే పయనిస్తున్నారు. అన్నిటికంటే ముఖ్యంగా రోగనిర్ధారణకు జరిపే పరీక్షల వ్యయం అందుకోలేనంతగా పెరిగిపోతున్నది. సోకింది ఏ రోగమో తెలుసుకొనేందుకు జరిపే పరీక్షలకే వేలాదిరూపాయలు వ్యయం చేయాల్సివస్తున్నది. ప్రభుత్వం కూడా ఈ విషయంలో ప్రేక్షకపాత్ర వహించడం విచారకరం. ప్రజారోగ్యరంగంలో ఇటువంటివారిపై చర్యలు తీసుకునేందుకు ఎలాంటి నియమ నిబంధనలు రూపొందించలేదు. రెండు,మూడు దశాబ్దాలుగా ఈ విషయంలో కమిటీలు,అధ్యయనాలు సమీక్షలతో కాలం గడుపుతున్నారే తప్పసమగ్ర చట్టానికి రూపకల్పన జరగలేదు. దీంతో ఎన్నోఏళ్లు కష్టపడి నాలుగు డబ్బులు వెనుకవేసుకొని పేదరికం నుంచి కొంతమేరకైనా బయటపడిన మధ్యతరగతి కుటుంబాల్లో ఏ ఒక్కరు ఇలాంటి వ్యాధిబారిన పడి కార్పొరేట్ వైద్యాన్ని ఆశ్రయిస్తే ఉన్నదంతా ఊడ్చుకుపోయి మళ్లీ దారిద్ర్యానికి చేరువ అవుతున్నారు. దేశంలో వేలాది కుటుంబాలు ఈ సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్నాయి.ఆమాత్రం ఆర్థికస్తోమత లేనివారి పరిస్థితిమరింత దారుణంగా ఉంది.అయితే తెలంగాణ ప్రభుత్వం ఇటీవల వైద్యరంగంలో తీసుకువస్తున్న మార్పులు కొంతమేరకు సాధారణ,పేద ప్రజలకు ఊరట కలిగిస్తున్నాయనే చెప్పొచ్చు.ఇక ఏజెన్సీ ప్రాంతాల్లో పరిస్థితి దారుణంగా ఉన్నట్లు వార్తలు అందుతున్నాయి.ఆ ప్రాంతాల్లో మందులు ఉంటే డాక్టర్లు ఉండరు.డాక్టర్లు ఉంటే మందులు ఉండవు. వైద్య సిబ్బందిని ఎంత పెద్దఎత్తున నియమిస్తున్నా ఏజెన్సీ ప్రాంతాలకు పంపలేకపోతున్నారు. ఈ రాష్ట్రం ఆరాష్ట్రం అనికాదు.స్వాతంత్య్రం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటినా ప్రజారోగ్య రంగంలో కనీస వసతులు కల్పించడంలో ప్రభుత్వాలు ఘోరంగా విఫలమవుతున్నాయి. ఇప్పటికైనా పాలకులు కళ్లుతెరవాలి. ముఖ్యంగా వైద్య ఆరోగ్యశాఖ రోగులకు చికిత్సఅందించే విషయంలో శ్రద్ధ తీసుకోవాలి. పంచాయతీరాజ్, పురపాలక శాఖలు పారిశుద్ధ్యం విషయంలో పటిష్టమైన చర్యలు చేపట్టాలి. గ్రామీణ నీటి సరఫరాకు ప్రజారోగ్యశాఖ మంచినీరు కలుషితంకాకుండా జాగ్రత్త వహించాలి. ప్రజారోగ్యసంరక్షణ బాధ్యత ప్రభుత్వం మీదనే వదలకుండా ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు కూడా ఈ యజ్ఞంలో పాలుపంచుకోవాలి.

ప్రాచీన మూఢవిశ్వాసాలను అంటిపెట్టుకోక, నవ్య సత్యాల కోసం సంసిద్ధుడవై ఉండు.



స్వామి వివేకానంద

నీతిలేని వాణిజ్యం, కృషిలేని సంపద, శీలం లేని విద్య, త్యాగం లేని ఆరాధన, మానవతలేని శాస్త్ర విజ్ఞానం, నియమనిష్ఠలు లేని రాజకీయం ఇవి సామాజిక దురాచారాలు.



మహాత్మాగాంధీ

## ప్రజావాక్కు

### మోయలేని భారం!

రాష్ట్ర హైకోర్టును కర్నూలుకు తరలించాలన్న ఆలోచన సరేనది కాదు. హైకోర్టుకు వచ్చేకేసులలో రాష్ట్రప్రభుత్వానికి సంబంధించినవే 90శాతం ఉంటాయి.పాలనా రాజధాని అమరావతిలోనో,విశాఖపట్నంలోనో ఉంటే ఆయాకేసుల వాదప్రతివాదనలు,వాయిదాలకు ప్రభుత్వాధికారులు కర్నూలు వెళ్లి రావడం చాలా వ్యయప్రయాసలతో కూడుకున్న వాస్తవాన్ని విస్మరించరాదు.రాష్ట్రప్రజలందరికీ సంబంధించిన పాలనా వ్యవహారాలు, న్యాయవ్యవస్థ అన్ని ప్రాంతాల ప్రజలకు సమాన దూరంలోఉండాలికదా?అసలు కర్నూలుకు కావల్సింది ముఖ్యంగా సాగునీరు,తాగునీరు,వ్యవసాయ ఆధార పరిశ్రమలు, రవాణా, విద్య, వైద్య సదుపాయాలను మెరుగుపరచడం. వాటి కోసం పోరాటం చేయాల్సినయువత, రాజకీయ చట్రంలో ఇరుక్కుపోయి భావోద్వేగాలతో ఆందోళనకు దిగడం వలన ఎటువంటి ప్రయోజనం లేదు.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### ఆచితూచి మాట్లాడాలి

స్వర్గీయ వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి సతీమణి విజయమ్మ వైకాపా పార్టీకి దాదాపు దశాబ్దకాలంపాటు వ్యవస్థాపక అధ్యక్షురాలిగా ఉండి పార్టీ అధికారంలోకి రావడానికి ఎంతో కృషి చేశారు. ఆవిడ ఇప్పుడు ఏ స్థానంలో ఉన్నా రాజశేఖర్ రెడ్డి సతీమణిగా ప్రజల్లో గుర్తింపు,గౌరవం పొందారు.తన కుమారుని పాలనపై విలేఖరుల ప్రశ్నకు ఆవిడదాటవేత సమాధానం చెప్పడంసరి కాదు. మనసులో మాట నిజాయితీగా చెప్పిన నైజం రాజశేఖర్ రెడ్డి గారిది. అలాగే విజయమ్మ దాపరికం లేకుండా మనసు విప్పి మాట్లాడాలి. కుటుంబ విషయాలు ప్రజలకు అవసరం లేదు. కానీ తాను ఓట్లు అభ్యర్థించి పార్టీ విజయానికి కృషి చేసిన నేపథ్యంలో ప్రజలకు తన కుమారుని పాలనపై తన అభిప్రాయం చెబితే గౌరవప్రదంగా ఉంటుంది.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### అధిక నిధులు కేటాయించాలి

నూతనంగా ఏర్పడినటువంటి మున్సిపాలిటీలపై ప్రభుత్వ యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధను పెట్టాలి. మున్సిపాలిటీలలో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న విధంగా మారినది. మున్సిపాలిటీలలో డ్రైనేజీవ్యవస్థ చాలా అస్తవ్యస్తంగా ఉన్నది. అవసరం ఉన్న చోట సిసిరోడ్ల నిర్మాణం జరగడం లేదు. రోజు రావాల్సిన తాగునీరు క్రమం తప్పకుండారావడంలేదు.ప్రభుత్వం మున్సిపాలిటీల అభివృద్ధికి అధిక నిధులు విడుదల చేయాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### గ్లైఫోసేట్‌తో కేన్సర్

దేశంలో విచ్చలవిడిగా వినియోగంలో ఉన్న గ్లైఫోసేట్ వలన కాన్సర్‌పెరిగే అవకాశాలు 30శాతం ఉన్నందున దాని వినియోగాన్ని తక్షణం నియంత్రించాలన్న ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆదేశాలను కేంద్ర ప్రభుత్వం తక్షణం పాటించాలి. 2010-20 మధ్యకాలంలో ఈ హానికర కలుపు మందు వినియోగం 35 శాతం పెరగడం వల్ల ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆందోళన వ్యక్తం చేసింది. పరిశోధనల ప్రకారం దేశంలో గ్లైఫోసేట్‌ను కేవలం తేయాకు తోటల్లో కలుపు నివారణకే అనుమతులు ఇవ్వగా, వాటిని బేఖాతరు చేసి కూరగాయలు, పండ్ల తోటలు వంటి తోటల సాగుకుఅక్రమంగా వినియోగిస్తునాన్నా వ్యవసాయాధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం ఆందోళనకరం. ఈ గ్లైఫోసేట్ వాడకం వలన పంటలు విషపూరితమై ప్రజలు, పశువులు,ప్రాణాంతక కేన్సర్‌బారినపడే ప్రమాదాలు ఎక్కువగా ఉన్నాయి.దీని వాడకంపై అధికార యంత్రాంగం కఠినంగా వ్యవహరించకపోవడం ఆందోళనకరం.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ఆర్టీసీ బస్సుల్లో డిజిటల్ సేవలు

ప్రస్తుత కాలానికి అనుగుణంగా ఆర్టీసీ డిజిటల్ బాటపట్టింది. ఇప్పటివరకు ప్రయాణికులు ప్రయాణసమయంలో కండక్టర్‌కు నగదు చెల్లించి టికెట్ తీసుకోవాల్సి ఉండేది. చిల్లర సమస్యతో ప్రయాణికులు, కండక్టర్లు ఇబ్బందులు పడేవారు. పెద్ద నోటు ఇస్తే కండక్టర్లు టిక్కెట్ వెనకాల చిల్లర రాసి తర్వాత ఇచ్చేవారు. చిల్లర తీసుకోవడం మరిచిపోయి వెళ్లడం జరిగేది. ఇప్పుడు డిజిటల్ చెల్లింపులకు అనుకూలంగా కండక్టర్లకు కొత్త టిమ్స్ అందచేశారు. జేబులో డబ్బులు లేకపోయినప్పటికీ మొబైల్, ఎటిఎం కార్డు, ఖాతాలో నగదు ఉండే చాలు. గూగుల్,ఫోన్‌పే, పేటిఎం ద్వారా డబ్బులు చెల్లించి టికెట్ పొందే విధంగా కొత్తటిమ్స్ అందుబాటులోకి వచ్చాయి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### రోడ్లను బాగు చేయండి

ఈ మధ్యకాలంలో ప్రయాణం చేయాలంటే ప్రయాణికుల్లో భయం ముంచుకొస్తోంది.రాష్ట్రంనలుమూలలాఎక్కడ చూసినా రోడ్డు ప్రమాదాలు నిత్యం జరుగుతూనే ఉన్నాయి. దీనికి కారణం రోడ్ల పరిస్థితి మరీ దారుణంగా ఉండటం వల్లనే. మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టు అసలే పాడైపోయిన రోడ్లు ఆపై ఇటీవల కురిసిన వర్షాలకు దాదాపు రోడ్లన్నీ దెబ్బతిన్నాయి. కంకర తేలి రోడ్లపై ప్రయాణించలేక జనం ఎన్నో అగచాట్లు పడుతున్నారు.ఈ దెబ్బతిన్న రోడ్లకు ప్రభుత్వం నిధులు విడుదల చేసి బాగు చేయాలి.

-తూలుగు రమణారావు, విజయనగరం జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఎన్నికల కమిషన్ ప్రతిష్టను దిగజార్చొద్దు!

**శేషన్‌కు ముందుగాని ఆయన తర్వాత వచ్చిన ఎన్నికల కమిషనర్లు అంత సమర్థవంతంగా వ్యవహరించలేకపోయారనే చెప్పొచ్చు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంలో కీలకపాత్ర వహించాల్సిన ఎన్నికల కమిషన్, విశ్వసనీయత, నిష్పక్షకతలపై నీలినీడలు కమ్ముకోవడం ప్రజాస్వామ్యానికే అత్యంత ప్రమాదకరం. ఏదిఏమైనా ఎక్కడో ఒక దగ్గర ఎన్నికల నిర్వహణలో యధేచ్ఛగా జరుగుతున్న ఈ అక్రమాలకు అడ్డుకట్ట వేసే ప్రయత్నాలకు శ్రీకారం చుట్టాలి. చట్టాలు, సంస్కరణలే కాదు రాజకీయాలకు, రాగద్వేషాలకు అతీతంగా నిష్పక్షికత విశ్వసనీయతే ఊపిరిగా పనిచేసే శేషన్‌లాంటి అధికారులను నియమించనపుడే అది సాధ్యమౌతుందేమో.**

దామెర్ల సాయిబాబ

ప్రజాస్వామ్య మనుగడకు ఎన్నికలు ప్రాణం వంటివి. ఆ ఎన్నికలకు ఎన్నికల కమిషనే ఊపిరి. ధనబలం, అంగబలం ఉన్నవారేకాదు, నేరచరితులు ప్రవేశిస్తుండడంతో ఎన్నికల ప్రక్రియ ఒక ప్రహసనంగా మారిపోతుండడం ప్రజాస్వామ్యవాదులకు ఆందోళన కలిగిస్తున్నది. బడిత గలవారిదే బర్రె అన్నట్లు ఎన్ని అడ్డదారులు తొక్కి అయినా అధికారం దక్కించుకోవాలని ఆరాట పడేవారి సంఖ్య అంతకంతకు పెరిగిపోతున్నది. ఫలితంగా అధికారం, పదవులు, డబ్బున్నవారి గుత్తసొత్తుగా మారిపోతున్నాయి. దీంతో ఎన్నికల్లో అక్రమాలకు అదుపులేకుండాపోతున్నది. డబ్బులు వెదజల్లో, మద్యం ఏరులా పారించో, అవీఇవీ కాకపోతే భయపెట్టో, బతిమిలాడో, ప్రలోభపెట్టో ఏదోరకంగా ఓటర్లను తమ వైపు తిప్పుకునేందుకు సకల ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ పార్టీ, ఆపార్టీ అనికాదు. ఏదో ఒకటి రెండుతప్ప దాదాపు అన్ని రాజకీయ పార్టీలు అదేపంథాలో నడుస్తున్నాయి. అసలు రాజకీయమే జీవనంగా సాగించే నాయకులు కరవైపోయారు. తమతమ ఆస్తులను కాపాడుకునేందుకు కొందరు,విస్తరించేందుకు ఇంకొందరు, సంఘంలో గౌరవ ప్రతిష్టలుంటాయనే భావనతో మరికొందరు రాజకీయాల్లోకి ప్రవేశిస్తున్నారు. పదవులు కొనుగోలు, కోట్లాది రూపాయలు వెచ్చించడానికి వెనుకాడడం లేదు. అలాంటివారికే కొన్ని సందర్భాల్లో పార్టీలు కూడా రెడ్‌కార్పెట్‌తో స్వాగతం పలుకుతున్నాయి. ఆర్థిక,అంగబలం లేనివారు ఆ ఛాయలకు వెళ్లే పరిస్థితి కన్పించడం లేదు. ఒకపక్క కులరహిత సమాజాన్ని నిర్మిద్దామని పెద్దపెద్ద ఉపన్యాసాలిచ్చే పార్టీనేతలు టిక్కెట్లు ఇచ్చేటప్పుడు మాత్రం ఆయా ప్రాంతాల్లోవారికి ఉన్న కుల బలమెంత? ఏమేరకు సమీకరించగలుగుతారు? ఆర్థిక స్తోమత ఏమిటి? తదితర వివరాలు సమగ్రంగా సేకరించి వాటి ఆధారంగానే టిక్కెట్లు ఇస్తున్నారు.ఇక కప్పదాట్లకు అదుపేలేకుండాపోతున్నది. అధికారం, పదవులే లక్ష్యంగా ఫిరాయింపులు జరిగిపోతున్నాయి. మొన్న తెలంగాణలో ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంలో ఏకంగా స్వామిజీలు కూడా పాల్గొన్నట్లు ఆరోపణలు రావడం ప్రజాస్వామ్యవాదులే విస్తుపోతున్నారు. ఫలితంగా రాజకీయ రూపురేఖలు మారిపోతున్నాయి. పెట్టుబడి, రాబడి, తిరిగి పెట్టుబడి ఇలా ఒక విషవలయంగా మారిపోయింది. ఈ ఆరాటపోరాటల్లో కొందరు నేతలు చేయని అక్రమాలంటూ ఉండడంలేదు. తొక్కనిఅడ్డదారులు లేవు. ఇదేమీ కొత్త విషయం కాదు. అందరికి తెలిసిందే. ఎక్కడ ఎన్నికలు జరిగినా, ఎంత పెద్దఎత్తున డబ్బులు వెదజల్లుతున్నారో, మద్యం పారిస్తున్నారో అందరికి తెలిసిందే. మొన్న తెలంగాణాలో జరిగిన మునుగోడు ఉప ఎన్నికకు ఎన్ని వందలకోట్లు వెచ్చించారో బహిరంగ రహస్యమే. రాబోయే సాధారణ ఎన్నికల కోసం ఇప్పటి నుండే మందు,సామాగ్రి సమకూర్చుకుంటున్నారనే వార్తలు ప్రజాస్వామ్యవాదుల్లో ఆందోళన కలిగిస్తున్నాయి.అయితే ప్రజాస్వామ్యానికి ప్రాణపదమైన ఎన్నికల్లో అక్రమాలు జరగకుండా ఆపలేరా? స్వేచ్ఛగా ఎన్నికల్లో ఓటువేసే వాతావరణం ప్రజలకు కల్పించలేరా? డబ్బు, మద్యం పంపిణీ చేయకుండా చట్టాలు లేవా? అధికారులు లేరా? అయినా ఇంత బాహాటంగా ఎందుకు జరుగుతున్నది? తదితర ప్రశ్నలన్నింటికి జవాబు చెప్పడం కష్టతరంగా మారింది. చట్టాలున్నాయి, అధికారులు ఉన్నారు. ఎన్నికల విధానంలో సంస్కరణలు తీసుకురావాలని, చట్టాలకు మరింత పదును పెట్టాలనే డిమాండ్ చాలాకాలంగా ఉంది. అయితే ఉన్న చట్టాలను ఏమేరకు త్రికరణశుద్ధిగా అమలు చేస్తున్నారు? ఎన్నికల కమిషన్ ఏమేరకు రాగద్వేషాలకు, రాజకీయాలకు అతీతంగా నిష్పక్షపాతంగా వ్యవరిస్తున్నది? వాస్తవంగా భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని రాజకీయ ఒత్తిడిలకు లొంగకుండా రాగద్వేషాలకు అతీతంగా వ్యవహరించగలిగే స్వతంత్ర ప్రతిపత్తి హోదాతో దేశంలోని చట్టసభలకు ఎన్నికలు నిర్వహించేందుకు మన రాజ్యాంగ నిర్మాతలు కేంద్ర ఎన్నికల కమిషన్‌ను ఏర్పాటు చేశారు. 1952 నుంచి లోక్‌సభ, రాజ్యసభ, శాసనసభ ఎన్నికలు ఆ ఎన్నికల

## ఒక్క మాట

కమిషన్ నిర్వహణలోనే జరుగుతున్నాయి. ఆదిలో ఏకసభ్య కమిషన్‌గా ఏర్పడి ఆ తర్వాత త్రిసభ్య కమిషన్‌గా రూపాంతరం చెందింది.ఎన్నికల్లో ఎలా ప్రచారం చేయాలి? ఎంత డబ్బు ఖర్చు పెట్టాలి? సభలు, సమావేశాలు ఏసమయం వరకు నిర్వహించుకోవచ్చు? ఎన్ని వాహనాలు వాడాలి? తదితర విషయాల్లో స్పష్టమైన నిబంధనలతో ఎన్నికల నియమావళి రూపొందించారు. అయితే ఈ నియమావళి దాదాపు చాలాకాలం పాటు ఫైళ్లలోనే నిద్రపుచ్చారని చెప్పొచ్చు. చంద్రశేఖర్ ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు ఎన్నికల కమిషన్‌కు టి.ఎన్ శేషన్ నియామకం జరిగిన తర్వాత ఎక్కడలేని గుర్తింపు, ప్రాముఖ్యత వచ్చింది.ఒక్కమాటలో చెప్పాలంటే ఎన్నికల కమిషన్ ఒకటుందని, దానికి నియమావళి ఉందనే విషయం సాధారణ పౌరులకు అప్పుడే తెలిసింది. రాజకీయ ఒత్తిడులకు లొంగకుండా నీతినిజాయితీతో వ్యవహరిస్తే ఉన్న చట్టాలతో ఎంతవరకు చేయవచ్చునో ఆయన చేతల్లో చూపించారు. 1990 డిసెంబరు నుంచి 1996 డిసెంబరు వరకు సిఇసి పదవిలో ఉన్న టి.ఎన్ శేషన్ ఎన్నికల నిర్వహణలో పెనుమార్పులు తీసుకువచ్చారు. ఇసి స్వయం ప్రతిపత్తి సమగ్రతను నిలబెట్టారు. కొమ్ములు తిరిగిన నాయకులకు కూడా చెమటలు పట్టించారు. కొందరు నాయకులకు అయితే పగటిపూటనే కలలు తెప్పించారు. చివరకు కరెంట్ స్తంభాలకు జెండాలు కట్టాలన్నా, గోడల మీద రాయాలన్నా, వెనుకాముందు ఆలోచించాల్సిన పరిస్థితి తెప్పించారు. ఏ తప్పు చేస్తే ఏమూల నుంచి కనిపెట్టి చర్యలకు ఒడిగడతారోననే భయం అభ్యర్థుల్లోనూ, వారిని బలపరుస్తున్న అనుచరుల్లోనూ నెలకొనే పరిస్థితి తీసుకువచ్చారు. నిబంధనలకు విరుద్ధంగా ఎక్కడ ఏమాత్రం వ్యవహరించినా చర్యలు తీసుకోవడానికి ఆనాడు ఇదే అధికారులు ఏమాత్రం వెనుకంజ వేయలేదు. మొన్న బుధవారం ఎన్నికల కమిషనర్ల ఎంపికకు కొలిజీయం అనే వ్యవస్థను నెలకొల్పాలంటూ దాఖలైన ప్రజాహిత వ్యాజ్యాలను విచారిస్తూ శేషన్ గొప్పతనాన్ని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.ఎమ్ జోసెఫ్ ప్రస్తావించారు. రాజకీయ జోక్యానికి లొంగకుండా, నియమ నిబంధనలకు అనుగుణంగా నడుచుకొన్నారని అటువంటి ప్రధాన ఎన్నికల కమీషనర్ మళ్లీ రావాలని ఆయన వ్యాఖ్యానించారు. దీంతో దేశవ్యాప్తంగా శేషన్ ఎన్నికల నిర్వహణలో చేపట్టిన చర్యల గూర్చి మళ్లీ చర్చ జరుగుతున్నది. కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషన్ అంటే దేశ ప్రధానమంత్రిపై ఆరోపణలు వచ్చినా చర్యలు తీసుకునేలా ఉండాలని, అలాంటి పరిస్థితి రావాలంటే నియామక ప్రక్రియలో కేంద్రమంత్రి మండలిని మించిన వ్యవస్థ భాగస్వామ్యం ఉండాలని సర్వోన్నత న్యాయస్థానం మొన్న బుధవారం అభిప్రాయపడింది. ఎన్నికల కమిషన్ బలహీనంగా ఉంటే వ్యవస్థ కుప్పకూలిపోతుందని కూడా హెచ్చరించింది. ఎన్నికల ప్రధాన కమిషనర్, ఎన్నికల కమిషన్ర్ల నియామకానికి కొలిజీయం అనే వ్యవస్థను ఏర్పాటు చేయాలంటూ దాఖలైన పిటిషన్‌పై విచారిస్తున్న జస్టిస్ కె.ఎమ్ జోసెఫ్, జస్టిస్ అజయ్ రస్తోగి, జస్టిస్ అనిరుధ్‌బోస్, జస్టిస్ రుషికేశ్‌రాయ్, జస్టిస్ సిటి రవి కుమార్‌లతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా కొన్ని కీలక వ్యాఖ్యలు కూడా చేసింది. ఏదిఏమైనా శేషన్‌కు ముందుగాని ఆయన తర్వాత వచ్చిన ఎన్నికల కమిషనర్లు అంత సమర్థవంతంగా వ్యవహారించలేక పోయారనే చెప్పొచ్చు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంలో కీలకపాత్ర వహించాల్సిన ఎన్నికల కమిషన్, విశ్వసనీయత, నిష్పక్షికతలపై నీలినీడలు కమ్ముకోవడం ప్రజాస్వామ్యానికే అత్యంత ప్రమాదకరం. ఏదిఏమైనా ఎక్కడో ఒక దగ్గర ఎన్నికల నిర్వహణలో యధేచ్ఛగా జరుగుతున్న ఈ అక్రమాలకు అడ్డుకట్ట వేసే ప్రయత్నాలకు శ్రీకారం చుట్టాలి. చట్టాలు, సంస్కరణలే కాదు రాజకీయాలకు, రాగద్వేషాలకు అతీతంగా నిష్పక్షికత విశ్వసనీయతే ఊపిరిగా పనిచేసే శేషన్ లాంటి అధికారులను నియమించినప్పుడే అది సాధ్యమౌతుందేమో. ●

# దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు రావాలంటే..!

నల్లెల్ల రాజయ్య

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా వికలాంగుల అభ్యున్నతి కోసం కోట్లాది నిధులు కేటాయించి ఖర్చు చేస్తున్నామని ప్రతి వేదిక మీద చెప్పుకోవడం జరుగుతున్నది. కోట్లాది నిధులు ఎవరి కోటు జేబుల్లోకి చేరుతున్నాయో తెలియని అయోమయం దాపురించింది. ఏ వికలాంగున్ని పలకరించినా సమస్యలు ఏకరువు పెడుతుండటం బాధాకరంగా మారింది. తెలంగాణ ప్రభుత్వం చేసిన గొప్పపని ముప్పైఏళ్లుగా స్వతంత్రంగా ఉన్న వికలాంగుల సంక్షేమ శాఖను వివక్షతా పూరితంగా మహిళా శిశుసంక్షేమ శాఖలో విలీనం చేయడంతో పెనం మీది నుండి పొయ్యిలో పడ్డ చందమైంది. ఈ విలీనం సమస్య వికలాంగుల కాళ్లు, చేతులు కట్టేసి నోట్లోకి అన్నం ముద్దలు కుక్కినట్లవుతున్నది. రాష్ట్రస్థాయిలో వికలాంగుల నిధుల కైంకర్యం వార్తలెన్ని వచ్చినా రాజకీయ అండదండలతో ఊరేగుతున్న అధికారులు 317 జీవో ప్రకారం జిల్లాల్లోకి బదలీ అయిన ఉద్యోగులను వారికి కేటాయించిన జిల్లాలో పనిచేయనీయకుండా తన దగ్గరే ఊడిగం చేయించుకోవడం వారికే చెల్లుబాటవుతున్న విషయం విదితమే. ప్రధానంగా దివ్యాంగుల సంక్షేమ శాఖ దివ్యాంగ నిరుద్యోగ వికలాంగుల బ్యాక్ లాక్ ఉద్యోగాల భర్తీ నోటిఫికేషన్ జారీ చేయడానికి ఐదు సంవత్సరాలుగా కాలయాపన చేస్తూ దివ్యాంగుల పట్ల తీవ్ర వివక్షత కనబరుస్తున్నది. డిసెంబరు 3వ తేదీ 2021న ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం ప్రకటించిన వికలాంగుల సంక్షేమ శాఖను స్వతంత్ర శాఖగా ప్రకటించి రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ప్రత్యేక వికలాంగుల కార్యాలయాలను ఏర్పాటు చేయాలి. వికలాంగుల సంక్షేమ శాఖలో పనిచేసే సంక్షేమ అధికారితోపాటు ఉద్యోగులందరినీ వికలాంగులనే నియమించాలి. ఇలా చేయడం వల్ల వికలాంగుల సాధకబాధకాలు వికలాంగులే అర్థం చేసుకుంటారనడంలో సందేహం లేదు. తెలంగాణ వికలాంగుల సహకార సంస్థలో మూసి వేసిన యూనిట్లను తిరిగి ప్రారంభించడంతో పాటు ముప్పై మూడు జిల్లాల్లో సహకార సంస్థ



కార్యాలయాలు నెలకొల్పాలి. దీనివల్ల ప్రపంచంలో వచ్చిన నూతన టెక్నాలజీని ఉపయోగించి ఆయా వైకల్యాలను అధిగమించే ఉపకరణాలను తయారు చేసి అందించడంతోపాటు దివ్యాంగులకు అవసరమైన ఉపాధి శిక్షణలను కూడా అందించవచ్చు. ప్రభుత్వం విడుదల చేసిన, చేస్తున్న పోలీసు, ఎక్సైజ్, అగ్నిమాపక, అటవీశాఖ, భూగనులు, ట్రాన్స్‌కో,జెన్‌కో, రవాణా ఇంకా వికలాంగులు రిజర్వేషన్‌అమలు చేయని శాఖలను గుర్తించి వాటన్నింటిలో రిజర్వేషన్స్ అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలి. ఎక్కువ ఉద్యోగాలు శాఖల్లోనే ఉన్నాయి. దీనితో నిరుద్యోగ సమస్య కొంత తగ్గే అవకాశము న్నది. ప్రతి జిల్లాలో బధిరులు, అంధులు ప్రాథమిక, ఉన్నత విద్యలు చదువుకోవడానికి పాఠశాలలు, డిగ్రీకళాశాలలను ప్రారంభించాలి. అన్నిరకాల వైకల్యాల వారికి ప్రత్యేక వసతి గృహాల ఏర్పాటు చేయాలి. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, సంక్షేమ పథకాలలో రిజర్వేషన్ కచ్చితంగా అమలు జరగడానికి జిల్లా, రాష్ట్ర టాస్క్‌ఫోర్స్ కమిటీలను ఏర్పాటు చేయాలి. దివ్యాంగులకు పూర్తి స్థాయి డైరెక్టర్‌ను నియమిస్తే వారు అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలతో సంప్రదింపులు జరిపి చర్యలు గైకొనటంవల్ల దివ్యాంగుల సంక్షేమ అభివృద్ధి పునరావాస కార్యక్రమాలు త్వరగా దివ్యాంగు లకు అమలై ఎనలేని లబ్ధిని పొందే అవకాశమున్నది. ప్రభుత్వ అన్నిశాఖలకు రాష్ట్రప్రభుత్వం కేటాయించిన సాధారణ బడ్జెట్‌లో ఐదుశాతం నిధులుకేటాయించి దివ్యాంగుల సంక్షేమా భివృద్ధికి ఖర్చు చేయాలి.దివ్యాంగులకు ఆర్థిక సహాయ పథకం ప్రకటించి అమలుచేయాలి.రాష్ట్రంలోని స్థానిక సంస్థల్లో దివ్యాం గులకు నాలుగు శాతం రిజర్వేషన్ అమలు చేయాలి. పైన పేర్కొన్న సమస్యలన్నీ కూడా దివ్యాంగుల హక్కుల చట్టం 2016 పరిధిలో పరిష్కరించాల్సినవే గనుక నిరాశ, నిస్పృహలకు

# గాడి తప్పుతున్న బ్యాంకింగ్ వ్యవస్థ!

డాక్టర్ యం. సురేష్‌బాబు

దేశంలోని ప్రస్తుత సామాజిక, ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో బ్యాంకుల విలీనం, నిర్వహణ, సెక్యూరిటీ, ద్రవ్య విధానం దాని పర్యవసనాల పట్ల సగటుజీవి భయాందోళనలో ఉన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు బ్యాంకులే మూలాధారం. ద్రవ్య విధానం సజావుగా సాగాలన్నా, ప్రజలు పొదుపుబాట పట్టాలన్నా, వారి కష్టార్జితం వృద్ధి కావాలన్నా,అది భద్రంగా భవిష్యత్తు అవసరాలకు ఉపయోగపడాలన్నా బ్యాంకులే ప్రధానం. వ్యాపార, పారిశ్రామిక రంగాలకు ఆర్థిక చేయూత లభించాలన్నా బ్యాంకులే కీలకం. ఒక్కమాటలో చెప్పాలంటే ఆరోగ్యకరమైన ఆర్థిక వ్యవస్థకు బలమైన బ్యాంకులే పునాదులు. అటువంటి బ్యాంకింగ్ వ్యవస్థ దేశంలో ఇప్పుడు తీవ్రసంక్షోభంలో ఉంది. ముఖ్యంగా ప్రభుత్వ రంగ బ్యాంకుల ఉనికి ప్రశ్నార్థకమయింది. ఇటీవల బ్యాంకింగ్ రంగంలో వెలుగుచూస్తున్న వరుస పరిణామాలు ఇందుకు నిదర్శనం. ఒకవైపు బ్యాంకుల మనుగడే ప్రశ్నార్థకం చేస్తూ లాభాలను హరిస్తున్న మొండిబకాయిలు, మరోవైపు మోసగాళ్లతో చేతులు కలిపి ప్రతిష్టను దిగజారుస్తున్న ఇంటి దొంగలు, ఇంకోవైపు ప్రభుత్వ విధానాలు, బ్యాంకర్ల నిర్ణయాలతో దెబ్బతింటున్న ఖాతాదారుల విశ్వాసం, ఇంకా వేధిస్తున్న మూలధనం కొరత వెరసి బ్యాంకింగ్ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టాయి.ఇక బడా కార్పొరేట్ల మోసాలకు బ్యాంకుల్లోని ఉన్నతస్థాయి సిబ్బంది అండగా నిలబడుతుండడం, అలాగే ప్రభుత్వాలు కార్పొరేట్ కేటుగాళ్లపై ఉదాసీన వైఖరి, బడా పారిశ్రామికవేత్తలకు రుణభారం రైటాఫ్ చేయడంతో బ్యాంకుల నష్టాల్ని మరింతగా పెంచుతున్నాయి. భారత్‌లో బ్యాంకుల విలీనం ఇది కొత్తేమీకాదు. అయితే ముందెప్పుడూ ఇంత భారీస్థాయిలో, కేవలం ప్రభుత్వరంగ బ్యాంకులకు మాత్రమే పరిమితమై విలీన ప్రక్రియ చేపట్టలేదు. 1969 జులై 20, అతి పెద్ద 14 వాణిజ్య బ్యాంకులను భారత ప్రభుత్వం జాతీయం చేసింది.వ్యవసాయం, చిన్న పరిశ్రమలు, ఎగుమతులు, పారిశ్రామికీకరణకు ఊతమిచ్చేందుకు, బలహీనవర్గాలను బలోపేతం చేసేందుకు ఆ చర్య తీసుకుంది. బ్యాంకుల జాతీయికరణ, 1991లో చేపట్టిన తర్వాత బ్యాంకింగ్ వ్యవస్థ దేశ ఆర్థికవ్యవస్థకు వెన్నెముకగా మారింది. వినియోగదా రులు, పెట్టుబడిదారుల్లో గొప్ప విశ్వసనీయతను సంపాదించు కుంది. పిఎస్‌బిల సంఖ్య తగ్గిపోవడం వల్ల మానవ వనరులు, ఉద్యోగకల్పన, ఆర్థికాభివృద్ధి వంటి వాటికి కొన్ని స్వల్పకాలిక, మరికొన్ని దీర్ఘకాలిక ప్రతికూలతలు ఎదురవ్వొచ్చు. పిఎస్‌బిల విలీనం ఉద్దేశం ఏంటన్న దానిపై పూర్తి స్పష్టత లేదు. బ్యాంకులను లాభాల్లోకి తీసుకురావడం కోసమో లేక పెట్టుబడుల అవసరాలు తీర్చేందుకు ఈ నిర్ణయం తీసుకోలేదు. స్వల్పకాలికంగా ఎదురయ్యే ప్రతికూలతల్లో ప్రధానమైనది మానవ వనరులపై పడే ప్రభావమే. సంస్కృతిపరంగా, కార్యకలాపాలపరంగా ఆయా బ్యాంకుల మధ్య ఉండే తేడాలకు తగ్గట్టు సర్దుకుపోవడం ఉద్యోగుల వైఖరి ఎలా ఉంటుందన్న దాన్ని పరిగణనలోకి తీసుకో కుండా విలీన నిర్ణయం తీసుకు న్నారు. ఎస్‌బిఐ, దాని అనుబంధ ప్రాంతీయ బ్యాంకుల



విలీనంతో పోలిస్తే ఇప్పుడు జరగబోయే విలీనం పూర్తి భిన్నంగా ఉంటుంది. ఎస్‌బిఐ, దాని అనుబంధ బ్యాంకుల వ్యవహారాలు, సంస్థాగత నిర్మాణం ఒకేలా ఉండేవి. కానీ ఇప్పుడు పిఎస్‌బిల విషయంలో అలాకాదు.నిరర్థక ఆస్తులు, మొండిబకాయిల సమస్యలను నియంత్రించేందుకు బ్యాంకుల సామర్థ్యాన్ని పెంచేందుకు విలీనం ఉపయోగపడుతుందా? అనేది మరో పెద్దప్రశ్న. ప్రపంచ వ్యాప్తంగా ఒకదాని తరువాత మరొక ఆర్థిక వ్యవస్థ కుప్పకూలుతున్నప్పటికీ మనదేశంలో బ్యాంకులు ప్రభుత్వరంగంలో ఉండడంతో సంక్షోభం ప్రభావం కనిపించలేదు. ఒకవైపు అమెరికా తన ఆర్థికవ్యవస్థను కుప్పకూలిన బ్యాంకింగ్ రంగాన్ని కాపాడుకోవడానికి పెద్దఎత్తున బెయిల్ అవుట్ ప్యాకేజీ లను ప్రకటిస్తున్న సమయంలో మన ఆర్థికవ్యవస్థ నామమాత్ర మైన నష్టంతో బయటపడింది. ఆకాలంలో మన బ్యాంకులు లాభాలను ఆర్జించడంతో ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా నిధులను ఖర్చు చేశాయి. వ్యవసాయ రుణాలు పెద్దఎత్తున ఇవ్వ డంతోపాటు చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు భారీగా నిధులు అందుబాటులోకి తీసుకొచ్చాయి.పంటలసాగుకుబ్యాంకులు విరివిగా లోన్లు ఇవ్వాలని కలెక్టర్ బ్యాంకర్లను ఆదేశిస్తున్నా ఏ బ్యాంక్‌కూడా రైతులకు వంద శాతం పంట రుణాలివ్వడం లేదు. 2021-22 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పంట రుణాల కోసం రెండు తెలుగు రాష్ట్రాల్లో రెండు లక్షల యాభైవేల మందికి రూ.6,400 కోట్ల రుణాలివ్వాలని టార్గెట్ పెట్టుకోగా, 3,108 కోట్ల రుణాలను మాత్రమే ఇచ్చారు.49 శాతం మాత్రమే లక్ష్యాన్ని సాధించారు. 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 6,600.41 కోట్ల రుణాలు ఇవ్వాలని టార్గెట్‌పెట్టుకున్నారు.కానీ ఇచ్చింది 54శాతం. రెండు రాష్ట్ర ప్రభుత్వాలు అగ్రికల్చర్ సబ్సిడీలు అన్నీతీసేశాయి. వ్యవసాయపరంగా రైతులకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రైతుబంధు, రైతు భరోసా మినహా ఎలాంటి స్కీంలు వర్తించడంలేదు. యంత్ర లక్ష్మి విత్తనాలు,ఎరువులు, పిండిసంచులు,వ్యవసాయ పరికరాలు, టార్పాలిన్లు,డ్రిప్, స్ప్రింక్లర్లు తదితర వాటికి సబ్సిడీబంద్‌పెట్టింది. దీంతో రైతులకు వీటి ఖర్చులు కూడా భారంగా మారాయి. క్లస్టర్ హైరింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తామని చెప్పి మూడు సంవత్సరాలవుతుంది. ఇంతవరకు అమలుపరచలేదు.ఇప్పుడు డ్రోన్లు ఇస్తామని చెపుతున్నారు.ఇక సన్నకారు రైతులకు పథకాలు వర్తించడం లేదు. ప్యాక్‌హౌస్ లాంటివి విస్తున్నారు. నేషనల్ లైవ్ స్టాక్ మిషన్, పౌల్ట్రీ గేదెల పెంపకానికి డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్టు సబ్మిట్ చేయాలి. అలాగే ఫార్మర్ ప్రొడ్యూజర్ ఆర్గనైజేషన్ అయిఉండాలి. ఆర్‌బిఐ విడుదల చేసిన నివేదిక ప్రకారం ఆ కాలంలో దాదాపుగా అన్ని బ్యాంకులు నూరుశాతం లక్ష్యాలను సాధించాలి. ముఖ్యంగా బ్యాంకులలో పనిచేసే సిబ్బంది మేనేజర్ పైస్థాయిలో పనిచేసేవారి పనిమరింత సంక్లిష్టంగా మారింది. టార్గెట్లు ఒకవైపు, పనిభారం మరోవైపు, కిందిస్థాయి సిబ్బందితో తలనొప్పి, ఎక్సిక్యూటివ్ లెవెల్‌లో ఉన్న సిబ్బందికి కొత్త సాంకేతిక విషయంపై అవగాహన లేకపోవడం. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్,మెషిన్ లార్నింగ్, డేటా సైన్సు,అనలిటిక్స్, సైబర్ సెక్యూరిటీపై అవగాహన లేకపోవడం, పునశ్చరణ లేక అగమ్యగోచరంగా తయారైంది. వీటికితోడు క్యాష్‌లెస్ ట్రాన్స క్షన్స్అలాగే సైబర్ మోసాలకు, ఓటిపి ద్వారా నష్టపోయిన ఖాతాదారులు ప్రతిరోజూ బ్యాంకుని సంప్రదిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ఆర్థికరంగనిపుణులతో తక్షణమే కమిటీ వేసి బ్యాంకింగ్ వ్యవస్థను గాడిలో పెట్టాలి. ●

# వైద్య విద్యార్థులు జీన్స్, టీ షర్టులు వేసుకోవద్దు

## డ్రెస్‌కోడ్ నిర్దేశిస్తూ డిఎఇ ఆదేశాలు

## ముఖాధారిత హాజరు విధానం అమలు

**విజయవాడ,డిసెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** వైద్య,విద్యార్థులు జీన్స్ ఫ్యాంట్లు.టీషర్టులు ధరించకూడదని రా ష్ట్ర,వైద్య విద్య సంచాలక కార్యాలయం(డీఎంఈ) ఆదేశించింది.ఎట్టి పరిస్థితుల్లో ఈ ఆదేశాలు అమలు చేయాలని స్పష్టం చేసింది.అసిస్టెంట ,అసోసియేట్, ప్రొపెసర్లు.వైద్య విద్యార్థినులు చీర లేని పక్షంలో చుడీదార్లు మాత్రమే ధరించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది.డీఎంఈ కార్యాలయవలో జరిగిన వారంతపు సమీక్షలో ఈ నిర్ణయం తీసుకున్నారు.ఈ నిర్ణయానికి సంబంధించి తీసుకున్న నిర్ణయాలతో బోధనాసుపత్రులకు పంపించారు.ఎంబీబీఎస్,పీజీ విద్యార్థులు నీట్‌గా ఉండే దస్తులు ధరించాలి.గడ్డం గీసుకోవాలి మహిళలు జుట్టు వదిలేయడం కుడా అనుమతించేది లేదని ఈ ఉత్తర్వులో తెలిపారు.విద్యార్థులు కచ్చితం ఫార్మల్స్ ధరించాల్సి వుంటుంది. స్టెత్ స్కోపు,,యాప్రాన్‌ను ధరించాలని సూచించింది.నిజానికి మొదటి నుంచి వైద్య కళాశాలల్లో ఈ డ్రెస్‌కోడ్ అమలులో ఉంది.అయితే వైద్యకళాశాలల యాజమాన్యాలు ఈ విషయంలో స్పందించకపోవడంతో వైద్య విద్యార్థులు.విద్యార్థినిలు తమకు తొచిన దుస్తులు ధరిస్తున్నారు.కొన్ని వైద ్యకళాశాలల్లో విద్యార్థినిల ధరించే దుస్తులపై రోగుల నుంచి అభ్యంతరాలు వచ్చాయి.ఇదే సందర్భంలో విద్యార్థుల ఆహర్యంపైన విమర్శలు వచ్చాయి.

వీటన్నింటిపై డీఎంఈ వారంతపు సమావేశంలో లోతుగా సమీక్షను నిర్వహించారు.పారా మెడికల్ సిబ్బంది.విద్యార్థులకు డ్రెస్‌కోడ్ అంశాలు వర్తిస్తాయి.బోధనాస్పత్రులకు వచ్చే ఇన్‌పేషంట్లుగా చేర్పు ఓవాల్సి వస్తే, సహయకులు లేరని తిరస్కరించొద్దని తెలిపింది.

ముఖ ఆధారిత విధానాన్ని అమలు చేయాలని డీఎంఈ డాక్టర్ వినోద్‌కుమారఘ్ భోధనాస్పత్రులు సూపరింటెండ్లు ,ప్రిన్సిపాళ్ళకు ఆదేశాలిచ్చారు.

# జగన్మోహనరెడ్డి పరిపాలన రాష్ట్రానికి పట్టిన ఖర్మ

## టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్



జగ్గయ్యపేట మండలం తిరుమలగిరిలో ఇదేం ఖర్మ బాబు కరపత్రాలు ప్రదర్శిస్తున్న టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్.

**జగ్గయ్యపేట, డిసెంబర్ 2, ప్రభాతవార్త :** ఆంధ్రరాష్ట్రంలోని అన్ని వ్యవస్థలను నిర్వీర్యంచేస్తూ, ప్రజావ్యతిరేక విధానాలతో నియంతలా పరిపాలిస్తున్న వైఎస్ జగన్మోహనరెడ్డి గురించి ప్రజలు ఈసడించుకుంటున్నారని, రాష్ట్రానికి పట్టిన ఖర్మగా భావిస్తున్నారని టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని తిరుమలగిరి, చిల్లకల్లు గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన ఇదేం ఖర్మ బాబు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వైఎస్ఆర్‌సిపి మూడున్నరేండ్ల పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, నిత్యావసరాల ధరలు దారుణంగా పెంచివేశారని, యువతకు ఉపాధి కల్పనలు లేవని, రైతులు అన్ని రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని, కొత్త పరిశ్రమలు, ఐటి సంస్థలు రాష్ట్రానికి రాలేదని, ఆడపిల్లలకు రక్షణ లేకుండా పోయిందని, దిశ యాప్ ఏర్పాటుచేసినట్లు గొప్పగా చెప్పుకునే సిఎం అది ఎలా ఉపయోగపడిందో చెప్పాలని రాజగోపాల్ డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కట్టా వెంకటనరసింహారావు, నాయకులు దర్శి నరసింహారావు, గుమ్మ మధు, గుండు కిషోర్, గుడారు నాగార్జున గుమ్మా వెంకటేష్, పసుపులేటి శ్రీనివాసరావు, కనుకుర్తి శ్రీనివాసరావు, కారుపాటి డేవిడ్, కరిసె రవి, కాశినేడు బుచ్చిబాబు, కరిసే సల్మాన్, ఆళ్ళ వీరబాబు పాల్గొన్నారు.



డిఆర్ఎం రమణారెడ్డిని గౌరవ పూర్వకంగా కలిసిన రైల్వే ఎస్పీ కె.చౌడేశ్వరి

## రైల్వే ప్రయాణికుల రక్షణకై సమన్వయంతో పనిచేద్దాం - డిఆర్ఎం రమణారెడ్డి

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 2 ప్రభాతవార్త** రైలు ప్రయాణికుల రక్షణ, భద్రతలను దృష్టిలో ఉంచుకుని రైల్వే, జిఆర్‌పి విభాగాల కలిసి సమన్వయంతో పనిచేయవలసిన అవసరం, బాధ్యత ఎంతైనా ఉందని గుంతకల్లు డివిజనల్ రైల్వే మేనేజర్ కె.వెంకటరమణారెడ్డి, తాజాగా రైల్వే ఎస్పీగా బాధ్యతలు చేపట్టి కె.చౌడేశ్వరితో అన్నారు. గుంతకల్లు రైల్వే పోలీసు జిల్లా ఎస్పీగా బుధవారం బాధ్యతలు చేపట్టిన అధికారిణి చౌడేశ్వరి, శుక్రవారం స్థానిక రైల్వే డిఆర్ఎం కె.వెంకటరమణారెడ్డిను, గౌరవ పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు గుంతకల్లు రైల్వే డివిజన్‌లో క్రైంరేట్, పరిస్థితుల గురించి విపులంగా చర్చించారు. రైల్వే ప్రయాణికుల రక్షణ, భద్రతలకై అధిక ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉంటుం దన్నారు. మహిళా ప్రయాణికుల రక్షణను దృష్టిలో ఉంచుకుని గట్టి బందోబస్తును ఏర్పాటు చేయాలని, రైల్వే డివిజన్ పరిధిలో ఒక్కో ప్రాంతంలో ఒక్క విధంగా నేరాల పరిస్థితులు ఉన్నాయన్నారు.

# విద్యుదాఘాతంతో ఏనుగు మృతి

**బంగారుపాళ్యం, డిసెంబర్ 2 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం మొగిలివారిపల్లి అటవీ ప్రాంతంకు సమీపంలో శుక్రవారం విద్యుత్‌ఘాతంకు గురై ఓ ఏనుగు మృతి చెందింది. గ్రామానికి చెందిన గాలి ఏకోధరనాయుడు మామిడితోట ప్రక్కన వున్న కుంటబయలు ప్రాంతంలో విద్యుత్ ట్రాన్స్‌ఫారంను ట్రాన్స్‌కో అధికారులు ఏర్పాటు చేశారు. టేకుమంద సబ్‌స్టేషన్ నుండి 11 కెవి విద్యుత్ సరఫరా కామాక్షిపురం వరకు ఏర్పాటు చేయగా కుంటబయలు వద్ద ఈ 11 కెవికి ట్రాన్స్‌ఫారంను ఏర్పాటు చేశారు. సమీప అటవీ ప్రాంతం నుండి ఓ ఒంటరి ఏనుగు ఈ ట్రాన్స్‌ఫారంను ధ్వంసం చేయడానికి ప్రయత్నించింది. ఆ సమయంలో విద్యుత్ సరఫరా వుండటంతో విద్యుత్ షాక్‌కు గురై ఏనుగు మృత్యువాత పడింది. ఈ సంఘటన గురువారం రాత్రి చోటు చేసుకోగా అటువైపుగా ఎవరు వెళ్ళకపోవడంతో శుక్రవారం మధ్యాహ్నం పశువుల కాపర్లు మృతి చెందిన ఏనుగును గుర్తించారు. వెంటనే ఏనుగు మృతి చెందిన సమాచారంను అటవీశాఖ అధికారులకు తెలియజేశారు. పలమనేరు ఎఫ్‌ఆర్‌ఓ నయిఆలీ, చిత్తూరు ఎఫ్‌ఆర్‌ఓ బాలకృష్ణారెడ్డి, ఫారెస్టర్లు శివకుమార్, రమేష్, సుకుమార్, ఇతర సిబ్బంది సంఘటనా స్థలంకు చేరుకొన్నారు. మృతి చెందిన ఏనుగును పరిశీలించి సమాచారంను డిఎఫ్‌ఓ చైతన్యకుమార్‌రెడ్డికి తెలియజేశారు. వెంటనే డిఎఫ్‌ఓ చైతన్యకుమార్‌రెడ్డి, బంగారుపాళ్యం సర్కిల్ ఇన్స్‌పెక్టర్ నరసింహారెడ్డి, తహసిల్దారు బెన్నురాజ్‌లు మొగిలివారిపల్లికి చేరుకొని మృతి



మృతి చెందిన ఏనుగును పరిశీలిస్తున్న డిఎఫ్‌ఓ చైతన్యకుమార్‌రెడ్డి, ఇతర అధికారులు.

చెందిన ఏనుగును పరిశీలించారు. విద్యుత్‌ఘాతంతోనే ఏనుగు మృతి చెందిందని శనివారం తిరుపతి ఎస్వీ జూ అధికారులు పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం మృతి చెందిన ఏనుగును ఖననం చేయనున్నట్లు డిఎఫ్‌ఓ చైతన్యకుమార్‌రెడ్డి తెలిపారు. ఏనుగు మృతి చెందిన విషయం తెలియగానే పరిసర గ్రామస్తులు అధిక సంఖ్యలో అక్కడికి చేరుకొని మృతి చెందిన ఏనుగుకు పూజలు నిర్వహించారు. పంట నష్టపరిహారం పెంపుకు చర్యలు: డిఎఫ్‌ఓ చైతన్యకుమార్‌రెడ్డి ఏనుగుల దాడుల వల్ల తమ పంటలు పూర్తిగా ధ్వంసం అవుతున్నాయని పరిహారం తగు రీతిలో అందించడం లేదని రైతులు జిల్లా అటవీ శాఖ అధికారి చైతన్యకుమార్‌రెడ్డికి విన్నవించారు. పంట నష్టపరిహారం పెంపు విషయమై ప్రభుత్వం చర్యలు తీసుకొంటుందని డిఎఫ్‌ఓ రైతులకు చెప్పారు. ఇప్పటికే తమిళనాడు, పశ్చిమబెంగాల్, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల్లో పంట నష్టపరిహారంపై ఆధ్యాయనం చేసి రైతులు ఆశించిన స్థాయిలో పరిహారం అందిస్తున్నారన్నారు. 2004లో ప్రభుత్వం నిర్ణయించిన పంట నష్టపరిహారం మేరకే ప్రస్తుతం నష్టపరిహారం అందిస్తున్నామని ఈ పరిహారం పెంపు విషయంపై ప్రభుత్వం దృష్టి సారించిందని పేర్కొన్నారు. అలాగే అటవీ సమీప ప్రాంతాల్లో విద్యుత్ తీగలు, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ఎత్తు పెంపు విషయంపై ట్రాన్స్‌కో అధికారులు చర్యలు తీసుకోవాలని ట్రాన్స్‌కో ఎఇ రామిరెడ్డికి డిఎఫ్‌ఓ సూచించారు.

# సిఎం జగన్మోహన్‌రెడ్డిని ఇంటికి పంపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ హెచ్చరికలు

**కావలి(నెల్లూరు), డిసెంబరు 2 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని ఇంటికి పంపించేందుకు రాష్ట్ర ప్రజలు సంసిద్ధంగా వున్నారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ హెచ్చరికలు చేశారు. శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లాలోని కావలి పట్టణ స్పందన కళ్యాణమండపంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రామకృష్ణ మాట్లాడారు. రాష్ట్రంలో రైతులు, ఆక్వా రైతులు, కార్మికులు, ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. అభివృద్ధిని ఈ ముఖ్యమంత్రి విస్మరించారన్నారు. సియం జగన్‌రెడ్డికి రాష్ట్ర ప్రజలు తగిన బుద్ది చెప్పేందుకు సిద్దంగా వున్నారన్నారు. పోలవరంను చూసేందుకు వెళ్తున్న మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని వెళ్లనీయకుండా అడ్డుకోవడం దారుణమని, మంచిపద్దతి కాదని హెచ్చరించారు. ఈ ప్రభుత్వ పాలనలో రైతులు సంక్షోభంలో చిక్కుకొని తల్లడిల్లిపోతున్నారన్నారు. అకాల వర్షాలకు వేలాది ఎకరాలు దెబ్బతిన్నాయన్నారు. రైతుల్ని ఆదుకోలేదన్నారు. గోదావరి జిల్లాలో పండిన ధాన్యాన్ని కొనుగోలు చేయకపోవడంతో అక్కడ రైతులు గగ్గోలు పెడుతున్నారన్నారు. టిడ్కో గృహాలు లబ్దిదారులకు ఇప్పటికైనా కట్టబెట్టాలని ఈ ముఖ్యమంత్రిని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఆక్వా రైతులు క్రాప్ హాలిడే ప్రకటిస్తామనడం రాష్ట్ర ప్రభుత్వానికి సిగ్గుచేటైన విషయమన్నారు. ఆదాయ వనరులు తెచ్చి పెట్టే ఆక్వా రంగం ముఖ్యమంత్రి అనాలోచిత చర్యల వల్ల కుదేలైందన్నారు. ముఖ్యమంత్రి ఉలిక్కిపాటు పడుతున్నారన్నారు. ఉపాధ్యాయుల్ని ఎన్నికల విధుల నుంచి తప్పించడం అందుకు నిదర్శనమన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఈ ప్రభుత్వ పోకడల్ని తీవ్ర స్థాయిలో వ్యతిరేకిస్తున్నారన్నారు. రానున్న ఎన్నికలలో వారి వల్ల తన ప్రభుత్వానికి ముప్పు వాటిల్లుతుందన్న భయంతో సియం జగన్‌రెడ్డి భయపడుతూ ఉపాధ్యాయులను విధుల నుంచి తప్పించారన్నారు. జగనన్న ఇళ్ల లబ్దిదారులకు ఒక్కొక్కరికి ఐదు లక్షల నిధులు కేటాయించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ డిమాండ్ చేశారు. డిసెంబరు 5వ తేదిన టిడ్కో ఇళ్లను లబ్దిదారులకు అందజేయాలని, 12వ తేదిన రైతులను ఆదుకోవాలని సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన హెచ్చరికలు చేశారు.ఈ ధర్నా కార్యక్రమాలలో ప్రజలు, రైతులు, కార్మికులు, ఉద్యోగులు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు.ఈ ప్రభుత్వానికి కళ్లు తెరిపించాలన్నారు. ఈ సమావేశంలో సిపిఐ నెల్లూరు జిల్లా కార్యదర్శి దామా అంకయ్య మాట్లాడుతూ కావలి నియోజకవర్గంలో వైసిపి నేతల అరాచక పాలనపై ధ్వజమెత్తారు. ఈ సమావేశంలో సిపిఐ కార్యదర్శివర్గ సభ్యులు పి.జగదీష్, రైతు సంఘం నాయకులు బలిజేపల్లి వెంకటేశ్వర్లు, తదితర నేతలు పాల్గొన్నారు.

# రాష్ట్రం మీదుగా నాందేడ్ - యశ్వంతపూర్‌లకు ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 2 ప్రభాతవార్త** ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే నాందేడ్-యశ్వంతపూర్-నాందేడ్‌ల మధ్య ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపారు. నాందేడ్ నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 07093 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 05, 12, 19, 26 తేదీల్లో ప్రతి సోమవారం మధ్యాహ్నం 1:5 గంటలకు నాందేడ్ నుంచి బయల్దేరి మరుసటిరోజు ఉదయం 11:00 గంటలకు యశ్వంతపూర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో యశ్వంతపూర్ నుంచి నాందేడ్ వెళ్లే నెంబర్ 07094 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులు ఈ నెల 06, 13, 20, 27 తేదీల్లో ప్రతి మంగళవారాల్లో సాయంత్రం 4:15 గంటలకు యశ్వంతపూర్ నుంచి బయల్దేరి మొదటి రోజు మధ్యాహ్నం 1:00 గంటలకు నాందేడ్ చేరుకుంటుంది. మార్గ మధ్యంలో ఈరైళ్లు పూర్ణా, పర్భనీ, గంగాఖేర్, పర్లివైనాడ్, లాతూర్‌రోడ్, ఉద్గీర్, భల్కీ, బీదర్, హుమ్నాబాద్, గుల్బర్గా, వాడి, రాయచూరు, మంత్రాలయం, ఆధోని, గుంతకల్లు, అనంతపురం, ధర్మవరం, హిందూపురం, యలహంక రైల్వే స్టేషన్‌లో నిలుస్తాయి. హైదరాబాద్ నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 07265 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 06, 13, 20, 27 తేదీల్లో ప్రతి మంగళవారం రాత్రి 9:05 గంటలకు హైదరాబాద్ నుంచి బయల్దేరి బుధవారం ఉదయం 10:50 గంటలకు యశ్వంతపూర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో యశ్వంతపూర్ నుంచి హైదరాబాద్ వెళ్లే నెంబర్ 07266 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 07,14, 21, 28తేదీల్లో ప్రతి బుధవారం మధ్యాహ్నం 3:50 గంటలకు యశ్వంతపూర్ నుంచి బయల్దేరి, గురువారం తెల్లవారు జామున 5:45 గంటలకు హైదరాబాద్ చేరుకుంటుంది. మార్గ మధ్యంలో ఈ రైళ్లు సికింద్రాబాద్, కాచిగూడ, ఉందానగర్, షాద్‌నగర్, జడ్చర్ల, మహబూబ్ నగర్, వనపర్తిరోడ్, గద్వాల, కర్నూలు, ద్రోణాచలం(డోన్), అనంతపురం, ధర్మవరం, హిందూపురం, యలహంక, రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి. అలాగే సికింద్రాబాద్ నుంచి యశ్వంతపూర్‌కు వెళ్లే మరో నెంబర్ 07233 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 08, 15, 22, 29 తేదీల్లో ప్రతి గురువారం రాత్రి 9:45 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి, శుక్రవారం ఉదయం 10:50 గంటలకు యశ్వంతపూర్ చేరుకుంటుంది.

తిరుగు ప్రయాణంలో యశ్వంతపూర్ నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్07234 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 09, 16, 23, 30 తేదీల్లో ప్రతి శుక్రవారం మధ్యాహ్నం 3:50 గంటలకు యశ్వంతపూర్ నుంచి బయల్దేరి శనివారం తెల్లవారు జామున 4 : 15 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మధ్యంలో, కాచిగూడ, ఉందానగర్, షాద్‌నగర్, జడ్చర్ల, మహబూబ్‌నగర్, వనపర్తిరోడ్, గద్వాలా, కర్నూలు, ద్రోణాచలం (డోన్), అనంతపురం, ధర్మవరం, హిందూపురం, యలహంక రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

# రాష్ట్రపతి పర్యటనకు భారీ భద్రత

## రేపు విజయవాడ రాక

**గన్నవరం, డిసెంబర్ 2, ప్రభాతవార్త :** భారత రాష్ట్రపతి ద్రౌపతిముర్మ్ము ఈనెల 4వతేదీ కృష్ణాజిల్లాలో పర్యటించనున్నారు. ఇటీవల రాష్ట్రపతిగా ఎన్నికైన ద్రౌపతిముర్మ్ముకు రాష్ట్రప్రభుత్వం తరుపున పౌరసన్మాన కార్యక్రమంలో ఏర్పాటు చేసారు. ఇందుకోసం పోరంకిలోని మురళీ రిసార్ట్స్‌లో రాష్ట్రపతి సన్మాన ఏర్పాట్లు చేస్తున్నారు. 4వతేదీ ఆదివారం ఉదయం 7.55 గంటలకు డిల్లీ లో వాయుసేన ప్రత్యేక విమానంలో బయలుదేరి ఉదయం 10.15 గంటలకు గన్నవరం విమానాశ్రయానికి చేరు కుంటారు. ఇక్కడ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్, పలువురు ప్రజాప్రతినిధులు, అదికారులు రాష్ట్రపతికి స్వాగతం పలుకుతారు. అనంతరం 10.30గంటలకు గన్నవరం విమానాశ్రయం నుండి బయలు దేరి 11గంటలకు విజయవాడలోని రాజ్‌భవన్‌కు చేరుకుంటారు. 11.30గంటల ఇక్కడి నుండి రోడ్డుమార్గాన బయలుదేరి 11.45కి పోరంకిలోని మురళీరిసార్ట్స్‌కు వెళతారు. 12.30గంటల వరకు సన్మాన కార్యక్రమం ఉంటుందని అధికారులు తెలిపారు. భోజనం అనంతరం మద్యాహ్నం 1.45కు అక్కడి నుండి బయలుదేరి 2.15గంటలకు గన్నవరం విమానాశ్రయానికి చేరుకుని వాయుసేన విమానంలో విశాఖపట్నం వెళతారు. రాష్ట్రపతి పర్యటన సందర్భంగా కట్టుదిట్టమైన బద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు కృష్ణాజిల్లా కలెక్టర్ రంజిత్‌బాషా తెలిపారు. రాష్ట్రపతికి గాడ్‌ఆఫ్ హానర్, జాతీయగీతాలాపన,



గన్నవరం విమానాశ్రయంలో రాష్ట్రపతి ఏర్పాట్లు పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పీ తదితర అధికారులు

ఈమేరకు శుక్రవారం ఉదయం గన్నవరం విమానాశ్రయంతోపాటు, రాష్ట్రపతి రాకపోకలు సాగించే రోడ్డుమార్గాలను, సన్మానం జరిగే వేదిక తదితర ప్రాంతాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేసారు. ప్రోటోకాల్ ఏర్పాట్లు పక్కాగా ఉండాలని అదేశించారు. కోవిడ్‌ప్రోటోకాల్ పాటిస్తూ టెస్టులు చేయాలని, ఫైర్‌సేఫ్టీ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. అధికారులు సమన్వయంతో పనిచేసి రాష్ట్రపతి పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. జిల్లాఎస్పీ జాషువా మాట్లాడుతూ పోలీస్‌బ్యాండ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సన్మాన కార్యక్రమానికి వచ్చే అహ్వానితులు గంట ముందుగానే వేదిక వద్దకు రావాలని సూచించారు. రాష్ట్రపతి పర్యటన సాగే రహదారుల్లో గట్టిబందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈకార్యక్రమంలో ఇంటిలిజెన్స్ ఏఎస్‌డి శశిధర్‌రెడ్డి, ఏలూరు జిల్లా ఎస్పీ రాహుల్‌దేవ్‌వర్మ, జేసి అపరాజితసింగ్, ప్రోటోకల్ డైరెక్టర్ బాలసుబ్రమణ్యారెడ్డి, ఏయిర్‌పోర్ట్ అధికారి లక్ష్మీకాంత్‌రెడ్డి, ఎస్కార్ట్ అధికారి మేరీప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

# 'పోలవరం' పై చంద్రబాబు ప్రగల్భాలు ఏమిటి?

## 'పోలవరం'లో కమిషన్లు దండుకున్న వైఎస్సార్సీ, టిడిపి

## సాగునీటి ప్రాజెక్టులపై రౌండ్ టేబుల్ సమావేశానికి సిద్ధమా?

## బిజెపి రాజ్యసభ సభ్యుడు జివిఎల్ డిమాండ్



**ప్రభాతవార్త, విశాఖపట్నం:** పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి అయ్యే ఖర్చు అంతా కేంద్ర ప్రభుత్వం ఇస్తుంటే మధ్యలో చం ద్రబాబు ప్రగల్భాలు ఏంటని బీజేపీ రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు ప్రశ్నించారు. శుక్రవారం నగర పార్టీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం అధినేతపై హాట్ కామెంట్స్ చేశారు. ఉత్తరాంధ్రలో దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో వంశధార, తోటపల్లి, దక్షిణాంధ్రలో వెలుగోలు ప్రాజెక్టులు సంగతి ఏంటని ప్రశ్నించారు. చంద్రబాబు తన హాయంలో నీటి ప్రాజెక్టుల కోసం చేసిందేమీ లేదన్నారు. రాష్ట్రంలోని మూడు ప్రాంతాల్లోని నీటి ప్రాజెక్టులపై బీజేపీ రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించి నివేదికలు తయారు చేశామని, వీటి అభివృద్ధికి మీరు చేసిందేంటో చర్చకు సిద్ధమా అని నిలదీశారు. రాష్ట్రంలో భూ కుంభకోణాల్లో రాజకీయ నేతల పాత్ర సుస్పష్టమన్నారు. దీనిపై టీడీపీ, వైసీపీ చర్చకు రావాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయంలో రెండు పార్టీలు దోషులే అని ఆరోపించారు. విశాఖ భూ కుంభకోణంపై రెండు ప్రభుత్వాలు సిట్‌లు ఏర్పాటు చేసి వాటి నివేదికలను మాత్రం బహిర్గతం చేయడం లేదని ఎద్దేవా చేశారు. రాష్ట్ర మంత్రి ధర్మాన ప్రసాదరావు ఎలా భూములు కొట్టేసారో వివరంగా మీడియాలో కథనాలు వస్తున్నాయి. దీనిపై మంత్రి స్పందన లేదన్నారు. అసలు ప్రభుత్వం నుంచి ఎలాంటి చర్యలు లేవన్నారు. ధర్మాన వ్యవహారం బయటపెట్టక పోవడంలో చంద్రబాబు పాత్ర ఏమిటని నిలదీశారు.

వీరిద్దరి మధ్య ఏం లాలూచీ ఉందని ప్రశ్నించారు. సిట్ నివేదికలు బహిర్గతం చేయాలని గవర్నర్‌కు విజ్ఞప్తి చేశామన్నారు. మరో సారి గవర్నర్‌ను కలుస్తామన్నారు. రాష్ట్రంలో జనసేన, బిజేపీ మధ్య ఎలాంటి ఇబ్బందులూ లేవని, జనం కోసం జల పోరు యాత్ర చేశామని జీవీఎల్ వ్యాఖ్యానించారు. ఏపీలో 5జీ సేవలు ఏప్రిల్ నుంచి అందుబాటులోకి తీసుకురావాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశామన్నారు. వందే భారత్ రైలు విశాఖ నుంచి ప్రవేశపెట్టేందుకు అన్ని చర్యలు ప్రారంభమయ్యాయన్నారు. సంయుక్త ఏపీలో 8 సంవత్సరాలుగా టీడీపీ, వైసీపీ ఐటీ కి గండి కొట్టారని ఆరోపించారు. వైసీపీ ప్రధాన ప్రతిపక్షంగా బీజేపీ కూటమి పని చేస్తుందన్నారు. దేశంలో అన్ని రాష్ట్రాలకు వస్తున్న దాని కంటే ఏపీకి ప్రత్యేకంగా కేంద్రం నిధులు విడుదల చేస్తోందని వివరించారు. విశాఖలో జరిగిన ప్రధాని సభకు అయిన ఖర్చులో అధికశాతం కేంద్ర నిధులు విడుదల చేసిందన్నారు.

# రాష్ట్ర గవర్నర్ బిశ్వభూపణ్ హరిచందన్‌ను కలుసుకున్న హైకోర్టు న్యాయవాదుల జెఎసి

**విజయవాడ,డిసెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:**న్యాయ వ్యవస్థ స్వతంత్రంగానే పనిచేసినప్పుడే కక్షిదారులకు న్యాయం జరుగుతుందని ఏపీ అడ్వోకేట్ జాయింట్ యాక్షన్ కమిటీ(జెఏసీ) అభిప్రాయపడింది. ఏపీ అడ్వోకేట్ జెఏసీకి చెందిన పలువురు న్యాయవాదులు రాష్ట్ర గవర్నర్ బిశ్వభూపణ్ హరిచందన్ కలిసి వినతి పత్రం అందించారు.అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ ఏపీ హైకోర్టు న్యాయమూర్తుల బదిలీని నిలిపివేయాలని గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌ను కోరినట్లు తెలిపారు.ఏపీ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బట్టు దేవానంద్, జస్టిస్ డి,రమేష్‌లను కొలిజీయం సిఫార్సు మేరకు బదిలీ చేయడం సరికాదన్నారు.ఇది సాధారణ బదిలీల్లో భాగంగా జరిగింది కాదని అడ్వోకేట్ జేఏసీ న్యాయవాదులు తెలిపారు.ఈ అంశంపై గవర్నర్,ఏపీ హైకోర్టు చీఫ్ జస్టిస్‌ను కుడా కలిసి వివరించినట్లు చెప్పారు.దీనిపై గవర్నర్ సానుకూలరీతిలో స్పందించారన్నారు.అడ్వోకేట్ జేఏసీ అభ్యంతరాలను రాష్ట్రపతికి పంపాలని గవర్నర్‌ను కోరినట్లు చెప్పారు.ఈ నెల 4న రాష్ట్రపతి ద్రౌపది ముర్మ్ము విజయవాడ రానున్నారని ఆమెను కలసి వినతిపత్రం ఇచ్చే అవకాశం కల్పించాలని రాష్ట్ర గవర్నర్ బిశ్వభూపణ్ హరిచందన్ కోరినట్లు వారు వివరించారు.





# బీసీల ఆత్మబంధువు సీఎం జగన్

**ఎంపీ విజయసాయిరెడ్డి**

విశాఖపట్నం, డిసెంబర్ 2 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి బీసీల ఆత్మ బంధువని, రాష్ట్ర చరిత్రలో బీసీ వర్గాలకు అత్యంత ప్రాధాన్యత కల్పించిన ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి గుర్తింపు తెచ్చుకున్నారని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు ట్విటర్ వేదికగా శుక్రవారం పలు అంశాలు వెల్లడించారు. ఈనెల 7న విజయవాడలో ఇందిరాగాంధీ స్టేడియంలో నిర్వహించనున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జయహో బీసీ మహాసభలో సీఎం జగన్ పాల్గొంటారని అన్నారు. వెనుకబడిన కులాలే తమ ప్రభుత్వానికి, పార్టీకి వెన్నెముకని అన్నారు. ప్రపంచ బ్యాంకు నివేదిక ప్రకారం 2022 సం.లో ప్రవాస భారతీయులు ద్వారా 100 బిలియన్ డాలర్లు అనగా 8 లక్షల కోట్ల రూపాయలు రెమిటెన్స్ రూపంలో భారతదేశానికి అందాయని విజయసాయిరెడ్డి తెలిపారు. ప్రపంచంలోనే 100 బిలియన్ డాలర్ల రెమిటెన్స్ అందుకున్న మొట్టమొదటి దేశంగా భారతదేశం చరిత్ర సృష్టించిందని అన్నారు. అది భారతదేశ ఆర్థిక సామర్థ్యాన్ని, కుటుంబ విలువల్ని తెలియజేస్తుందని అన్నారు. ప్రపంచంలోనే అనేక దేశాలలో సుమారు 3.5 కోట్ల మంది భారతీయులు వివిధ హోదాల్లో పనిచేస్తున్నారని తెలిపారు.



# ముంచుకొస్తున్న 'ముందస్తు' ఎన్నికలు !

**- ముఖ్యమంత్రి జగన్ నిర్ణయాలన్నీ ముందస్తు కోణంలోనే తీసుకుంటున్నారా? - 2023 ఏప్రిల్, మేలో ఎన్నికలు ?**
**-6నెలల ముందుగా ఎన్నికలు మంచివన్న పీకే టీం !**

ప్రభాతవార్త, విశాఖపట్నం

ముందస్తు ఎన్నికల విషయమై ఆంధ్రప్రదేశ్‌లో చాలా కాలంగా చర్చ జరుగుతోంది. అయితే సీఎం జగన్ తీసుకుంటున్న నిర్ణయాలన్నీ ఎన్నికలను ఎదుర్కోవడాని కన్నట్టుగానే ఉన్నాయి. మరో ఐదారు మిగతా11లో

# మంత్రి అమర్‌నాథ్‌కు అరుదైన గౌరవం

**- మినిస్టర్ ఇన్ వెయిటింగ్ హోదా - రాష్ట్రపతి పర్యటన బాధ్యతలు అప్పగింత**

అల్లిపురం, డిసెంబర్ 2, ప్రభాతవార్త

పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్‌కు అరుదైన గౌరవం లభించింది. ఈనెల 4వ తేదీన భారత రాష్ట్రపతి ముర్ము విశాఖ నగరానికి రానున్నారు. నాలుగో తేదీన విశాఖలో జరగనున్న నేవీ డేకి ఆమె ముఖ్యఅతిథిగా హాజరవుతున్న సంగతి తెలిసిందే రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విశాఖ నగరానికి వచ్చినప్పటి నుంచి తిరిగి వెళ్ళేంతవరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు ఆమె వెంట ఉంటారు. సాధారణంగా రాష్ట్రపతికి గవర్నర్, ముఖ్యమంత్రి విమానాశ్రయంలో స్వాగతం పలకాల్సి ఉంటుంది. రాష్ట్రపతి ఢిల్లీ నుంచి నేరుగా విజయవాడ వస్తారు. అక్కడే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రపతికి స్వాగతం పలుకుతారు. దీంతో విశాఖలో జరిగే రాష్ట్రపతి కార్యక్రమాలను పర్యవేక్షించే బాధ్యతలను రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్‌కు అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. మినిస్టర్ ఇన్ వెయిటింగ్ హోదా కల్పిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. విశాఖ విమానాశ్రయంలో రాష్ట్రపతికి స్వాగతం పలికే దగ్గరనుంచి విశాఖ నుంచి రాష్ట్రపతి తిరిగి వెళ్లే ంతవరకు ముఖ్యమంత్రి స్ధానంలో ప్రభుత్వ ప్రతినిధిగా అమర్నాథ్ వ్యవహరించనున్నారు. నేవీ డేలో కూడా రాష్ట్రపతితో పాటు మంత్రి అమర్నాథ్ దంపతులు పాల్గొంటారు.



# వెనుకబడిన కులాలే వెన్నెముక

**వైఎస్సార్‌సీపీ 'జయహో బీసీ' పోస్టర్ ఆవిష్కరణ**



ప్రభాతవార్త, విశాఖపట్నం

వెనుకబడిన కులాలే వైఎస్సార్‌సీపీ పార్టీకి వెన్నెముక అని విశాఖ జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు అన్నారు. శుక్రవారం మద్దిపాలెంలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో త్వరలో వియజవాడలో నిర్వహించనున్న జయహో బీసీ గర్జన సదస్సునకు సంబంధించి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో బీసీలు పార్టీకి అండగా ఉండి బీసీల పెన్నిది జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి, శాసన మండలి సభ్యులు వరుదు కళ్యాణి, శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి, వాసుపల్లి గణేష్‌కుమార్, సమన్వయకర్తలు కెకె రాజు, అక్కరమాని విజయనిర్మల, నియోజవర్గ పరిశీలకులు తైనాల విజయ్‌కుమార్, ఎస్‌ఎ రెహ్మాన్, చింతలపూడి వెంకటరామయ్య, బొద్దేటి ప్రసాద్ చిక్కల రామారావు తదితరులు పాల్గొన్నారు.

# అద్భుతంగా నేవీ డే రిహార్సల్స్



11లో

# విజయనగరం సిఎంఆర్ షాపింగ్ మాల్‌ను సినీతార అనుఇమ్మాన్యుయేల్‌చే ప్రారంభం

అల్లిపురం, డిసెంబర్ 2, ప్రభాతవార్త

స్టేషన్ రోడ్డు విజయనగరంలో సిఎంఆర్ షాపింగ్ మాల్‌ను మరింత విశాలంగా మరింత వైభవంగా తీర్చిదిద్ది కొత్త కొత్త హంగులతో సరికొత్త కలెక్షన్స్‌తో శుక్రవారం సినీతార అనుఇమ్మాన్యుయేల్‌చే రిబ్బన్ కట్‌చేసి ప్రారంభోత్సవం చేశారు. అనంతరం సిఎంఆర్ ప్రారంభించిన కొనుగోలుపై స్పాట్ గిఫ్ ్టల కార్యక్రమంలో పాల్గొని పలువురి కస్టమర్లకు సినీతార అనుఇమ్మాన్యుయేల్ చేతుల మీదుగా గిఫ్టలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఎంఆర్ ఫౌండర్ చైర్మన్ మావూరి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత 4 దశాబ్ ్దల కాలంగా తమను తెలుగు రాష్ట్రాలలో తమను ఆదరిస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. తమ విజయనగరం షాపింగ్ మాల్ కస్టమరల్‌లను ఆకట్టుకునేలా మిగతా11లో







# శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాసోత్సవాలు



11లో

# 40 వసంతాలు పూర్తిచేసుకున్న సిఎంఆర్

**-వార్షికోత్సవ, క్రిస్మస్ సంబరాలు**
**-రూ. 12 కోట్ల విలువైన బహుమతులు**

అల్లిపురం, డిసెంబర్ 2, ప్రభాతవార్త

తెలుగు రాష్ట్రాలలో అతిపెద్ద వస్త్ర వ్యాపార సంస్థ సిఎంఆర్ షాపింగ్ మాల్ గత 4 దశాబ్దాల కాలంగా ఖాతాదారుల విశ్వాసాన్ని సొంతం చేసుకుని వస్త్ర వ్యాపార రంగంలో దక్షిణ భారత దేశంలోనే అగ్రగామిగా నిలించింది. సిఎంఆర్ షాపింగ్ అంటే ప్రపంచ స్థాయి షాపింగ్ అనుభూతిని పొందేవిధంగా ఉంటుంది. తెలుగు రాష్ట్రాలలో పెళ్ళి షాపింగ్ అంటే అందరికీ ముందుగా గుర్తుకు వచ్చేది సిఎంఆర్ షాపింగ్ మాల్ అక్కడ అందరికీ అన్నీ అందుబాటు ధరలలో లభిస్తాయనే నమ్మకం పొంది ఏకైక సంస్థ సిఎంఆర్ కస్టమర్లకు ఆకట్టుకునేలా సరికొత్త కలెక్షన్లతో ముందుకు వస్తుంది. యువతను పిల్లలను ఆకట్టుకునేలా ఎప్పటికప్పుడు న్యూ కలెక్షన్లు తీసుకు వస్తుంది. వార్షికోత్సవ, క్రిస్మస్ సందర్భంగా ప్రజలను మరింత ఉత్సాహపరిచే విధంగా సిఎంఆర్ యాజమాన్యం 12కోట్ల రూపాయల విలువైన బహుమతులను ప్రకటించడం జరిగింది. 40 వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా తమ కస్టమర్లకు మిగతా11లో

## 27వ వార్డులో 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి' ఇంటింటి ప్రచారం చేసిన మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జీ





ప్రభాతవార్త, విశాఖపట్నం

27వ వార్డులో మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజ వకర్గం టీడీపీ ఇన్‌చార్జి గండి బాబ్జి నేతృత్వంలో 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి' కార్యక్రమం నిర్వహించారు. ఎరుకు మాంబ దేవాలయం నుంచి ప్రారంభమైన ఈ కార్యక్రమం వార్డులోని అన్ని ప్రధాన వీధుల్లో పెద్ద ఎత్తున నిర్వహించారు. ఇంటింటికి ప్రచారం నిర్వహించి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలను వివరించారు. ఈ సందర్భంగా బాబ్జి మాట్లాడుతూ పాలనానుభవం లేని వైయస్ జగన్మోహన్‌రెడ్డి మిగతా11లో

## 'పోలవరం' పై చంద్రబాబు ప్రగల్భాలు ఏమిటి ?

**పోలవరం విషయంలో రెండు వైసీపీ, టీడీపీ కమిషన్‌లు దండుకున్నాయి**
**సాగునీటి ప్రాజెక్టులపై రౌండ్ టేబుల్ సమావేశానికి సిద్ధమా**
**బీజేపీ రాజ్యసభ సభ్యులు జీవీఎల్ డిమాండ్**





ప్రభాతవార్త, విశాఖపట్నం

పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి అయ్యే ఖర్చు అంతా కేంద్ర ప్రభుత్వం ఇస్తుంటే మధ్యలో చంద్రబాబు ప్రగల్భాలు ఏంటని బీజేపీ రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు ప్రశ్నించారు. శుక్రవారం నగర పార్టీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం అధినేతపై హాట్ కామెంట్స్ చేశారు. ఉత్తరాంధ్రలో దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో వంశధార, తోటపల్లి, దక్షిణాంధ్రలో వెలుగోలు ప్రాజెక్టులు సంగతి ఏంటని ప్రశ్నించారు. చంద్రబాబు తన హాయంలో నీటి ప్రాజెక్టుల కోసం చేసిందేమీ లేదన్నారు. రాష్ట్రంలోని మిగతా11లో

## ఆడారి ఆనంద్‌కుమార్‌కు పలువురు ప్రశంసలు

**తన సొంత నిధులతో పేదలకు పింఛన్లు**

అల్లిపురం, డిసెంబర్ 2, ప్రభాతవార్త



విశాఖ పశ్చిమ నియోజవకవర్గం సమన్వయకర్త విశాఖ డైరీ వైస్ చైర్మన్ ఆడారి ఆనంద్‌కు మార్ తన ఉదారతను నిరూపించుకుంటున్నారు. ఈ నియోజకవర్గంలో ఎన్నడూ లేనివిధంగా నిరుపేదలకు తనవంతు సహాయం చేస్తూ నేనను న్నానంటూ వారికి భరోసా నిస్తూ ఒకవైపు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తూ మరోవైపు తన సొంత నిధులు నుంచి అర్హులైన వారికి పింఛన్లు అందిస్తూ పలువురిని ఆశ్చర్యపరుస్తు ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ నియోజకవర్గంలో గడపగడపకు మన ప్రభుత్వం ప్రతి పర్యటనలో స్థానిక ప్రజలకు కావలసిన మౌలిక సదుపాయాలుపై నేరుగా ప్రజల్ని అడిగి తెలుసుకుని ఆ సమస్యలు తీరే విధంగా తన ప్రయాణం ముందుకు సాగిస్తూ నిరుపేదలకు దగ్గరవుతూ వారి ఆర్థిక పరిస్థితిని తెలుసుకొని తన సొంత నిధుల నుంచి ఈ మిగతా11లో

## అరకు రైలు మార్గంలో అద్దాల కోచ్‌లో ప్రయాణం అద్భుతం

అరకులోయ, డిసెంబర్ 2, ప్రభాతవార్త

అందాల అరకులోయలో రైలు ప్రయాణం పరా ్యటకులకు ఆనందాన్నిస్తుంటే, అదే రైలులో అద్దాల కోచ్‌లో ప్రయాణం ఓ అద్భుత అనుభూతిని కలిగిస్తోంది. అరకు అంటేనే ప్రకృతి సోయగాలకు పెట్టింది పేరు. ప్రకృతి అందాలు, కిలోమీటర్ల పొడవైన గుహలు, ఎత్తైన పర్వతాలు నడుమ ప్రయాణం పర్యాటకులను అరకుకు మళ్ళీ మళ్ళీ రప్పిస్తుంది. ప్రపంచ పర్యాటకులను తన అందచందాలతో కట్టి పడేసే మిగతా11లో



## రాష్ట్రపతి పర్యటనకు 5400 పోలీసులతో బందోబస్తు

**- భద్రతా ఏర్పాట్లపై అధికారులకు బ్రీఫింగ్- ట్రాఫిక్ ఇతర అంశాలపై చర్చ**

(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విశాఖ పర్యటన నేపథ్యంలో భారీ పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. నగరంలోని డా.వై.వి.ఎస్ మూర్తి ఆడిటోరియం నందు బందోబస్తు విధులకు వచ్చిన వివిధ జిల్లాల ఐపిఎస్ అధికారులతో పాటు ఉన్నతాధికారులు, ఇతర అధికారులతో శుక్రవారం నగర పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్, డిఐజి రాజశేఖర్ బాబు, డిసిపి-1 మిగతా11లో



## పరవాడ మండలం విఆర్‌ఓల సంఘం అధ్యక్షులుగా భుజంగరావు

పరవాడ, డిసెంబర్ 2, ప్రభాతవార్త



మండల గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం అధ్యక్షులుగా భుజంగరావు ఎన్నిక అయ్యారు. ఈమేరకు స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం మండలంలో పనిచేసే గ్రామ రెవెన్యూ అధికారులు సమావేశమై మండలంలో జిల్లా కమిటీ సూచనలు మేరకు మండల కమిటీ ఎన్నికలు నిర్వహించుకున్నారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షునిగా జి.భుజంగరావు,ఉపాధ్యక్షులుగా కె వెంకటరమణ,కార్యదర్శిగా కె అప్పారావు,సంయుక్త కార్యదర్శిగా ఆర్ హేమ,కోశాధికారిగా పి గౌరి,కార్యవర్గ సభ్యులుగా పి సాయికుమార్,జిల్లా కమిటీ సభ్యులుగా కె నాగరాజు, డివిజన్ కమిటీ సభ్యులుగా ఎం రాములు మిగిలిన విఆర్‌ఓలు అందరు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని మండల విఆర్‌ఓల సంఘం సభ్యులు తెలిపారు.

## 'ఇదేమి ఖర్మరా.. రాష్ట్రానికి' పోస్టర్ల విడుదల

### ప్రభుత్వ విధానాలను ఎండగడుతున్న టిడిపి నేతలు



కొయ్యూరు, డిసెంబర్ 2, ప్రభాతవార్త

ఇదేమి ఖర్మరా.. రాష్ట్రానికిపేరుతో టిడిపి అధిష్ఠానం ఇచ్చిన పిలుపుమేరకు శుక్రవారం టిడిపి మండలనేతలు మండల కేంద్రంలో కార్యక్రమం పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా మండలపార్టీ అధ్యక్షులు గొలిసింగి సత్యనారాయణ, ప్రధానకార్యదర్శి తోట దొరబాబు తదితరులు మాట్లాడుతూ రాజేంద్రపాలెంసర్పంచ్ పీటానిపోచలం, ఎస్సీసెల్ రాష్ట్రకార్యదర్శి కొర్రురామమూర్తి తదితరులు మాట్లాడుతూ తినడానికి తిండిలేక, చేయడానికి పనిలేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, ఇదేంఖర్మరా అంటూ ప్రయాణించడానికి రోడ్లుసరిగ్గాలేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఇదేంఖర్మరా అంటూ నూతనంగా పక్కాఇళ్లులేవు, పేదలకు పింఛన్లులేవు,.,ఇదేమి ఖర్మ అంటూ నేతలు ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. కార్యక్రమంలో కార్యక్రమంలో రాష్ట్రమైనార్టీసెల్ కార్యదర్శి ఎస్‌కెబిఖాన్, మండలకార్యదర్శి మాతెగణేష్, మండల టిఎన్‌ఎస్‌ఎఫ్ అధ్యక్షుడు పొటుకూరి సన్యాసిరావు, మండల తెలుగుయువత కార్యదర్శి వజ్రపురమణ, నేతలు బూదరాళ్లపండు, వై.వరహాలబాబు, వై.సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల బూత్ కమిటీలను వేసిన జిల్లా అధ్యక్షులు రవీంద్ర

గాజువాక, డిసెంబర్ 2, ప్రభాతవార్త



గాజువాక పాత కర్ణవానిపాలెం బీజెపి కార్యాలయంలో మలివిడత ఎమ్మెల్సీ ఓటరు నమోదు పై ఓటరు జాబితా అభ్యంతరాల పై పరిశీలన సమావేశం జరిగింది. ముఖ్యఅతిధిగా జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాజువాక నియోజకవర్గంలో ఎమ్మెల్సీ ఎన్నికలకు మొత్తం 15పోలింగు బూత్‌లు ఉన్నాయని ప్రతి బూత్‌కి ఐదుగురు కూడిన కమిటీ వేశామని అన్నారు. ఆ యొక్క ఓటరు జాబితాలను నియోజకవర్గ కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నరసింగరావుకి అందజేశారు. కార్యక్రమంలో నాయకులు పొలిమేర శ్రీనివాసరావు, దీనంకొండ కృష్ణంరాజు, గూటూరు శంకర్‌రావు, కిలాని ముసలయ్య, జిలకర్ర భువనేశ్వరి, కట్టా పద్మ, నాగేశ్వరరావు, పావని, పుష్పలత, పేర్ల అప్పారావు, ప్లీడరు ఈశ్వరరావు, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ టీఎన్‌టీయూసీ సమావేశం




గాజువాక, డిసెంబర్ 2, ప్రభాతవార్త.

విజయవాడలో జరిగిన నేషనల్ టీఎన్‌టీయూసీ ప్రతినిధుల సమావేశంలో రాష్ట్ర పూర్వపు టీఎన్‌టీయూసీ అధ్యక్షులు ఆర్.రావెమ్మాహన్‌రావు, అధ్యక్షులు చాగంటి నరసింహారావు, గౌరవాధ్యక్షులు జి.శేషగిరిరావు, సెక్రటరీ జనరల్ జెవి నరసింహమూర్తి, ప్రధానకార్యదర్శి బొడ్డు పైడిరాజు, వైస్ చైర్మన్ పాండురంగజయరాజ్, నారా జోషి ఇతర రాష్ట్రాల నుంచి వివిధ ప్రతినిధులు కరణం సత్యారావు, సేతుపతి రమేష్, ఎంకె రెడ్డి, ఎం.ప్రకాశ్ యాదవ్, రాజు రవీంద్ర, పాశ్వాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ విశాక ఉక్కు కర్మాగారం పరిరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చే కార్యక్రమంతో పాటు ప్రజాప్రతినిధులు ప్రత్యక్ష పోరాటానికి సిద్ధం కావాలని విజ్ఞప్తి చేశారు. సంఘటిత అసంఘటిత కార్మికులు అందరికీ వెంటనే మెరుగైన వేతన ఒప్పందం చేయాలని డిమాండు చేస్తూ పోరాటం చేయాలని కాంట్రక్టుకార్మికులను రెగ్యూలర్ చేయాలని కోరారు. నేషనల్ టీఎన్‌టీయూసీ యూనియన్ బలోపేతానికి ఐక్యతతో ప్రతినిధులు కృషి చేయాలన్నారు. త్వరలో పూర్తిస్థాయిలో కమిటీలు వేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పై రాజీలేని సమరశీల పోరాటానికి సిద్ధం కావాలని తీర్మానం చేశారు.

## పంచకర్లకు గాజువాక నేతలు శుభాకాంక్షలు

గాజువాక, డిసెంబర్ 2, ప్రభాతవార్త



విశాఖ నగర వైసీపీ అధ్యక్షులుగా నియమితులయిన పంచకర్ల రమేష్‌ను గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ఇతర నాయకులతో శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ పల్లా చినతల్లి, నాయకులు ఎన్నెటి రమణ, బొడ్డ గోవింద్, దుగ్గపు దానప్పలు, సీహెచ్‌వీ రమణ, బొండా గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.

## అదును చూసి దోచేస్తాడు!

### - చోరీలకు పాల్పడిన నేరస్తుడు అరెస్ట్ - 58.9 గ్రాముల బంగారు నగలు స్వాధీనం



(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)

తాళాలు వేసిన ఇళ్లలే అతని లక్ష్యం... గట్టుచప్పుడు కాకుండా రెక్కీ నిర్వహించి.. అదను చూసి ఉన్నదంతా దోచేస్తాడు. విశాఖ నగరంలో టూ టౌన్, ఎంవిపి పోలీస్ స్టేషన్ల పరిధిలో రెక్కీ నిర్వహించి అదును చూసి పలు దొంగతనాలకు పాల్పడిన నేరస్తుడిని క్రైమ్ డీసీపీ నాగన్న తెలియజేశారు, జాలరీ పేటలో రెక్కీ నిర్వహించగా ఓ ఇంటికి తాళం వేసి వుండుట గమనించాడు. దీంతో ఇంటి తలుపు, తాళం విరగగొట్టి లోపలికి ప్రవేశించి బీరువాలో వున్న 13 బంగారు ఉంగరాలు, బంగారు నల్ల పూసల గొలుసు, రెండు బంగారు గొలుసులు, బంగారు మండ గొలుసు, బంగారు ముత్యాల చెవి బుట్టలు ఒక జత, బంగారు చెవి రింగులు, ఒక జత బంగారు సాయి బాబా బిల్లను దొంగించి పరారయ్యాడు. అదేవిధంగా టూటౌన్ పిఎస్ ఏరియా అల్లిపురం, వెంకటేశ్వర మెట్ట వద్ద ఇంటి తలుపు సగం తెరిచి వుండుట గమనించి, లోపలికి ప్రవేశించి అక్కడ వున్న బీరువా తాళం విరగ గొట్టి అందులో ఉన్న బంగారు మండ గొలుసు, బంగారం గొలుసు, రెండు బంగారు చెవి రింగులు జతలు, ఒక బంగారం లాకెట్ దొంగలించుకొని పరారయ్యాడు. అలాగే టూ టౌన్ పిఎస్ ఏరియాలో పాత జైల్ రోడ్డు ఉమన్స్ కాలేజి వద్ద ఒక పల్సర్ బైక్‌ను కూడా దొంగిలించారు. విశాఖలో జరిగిన నేరాలపై బాధితుల ఫిర్యాదుల మేరకు క్రైమ్ డీసీపీ గంధం నాగన్న క్రైమ్ ఏడిసిపి గంగాధరం ఆదేశాల మేరకు ద్వారకా సబ్ డివిజన్ సిఐ బండారు రమణమూర్తి, తూర్పు సబ్ డివిజన్ సిఐ ఎర్రం నాయుడు టూ టౌన్ క్రైమ్ ఎస్.ఐ కే శ్రీను, ఎంవిపి క్రైమ్ ఎస్.ఐ. ఆర్ ఏ కొండతో పాటుగా స్పందితో ఒక టీం ఏర్పాటు చేశారు. రంగంలోకి దిగన ప్రత్యేక బృందం సమగ్ర దర్యాప్త అనంతరం నేరస్తుడు విజయవాడ సత్యనారాయణపురం రైల్వే క్వార్టర్స్‌కు చెందిన బొట్టిటి రాజశేఖర్ అలియాస్‌బాయిన రాజాశేఖర్ అలియాస్ పోకిరి(28)గా గుర్తించారు. ఈమేరకు నేరస్తుడుని కే.ఆర్.ఎం కాలనీ శ్మశాన వాటికి వద్ద చాకచక్యంగా అరెస్ట్ చేశారు. అతని నుండి మూడు దొంగతనాల కేసులలో 58.9 గ్రాములు బంగారం స్వాధీనం చేసుకున్నారు. మిగిలిన 54.5 గ్రాముల బంగారం చోరీ సోత్తును రికవరీ చేయాల్సి ఉందని పోలీసులు పేర్కొన్నారు. నేరస్తుడని అరెస్ట్ చేయడంలో ప్రతిభ కనబర్చిన ప్రత్యేక బృందాన్ని డీసీపీ నాగన్న అభినందించారు.

## పాడేరు శ్రీ అయ్యప్పస్వామి ఆలయం వద్ద భారీ అన్నసమారాధన

పాడేరు,డిసెంబర్ 2,ప్రభాతవార్త



పాడేరు శ్రీ అయ్యప్ప స్వామి ఆలయం 27వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సుబ్బారావు ఆధ్వర్యంలో ఘనంగా వార్షికోత్సవం వేడుకలు జరిగాయి. అయ్యప్పస్వామి ఆలయం వార్షికోత్సవం సందర్భంగా ఆలయం ప్రాంగణంలో భారీ అన్నసమారాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు.అయ్యప్పస్వామి వారి భోజన ప్రసాదం స్వీకరించడానికి పాడేరు పట్టణంలో ఉన్న వేలాది మంది భక్తులు హాజరయ్యారు. అన్నదాన కార్యక్రమానికి ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సుబ్బారావు,పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయ కమిటీ ప్రధానకార్యదర్శి కొట్టగుల్లి సింహాచలంనాయుడు, పాడేరు జూనియర్ కాలేజీ ప్రిన్స్‌పాల్ సిహెచ్ రమాదేవి,మాజీ సర్పంచ్ వర్తన పిన్నయ్యదొర,పాడేరు ఉప సర్పంచ్ బూరెడ్డి రామునాయుడు,కొట్టగుల్లి రామారావు, ఉప్పల వెంకటరత్నం, ఇమ్మిడిశెట్టి అనీల్‌కుమార్, ధర్మారావు,పూసర్లగోపి,పేరూరి రామకృష్ణ(ఆర్‌కె),కొట్టగుల్లి కొండాజీ,బోనంగి రమణ తదితరులు పాల్గొన్నారు.



## పల్సర్ బైక్ దొంగలు ముగ్గురు అరెస్ట్

### తొమ్మిది పల్సర్ బైక్‌లు స్వాధీనం

పాడేరు,డిసెంబర్ 2,ప్రభాతవార్త



గత మూడు నెలలు వ్యవధిలో పాడేరు, జి.మాడుగుల, పెదబయిలు మండలాలకు చెందిన తొమ్మిది పల్సర్ బైకులను దొంగతనానికి పాల్పడిన వ్యక్తులను అరెస్టు చేసి బైకులను స్వాధీనం చేసుకున్నామని పాడేరు పోలీస్ సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ బి.సుధాకర్ వెల్లడించారు.ఒడిశా రాష్ట్రం మల్కన్‌గిరి జిల్లా చిత్రకొండ మండలం దగుడిపల్లి గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు పాడేరు,జి.మాడుగుల,పెదబయలు మండలాల్లో మూడు నెలల్లో తొమ్మిది పల్సర్ బైక్‌లను దొంగిలించారు. దీంతో ఆయా బైక్ యజమానులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దొంగల కోసం గాలించగా బైకులతో ముగ్గురు దొంగలు ఆచూకీ తెలుసుకొని వారిని అరెస్టు చేసి పల్సర్ బైకులను స్వాధీనం చేసుకున్నామని సిఐ సుధాకర్ తెలిపారు.పాడేరు పట్టణ ప్రజలు మీ ద్విచక్రవాహనాలను ఇంటి వద్ద పార్కింగ్ చేసుకునే విషయంలో జాగ్రత్తలు పాటించాలని సిఐ సుధాకర్ సూచించారు. ఈ కార్యక్రమంలో పాడేరు పోలీస్ సబ్‌ఇన్‌స్పెక్టర్ జి.లక్ష్మణరావు, స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లోచలిపుట్టులో సిఐ సుధాకర్ ఆధ్వర్యంలో కార్డాన్‌సెర్చ్ తనిఖీలు



పాడేరు, డిసెంబర్ 2,ప్రభాతవార్త

మావోయిస్టుల వారోత్సవాలు సందర్భంగా పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉంటూ వాహనాలు తనిఖీలు అనుమానితులను క్షుణ్ణంగా తనిఖీలు చేస్తూ విడిచి పెడుతున్నారు. మావోయిస్టులు ఎటువంటి సంఘటనలకు పాల్పడకుండా ఉండేలా గట్టి బందోబస్తును పాడేరు పట్టణంలో ఏర్పాటు చేసారు.ఇదిలా ఉండగా అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు జిల్లా కేంద్రంలో ఉన్న లోచలిపుట్టు గ్రామంలో పాడేరు పోలీస్ సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ బి.సుధాకర్ ఆధ్వర్యంలో కార్డాన్‌సెర్చ్ నిర్వహించారు.లోచలిపుట్టులో ఉన్న ప్రతీ ఇంట్లో ఉన్న వ్యక్తులను వారికి సంబందించిన ఆధార్ కార్డులను పరిశీలిస్తూ తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో పాడేరు సిఐ సుధాకర్‌తో పాటు పాడేరు సబ్‌ఇన్‌స్పెక్టర్ జి.లక్ష్మణరావు,సిఆర్‌పిఎఫ్ బలగాలు,స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన కలిగి నిర్భయంగా ఉండాలి

### బాలికలపై లైంగిక వేధింపులపై కెజిబివిలో అవగాహన కార్యక్రమం

కొయ్యూరు, డిసెంబర్2, ప్రభాతవార్త



మహిళలు తమరక్షణకోసం ప్రభుత్వాలు అమలుచేస్తున్న చట్టాలపై పూర్తిగా అవగాహన కలిగియుండాలని, తమపై జరిగిన వేధింపులను నిర్భయంగా బహిర్గతంచేసి నిందితులకు శిక్షపడేలా వ్యవహరించాలని కొయ్యూరు ఎస్ఐ రాజారావు సూచించారు. మహిళలపై జరుగుతున్న లైంగికవేధింపులపై మండల కేంద్రంలోని కస్తూరిభాగాంధీ బాలికల విద్యాలయంలో జరిగిన అవగాహనా కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఎస్ఐ మాట్లాడుతూ బాలికలు తమకు ఎదురౌతున్న సమస్యలను తల్లిదండ్రులకు గాని, పోలీసులకుగాని సిగ్గుపడకుండా తెలియజేయాలన్నారు. బాలికాసంరక్షణ చట్టాలపై పూర్తి అవగాహన కలిగియుండాలన్నారు. అటుపై ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు కె.లలిత, సునీత మాట్లాడుతూ ఆడపిల్లలకు ఎదురవుతున్న సమస్యలు, వాటిని ధైర్యంగా ఎదుర్కొనే విధానాలపై చర్చించారు. ఎంపిహెచ్‌ఎస్ మాట్లాడుతూ చిన్నవయస్సులో ఆడపిల్లలు ప్రలోభాలకులోనైతే ఎదురయ్యే ఆరోగ్యపరమైన దుష్ప్రభావాలను వివరించారు. కార్యక్రమంలో కెజిబివి ప్రత్యేకాధికారిణి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం అవగాహనా ర్యాలీ నిర్వహించారు.

## సామాన్యులపై భారాలు, సంపన్నులకు రాయితీలు

### ప్రభుత్వ విధానాలపై సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బోనంగి ధ్వజం





కొయ్యూరు, డిసెంబర్ 2, ప్రభాతవార్త

ప్రస్తుత ప్రభుత్వాల విధానాలు సామాన్యులపై భారాలు మోపుతూ సంపన్నులకు రాయితీలు కల్పించేదిశగా ఉన్నాయంటూ సిఐటియు అల్లూరి సీతారామరాజు జిల్లా ఉపాధ్యక్షులు బోనంగి చిన్నయ్యపడాల్ ధ్వజమెత్తారు. శుక్రవారం సిఐటియు మండల అధ్యక్షులు వై.అప్పలనాయుడు అధ్యక్షతన మండలమహాసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పేదలు అనునిత్యం వాడే పెట్రోలు, డీజిల్, వంటగ్యాస్ ధరలను అమాంతంగా పెంచిన ప్రభుత్వం పెద్దలు ఎక్కే విమానాల ఇంధనాలధరలను మాత్రం తగ్గించడం విడ్డూరంగా ఉందన్నారు. వాస్తవానికి ఇంధన ధరలను పరిశీలిస్తే కేంద్ర,రాష్ట్రప్రభుత్వాల వాటే ఎక్కువగా ఉందని దుయ్యబట్టారు. కార్మికులకు కనీసవేతనం రూ.26000లు ఇచ్చేవరకు పోరాటం ఆపేదిలేదని హెచ్చరించారు. ఈనెల20,21లలో జరిగే అల్లూరిజిల్లా ప్రథమమహాసభలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో అంగనవాడి వెంకటరమణమ్మ, రత్నం, ఆశావర్కర్లు దేవుడమ్మ, సావిత్రి, చిలకమ్మ, మిడ్‌డేమీల్సు కార్మికులు కన్నాయమ్మ, దారరమణమ్మ, మణి, విఒఎ మల్లేష్, హాస్టల్‌వర్కర్ రమణ పాల్గొనగా, కార్యక్రమంలో మండలమహాసభ జరగ్గా, అధ్యక్షులుగా ఆమూరిదేవుడమ్మను, ప్రధానకార్యదర్శి వై.అప్పలనాయుడులతో కూడిన 13మంది సభ్యులను ఎన్నుకోవడం జరిగింది,

## గిరిజన యువతి అదృశ్యం

జి.మాడుగుల, డిసెంబర్ 2 ప్రభాతవార్త



ముంచంగిపుట్టు మండలం కొండపాడు గ్రామానికి చెందిన కిముడు మత్స్యరాజు కుమార్తె కిముడు కుమారి 2022 సం. అక్టోబర్ 20న జి.మాడుగుల బంధువుల ఇంటికి వచ్చి నవంబర్ నెల 15న తమ గ్రామినిక వెళుతున్నాని చెప్పి అప్పటి నుంచి ఇప్పటి వరకు ఆచూకీ తెలియరాలేదని తమ్ముడు పాంగి వెంకట్ తెలిపారు. కుమారి, తమ బంధువుల గ్రామాలకు, ఇళ్లకు వెళ్లి వెతికామని ఆచూకీ తెలియలేదని ఆయన చెప్పారు. కిముడు కుమారి ఆచూకీ తెలిసిన వారు 9441853422 నెంబరులో సంప్రదించాలని కోరారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో కాలుష్య నివారణ దినోత్సవం

అరకులోయ, డిసెంబర్ 2 ప్రభాతవార్త



స్థానిక డిగ్రీ కళాశాల, మహిళా డిగ్రీ కళాశాలల రసాయనశాస్త్ర విభాగం, జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో జాతీయ కాలుష్య నివారణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.భరత్‌కుమార్ నాయక్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోపాల్ గ్యాస్ దుర్ఘటనకుగుర్తుగా ఈ దినోత్సవాన్ని నిర్వహించుతున్నామన్నారు. కళాశాలల వైస్ ప్రిన్సిపాల్ కె.పద్మలత, పి.చలపతిరావు మాట్లాడుతూ వివిధ రకాల కాలుష్యాలను తగ్గించేందుకు విద్యార్థులు కృషి చేయాలన్నారు. రసాయన శాస్త్ర అధ్యాపకులు ఎం.అనితకుమారి, పి.విజయలక్ష్మి, పి.శోభన్ మాట్లాడుతూ కాలుష్య నివారణకు ఆర్‌ఆర్‌ఆర్ ఫార్ములాను అనుసరించాలన్నారు. ఎన్‌ఎస్‌ఎస్ పీఓలు పి.నాగబాబు, వై.విజయలక్ష్మి మాట్లాడుతూ పర్యాటక ప్రాంతమైన అరకులో కాలుష్య నివారణకు విరివిగా మొక్కలు నాటాలన్నారు. సైన్స్ సీనియర్ అధ్యాపకులు డా.కె.పుష్పరాజు మాట్లాడుతూ ఆవరణ వ్యవస్థ కాలుష్యం వల్ల ఏ విధంగా దెబ్బతింటుందో వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్విజ్ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి అతిధుల చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్.నాగేశ్వరరావు, బి.గురవయ్య, ఎస్.రాజు, కె.గోపాలకృష్ణ, వి.కామేశ్వరరావు, ఎస్.అన్నపూర్ణ, జి.సంధ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## వాహనాల బహిరంగ వేలం

అరకులోయ, డిసెంబర్ 2 ప్రభాతవార్త

స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో స్టేషన్, అరకులో సోమవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ అల్లూరి సీతారామరాజు జిల్లా ఆధ్వర్యంలో వివిధ ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన 5 వాహనాలను బహిరంగ వేలంపాట నిర్వహిస్తున్నట్లు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఇన్‌స్పెక్టర్ ఎ.గణపతిబాబు తెలిపారు. ఆసక్తి గల వారు ఈ వేలంపాటలో పాల్గొనవచ్చునని ఆయన అన్నారు.

## ఫ్రైడే.... డ్రైడే కార్యక్రమం

పీఎం పాలెం, డిసెంబర్ 2 ప్రభాతవార్త



పాత కరాశా, మద్రిపాలెం జీవీఎంసీ పరిధిలో శుక్రవారం ఫ్రైడే... డ్రైడేను డా.విజయలక్ష్మి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి నిర్వహించారు. ఈ సందర్భంగా డా.విజయలక్ష్మి మాట్లాడుతూ ఇంటి చుట్టు పక్కల రోడ్డు మీద నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, అదే విధంగా డెంగ్యూ నిర్మూలన, మలేరియా నివారణ పద్ధతులు తెలియజేస్తూ స్థానిక ప్రజలకు అవగాహన కలుగజేశారు. ఓపెన్ డ్రైనేజీలను శుభ్రంగా ఉంచుకోవాలని, శానిటేషన్ సిబ్బందికి, స్థానిక ఆరోగ్య సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యులు, ఫీల్డు సిబ్బంది ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



నాడు - నేడు పనులను ప్రారంభించేందుకు నక్కపల్లి బాలికల హైస్కూల్‌కు వచ్చిన శాసనసభ్యులు గొల్ల బాబూరావును ఘనంగా సత్కరించిన ప్రధానోపాధ్యాయురాలు పుష్పరాగం, పలువురు ఉపాధ్యాయులు చైర్మన్ అమలకంటి దేవిలు ఉన్న దృశ్యం (నక్కపల్లి - ప్రభాతవార్త)

## ప్రతీ ఒక్కరూ ప్రభుత్వ బడుల్లో చదవాలి

### ఇదే జగనన్న కోరిక : ఎమ్మెల్యే బాబూరావు

నక్కపల్లి, డిసెంబర్ 2 ప్రభాతవార్త



ప్రతీ ఒక్క పేదవాడు వారి పిల్లలను కార్పొరేట్ పాఠశాలల్లో చదివిస్తున్నాను అనే విధంగా ప్రభుత్వ పాఠశాలలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాడు నేడు ద్వారా పాఠశాల రూపురేఖలు మార్చేస్తున్నారని, అందరూ చదువుకోవాలని పాయకరావుపేట శాసనసభ్యులు ఎస్సీ, ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్లబాబూరావు అన్నారు. నాడు-నేడు ద్వారా స్థానిక బాలకోన్నత పాఠశాలకు మంజూరై అదనపు నిధులను గురువారం ఎమ్మెల్యే హెచ్‌ఎం పుష్యరాగం ఆధ్వర్యంలో శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న వారే నేడు దేశాన్ని పరిపాలిస్తున్నారని,అనేక కీలకమైన రంగాల్లో ఉన్నారని, ప్రతీ ఒక్కరూ చదువుకోవాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఇవో డివిడి ప్రసాదు ఉపసర్పంచ్ వీసం రాజు, సింహాచలం దేవస్థానం బోర్డు ఆహ్వానితులు జనపరెడ్డి శేషారత్నం, ఎంపీటీసీ లొడగల చంద్రరావు, మత్స్యకార సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మతా గురునాధరావు, చైర్మన్ అమలకంటి దేవి, అప్పారావు, వైకాపా నాయకులు శీరం నర్సింహమూర్తి, గొర్ల బాబూరావు అల్లు రమణ, తదితరులు ఉన్నారు.



## ఓటర్ల నమోదు సవరణలకు పార్టీలు సహకరించాలి : తహశీల్దార్

పాయకరావుపేట, డిసెంబర్ 2 ప్రభాతవార్త



పాయకరావుపేట నియోజకవర్గంలో 023 సం.కు గాను ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటర్ల నమోదు సవరణ తొలగింపులు విషయంలో బూతులు వారిగా రాజకీయ పార్టీ నాయకులు సహకరించాలని తహశీల్దార్ సుబ్రహ్మణ్యం శాస్త్రి రాజకీయ పార్టీలను కోరారు. గురువారం కార్యాలయంలో రాజకీయ పార్టీ ప్రతినిధులతో ఎస్‌ఎస్‌ఆర్‌లో భాగంగా చేపట్టే ఈ సవరణ, తొలగింపులు విషయమై పూర్తి స్థాయిలో చర్చించారు. 18 ఏళ్లు నిండిన ఏ ఒక్కరిని విడిచిపెట్టకుండా ఓటు హక్కు కల్పించాలని కోరారు. వీసం నానాజీ (వైకాపా), చీడిపల్లి అజయ్ (సిపిఐ) ఎం.రాజేష్ (సీపీఎం)లతో పాటు ఎన్నికల డిటి తాతాచార్యులు బంగారు పాపలు ఉన్నారు.

## రైతులతో ఆర్డీవో సమావేశం



నక్కపల్లి, డిసెంబర్ 2 ప్రభాతవార్త

జాతీయ రహదారి నుంచి విద్యుత్ ప్లాంట్ రహదారి విషయమై భూములు కోల్పోయే మండలంలోని మూలపర్ర, పాటమీద (అమలాపురం పంచాయితీ శివారు) గ్రామ రైతులతో నర్సీపట్నం ఆర్డీవో జయరామ్, ఎపిఐఐసి డిప్యూటీ కలెక్టర్ అనితలు తహశీల్దార్ సుబ్రహ్మణ్యం శాస్త్రి ఆధ్వర్యంలో గురువారం సమావేశమయ్యారు. భూములు కోల్పోయే రైతులకు 60 లక్షలు పరిహారం ఎకరాకి ఇప్పించాలని సర్పంచ్ శంకర్రావు, నర్సింగరావు, ఎంపీటీసీ గంటా తిరుపతిరావులు చెప్పగా ఇది సాధ్యం కాదని ఆర్డీవో చెప్పడంతో భూములు ఇవ్వమని చెప్పగా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లతానని ఆర్డీవో చెప్పారు. అలాగనే న్యాయంపూడి రైతులు ఎకరాకి నాలుగు కోట్లు కావాలని డిమాండ్ చేశారు. స్పందించిన ఆర్డీవో జయరాం జిల్లా కలెక్టర్‌తో మాట్లాడుతానని తెలిపారు. భూములు కోల్పోయే రైతులకు అనుకూలమైన ప్రాంతంలో ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో అకేటి ఈశ్వరరావు, డిటి నీరజా ఆర్ఐలు నర్సింగరావు ప్రసాదులు ఉన్నారు.

## 25వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కె కె రాజు

అల్లిపురం, డిసెంబర్ 2, ప్రభాతవార్త



ఉత్తర నియోజకవర్గం 25వ వార్డు సీతంపేట గణేష్‌నగర్ సచివాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిధులు ద్వారా ఇరవై లక్ష రూపాయల వ్యయంతో బిటీ రోడ్లు పలు అభివృద్ధి పనులకు సంబంధించి శంకుస్థాపన కార్యక్రమం స్టాండింగ్ కమిటీ మెంబర్ 25వ వార్డు కార్పొరేటర్ సారిపిల్లి గోవింద్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజు పాల్గొని కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈ శ్రీరామ్ మూర్తి, సానబోయిన సురేష్, బోగవల్లి గోవింద్ హరిక్రిష్ట సారిపిల్లి సంతోష్, శ్రీను, సన్నీ, రాజు, గోవింద్, వెంకట్ గ్రామ పెద్దలు సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



## విశాఖలో రైల్వే బోర్డ్ భద్రతపై సమీక్షలు

విశాఖపట్నం, డిసెంబర్ 2 ప్రభాతవార్త




ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సేఫ్టీ రైల్వే బోర్డ్ కెపి యాదవ్ రైలు కార్యకలాపాలలో భద్రతపై డివిజినల్ రైల్వే మేనేజర్ అనూప్ సత్పతి, వాల్తేర్ డివిజన్ బ్రాంచ్ ఆఫీసర్లతో సమావేశం నిర్వహించారు. శుక్రవారం ఈడి యాదవ్ విశాఖపట్నంలో రైల్వే కార్యకలాపాల యొక్క వివిధ విభాగాలలో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. కె.పి.యాదవ్, ఈడీ సేఫ్టీ విశాఖపట్నం రైల్వే స్టేషన్ సిబ్బంది లాబీ, యాక్సిడెంట్ రిలీఫ్ రైలు మొదలైన వాటిని తనిఖీ చేయడం కోసం ఏవైనా సంఘటనలను ఎదుర్కొనేందుకు సన్నిద్ధతను తనిఖీ చేశారు. ఆయన వెంట సీనియర్ డివిజనల్ సేఫ్టీ ఆఫీసర్ ప్రవీణ్ భాటి, వాల్తేర్ డివిజన్‌లోని ఇతర అధికారులు ఉన్నారు. సమావేశంలో ఈడి భద్రత యాదవ్ లోపాన్ని గుర్తించడం, తదుపరి సరిదిద్దడం పరంగా అర్థవంతమైన ఫలితం కోసం సరైన ఫీడ్ బ్యాక్ మెకానిజంను రూపొందించాలని నొక్కి చెప్పారు. వైఫల్యాలను తగ్గించడం, సిబ్బందికి కౌన్సెలింగ్ ఇవ్వడం, సమయపాలన మెరుగుపర్చడంపై దృష్టి సారించాలని తెలిపారు.





## వీఎంఆర్డీఏ చైర్పర్సన్ అక్కరమాని చేతుల మీదుగా పిఆర్ఏఎన్ అకౌంట్లు అందజేత

విశాఖపట్నం, డిసెంబర్ 2 ప్రభాతవార్త



పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ బిల్లు (పిఎఫ్ఆర్డీఏ) ప్రకారం, కొత్త పెన్షన్ విధానం అయినటువంటి సీపీఎస్ (కంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం)ను ఏపీ రాష్ట్ర ప్రభుత్వం 1 సెప్టెంబర్ నుంచి ప్రారంభించగా నేటివరకు వీఎంఆర్డీఏలో వ్యక్తిగతంగా రికవరీ అవుతున్న సీపీఎస్ నిధులు వీఎంఆర్డీఏ బ్యాంకు ఖాతాల్లో నిల్వ ఉండిపోయాయని దీని అమలుకై వీఎంఆర్డీఏలో సీపీఎస్ అర్హత కలిగిన ఉద్యోగులకు పిఆర్ఏఎన్ అకౌంట్లు నూతనంగా తెరచి వీఎంఆర్డీఏ చైర్పర్సన్ అక్కరమాని విజయనిర్మల చేతులమీదుగా ఉద్యోగులకు అందజేయడం జరిగిందని తెలిపారు. అనంతరం వీఎంఆర్డీఏ కార్యదర్శి టి.వేణుగోపాల్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, మెట్రోపాలిటన్ ఎ.మల్లికార్జున వారి ఆదేశాల మేరకు తక్కువ వ్యవధిలోనే సీపీఎస్ ఉద్యోగులకు పిఆర్ఏఎన్ అకౌంట్ తెరవడానికి శ్రమించిన అకౌంట్స్ విభాగాన్ని అభినందించారు. వీఎంఆర్డీఏలో మొత్తం 108 మంది అర్హత గల సీపీఎస్ ఉద్యోగులు ఉండగా వీరిలో 98 ఉద్యోగులకు పిఆర్ఏఎన్ అకౌంట్లు నూతనంగా తెరవడం జరిగిందని, 6 ఉద్యోగులకు పిఆర్ఏఎన్ అకౌంట్లు ఇప్పటికే ఉన్నాయని అలాగే మిగిలిన 4 ఉద్యోగులు రిటైర్ అయ్యారని చీఫ్ అకౌంట్ ఆఫీసర్ జి.నిర్మలమ్మ తెలిపారు. ఇప్పటివరకు వీఎంఆర్డీఏ బ్యాంకు ఖాతాల్లో మొత్తం సీపీఎస్ ఉద్యోగుల నిధులు రూ.2,31,07,399 ఉండగా దీనికి 50 శాతం ఎంప్లాయర్ కాంట్రిబ్యూషన్, సింపుల్ ఇంట్రెస్ట్‌తో పాటు రూ.5,23,02,932వారి వ్యక్తిగత ఖాతాల్లోకి జమ చెయ్యడం జరుగుతుందని తెలిపారు.

## డా.రవిరాజుకు ఐఎస్ఎన్ పయనీర్ ఇన్ నెఫ్రాలజీ అవార్డు

అల్లిపురం, డిసెంబర్ 2, ప్రభాతవార్త




ఈనెల 1వ తేదీ నుంచి 4వరకూ పుణేలో జరుగుతున్న ఇండియన్ సొసైటీ ఆఫ్ నెఫ్రాలజీ వార్షిక సమావేశంలో విశాఖకు చెందిన ప్రముఖ నెఫ్రాలజిస్ట్ డా. టి రవిరాజుకు ఐఎస్ఎన్ పయనీర్ ఇన్ నెఫ్రాలజీ అవార్డు-2022 దక్కింది. డా. టి రవిరాజు భారతదేశంలో ఎపిడెమియోలాజికల్ పరిశోధన, ఉద్దానం నెఫ్రోపతిని గుర్తించినందుకు గాను ఈ అవార్డు లభించిందని అవార్డు కింద సర్టిఫికెట్, ఒక లక్ష రూపాయల నగదు బహుమతిని అందజేశారు. సదస్సు ప్రారంభోత్సవం సందర్భంగా ఈ సన్మానం జరిగింది. డా.రవిరాజుకు 2021కి గాను ది ఇండియన్ సొసైటీ లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును అందజేసింది. ఇంతవరకు ఏ ఒక్క తెలుగు వైద్యుడు ఈ అవార్డును అందుకోలేదు. కార్యక్రమంలో ఇండియన్ సొసైటీ ఆఫ్ నెఫ్రాలజీ అధ్యక్షులు డా.సంజీవ్‌గులాటీ, ఐఎస్ఎన్ డైరెక్టర్ డా.గంగాభేడ్కర్ ఇండియన్ సొసైటీ ఆఫ్ నెఫ్రాలజీ మాజీ అధ్యక్షులు డా. వి కె భల్లా ఈ సదస్సులో పాల్గొన్నారు.

## మార్టుపూడి మహాలక్ష్మికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే నాగిరెడ్డి

గాజువాక, డిసెంబర్2, ప్రభాతవార్త



పెదగంట్యాడ సీతా నగరం ఎస్సీకాలనీ వద్ద వైసీపీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మార్టుపూడి పరదేశి మాతృమూర్తి మార్టుపూడి మహాలక్ష్మి ఇటీవల మరణించారు. ఆమె సంతాప సభ శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి హాజరయి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాలక్ష్మి 86సంవత్సరాలు జన్మించి ఇప్పటిదాకా 4గురు సంతానంతో ఉండేవారని ఇటీవల అనారోగ్యంతో చనిపోయారని ఆమె మరణం కుటుంభానికి తీరని లోటని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య, తిప్పల వంశీరెడ్డి, మంత్రి రాజశేఖర్, పల్లా చినతల్లి, ఈగలపాటి యువశ్రీ, గంట్యాడ గురుమూర్తి, ఉరుకూటి అప్పారావు, రాజాన వెంకటరావు, నక్కా వెంకటరమణ, ములకలపల్లి వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.



గాజువాక బిజెపి కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నర్సింగరావు మేనకోడలు సాలాపు కావేరి వివాహా నిశ్చితార్థం సందర్భంగా ఎంపీ జీవీఎల్ నర్సింహారావు హాజరయి నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. గాజువాక, ప్రభాతవార్త)

## సోమలింగపాలెం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం

### యలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబురాజు

యలమంచిలి, డిసెంబర్ 2, ప్రభాతవార్త



యలమంచిలి నియోజకవర్గం యలమంచిలి మున్సిపాలిటి పరిధిలో గల సోమలింగపాలెం సచివాలయం పరిధిలో సోమలింగపాలెం గ్రామంలో యలమంచిలి శాసనసభ్యులు యు వి రమణమూర్తిరాజు (కన్నబాబు), మాజీ డిసిసిబి చైర్మన్ యు.సుకుమార్‌వర్మ (తేజ) ఇంటింటికి తిరుగుతూ జగనన్న మూడేళ్ల పాలనలో ఆయన కుంటుంబాలకు అందిన లబ్ధి గుర్చి వివరిస్తూ గ్రామంలో ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయని గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. తక్షణమే ఆ సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ అధికారులను ఆదేశించడం అయినది. ఈ కార్యక్రమంలో యలమంచిలి నాలుగు మండలాల ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రభుత్వ అధికారులు, సచివాలయం సిబ్బంది వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



## 5వ తేదీన శ్రీ హనుమత్‌వ్రతం



అల్లిపురం, డిసెంబర్ 2, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా, నగరం మెయిన్‌రోడ్డు నందు గల పూర్ణామార్కెట్ దరి శ్రీఆంజనేయస్వామి వారి దేవస్థానంలో ఈనెల 5వ తేదీన సోమవారం ఉదయం 6 గంటలకు శ్రీ హనుమత్ వ్రతం ప్రత్యేక పూజ జరుపబడునని ప్రత్యేక పూజలో పాల్గొనే భక్తులు రూ.216/- చెల్లించిన వారికి దేవస్థానం లడ్డు, పులిహోర ప్రసాదం, సింధూరం ఇవ్వబడును. పూజ చేయబడునని దేవాలయం కార్యనిర్వహణాధికారి పి.ఎల్.ఎన్.రాజు ఒక ప్రకటనలో తెలిపారు.

## యాక్సిడెంట్లో గాయపడిన అప్పలనాయుడు, అనారోగ్యంతో చికిత్స పొందుతున్న గోవిందలను పరామర్శించిన రొంగలి

అల్లిపురం, డిసెంబర్ 2, ప్రభాతవార్త



వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాథం శృంగవరపుకోట గ్రామంలో యాక్సిడెంట్లో గాయపడి చికిత్స పొందుతున్న గాడి అప్పలనాయుడు జిల్లా యుటిఎఫ్ టీచర్స్ మాజీ అధ్యక్షులు, వీరనారాయణం గ్రామంలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న బోజంకి గోవింద జిల్లా మాజీ ఎంపిటిసి వార్డు మెంబర్ వారి వారి స్వగృహంలో పరామర్శించారు. వారి ఇరువురి ఆరోగ్య పరిస్థితులు గురించి అడిగి తెలుసుకొని దేవుని కరుణా కటాక్షాలతో త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వారితో సిహెచ్ బంగారు నాయుడు, ఏ శ్రీకాంత్, ఆర్ గోవింద్, నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## 7న మహా పడిపూజ

### -నాలుగోతేదీ నుంచి మాల ధరించిన భక్తులకు అన్నదానం

### -పూర్ణపుష్కల అయ్యప్ప సేవా ట్రస్ట్ : గురుస్వామి డా.ఆదిమోహన్‌రెడ్డి

అల్లిపురం, నవంబర్ 2, ప్రభాతవార్త



శ్రీపూర్ణపుష్కల అయ్యప్ప సేవాట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 7వ తేదీన అంబలం పడిపూజ మహోత్సవం నిర్వహించనున్నట్లు గురుస్వామి డా.ఆదిమోహన్ రెడ్డి తెలిపారు. దొండపర్తి జంక్షన్ పీఠంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ రోజు సాయంత్రం నాలుగు గంటల నుంచి అయ్యప్ప పూజా మహోత్సవం ప్రారంభవముతాదని వెల్లడించారు. ఈ మహోత్సవం డిఆర్ఎం కార్యాలయం వెనుకగల డిబికె రైల్వే కోర్ట్స్ వద్ద జరుగుతుందని శబరిమల అయ్యప్ప స్వామి దేవాలయం మేలు శాంతి బ్రహ్మశ్రీ ఎన్ పరమేశ్వరన్ నంబూరు దిరి. అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభ చైర్మన్ కె అయ్యప్ప దాసు ముఖ్యఅతిధిగా హాజరవుతారన్నారు. కేరళ వారిచే తిరువీధోత్సవం, గొప్ప భజన కార్యక్రమం నిర్వహించనున్నట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎస్ కె ఎంఎల్ విద్యాసంస్థ సీఈవో నాగేశ్వరరావు, కృష్ణయ్య మాట్లాడుతూ ఈనెల నాలుగో తేదీ నుంచి జనవరి 10వ తేదీ వరకు మాల ధరించిన అయ్యప్ప, భవాని, ఇతర మాలధారణ స్వాములకు దొండపర్తి జంక్షన్ మండవారి వీధిలో బిక్ష ఏర్పాటు చేయడం ఆనందాయకమన్నారు. ఈ సమావేశంలో బెందాలం అనిల్‌బాబు, చైర్మన్ శ్రీనివాసరావు, అధ్యక్షులు నరహరి స్వామి కార్యదర్శి నాగేశ్వరరావు, కోశాధికారి రవికుమార్, హరిప్రసాద్, జి.బంగారు నాయుడు, పాపారావు, సుమన్ పీఠం స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## ఆంగ్ల భాష నైపుణ్యాలపై అతిథి ఉపన్యాసం




అల్లిపురం, డిసెంబర్ 2, ప్రభాతవార్త

డా.వివిఎస్ కృష్ణాప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం కళాశాల ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో ఆంగ్ల భాష నైపుణ్యాలపై ఒక అతిధి ఉపన్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఐ విజయబాబు అధ్యక్షత వహించారు. ప్రిన్సిపాల్ విజయ్‌బాబు మాట్లాడుతూ ఆంగ్రభాష విశిష్టతను తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రం పాలమూరు విశ్వవిద్యాలయం ఆంగ్ల విభాగానికి చెందిన అభ్యర్థులు డా.జె మాలవి మాట్లాడుతూ ఆంగ్ల భాస ప్రాముఖ్యత నైపుణ్యాల పెంపొందించుకోవడంపై ఉపన్యాసించారు ఆంగ్ల విభాగాధిపతి డా.వి. సుధీర్ మాట్లాడుతూ డిజిటల్ యుగంలో ఆంగ్ల భాష అధిపతి డా.విసుధీర్ డా. ఎస్ వి రామారావు, డా.పద్మప్రియ, ఉషాజ్యోతి, ఉదయ్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మైక్రోసాఫ్ట్ అవగాహన కార్యక్రమం

అల్లిపురం, డిసెంబర్ 2, ప్రభాతవార్త




విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జవహర్ నాలెడ్జ్ సెంటర్ కంప్యూటర్ సైన్స్ విభాగం, నిర్మాణ్ ఆర్గనైజేషన్ సంయుక్తంగా మైక్రోసాఫ్ట్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్ శోభారాణి పాల్గొని మాట్లాడుతూ విద్యార్ధినులు నైపుణ్యాలను పెంపొందించుకోవాలని తెలిపారు. మైక్రోసాఫ్ట్ వారి సహకారంలో నిర్మాణ్ ఆర్గనైజేషన్ వారు కళాశాల విద్యార్ధినలు ఉచిత శిక్షన తో పాటు ఉపాది అవకాశాలను కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మాణ్ ఆర్గనైజేషన్ ట్రైనర్ కె దినేష్‌కుమార్, మార్కెంటింగ్ ఎడ్జిక్యూటివ్ వి దుర్గాప్రసాద్, జెకెసి కోఆర్డినేటర్ అరుణపద్మ, ఎకనామిక్, అధ్యాపకలు శిరీష్, తేజశ్వి, అధ్యాపకలు, అద్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



61వ వార్డు నందు వైసీపీ నాయకులు ఈ.మధుబాబుకి బైపాస్ సర్జరీ జరిగింది. శుక్రవారం వార్డు కార్పొరేటర్ కొణతాల సుధ ఆయనను పరామర్శించి త్వరితగతిన కోల్కోవాలని అన్నారు. (గాజువాక, ప్రభాతవార్త.)

## సుందరయ్యపేటలో మౌలిక సదుపాయాలు కల్పన

### అధికారులను ఆదేశించిన మంత్రి అమర్నాథ్

అనకాపల్లి, ప్రభాతవార్త



అనకాపల్లి మండలం సుందరయ్య పేటలో మౌలిక సదుపాయాలు కల్పించాలని రాష్ట్ర పరిశ్రమల శాఖమంత్రి గుడివాడ అమర్నాథ్ అధికారులను ఆదేశించారు. గడప గడపకు మన ప్రభుత్వంలో భాగంగా శుక్రవారం ఆయన సందరయ్యపేటల, కుంచంగి గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పలు ప్రాంతాలలో కాలువలు తాగునీటి సమస్యలను ప్రజలు మంత్రి అమర్నాథ్ దృష్టికి తీసుకువచ్చారు వెంటనే సంబంధింత అధికారులను ఆయన పిలిపించి సమస్యలు పరిష్కరించేందుకు తీసుకోవలసిన చర్యలను ఆదేశించారు. తాగునీటికి సంబంధించి ఓవర్‌హెడ్ ట్యాంకులు నిర్మాణం పూర్తయిందని ఇప్పటికే ఇంటింటికి కుళాయిలు ఏర్పాటు చేశామని, ఒకటి రెండు రోజుల్లో తాగునీటి సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకొస్తామని అధికారులు మంత్రి కి తెలియజేశారు. అలాగే పంచాయితీ నిధులతో గ్రామంలో కాలువల నిర్మాణానికి త్వరలోనే కార్యాచరణ రూపొందిస్తామని అదికారులు వెల్లడించారు. కొన్ని ప్రాంతాల్లో వీధిలైట్లను ఏర్పాటు చేస్తామని అధికారులు మంత్రి అమర్నాథ్‌కు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మంత్రులు ఎవరైనా ఈ కాలనీలకు వచ్చారా అని ప్రశ్నించాగ స్థానికులు రాలేదని బదిలిచ్చారు. ప్రజా సమస్యలను పరిష్కరించుటం వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని అందులో భాగంగా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టిందని మంత్రి పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నేరవేరుస్తూనే చాలా కాలంగా పరిష్కారిస్తున్నానని అమర్నాథ్ చెప్పారు. ఇందిరమ్మ కాలనీలో ప్రజలు మంత్రికి నీరాజనాలు పడుతూ తమకాలనీకి ఇప్పటివరకు ఏ మంత్రి రాలేదని మీరు రావడం మాకు ఆనందంగా ఉందని అన్నారు. ఇలా ఉండగా ఈ గ్రామంలో సాంకేతిక సమస్యల కారణంగా ప్రభుత్వ పథకాలు అందని వారిని గుర్తించి లబ్ధి అందేలా చూడాలని ఎండిఓ, ఎంఆర్‌ఓలను మంత్రి ఆదేశించారు.10.30 లక్షల రూపాయలతో నిర్మించిన 20కిలోలీటర్ల సామర్ధ్యం కలిగిన సమగ్ర రక్షిత మంచినీటిని సరఫరా చేసే ఓవర్‌హెడ్ ట్యాంక్‌ను మంత్రి అమర్నాథ్ ప్రారంభించారు. ఇదే గ్రామంలో 23.34 లక్షల రూపాయలతో నాడు-నేడు పథకం కింద అభివృద్ధి చేసినమండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను ఆయన ప్రారంబించారు. అచ్చయ్యపేటలో గ్రామంలో 8,10 లక్షల రూపాయలతో నిర్మించిన 10 కిలో లీటర్లు సామర్థ్యం కలిగిన ఓవర్ హెడ్ ట్యాంకును మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి ఎంపీపీ, గొర్లి సూరిబాబు, జిల్లా అదికార ప్రతినిధి మల్ల బుల్లి బాబు మలసాల కిషోర్ రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి పలక రవి, గున్నయ్యనాయుడు, బిశెట్టి జగన్, సుందరయ్యపేట సర్పంచ్ బాధపు ధనలక్ష్మీ, తాతారావు, బాదపు హరికృష్ణ, గోవిందు తాతారావు తలుపుల నాయుడు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సునీల్‌కి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన కె కె రాజు

అల్లిపురం, డిసెంబర్ 2, ప్రభాతవార్త



వైఎస్సార్సీపీ యువ జన విభాగం నాయకుడు సునీల్‌కి పుట్టిన రోజు వేడుకలు విశాఖ ఉత్తర నియోజవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజు పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డు కార్పొరేటర్ కె అనిల్‌కుమార్ రాజు, డైరెక్టర్స్ ఆళ్ళ శివ, గణేష్, నూకరాజు, కిరణ్, షేక్ బాబ్జి, వసంతల అప్పారావు, కె చిన్న, పి సుజాత, శివాజి, నవీన్, సురేష్, లక్ష్మణరావు, సింగం పల్లి దేముడు తదితరులు పాల్గొన్నారు.

## జయహో బీసీ వెనుకబడిన కులాలే వెన్నెముక సభలో పాల్గొన్న పేడాడ



అల్లిపురం, డిసెంబర్ 2, ప్రభాతవార్త

విజయవాడలో ఈనెల 7న ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జయహో బీసీ-వెనుకబడిన కులాలే వెన్నెముక సభకు సంబంధించి శుక్రవారం విశాఖపట్నం జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో నగర మేయర్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు సమన్వయకర్త, వివిధ కార్పొరేషన్ చైర మన్లు ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి పాల్గొన్న వైసీపీ మహిళా నాయకురాలు పేడాడ రమణికుమారి.



## అనకాపల్లి నియోజకవర్గం అభివృద్ధిపై ప్రజల మధ్య చర్చకు సిద్ధం



అనకాపల్లి, ప్రభాతవార్త

వైకాపా పాలనలో రాష్ట్రంలోని వైకాపా మంత్రులూ వైకాపా ఎమ్మెల్యేలు మాత్రమే అభివృద్ధి చెందారని మాజీ శాసనసభ్యులు నియోజకవర్గం ఇంచార్జి పీలా గోవిందసత్యనారాయణ ఆరోపించారు. గడిచిన మూడేళ్ళలో అనకాపల్లి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిపై గుడివాడ అమర్నాథ్ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు చెత్త మీద కూడా పన్ను వేశారు. కాబట్టే ప్రజలందరూ వైకాపా ను చెత్త ప్రభుత్వం అంటున్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు అనకాపల్లి పట్టణం జీవీఎంసీ 82వ వార్డులోని గాంధీనగర్, అంజయ్యకాలనీలో అర్బన్ జిల్లా కార్యదర్శి పోలారపు త్రినాధ్ ఆధ్వర్యంలో జరిగిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు పీలా గోవిందసత్యనారాయణ, నియోజకవర్గం పరిశీలకులు బొర్రా నాగరాజుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామాలలో ఇంటింటికి తిరిగి కరప్రతాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సాధికార కన్వీనర్ మళ్ళ సురేంద్ర, బొద్దపు ప్రసాద్, పిట్ల రాజు, పూడి చిన్నారావు, ఎల్లపు వెంకటరమణ, ఆకుల నానాజీ ధనుంజయ్, ఆకుల వెంకటఅప్పారావు, సురే సతీశ్ టిఎన్ఎస్ఎఫ్ పిట్ల హారీస్, పూడి త్రినాధ్‌రావు, ముప్పిడి మణికంఠ దేవి, ఆళ్ల జగన్, కోయిలాడ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## 61వ వార్డులో ఇళ్ల పట్టాల పంపిణీ



గాజువాక, డిసెంబర్ 2, ప్రభాతవార్త

పారిశ్రామిక ప్రాంతం 61వ వార్డులో నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ ఆదేశాల మేరకు శుక్రవారం జనతాకాలనీ, మరిడిమాంబ సచివాలయాల పరిధిలో ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా వార్డు కార్పొరేటర్ కొణతాల సుధ హాజరయి ఆమె చేతుల మీదుగా పట్టాలు అందజేశారు. కార్యక్రమంలో కొల్లి నూకరెడ్డి, దాడి సత్యనారాయణ, బుస అప్పలరెడ్డి, చట్టి నూకరాజు, విజయ్, నరేష్, స్వప్న, కొండలరావు, శ్రీనివాస్, రామకృష్ణ, స్పందన బాబూరావు, వైసీపీ నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## సిరిపురం జంక్షన్లో డబ్ల్యుఎన్ఎస్ తన కొత్త డెలివరి కేంద్రం

అల్లిపురం, డిసెంబర్ 2, ప్రభాతవార్త



డబ్ల్యుఎన్ఎస్ లిమిటెడ్ గ్లోబల్‌గా వ్యాపార ప్రక్రియ నిర్వహణ (బిపిఎం) పరిష్కారాలని అందించే అగ్ర ప్రధాత నేడు విశాఖ ఆంధ్రప్రదేశ్‌లో దాని సరికొత్త డెలివరి కేంద్రం ప్రారంబాన్ని ప్రకటించింది. ఈ కేంద్రం షిప్పింగ్ లాజిస్టిక్స్ హెల్త్‌కేర్ బ్యాంకింగ్ ఆర్థిక సేవలు బీమా హైటెక్, వృత్తిపరమైన సేవలతో సహా వైవిద్యమైన పరిశ్రమల కొరకు డిజిటల్ ఫస్ట్ ఇండస్ట్రీ స్పెసిఫిక్ సోల్యూషన్స్ డెలివరి చేయడంలో డబ్ల్యుఎన్ఎస్‌కి ఇప్పటికే ఉన్న సామర్ధ్యాలను ఇంకా బలపరచుకోనిస్తుంది. ఈ నేపథ్యంలో డబ్ల్యుఎన్ఎస్ సిఈఓ కేశవ ఆర్ మురుగేశన్ అన్నారు. విశాఖలో డబ్ల్యుఎన్ఎస్ కొత్త డెలివరి కేంద్రం ఈ సచేతనమైన నగరంలో మా లక్షిత విస్తరణని మార్క్ చేస్తుంది రెండు సంవత్సరాలలోనే రెండు వేలకు పైగా ఉద్యోగస్తులను జోడించుకుంటూ 3,300 మంది కన్నా ఎక్కువ మంది ఉద్యోగస్తులతో మా ఉనికిని పెంచుకున్నాము. దీనికి అదనంగా విశాఖ కేంద్ర నుంచి భౌగోళికంగా కూడా క్లయింట్స్‌కి అందించే సేవల లోతుని విస్తరించాలని డబ్ల్యుఎన్ఎస్ ఒక రొబుస్ట్ నైపుణ్య హబ్‌ని నిర్మించాలని చూస్తోంది. క్లోడ్ డేటా ఎనలిటిక్స్ అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సైబర్‌సెక్యూరిటీతో సహా ఇన్‌డిమాండ్ స్కిల్ సెట్స్ కలయికతో సరైన నైపుణ్యాన్ని ఈ నగరం అందిస్తోంది. నగరం ఐటి బిపిఎంకి ఎంపిక గమ్యంగా వేగవంతంగా పెరగడం కాటలైజింగ్ ఉంది.

## వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి



**మాడుగుల, డిసెంబర్ 2 (ప్రభాతవార్త)**

వి.మాడుగుల మండలంలో శంకరం పంచాయితీ బోడ్రెవు గ్రామంలో శుక్రవారం రాష్ట్ర మహాసభల గోడపత్రికను సంఘం జిల్లా అధ్యక్షురాలు కె.భవాని గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇ.నరసింహమూర్తి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ 8, 9, 10 తేదీలలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర 29వ మహాసభలు ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలో జరుగుతున్నాయని ఈ మహాసభలకు మాజీ ఎంపీ బృందాకారత్, ఆల్ ఇండియా అధ్యక్ష కార్యదర్శులు విజయ రాఘవన్, బి.వెంకట్ హాజరవుతున్నారని రాష్ట్ర మహాసభలో ప్రధానంగా కుటుంబానికి రెండు ఎకరాల భూమి పంచాలని, ఉపాధి హామీ చట్టం ద్వారా కుటుంబానికి రెండు వందల రోజులు పని కల్పించి, రోజు వేతనం రూ.600 ఇవ్వాలని, పట్టణ ప్రాంతాల్లో ఉపాధి పనులు కల్పించాలని, అర్హులైన పేదలకు ఐదు సెంట్ల స్థలమిచ్చి, ఐదు లక్షల నిధులతో పక్క గృహాలు నిర్మించి ఇవ్వాలని, ప్రజా పంపిణీ ద్వారా 15 రకాల నిత్యావసర సరుకులు అందించాలని, వితంతు, వృద్ధాప్య వికలాంగులు, ఒంటరి మహిళలకు రూ.5000 పెన్షన్ ఇవ్వాలని, విద్యా వైద్యం 25% ప్రైవేట్ రంగాల్లో పేదలకు ఉచితంగా అందించాలని తదితర సమస్యలపైన రాష్ట్ర మహాసభలో చర్చించడం జరుగుతుందని వారు తెలిపారు. కావున మొదటి రోజు బహిరంగ సభకు వేలాదిమంది వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో దేవదాసు జానీ విజయశాంతి నాగార్జున బచ్చల ఈశ్వరరావు కోటేశ్వరరావు కార్మికులు పాల్గొన్నారు.

## పద్మనాభం మండలం వీఆర్వోల నూతన కార్యవర్గం



**పద్మనాభం, డిసెంబర్ 2 (ప్రభాతవార్త)**

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం పద్మనాభం మండల కార్యాలయంలో జిల్లా కమిటీ ఆదేశాల మేరకు వీఆర్వోల సంఘం నూతన కార్యవర్గానికి ఎన్నిక జరిగింది. ఈ ఎన్నికల్లో నూతన అధ్యక్షుడిగా టి.ఉమామహేశ్వరరావు కార్యదర్శిగా కే మల్లన్న దొర సంయుక్త కార్యదర్శిగా ఎంపీ సుమలత కోశాధికారిగా పీ రవికుమార్ కార్యవర్గ సభ్యులుగా కేకే రత్నం గీతలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ నూతన కార్యవర్గానికి మండల అధికారుల అభినందనలు తెలిపారు.

## నర్సింపల్లిలో గడపగడపకు మన ప్రభుత్వం



**గొలుగొండ, డిసెంబర్ 2 (ప్రభాతవార్త)**

గొలుగొండ మండల పరిధిలో గల పప్పుశెట్టి పాలెం పంచాయితీ శివారు గ్రామాలలో జమ్మ దేవిపేట, జానకిరాంపురం నర్సింపల్లి శివారు గ్రామాల్లో వైఎస్ఆర్ ప్రభుత్వం నిర్వహిస్తున్న గడపగడపకు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన నర్సీపట్నం శాసనసభ్యులు పెట్ల ఉమాశంకర్ గణేష్ హాజరై ప్రతి గడపగడపకు వెళ్లి ఇప్పటివరకు ప్రభుత్వం నుండి వచ్చిన పథకాలు గురించి తెలియజేస్తూ ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరిస్తూ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గోల్కొండ మండలం జడ్పిటిసి ఎస్ వెంకటగిరి బాబు గొలుగొండ మండలం వైఎస్సార్ పార్టీ ప్రెసిడెంట్ లెక్కల సత్యనారాయణ, ఎంపీపీ, వైస్ ఎంపీపీ బాబ్జి, నాగమణి, సేవాదళ్ అధ్యక్షుడు రమేష్ పెద్దిరాజు సత్యనారాయణ సర్పంచుల అధ్యక్షుడు శ్రీను అలాగే మండల వైఎస్ఆర్ సర్పంచులు ఎంపిటీసీలు మండల ఎండిఓ ఆఫీస్ ఉద్యోగస్తులు సచివాలయ ఉద్యోగస్తులు గోల్కొండ పోలీసులు, గ్రామ ప్రజలు అందరు పాల్గొన్నారు.

## తెదేపా ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ కార్యక్రమం



**హుకుంపేట, డిసెంబర్ 2 (ప్రభాతవార్త)**

నాటి, నాటి తెలుగుదేశం ప్రభుత్వం పని తీరు నేటి వైసిపి ప్రభుత్వం పనితీరుపై ప్రజలు విశ్లేషించాలని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో ఇదేం ఖర్మ కార్యక్రమంలో భాగంగా ప్రతి దుకాణానికి వెళ్లి కరపత్రాలు అందజేసి వర్తకులతో మాట్లాడుతూ వైఎస్ఆర్ ప్రజా వ్యతిరేక పాలనపై ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటి తెలుగుదేశం ప్రభుత్వం అభివృద్ధి మంత్రంగా పనిచేస్తే నేటి ప్రభుత్వం అందుకు భిన్నంగా పరిపాలన సాగిస్తుందన్నారు. గిరిజన ప్రాంతంలో నిరుద్యోగితం పెరిగి వలస జీవనోపాధికి వేరే ప్రాంతాలకు వెళ్లి మరణాలను కొనితెచ్చుకుంటున్నారని ఈ పాపం ప్రభుత్వానికి కాదా అని ప్రశ్నించారు. అదే కాక ఎన్నడూ లేని సామాన్యులు కెల్లేని అధిక ధరలు మోపి ప్రజకు పై విరక్తి కలిగే విధంగా చేసిన పాపం ఈ ప్రభుత్వానికి కాదా అని పేర్కొన్నారు. మారుమూల ప్రాంతాల సైతం రోడ్లు పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి గ్రామాలకు చేరుకోవడానికి ఎన్నో అవస్థలు పడుతున్న ప్రజలను చూసి ఎంతో బాధాకరంగా వుందన్నారు. ఇటువంటి ప్రజ వ్యతిరేక ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. పార్టీ నాయకులు కుర్రా తులసీరావు బి.వెంకటరమణ సూర్యకాంతం సాగర సత్యవతి పాడి బాలన్న పాండు తదితరులు పాల్గొన్నారు.

## బొడ్డుమాడులో రగ్గుల పంపిణీ



**జి.మాడుగుల, డిసెంబర్ 2 (ప్రభాతవార్త)**

జి.మాడుగుల మండలం మారుమూల గ్రామమైన గడుతురు పంచాయితీ బొడ్డుమాడు గ్రామంలో 26 కుటుంబాలకి రగ్గులు, దుప్పట్లు పిల్లలకు బట్టలు. మహిళలకు చీరలు, టవళ్లు తదితర బట్టలను అసరా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.30,000 విలువైన బట్టల్ని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంఘం అఖిల భారత సహాయ కార్యదర్శి పి.అప్పలనర్సయ్య, సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కే గోవిందరావు జి మాడుగుల మండల కార్యదర్శి దీనబంధు పది ఒక కిలోమీటర్ల దూరం నెత్తి మీద మూటలు పెట్టుకొని కాలి నడక అడవిలో ప్రయాణం చేయడం జరిగింది. గిరిజన రాష్ట్ర సహాయ కార్యదర్శి పి.చిద్రయ్య, పాంగి సూరిబాబు పాల్గొన్నారు. ఈ గ్రామానికి రోడ్డు సౌకర్యం లేకపోవడంతో అనేకసార్లు అనారోగ్యానికి గురవుతున్నా ఎవరూ పట్టించుకోరని నేటికీ ఈ గ్రామంలో 40 మంది విద్యార్థులు ఆధార్ కార్డు లేకపోవడంతో స్కాలర్‌షిప్ పడిపోయి మహిళలకు ఆధార్ కార్డు లేకపోవడంతో. పెన్షన్ కూడా మంజూరు కావడం లేదని తక్షణమే ఈ గ్రామానికి ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయాలని. రాముల అప్పి నెట్‌వర్క్ వస్తుంది కానీ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు.

## జాతీయ స్థాయి యోగ పోటీలకు శ్రీ ప్రకాష్ విద్యార్థుల ఎంపిక



**పాయకరావుపేట డిసెంబర్ 2 (ప్రభాతవార్త)**

ఇటీవల తూర్పుగోదావరి జిల్లా పెద్దాపురంలో సీబీఎస్ఈ వారితో నిర్వహించబడిన సౌత్ జోన్ యోగ పోటీలలో శ్రీ ప్రకాష్ విద్యాసంస్థ విద్యార్థులు ప్రథమ, ద్వితీయ స్థానాలు సంపాదించారు. ఈ పోటీలలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, పాండిచ్చేరి మొత్తం నాలుగు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో శ్రీ ప్రకాష్ విద్యా సంస్థకు చెందిన జి సోమ సూర్య చరణ్ ప్రథమ స్థానాన్ని, బి దేవర్ష్ ద్వితీయ స్థానాన్ని సాధించారని విద్యా సంస్థల సీనియర్ ప్రిన్సిపల్ ఎంవిఎస్ మూర్తి తెలిపారు. ఎంపికైన విద్యార్థులను విద్యాసంస్థల అధినేత సిహెచ్ వికె నరసింహారావు, సంయుక్త కార్యదర్శి విజయ్ ప్రకాష్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె సీరాజు ప్రధాన ఉపాధ్యాయులు సత్యవర్ధని సంధ్యారాణి, ఉపాధ్యాయులు అభినందించారు.

## ప్రజాకంటక పాలనతో మనకు ఇదేంఖర్మ

**ఎస్.రాయవరం,డిసెంబర్ 2, (ప్రభాతవార్త)**



ప్రస్తుత ప్రభుత్వ ప్రజాకంటక పాలనతో మనకు ఇదేం ఖర్మ అంటూ టిడిపి చేపట్టిన కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుంది. శుక్రవారం ఉదయం మండల కేంద్రమైన రాయవరంలో ఇదేం ఖర్మ కార్యక్రమాన్ని పాయకరావుపేట మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, పొలిట్ బ్యూరో సభ్యురాలు వంగలపూడి అనిత ప్రారంభించారు. గ్రామంలో ఇంటింట వైకాపా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజాభిప్రాయాన్ని తెలుసుకున్నారు. ప్రస్తుత ప్రభుత్వ పాలనతో ప్రజలు పడుతున్న ఇక్కట్లను ప్రజలే ఆమెకు తెలుపుతుండడం విశేషం. రానున్న ఎన్నికల్లో బటన్ నొక్కుడు జగన్ రెడ్డిని అదే బటన్ నొక్కి ఇంటికి పంపే రోజు ఎంతో దూరంలో లేదన్నారు. జగన్ విశ్వరూపం ఒక్క ఛాన్స్ లోనే ప్రజలకు బాగా బోధపడిందన్నారు. తెదేపా వస్తున్న ప్రజాదరణ చూసి జగన్ రెడ్డి బ్యాండానికి ముచ్చెమటలు పడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల పార్టీ అధ్యక్షులు అమలకంటి అబద్దం, సీనియర్ నాయకులు కండుల వేంకటేశ్వరరావు, నల్లపురాజు వెంకటరాజు, కోన అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలంటే 'బ్యాక్ వర్డు క్లాస్' కాదు, 'బ్యాక్ బోన్ క్లాస్'

### గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే గొల్ల బాబురావు

**ఎస్.రాయవరం,డిసెంబర్ 2,(ప్రభాతవార్త)**



బీసీలంటే 'బ్యాక్ వర్డు క్లాస్' కాదు, 'బ్యాక్ బోన్ క్లాస్'గా సీఎం జగన్ మార్చారని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్లబాబూరావు అన్నారు. శుక్రవారం ఉదయం మండలంలోని పెదఉప్పలం చిన ఉప్పలం గ్రామాలలో గడపగడపకు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జగనన్న చేదోడు పథకం కింద బీసీ కులవృత్తుల్లో ఉన్నవారికి రూ.10వేల చొప్పున నేరుగా వారి అకౌంట్లోనే జమ చేసిందన్నారు. ఈ పథకం ద్వారా మెత్తం 600 కోట్లు అందించారని, వైఎస్సార్ నేతన్న నేస్తం ద్వారా ఈ మూడేళ్లలో దాదాపు 580 కోట్ల రూపాయలను 69,302 మంది బీసీల మగ్గాలకు ప్రాణం పోశారన్నారు. ఈ పథకం కింద, ప్రతి ఏటా సొంత మగ్గాలు ఉన్న నేత కార్మికుల బ్యాంకు ఖాతాలకు రూ.24,000 నేరుగా జమ చేస్తున్నారన్నారు. మత్స్యకారుల కష్టాలను దగ్గరగా చూసిన సీఎం జగన్ అర్హులందరికీ మత్స్యకార భరోసా ద్వారా 102478 మంది బీసీలకు జగన్ పాలనలో 300 కోట్లు అందించారన్నారు. సామాన్య మహిళలను చిరు వ్యాపారుల నుంచి పారిశ్రామిక వేత్తలను చేయాలని సంకల్పించిన సీఎం జగన్ మూడేళ్లుగా క్రమం తప్పకుండా అందిస్తున్న వైఎస్సార్ చేయూత' ద్వారా 37,85,890 మంది అక్కచెల్లెమ్మలకు 5391.92 కోట్ల రూపాయలు పెట్టుబడిగా అందించారన్నారు. వీటితో పాటు వైఎస్సార్ ఆసరా ద్వారా 37,85,890 మంది బీసీలకు 5391.92 కోట్లు అందించి అండగా నిలిచారని తెలిపారు. వైఎస్సార్ వాహన మిత్ర ద్వారా 21,77,856 మంది బీసీలకు 250.72 కోట్లు అందించి ఆర్థికంగా పరుగులు పెట్టిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముస్లిం గ్రామాలకు బస్సు సదుపాయం కల్పించాలి

### రెండు మండలాల ప్రజలకు ఉపయోగం



**నక్కపల్లి, డిసెంబరు 2 (ప్రభాతవార్త)**

ఎస్.రాయవరం మండలాల్లోని ముస్లిం గ్రామాలు సహా ఇతర గ్రామాల ప్రజల కోసం ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సు సర్వీసును నడపాలని పాయకరావుపేట మాజీ ఎమ్మెల్యే కాకర నూకరాజు కోరారు. శుక్రవారం నక్కపల్లిలో ఆయన స్థానిక విలేఖర్లతో మాట్లాడారు. నక్కపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ హైవే జంక్షన్ నుంచి అప్పలపాయకరావుపేట, చినబోది గల్లం, పెదబోదిగలం మీదుగా ఎస్.రాయవరం మండలం కొత్తూరు, నర్సీపట్నం రోడ్డు రైల్వేగేటు, నుంచి నేరుగా అడ్డరోడ్డు వెళ్లేందుకు ఒక పాసింజర్ బస్సు సర్వీసు నడపాలని కోరారు. సుమారు రెండున్నర దశాబ్దాల కిందట తాను ఎమ్మెల్యేగా వున్న ఈ రెండు మండలాల్లో వున్న ఈ గ్రామాల ప్రజలకు రోడ్డు సదుపాయం కోసం రహదారులను నిర్మించగలిగామన్నారు. నిరంతరం ఈ గ్రామాల ప్రజలు ఎస్.రాయవరం మండలం అడ్డరోడ్డు, ఎస్.రాయవరం, నక్కపల్లి మండలంలోని నక్కపల్లిలో వున్న పలు కార్యాలయాలు, నక్కపల్లి జంక్షన్‌కు రాకపోకలు సాగిస్తుంటారని చెప్పారు. వందలాది మంది విద్యార్థులు కూడా పాఠశాలలకు వెళ్తున్నారని చెప్పారు. బస్సు సదుపాయం లేకపోవడం వల్ల చాలా మంది ప్రజలు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, ఆటోలు కూడా తరచూ వుండవని ఆయన చెప్పారు. తక్షణమే ఆర్టీసీ అధికారులు స్పందించి ఈ మార్గం గుండా ఒక బస్సు సర్వీసు నడపాలని అంతేగాకుండా నక్కపల్లి జంక్షన్ నుంచి నేరుగా పాయకరావుపేట, అడ్డరోడ్డు జంక్షన్ నుంచి నేరుగా యలమంచిలికి ఈ బస్సు సర్వీసులు నడిపితే ప్రజలకు రవాణా సదుపాయం కలుగుతుందని, ఆర్టీసీకి ఆదాయానికి నష్టం కలుగుతుందని మాజీ ఎమ్మెల్యే కాకర అభిప్రాయపడ్డారు.

## పంచకర్లను కలసిన వీసం, చిక్కాల



**నక్కపల్లి, డిసెంబర్ 2 (ప్రభాతవార్త)**

విశాఖపట్నం జిల్లా వైకాపా అధ్యక్షులుగా నియమితులైన మాజీ ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబును రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, జిల్లా వ్యవసాయ మండలి చైర్మన్ చిక్కాల రామారావు విశాఖలోని నియోజకవర్గాలు ఎన్నికల పరిశీలకులుగా నియమితులైన సందర్భంగా మర్యాదపూర్వకంగా పార్టీ కార్యాలయంలో శుక్రవారం కలిశారు. వీరితోపాటు రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ బొడ్డేడు ప్రసాద్ కూడా కలి సిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా ఆ నియోజకవర్గాలకు సంబంధించి పలు విషయాలను మాట్లాడారు. కష్టపడి అందరం కలిసికట్టుగా పనిచేద్దామని పంచకర్ల పరిశీలకులతో అన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేసిన జెడ్పిటిసి



**యలమంచిలి, డిసెంబర్ 2 (ప్రభాతవార్త)**

యలమంచిలి మండలం ఏటికొప్పాక గ్రామంలో అంగన్వాడీ కేంద్రాలను శుక్రవారం జడ్పిటిసి సేనాపతి సంధ్యారాణి రాము ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ పిల్లల్ని, బాలింతల్ని అంగన్వాడీ కేంద్రంలో భోజనం ఎలా పెడుతున్నారని అడిగి తెలుసుకున్నారు. తర్వాత స్వయంగా జడ్పిటిసి సంధ్యారామం భోజనాన్ని రుచి చూశారు. అంగన్వాడీ కేంద్రంలోని రికార్డులను తనిఖీ చేశారు. పిల్లలతో కాసేపు ముచ్చటిస్తూ మంచినీళ్లు వేడి నీళ్ళు మరిగించి ఇవ్వకపోవడం వల్ల అంగన్వాడీ కార్యకర్త ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్న చిన్న లోపాలు ఉన్నాయని అన్ని సరిదిద్దుకోవాలని సూచించారు. లేకపోతే ఎమ్మెల్యే కన్నబాబురాజు దృష్టికి తీసుకెళ్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు బంగారుబాబు జడ్పీ స్కూల్ చైర్మన్ దేవవరపు రమణ ఎంపీపీ స్కూల్ చైర్మన్ మల్లేటి ప్రసాద్ వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం



**యలమంచిలి, డిసెంబర్ 2 (ప్రభాతవార్త)**

యలమంచిలి పట్టణంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ప్రధానంగా ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రగడ నాగేశ్వరరావు పర్యవేక్షణలో మాజీ ఎమ్మెల్సీ పప్పుల చలపతిరావు చేతులమీదులుగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అప్పల చలపతిరావు మాట్లాడుతూ ఏమి ఖర్మ మన రాష్ట్రానికి ప్రజల్లో తీసుకెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కారం కోసం తెలుగుదేశం పోరాటం చేస్తుందని చలపతిరావు తెలిపారు. రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్ కుమార్ ధూళి రంగ నాయకులు జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు కొలుకులూరు విజయబాబు టౌన్ పార్టీ ప్రెసిడెంట్ గొర్ల నానాజీ రూరల్ పార్టీ ప్రెసిడెంట్ మండల పార్టీ ప్రెసిడెంట్ దొడ్డి శ్రీనివాసరావు అశ్వాపురం మండల పార్టీ ప్రెసిడెంట్ జనపరెడ్డి నరసింహారావు జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు రాజన్న సూర్య నాగేశ్వరరావు జనపరెడ్డి శ్రీనివాసరావు పూడిమడకు మాజీ సర్పంచ్ మెరుగు బాబు నాయుడు జిల్లా టీఎన్టీఈసి ప్రధాన కార్యదర్శి కొనుమల్లు కొండబాబు రాష్ట్ర తెలుగు మహిళా నిర్వాహక సభ్యులు కడియం అనురాధ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆనం వెంకటరావు నియో జకవర్గం వాణిజ్య విభాగం అధ్యక్షులు ఆడారి ఆదిమూర్తి కౌన్సిలర్ మధ్య రామకృష్ణ జిల్లా తెలుగు యువతల శేషు టౌన్ సెక్రెటరీ ఆర్డర్ రమణబాబు ఐడిటీపిలు ప్రజల రామకృష్ణ రాజన్న వెంకనాయుడు ఈ చిన్నమనాయుడు తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తురంగలపాలెంలో నేడు జలజీవన్ మిషన్ ప్రారంభం



**యలమంచిలి, డిసెంబర్ 2 (ప్రభాతవార్త)**

యలమంచిలి మండలం, తరంగలపాలెం గ్రామంలో ప్రతి ఇంటికి మంచినీరు కల్పించాలని ఉద్దేశంతో ప్రారంభించిన జలజీవన్ మిషన్ పథకాన్ని ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు శనివారం ప్రారంభిస్తున్నట్లు ఎంపీపీ బోధపు గోవిందు తెలియజేశారు. గ్రామాల్లో ప్రజలు పడుతున్న కష్టాలను మంచినీటి కోసం ప్రజలు పడుతున్న అవస్థలను గుర్తించి ప్రతి ఇంటికి మంచినీరు సదుపాయాన్ని కల్పించాలని ఉద్దేశంతో ఈ పథకాన్ని సుమారు 15 లక్షల వ్యయంతో పూర్తి చేశారు. ఈ పథకాన్ని నేడు ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు ప్రారంభిస్తారని తెలియజేశారు.

## ఘనంగా కనకమహాలక్ష్మీ అమ్మవారి సారె ఊరేగింపు



**యలమంచిలి, డిసెంబర్ 2 (ప్రభాతవార్త)**

మంచిలి పట్టణంలో మున్సిపాలిటీ, ధర్మవరం వీధిలో కొలువైయున్న శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాసోత్సవాలలో భాగంగా శుక్రవారం ప్రతీ సంవత్సరం వలే అమ్మవారి సారెను పుర వీధులలో ఊరేగింపుగా తీసుకుని వెళ్లి అమ్మవారికి సమర్పించారు. అనంతరం శాకాంబరీ దేవి అవతారంలో ఉన్న అమ్మవారి విగ్రహాన్ని అధిక సంఖ్యలో భక్తులు దర్శించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించి, ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో భవానీ మాలధారణ భక్తులు, కమిటీ సభ్యులు కొఠారు సాంబ, వెంకట్రావ్, రాము తదితరులు పాల్గొన్నారు.

## ఈ.డబ్ల్యూ.ఎస్ రిజర్వేషన్‌లలో ఓబీసీలో పేదలను కూడా చేర్చాలి

### ఏపీ స్టేట్ కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ మూల వెంకటరావు

**మాధవధార, డిసెంబర్ 2 (ప్రభాతవార్త)**



కేంద్ర ప్రభుత్వం 103వ రాజ్యాంగ సవరణ ద్వారా ఈ.డబ్ల్యూ.ఎస్ రిజర్వేషన్‌లలో ఓబీసీ పేదలను అర్హులుగా చేర్చాలని ఏపీ స్టేట్ కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్మెంట్ చైర్మన్ మూల వెంకటరావు కోరారు. ఈ.డబ్ల్యూ.ఎస్ రిజర్వేషన్లలో 10 శాతం వరకు ఇప్పటివరకు రిజర్వేషన్లు పొందని తరగతులకు వర్తిస్తుందని ధర్మాసనం పేర్కొందని 10శాతం రిజర్వేషన్లు జనరల్ కేటగిరిలుగా భావించి దానిని అన్ని తరగతులలో పేదలను అర్హులుగా చేయాలని లేని యడల ఓబీసీలు గతంలో ఉన్న సౌకర్యంను కోల్పోతారని ఇప్పటికి బడిలోనికి అడుగు పెట్ట లేని కులాలు వందల సంఖ్యలో ఉన్నాయని కనీసం స్థానిక సంస్థలో కూడా అడుగు పెట్టలేని కులాలు ఎన్నో ఉన్నాయని ఇక్కడ ఆ రిజర్వేషన్లు అనేవి ఓబీసీల వెనుకబాటు తనానికి ఈ సమాజం పక్షాన రాజ్యాంగం వారికి ఇస్తున్న అరుదైన అవకాశం అని మూల వెంకట్రావు అన్నారు. రిజర్వేషన్లు నిర్ణయించేటప్పుడు ఆర్థిక అంశాన్ని విస్మరించడం, ఆయా తరగతులలో నిజమైన అర్హులకు అన్యాయం చేస్తుందని ఓబీసీలో నిరుపేదలు కూడా అర్హులయ్యే పద్ధతిలో ఆర్థిక పరిమితిని తిరిగి నిర్ణయించకపోతే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు లక్ష్యం పూర్తిగా దెబ్బతింటుందని ఓబీసీ నాయకులు తమ వ్యక్తిగత ప్రయోజనాలను పక్కన పెట్టి సామాజిక అవసరాల కోసం ముందుకు వెళ్లవలసిన అవసరం ఉందని వివిధ పార్టీలలో ఉన్న, బయట ఉన్న బీసీ సంఘాల నాయకులు ఏకతాటిపై రావాలని పార్లమెంట్, న్యాయవ్యవస్థలో ఓబిసి ప్రాధాన్యం పెంచాలని దేశ ప్రధాని నరేంద్ర మోడీ రిజర్వేషన్ల విషయమై పునరాలోచించాలని అర్హులైన అందరికీ రిజర్వేషన్ ఫలాలు అందాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఓబిసి డిపార్ట్మెంట్ తరఫున ఏపీ స్టేట్ కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్మెంట్ చైర్మన్ మూల వెంకటరావు కోరుతున్నానన్నారు.

## జయహో బీసీ మహాసభ గోడపత్రికను విడుదచేసిన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

**పాడేరు, డిసెంబర్2, (ప్రభాతవార్త)**



పాడేరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి ఈ నెల 7న, విజయవాడలో జరుగు జయహో బీసీ మహాసభ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిస్తూ, పాడేరు నియోజకవర్గంలోని బిసి నాయకుల సమక్షంలో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో ఎ.పి మెడికల్ కౌన్సిల్ సభ్యులు తమర్భ నరసింగరావు, బిసి నాయకులు గాడి సత్యనారాయ ణ, బిక్కవోలు రాంబాబు, అల్లాడ నాగేష్, స్వామి నాయుడు, చిన్నారావు, గోపి, సిద్దనాతి కొండల రావు, వెంకటరత్నం, ముకుందా తదితరులు పాల్గొన్నారు.

## మై సిటీ మై ప్రైడ్ కార్యక్రమం



**భీమునిపట్నం, డిసెంబర్ 2 (ప్రభాతవార్త)**

స్థానిక పండిట్ నెహ్రూ జీవీఎంసీ హైస్కూల్‌లో గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్, గ్రేటర్ విశాఖపట్నం స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో మై సిటీ మై ప్రైడ్‌లో భాగంగా రేట్ యువర్ సిటీ ప్రోగ్రాంని విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి, విశాఖ నగరాభివృద్ధికి తల్లిదండ్రుల అమూల్యమైన అభిప్రాయాన్ని తెలియజేసే విధంగా నవంబర్ 9 నుండి డిసెంబర్ 23 వరకు జరిగే రేట్ యువర్ సిటీ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని తమ యొక్క అమూల్యమైన అభిప్రాయాలను గూగుల్ లింక్, క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా తెలియజేయవచ్చునని అవగాహన పరచడం జరిగింది. ఈ కార్యక్రమానికి స్మార్ట్ సిటీ సిబ్బంది నాగేశ్వరరావు, మోహన్ పాఠశాల ప్రధానోపాధ్యాయిని తిరుమల్ శ్రీదేవి, వెంకటేష్ ఇంగ్లీష్ మాస్టర్, నాగభూషణం మాస్టర్ మ్యాథ్స్ లక్ష్మణ్ కుమార్, పిఎస్ మేడం, విద్యార్థులు పాల్గొన్నారు. తిరుమల శ్రీదేవి మాట్లాడుతూ ఏ విధంగా ఆన్సర్ చేయాలి అనే విషయాలని తెలియచెప్పారు.

## అవంతి యూనివర్సిటీ స్థాపనే ధ్యేయం : ముత్తంశెట్టి



**భీమునిపట్నం, డిసెంబర్ 2, (ప్రభాతవార్త)**

అవంతి యూనివర్సిటీ స్థాపించడమే లక్ష్యంగా పనిచేస్తున్నానని ప్రవంతి విద్యాసం స్థల అవంతి విద్యాసంస్థల చైర్మన్ భీమిలి శాసన సభ్యులు శ్రీనివాస్ రావు చెప్పారు. స్థానిక రావాడా బసవపాలెం అవంతి కాలేజీలో ఫ్రెషర్స్ డే సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాజకీయంగా ముఖ్యమంత్రి నవ్వాలని కోరిక లేదని విద్యాపరంగా అవంతి యూనివర్సిటీ స్థాపినే తన ఏకైక లక్ష్యమని చెప్పారు. అలాగే ప్రతి విద్యార్థి లక్ష్యం పెట్టుకుని సాధించాలన్నారు. తల్లిదండ్రుల కష్టాన్ని తెలుసుకుని యువత అన్ని రంగాల్లో స్కిల్స్ పెంచుకోవాలని చెప్పారు. అవంతి కాలేజీలో గొప్ప ఉపన్యాసకులు విద్యార్థులకు వర్చువల్ పద్ధతిలో అందించాలని సిబ్బందికి ఆయన ఆదేశించారు. సమాజంలో గుర్తింపు పొందే విధంగా మంచి స్థాయికి విద్యార్థులు వెళ్లాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా సంస్థలలో 30% సీఈవోలు ఉన్నారని అది మన తెలివితేటలుగా చెప్పారు. ఏపీ ఇన్నోవేషన్ సొసైటీ అధ్యక్షులు అనిల్ కుమార్ తెడ్డుగల మాట్లాడుతూ విద్యార్థులు మంచి ఆలోచనలతో పరిశోధనలకు సిద్ధపడాలని అన్నారు. విజయ్ కుమార్ సాహు మాట్లాడుతూ ఒరిస్సాలో ఒక మారుమూల గ్రామంలో జన్మించి ఒక మంచి స్థాయికి రావడం జరిగిందన్నారు. జేఎన్టీయూ రిజిస్ట్రార్ రాజేశ్వరరావు మల్లేశ్వర, తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ముత్యంశెట్టి మహేష్ అశోక్ పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకర్షించాయి.

## శబరిమల స్వామిలకు ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటు



**ఆనందపురం డిసెంబర్ 2, (ప్రభాతవార్త)**

శబరిమల యాత్రకు బయలుదేరిన సుమారు 26 మంది అయ్యప్ప స్వామీ లకు మాజీ ఎంపీటీసీ ఉప్పాడ సూరిబాబు ఉచిత బస్సు సౌకర్యం కల్పించారు. గంభీరం పంచాయితీ, కల్లివానిపాలెం కాలనీ చెందిన ఉప్పాడ సూరిబాబు (సూరిరెడ్డి) 18వ అయ్యప్ప పడి దీక్ష చేపట్టిన సందర్భంగా సుమారు రెండు లక్షల రూపాయలు ఖర్చుతో 26 మంది స్వామీలను పది రోజులపాటు శబరిమల యాత్రకు ఉచిత బస్సును ఏర్పాటు చేశారు. ఈ యాత్రలో సూరిబాబు కూడా బయలుదేరారు. శుక్రవారం ఉదయం గ్రామంలోని అయ్యప్ప స్వాములు ఇడుములు కట్టుకొని శబరిమల బయలుదేరారు. వీరిని సూరిబాబు భూలక్ష్మి దంపతులు, గ్రామస్తులు బస్సు వద్దకు చేరుకొని అయ్యప్పలను శబరిమల యాత్రకు పంపించారు.

## వాల్మీకి తెగపై తప్పుడు ఆరోపణలు తగవు

**రాజవొమ్మంగి, డిసెంబరు2, (ప్రభాతవార్త)**

ఆదివాసీ డివిజన్‌లో ఉన్న వాల్మీకి తెగపై ఆదివాసీ సంక్షేమ పరిషత్, ఆదివాసీ సాంస్కృతిక, ఉద్యోగుల సంఘం చేసిన తప్పుడు ఆరోపణలను రాజవొమ్మంగి మండల వాల్మీకి సంఘం తీవ్రంగా ఖండించింది. రాజవొమ్మంగిలో శుక్రవారం వాల్మికి సంఘం మండల అధ్యక్షులు వజ్రపు అప్పారావు సమావేశం జరిగినట్లు పేర్కొన్నారు. 1956 సం. పూర్వం నుండి గిరిజన ప్రాంతాల్లో అన్ని తెగలతో కలిసి వాల్మీకి తెగ సంబంధం కలిగి వుందన్నారు. ఆనాటి మద్రాస్ గవర్నమెంట్ వారు 1930సం.లో జి ఓ 28 నందు వాల్మీకి తెగ ఉందని గుర్తిం చారని గుర్తు చేశారు. వాల్మీకితెగపై నిరాధారమైన ఆరోపణలు చేస్తే చట్టపరంగా పోరాడడానికి వెనుకాడమని జిల్లా కార్యదర్శి రాళ్లగడ్డ అర్జున్ అన్నారు. మండల అధ్యక్షులు వజ్రపు అప్పారావు, కార్యదర్శి బండి చిట్టిబ్బాయి, జుర్రా జాన్‌బాబు, జిల్లా వాల్మికి కార్యదర్శి రాళ్ళగడ్డ అర్జున్ పాల్గొన్నారు.

## తాటాకు ఇల్లు దగ్ధమైన గిరిజన కుటుంబానికి టిడిపి ఆర్థిక సాయం

**రాజవొమ్మంగి, డిసెంబరు 2, (ప్రభాతవార్త)**

రాజవొమ్మంగి మండలం గడుఓకుర్తి పంచాయితీ దోనెలపాలెం గ్రామానికి చెందిన గిరిజనుడు బీరబోయిన అదినారాయణ చెందిన తాటాకు ఇల్లు ఈనెల 1న ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతై గిరిజన కుటుంబం కట్టుబట్టలతో మిగిలిన విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు శుక్రవారం ఆ కుటుంబాన్ని పరామర్శించి వారికి 50 కేజీల బియ్యం, రూ.2వేలు, బట్టలు ఆర్థిక సాయం అందించారు. ప్రభుత్వపరంగా ఆదుకోవాలని టిడిపి మండల అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చలమర్తి నాగేశ్వరరావు, శ్రీను, గ్రామస్తులు పాల్గొన్నారు.

## డిప్యూటీ వార్డెన్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి



**పాడేరు, డిసెంబర్ 2 (ప్రభాతవార్త)**

అరకు నియోజకవర్గం డుంబ్రిగూడ మండలం అరకు గ్రామంలో నిన్న కొత్తభల్లుగూడ పాఠశాల డిప్యూటీ వార్డెన్ ఆమె భర్త మరణించిన విషయం తెలిసిందే. తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ అరకు గ్రామం చేరుకుని డిప్యూటీ వార్డెన్ కుటుంబ సభ్యులను పరామర్శించిన అనంతరం మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ డిప్యూటీ వార్డెన్ కుటుంబాన్ని అండగా ఉంటామని ఏ అవసరం వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని పిల్లలు అనాధలుగా మిగిపోయారని చాలా కలిచివేసిందని పిల్లలను ప్రభుత్వం ఆదుకోవాలని వార్డెన్ ప్రభుత్వ ఉద్యోగం కాబట్టి కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశాలు కల్పించి ముగ్గురు పిల్లలను ప్రభుత్వం ఆదుకోవాలని జిల్లా కలెక్టర్‌ని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. మాజీ మంత్రి వెంట పద్మాపురం ఎంపీటీసీ కిల్లో సాయిరాం, అరకు పార్లమెంట్ టిఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి మండ్యగురు స్వామి అరకు అసెంబ్లీ తెలుగుయువత ఆర్గనైజర్ సెక్రటరీ దనాసని రమేష్, దారెల సర్పంచ్ పాండురంగ స్వామి టీడీపీ నాయకులు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విజయనగరం సిఎంఆర్ షాపింగ్ మాల్‌ను సినీతార అనుఇమ్మాన్యుయేల్‌చే ప్రారంభం

7వ పేజీ తరువాయి

మరింత విశాలంగా రూపుదిద్ది పున:ప్రారంభించామన్నారు. ప్రపంచ స్థాయి షాపింగ్ అనుభూతిని పొందేవిధంగా ఉంటుందని తెలుగు రాష్ట్రాలలో పెళ్ళి షాపింగ్ అంతటే అందరికీ ముందుగా గుర్తుకు వచ్చేది సిఎంఆర్ షాపింగ్ మాల్ అక్కడ అందరికీ అన్ని అందుబాటు ధరలలో లభిస్తాయనే నమ్మకం పొందిన ఏకైక సంస్థ సిఎంఆర్ అని కస్టమర్లకు ఆకట్టుకునేలా ఎప్పటికప్పుడు సరికొత్త కలెక్షన్లతో ముందుకు వస్తుందని చెప్పడం జరిగింది.

# 40 వసంతాలు పూర్తి చేసుకున్న సిఎంఆర్

7వ పేజీ తరువాయి

వార్షికోత్సవ, క్రిస్మస్ సంబరాలలో భాగంగా 12కోట్ల విలువైన బహుమతులు అందించుటకు సిఎంఆర్ యాజమాన్యం ముందుకు వచ్చింది. ప్రతి రూ. 1999 కొనుగోలుపై స్పాట్ గిఫ్ట ప్రకటించింది. ఈ ఆఫర్ ఏపీ రాష్ట్ర అంతటా తమ సిఎంఆర్ షాపింగ్ మాల్స్‌లో డిసెంబర్ 2 నుంచి ప్రారంభించడం జరిగింది. అంతే కాకుండా అన్ని రకాల వస్త్రాలపై వన్‌ప్లస్‌వన్, కాంబో ఆఫర్స్‌ను కూడా తీసుకువచ్చింది. సిఎంఆర్ ఫౌండర్ చైర్మన్ మావూరి వెంకటరమణ ఈ నేపథ్యంలో మాట్లాడుతూ సిఎంఆర్‌లో కొనుగోలు చేసిన ప్రతీ కస్టమరుకు కానుకలు అందించాలనే ఉద్దేశ్యంతో స్పాట్ గిఫ్ట్ ఆఫర్ ప్రకటించడం జరిగిందన్నారు. సిఎంఆర్ వచ్చిన ప్రతి కొనుగోలుదారు అదృష్టవంతులే అనే ఉద్దేశ్యంతో ప్రతి ఒక్కరికి స్పాట్ గిఫ్ట అందించడం జరుగుతుందన్నారు.

# శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాసోత్సవాలు

**అల్లిపురం, డిసెంబర్ 2, ప్రభాతవార్త**

నగరంలో వేంచేసిన శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో మార్గశిరమాసోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. శ్రీ అమ్మవారికి ప్రతి శుక్రవారం నిర్వహింపబడు క్షీరాభిషేక సేవ ఉదయం 8 గంటలకు నిర్వహించారు. ఈ పూజలో 18 మంది ఉభయదాతలు పాల్గొన్నారు. ఈ పూజా రుసుము రూ.1116/- శ్రీ అమ్మవారికి త్రికాల పంచామృతాభిషేకం సేవలో 28మంది ఉభయదాతలు పాల్గొన్నారు. ఈ పూజ ఆసక్తి గల భక్తులు మార్గశిర గురువారంలో రూ.7500/- లక్ష్మివారం మినహా మిగతారోజులలో రూ.2500/-రూపాయలుగాను చెల్లించి పూజలో పాల్గొనవచ్చును యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొత్త రోడ్డు అకౌంట్ 060810011006691 ఐఎఫ్ఎస్‌కోడ్ యుబిఐఎన్0806081లో చెల్లించివచ్చును అని తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా ట్రాన్స్ ఫర్ చేసిన వారు మీ ట్రాన్సాక్షన్ వివరాలు, పూజ జరిపించవలసిన వారి పేరు, గోత్రనామాలు, పూర్తి చిరునామా,వాట్స్ ఆప్ ఫోన్ నెంబర్ 8985515989 మెయిల్ ఐడి డిసిఈఓఎస్‌కెఎంఎల్‌యాడ్‌అట్‌దిరేట్‌ఆఫ్‌జీమెయిల్.కమ్ ద్వారా పంపవచ్చు, ప్రతిరోజు నిర్వహించు అన్నప్రసాదం కొత్త రోడ్డు శ్రీ జగన్నాథ స్వామి వారి దేవాలయం గుడిలో సుమారు 3వేల మందికి అన్నదానం చేయుట జరుగుతుందని, సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమంలు నిర్వహించబడును అని, ప్రతీరోజు మార్గశిరమాసం పంచామృతాభిషేకం ప్రాత:కాల పూజ ఉదయం 5గంటల నుంచి 6 గంటల వరకు మధ్యాహ్నం 11గంటల నుంచి 12.30 నిమిషాలా వరకు సాయంత్రం 5.30 నుంచి 7గంటల వరకు నిర్వహించబడును మార్గశిరమాసం బుధవారం రాత్రి 12గంటల నుంచి 2గంటల వరకు మరియు సాయంత్రం 5.30నుంచి 7గంటల వరకు పంచామృతాభిషేకం పూజలు నిర్వహించబడును, ఈ వేళలలో దర్శనములు నిలుపుదల చేయబడును అని దేవాలయం కార్యనిర్వహాణాధికారిణి కె శిరీష ఒక ప్రకటనలో తెలిపారు.

# 'పోలవరం' పై చంద్రబాబు ప్రగల్భాలు ఏమిటి ?

7వ పేజీ తరువాయి

మూడు ప్రాంతాల్లోని నీటి ప్రాజెక్టులపై బీజేపీ రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించి నివేదికలు తయారు చేశామని, వీటి అభివృద్ధికి మీరు చేసిందేంటో చర్చకు సిద్ధమా అని నిలదీశారు. రాష్ట్రంలో భూ కుంభకోణాల్లో రాజకీయ నేతల పాత్ర సుస్పష్టమన్నారు. దీనిపై టీడీపీ, వైసీపీ చర్చకు రావాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయంలో రెండు పార్టీలు దోషులే అని ఆరోపించారు. విశాఖ భూ కుంభకోణంపై రెండు ప్రభుత్వాలు సిట్‌లు ఏర్పాటు చేసి వాటి నివేదికలను మాత్రం బహిర్గతం చేయడం లేదని ఎద్దేవా చేశారు. రాష్ట్ర మంత్రి ధర్మాన ప్రసాదరావు ఎలా భూములు కొట్టేసారో వివరింగా మీడియాలో కథనాలు వస్తున్నాయి. దీనిపై మంత్రి స్పందన లేదన్నారు. అసలు ప్రభుత్వం నుంచి ఎలాంటి చర్యలు లేవన్నారు. ధర్మాన వ్యవహారం బయటపెట్టక పోవడంలో చంద్రబాబు పాత్ర ఏమిటని నిలదీశారు. వీరిద్దరి మధ్య ఏం లాలూచీ ఉందని ప్రశ్నించారు. సిట్ నివేదికలు బహిర్గతం చేయాలని గవర్నర్‌కు విజ్ఞప్తి చేశామన్నారు. మరో సారి గవర్నర్‌ను కలుస్తామన్నారు. రాష్ట్రంలో జనసేన, బిజెపీ మధ్య ఎలాంటి ఇబ్బందులూ లేవని, జనం కోసం జల పోరు యాత్ర చేశామని జీవీఎల్ వ్యాఖ్యానించారు. ఏపీలో 5జీ సేవలు ఏప్రిల్ నుంచి అందుబాటులోకి తీసుకురావాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశామన్నారు. వందే భారత్ రైలు విశాఖ నుంచి ప్రవేశపెట్టేందుకు అన్ని చర్యలు ప్రారంభమయ్యా యన్నారు. సంయుక్త ఏపీలో 8 సంవత్సరాలుగా టీడీపీ, వైసీపీ ఐటీ కి గండి కొట్టారని ఆరోపించారు. వైసీపీ ప్రధాన ప్రతిపక్షంగా బీజేపీ కూటమి పని చేస్తుందన్నారు. దేశంలో అన్ని రాష్ట్రాలకు వస్తున్న దాని కంటే ఏపీకి ప్రత్యేకంగా కేంద్రం నిధులు విడుదల చేస్తోందని వివరించారు. విశాఖలో జరిగిన ప్రధాని సభకు అయిన ఖర్చులో అధికశాతం కేంద్ర నిధులు విడుదల చేసిందన్నారు.

# 5న మండలపరిషత్ సర్వసభ్య సమావేశం

**కొయ్యూరు, డిసెంబర్ 2, ప్రభాతవార్త**


ఈనెల5న సోమవారం మండలపరిషత్ సర్వసభ్యసమావేశం నిర్వహించనున్నట్టు ఎంపిడిఓ మేరీరోజ్ శుక్రవారం ఒకప్రకటనలో తెలిపారు. ఎంపిపి బడుగురమేష్‌బాబు అధ్యక్షతన నిర్వహించనున్న ఈ సర్వసభ్యసమావేశానికి అన్నిశాఖల అధికారులు, ఎంపిటిసిలు, సర్పంచులు, ఇతర ప్రజాప్రతినిధులు విధిగా పాల్గొనాలని ఎంపిడిఓ మేరీరోజ్ కోరారు.



మండలంలోని సారిపల్లివాని పాలెం, అప్పల పాయకరావుపేట, వేంపాడు కొత్తూరు గ్రామాల్లో అంగన్వాడీ నూతన భవనాలకు ఎమ్మెల్యే గొల్లబాబూరావు చేతులమీదుగా శంకుస్థాపన చేసిన దృశ్యం. సిడిపిఓ శ్రీవిద్యతో పాటు సూపర్ వైజర్ హైమావతి, సత్యవతి, వైకాపా నాయకులు ఉన్నారు. ( నక్కపల్లి - ప్రభాతవార్త )

# ఇది గొప్ప ప్రయోగం - ఎమ్మెల్యే గణేష్

**నర్సీపట్నం, డిసెంబర్2,ప్రభాతవార్త**



వైఎస్సార్ జగనన్న శాశ్వత భూమి హకు & భూపరిరక్షణ పథకం రైతులకు గొప్ప వరమని నర్సీపట్నం శాసన సభ్యులు పెట్ల ఉమా శంకర్‌గణేష్ అన్నారు. నర్సీపట నంలో జరిగిన శాశ్వత హక్కుపత్రాల కార్యక్రమంలో ఎమ్మెల్యే గణేష్ కుమార్ జిల్లా జాయింట్ కలెక్టర్ కల్పనాకుమారి హాజరయ్యారు. వారి చేతులమీదుగా హక్కుపత్రాలు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే గణేష్ మాట్లాడుతూ, జగన్ సర్కారు సరికొత్త విధానానికి రూపకల్పన చేసిందని, అందులో భాగమే జగనన్న శాశ్వత భూ హక్కు పరిరక్షణ పథకమని అన్నారు. జిల్లాలో మొట్టమొదటి సారిగా ఈకార్యక్రమం నర్సీపట్నం నుండే ప్రారంభించామని జేసి కల్పనాకుమారి అన్నారు. ఆర్డీఓ జయరాంతో పాటు తహాశీల్దార్ వి.వి.రమణ పలువురు వైకాపా నాయకులు ఉన్నారు.

# ముంచుకొస్తున్న 'ముందస్తు' ఎన్నికలు !

7వ పేజీ తరువాయి

నెలల్లో ఎన్నికలు ఎదుర్కోవడానికి ఉన్న పార్టీలు ఏం చేస్తాయో అన్నీ జగన్ చేస్తున్నారు. జిల్లాల్లో పర్యటిస్తూ పార్టీ నేతల్ని గడప గడపకు పంపుతున్నారు. అధికార యంత్రాంగాన్ని ఎన్నికలకు తగ్గట్టుగా ప్రక్షాళన చేస్తున్నారు. ఎలా చూసినా ముందస్తు ఎన్నికల సన్నాహాలేనన్న వాదన గట్టిగా వినిపిస్తోంది.

మరోసారి గెలవాలంటే తప్పకుండా ముందస్తు ఎన్నికలకు వెళ్ళాలని ప్రశాంత్ కిషోర్ టీం సలహా ఇచ్చిందన్న వాదన వైసీపీలో కొంత కాలంగా ప్రచారం జరుగుతోంది. ఇందులో భాగంగానే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో ముందస్తు సన్నాహాలు ప్రారంభించారని చెబుతున్నారు. గతంలో తెలంగాణలో కేసీఆర్ అనుసరించిన విదానాన్నే పాటిస్తూ షెడ్యూల్ కన్నా ఆరునెలల ముందే ఎన్నికలకు వెళ్ళాలని, వైసీపీ అధినేత జగన్ భావిస్తున్నట్టు తెలుస్తోంది. దానికి సన్నాహకంగా బస్సు యాత్ర చేపట్టాలని అనుకుంటున్నట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఎమ్మెల్యే అభ్యర్థుల ఎంపికపై కూడా పీకే టీమ్ సర్వే మొదలుపెట్టింది. కొందరు ఎమ్మెల్యేలు ప్రజల నుంచి నిరసన సెగ ఎదుర్కొంటున్నారు. వీరందరి జాబితాను పీకే టీమ్ సిద్ధం చేసినట్టు విశ్వసనీయ సమాచారం.

## ముందుగానే అభ్యర్థులను ఖరారు చేస్తున్న అధిష్టానం..

రానున్న ఎన్నికల్లో గెలుపు గుర్రాలు ఎవరన్న దానిపై ఇప్పటికే ముఖ్యమంత్రి అన్ని వర్గాల నుంచి నివేదికలు రప్పించుకుని కసరత్తు మొదలు పెట్టారు. ఇందులోభాగంగా నియోజకవర్గాలకు ఎన్నికల పరిశీలకులుగా సీనియర్లను నియమించుతూ కసరత్తు మొదలు పెట్టారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని నియోజకవర్గాల్లో సమీక్షలు నిర్వహిస్తూ అభ్యర్థులను ప్రకటిస్తున్నారు. టెక్కలి వంటి చోట్ల వర్గ పోరు ఉన్నా అభ్యర్థిని ఖరారు చేశారు. అధిష్టానం వైఖరి ఏంటన్నది ఇప్పటికే నియోజకవర్గాల్లో అగ్రశ్రేణి నాయకత్వానికి అర్థం అయిపోయినట్టుంది. అందుకే ఎవరు ఉంటారో ఎవరు పోతారో అంతా అధినేత ఇష్టం అంటూ నాయకులు వరుసగా హింట్లు ఇస్తూనే ఉన్నారు. అటు అధినేత జగన్ కూడా ఇదే విషయాన్ని ఇప్పటికే పలు మార్లు స్పష్టం చేశారు. ఎవరూ తమకు టికెట్ ఖాయం అనే భావనలో ఉండొద్దని.. జగన్ స్పష్టం చేస్తున్నారు. ప్రజల్లోకి వెళ్ళి మంచిమార్కులు తెచ్చుకున్న వారికే టికెట్‌అంటూ కుండబద్దలు కొట్టేశారు.

ఇటీవల చోటు చేసుకున్న పరిణామాలు ముందస్తు ఊహాగానాలకు మరింత ఊతమిస్తున్నాయి. ఇందులో భాగంగానే ఆయన గడప గడపకు మన ప్రభుత్వం, సామాజిక న్యాయభేరి బస్సు యాత్ర వంటి కార్యక్రమాలకు పిలుపునిచ్చారు. తాజాగా బీసీ నేతలతో రాష్ట్ర వ్యాప్తంగా సదస్సులు నిర్వహించబోతున్నారు. ప్రతిపక్షాల పొత్తు రాజకీయాలకు, ముందస్తు ఎన్నికల ద్వారా బ్రేక్ వేయాలనేది జగన్ వ్యూహంగా తెలుస్తోంది. జనసేనతో టీడీపీ కలిస్తే.. బిజేపీ దూరంగా ఉంటుందని, భావిస్తున్న జగన్ ప్రనభుత్వ వ్యతిరేకత చీలి విజయం దక్కుతుందని భావిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ పర్యాయం టీడీపీ గెలుపును అడ్డుకుంటే భవిష్యత్‌లో తిరుగుండదనేది జగన్ ఆలోచనగా భావిస్తున్నారు. అందుకే విధేయులైన అధికారుల్ని కీలకమైన పోస్టుల్లో నియమిస్తున్నారు. పోలింగ్ రోజున అధికార యంత్రాంగం కలిసి వచ్చేలా సన్నాహాలు చేసుకుంటున్నారు. విమర్శలు వస్తున్నా ఒకే సామాజిక వర్గానికి పెద్ద పీట వేశారనే విమర్శలువచ్చినా డిఎస్పీ పోస్టింగ్‌లు ఇచ్చిన తీరే దీనికి నిదర్శనం అంటున్నారు.

## 2023 ఏప్రిల్, మేలో ఎన్నికలు ?...

షెడ్యూల్ కంటే ముందుగానే ఎన్నికలకు ముఖ్యమంత్రి జగన్ గంట కొట్టేస్తారని అంచనా.. బహుశా వచ్చే ఏడాది ఏప్రిల్.. మే సమయంలో ఉండవచ్చని కొన్ని వర్గాల విశ్లేషణ. ముందస్తు ఎన్నికల సన్నాహంలో భాగంగానే ఈ మధ్య జగన్మోహన్‌రెడ్డి పథకాల వేగం పెంచారు. ఉచితాలు కూడా ఊపందుకున్నాయి. మరో వైపు మూడు రాజధానుల మూడు ముక్కలాట జోరు కూడా పెరిగింది. అధికార పార్టీ ఈ సన్నద్ధతలో భాగంగా తన వ్యూహాలు పటిష్టం చేసుకోవడంతో పాటు ప్రతిపక్షాల జోరు పెరగకుండా పగ్గాలువేసే పనిలో కూడా గట్టిగా నిమగ్నం అయింది. ఒక పక్క తెలుగుదేశం నుంచి నాయకులను ఆకర్షించే వ్యూహాలు అమలు చేస్తూనే, మరో పక్క పవన్ కళ్యాణ్ దూకుడుకు కళ్లెం వేయడంపై ఎక్కువ దృష్టి పెడుతోంది అధికార పార్టీ. ప్రస్తుత పనిణామాలు దీన్నే నిర్ధారిస్తున్నాయి. మరి జగన్ ఆలోచనలు ఎలా ఉన్నాయో.. అసెంబ్లీ రద్దు చేసే వరకూ తెలియదు. ఎందుకంటే ఈ ముందస్తు వ్యూహం ఎంత సీక్రెట్‌గా ఉంచుకుంటే అంత ప్రయోజనమని అధినేతకు తెలుసు.

# అద్భుతంగా నేవీ డే రిహార్సల్స్

## - జనసందోహంలో జనసంద్రమైన బీచ్
## - డిసెంబర్ 4 నేవీ డేలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
## - నగరంలో పటిష్ట రక్షణ వ్యవస్థ

**జ్ఞానాపురం, డిసెంబర్ 2, ప్రభాతవార్త**



తూర్పు నావికాదళం నేవీ డే రిహార్సల్స్‌ను అద్భుతంగా ప్రదర్శించారు. డిసెంబరు 4వ తేదీన విశాఖ బీచ్‌లో భీకరదాడులు నిర్వహించేలా నేవీ పలు ప్రదర్శనలు నిర్వహించేందుకు సర్వసన్నాహాలు పూర్తి చేసింది. ఏటా డిసెంబరు 4వ తేదీన నిర్వహించే నేవీ డేను ఈ ఏడాది కూడా తూర్పు నౌకాదళం సముద్రతీరంలో నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసింది. దేశ తొలి పౌరురాలు, రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము సమక్షంలో నేవీ తన యుద్ధ తంత్రాలను ప్రదర్శించనున్నారు. నేవీ నిర్వహించనున్న ప్రదర్శనలో ఏపి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కూడా పాల్గొననున్నారు. ఆపరేషన్ డెమో పేరుతో నిర్వహిస్తున్న నేవీ ప్రదర్శనకు వేలాదిమంది ప్రజలు తరలివచ్చారు. నేవీలో పనిచేస్తున్న నేవీ, సివిలియన్ ఉద్యోగులకు పాస్‌లు అందజేయడంతో వారంతా కుటుంబాలతో సహా డెమో వీక్షించేందుకు హాజరయ్యారు. దీనికోసం నేవీ మలివిడత రిహార్సల్స్‌ను శుక్రవారం బీచ్‌లో నిర్వహించింది. సాగరతీరం యుద్ధ క్షేత్రంగా మారింది. ఆహ్లోదలొలికే సముద్రతీరం భీతిల్లిన యుద్ధ



బాంబులతో దద్దరిల్లింది. యుద్ధ విమానాలు, హెలికాప్టర్లు, యుద్ధ నౌకలతో బంగాళాఖాతంలో తూర్పు నావికాదళం సందడి చేసింది. హెలికాప్టర్ నుంచి సముద్రంలో చిక్కుక్కున్న వారిని ఎలా రక్షించాలనేది వీక్షకులకు చూపించారు. ముష్కరులు తీరాన్ని చుట్టుముడితే మన రక్షణదళం ఎలా ప్రతిస్పందిస్తుంది అనేది ఎంతో నేర్పరితో ప్రదర్శించారు. సముద్రతీరాన బాంబుల మోత వినిపించడంతో సందర్శకులు గుండెను అరచేతిలో పెట్టుకుని కూర్చున్నారు. త్రివర్ణపతాకంతో ముఖ్యఅతిథిని గౌరవించే సన్నివేశం ఆహుతులను ఆకట్టుకుంది. తూర్పు నౌకాదళం నుంచి సాగరతీరం వరకు పూర్తిగా రక్షణ వ్యవస్థ అప్రమత్తమైంది. రాష్ట్రపతి పాల్గొంటున్న ఈ కార్యక్రమానికి నేవీతో పాటు రాష్ట్ర పోలీసులు కూడా భారీ బందోబస్తును ఏర్పాటు చేస్తున్నారు. ఆదివారం సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల వరకు నిర్వహించనున్న నేవీ విన్యాసాలకు లక్షల్లో ప్రజలు



తిలకించేందుకు హాజరుకానున్న నేపథ్యంలో అవసరమైన అన్ని చర్యలను నేవీ, పోలీసు విభాగాలు తీసుకున్నాయి. వీటన్నింటిని వినియోగిస్తూ శుక్రవారం పూర్తిస్థాయి రిహార్సల్స్ ప్రదర్శనను నేవీ పూర్తి చేసింది. ఈ ప్రదర్శన తిలకించడానికి విశాఖ నుంచి కాకుండా ఇతర ప్రాంతాల నుంచి కూడా భారీగా తరలివచ్చారు. రక్షణ వ్యవస్థ శత్రువులను ఎలా ఎదుర్కోవాలో అనేది తూర్పు నౌకాదళం ప్రదర్శించింది. పారాచూట్‌ల సహాయంతో సైనికులు ఆకాశం నుంచి మైదానంపైకి వచ్చే సన్నివేశాలు ఆహుతులను అబ్బురపరిచాయి. 1971 ఏడాదిలో భారత నావికాదళం పాకిస్తాన్‌పై జరిపిన యుద్ధంలో గెలుపొందిన సంఘటన నేపథ్యంలో నేవీ ఏటా నేవీ డేను ఒక ఉత్సవంలా సాగిస్తోంది.

# అరకు రైలు మార్గంలో అద్దాల కోచ్‌లో ప్రయాణం అద్భుతం

7వ పేజీ తరువాయి



అరకులోయకు విచ్చేయాలంటే రెండు మార్గాలున్నాయి. అందులో ఒకటి రోడ్డు ప్రయాణమైతే మరొకటి రైలు ప్రయాణం. వీటిలో రైలు ప్రయాణంలో అద్దాల కోచ్‌లో ప్రయాణం పర్యాటకులను మరింత మైమరిపిస్తుంది. అరకు రైలు ప్రయాణంలో కిలోమీటర్ల పొడవైన గుహలు, జలపాతాలను, పసుపు చీర కట్టుకున్నట్లు వలిసెల సొగసులు దర్శనమిస్తాయి. ఈ అందాలను రైలు ప్రయాణంలో ప్రత్యేకంగా అద్దాల కోచ్‌లో తిలకిస్తే పర్యాటకుల ఆనందానికి అవదులు లేకుండా ఉంటాయి. దీంతో పర్యాటకులు రైలు ప్రయాణంలో ఎక్కువగా అద్దాల కోచ్‌లో ప్రయాణించడానికి మక్కువ చూపిస్తూ ఉంటారు. దీనికి తోడు ప్రస్తుత సీజన్‌లో అరకు కు పర్యాటకుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. ఈ నేపథ్యంలో పర్యాటకుల రద్దీని దృషిలో పెట్టుకుని రైల్వే శాఖ ప్రత్యేకంగా వీకెండ్‌లో అరకుకు ప్రత్యేక అద్దాల బోగీలతో కూడిన రైలును నడుపుతుంది. దీంతో ప్రస్తుతం ప్రతి రోజు కెకె లైన్‌లో ప్రయాణించే రైలుతో పాటు వీకెండ్‌లో అద్దాల బోగీలతో కూడిన ప్రత్యేక రైలు కూడా పర్యాటకులకు అందుబాటులో ఉన్నాయి.



కెకె లైన్‌లో అద్దాల బోగీలలో ప్రయాణం అరకు పర్యాటకంలో ప్రత్యేకతను సంతరించుకోగా, అద్దాల కోచ్‌లో ప్రకృతి అందాలు సందర్శన చిరకాలం గుర్తిండి పోతుందని పర్యాటకులు ఆనందంగా చెబుతున్నారు. ఏది ఏమైనప్పటికీ అందాల అరకులోయ పర్యటనలో పర్యాటకులకు అద్దాల కోచ్‌లో ప్రయాణం ఓ అద్భుత అనుభూతిని మిగులుస్తోందని చెప్పక తప్పదు.

# ఆడారి ఆనంద్‌కుమార్‌కు పలువురు ప్రశంసలు

7వ పేజీ తరువాయి

నియోజకవర్గంలో అర్హులైన 17మందికి వివిధ రకాల పింఛన్ల రూపంలో నెలకు 2500 రూపాయలు చొప్పున చెల్లిస్తూ ఆయన చేస్తున్న ప్రజాహిత కార్యక్రమాలకు పలువురు వైకాపా నాయకులతో పాటు స్థానిక ప్రజల ప్రశంసలు ఆడారి ఆనంద్‌కుమార్ అందుకుంటున్నారు.

# 27వ వార్డులో 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి'

## ఇంటింటి ప్రచారం చేసిన మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జీ

7వ పేజీ తరువాయి

నిర్ణయాల వల్ల రాష్ట్రం మూడు దశాబ్దాలపాటు వెనకబడి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని రంగాల్లో రాష్ట్ర అదోగతిపాలైందని ఆరోపించారు. జగన్ అరాచకపాలనతో రాష్ట్రం అట్టుడుగుతోందన్నారు. అన్నివర్గాల వారూ తీవ్ర అసంతృప్తితో ఉన్నారని 2024 ఎన్నికల్లో రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని జోష్యం చెప్పారు. 1983 పరిణామాలు పునరావృతం వృతం అవుతాయన్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో పార్టీకి పూర్వవైభవం ఖాయమని అన్ని స్థానాల్లో గెలుపు నల్లేరుపై నడక అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రంలో అభివృద్ధి మచ్చుకు కనిపించడం లేదని అరాచకం రాజ్యమేలుతోందన్నారు. కార్యక్రమంలో 27వ వార్డు కార్యదర్శి శివ, పివి రమణ, రాష్ట్ర కమిటీ నాయకులు, జిల్లా పార్టీ నేతలు, వార్డులోని టీడీపీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాష్ట్రపతి పర్యటనకు 5400 పోలీసులతో బందోబస్తు

7వ పేజీ తరువాయి



సునీల్ సుమిత్ గరుడ్, డిసిపి-2 కే ఆనంద రెడ్డిలతో కలిసి బ్రీఫింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి విశాఖ పర్యటన ముందస్తు రూట్ మ్యాప్‌ను అధికారలకు వివరంగా తెలియజేశారు. రాష్ట్రపతితో పాటూ నగరానికి వచ్చే అందరి విఐపిల ముందస్తు కార్యక్రమాలను వివరించారు. వేదిక ప్రదేశాన్ని పరిసరాలను పార్కింగ్ ప్రాంతాలను వివరించారు. విధులలో వి.ఐపిల ప్రోటోకాల్ నందు పాటించాల్సిన నియమాలను తెలిపారు. సభాప్రాంతంలో పూర్తి భద్రతకై తీసుకోవలసిన చర్యలను వివరించారు. ముఖ్య ప్రాంతాలలో సమర్ధవంతమైన స్థానిక పరిచయమున్న అధికారలను నియమించు వారికి తగు సూచనలు జారీ చేశారు. ట్రాఫిక్ అంతరాయాలు



జరకుండా ముఖ్య జంక్షన్ల వద్ద స్థానిక అధికారలను నియమించి ట్రాఫిక్ ఇబ్బందులను అధిగమించే సూచనలు తెలియజేశారు. కాన్వెయ్ అధికారులతో, ట్రాఫిక్ అధికారులతో సభ వద్ద విధులు నిర్వహించే అధికారులతో పలు విషయాలను చర్చించారు. బందోబస్తుకు వచ్చిన అధికారులకు, సిబ్బందికి ఏర్పాటు చేసిన వసతి, భోజన ఏర్పాట్లను వాకబు చేశారు. ఈ సమావేశంలో నగరంతో పాటూ వివిధ జిల్లాల నుండి బందో బస్తుకు వచ్చిన అధికారులు పాల్గొన్నారు.

## 5400 మంది పోలీసులతో బందోబస్తు

నగర ప్రజలతో పాటూ రాష్ట్ర నందలి వివిధ ప్రాంతాలనుండి వచ్చే ప్రజలకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా రాష్ట్రపతి నగర పర్యటన సజావుగా సాగేలా సుమారు ఒక డిఐజి, 10 మంది ఏస్పీలు, 11 ఏడిసిపిలు, 51 మంది డీఎస్పీలు, 146 మంది సిఐలు, 300 మంది ఎస్సైలను కలుపుకుని మొత్తంగా 5400 మంది అధికారలు సిబ్బందితో బందోబస్తు చర్యలు చేపట్టడం చేపడుతున్నారు.

# చైన్ స్నాచర్ అరెస్ట్

## మహిళ మెడలో పుస్తుల తాడును దొంగిలించిన వైనం

**(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)**

విశాఖ నగరంలో స్టీల్‌ప్లాంట్ పిఎస్ పరిధిలో చైన్ స్నాచింగ్‌కి పాల్పడిన నేరస్తుడని పోలీసులు అరెస్ట్ చేశారు. శుక్రవారం ఎంవిపి పిఎస్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలను క్రైమ్ డిసిపి నాగన్న తెలియజేశారు. గతనెల 23వ తేదీన ఉక్కు నగరంకి చెందిన అల్లు రాముడమ్మ(71) డిఏవి స్కూల్ వెళ్లి తిరిగి వస్తుండగా సెక్టార్ 3 ఉక్కునగరం, క్వార్టర్ నెంబర్ 411 ముందుకి వచ్చేసరకి ఒకవ్యక్తి బ్లూ కలర్ స్కూటీ మీద ఆమె వెనుక నుండి వచ్చి మెడలో వున్న బంగారం పుస్తులతాడు తెంచుకొని పరయ్యాడు. దీంతో బాధితులరాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సౌత్ సబ్ డివిజన్ క్రైమ్ సిఐ సూర్యనారాయణ ఆద్వర్యంలోని ఓ బృందం రంగంలోకి దిగి దర్యాప్తు అనంతరం చైన్ స్నాచింగ్‌కి పాల్పడింది అనకాపల్లి చెందిన విశాఖలో ఓలా ఆటో డ్రైవర్ పొట్నూరు. రాజేష్(29)గా గుర్తించి అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేశారు. అతనిని నుండి చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని అరెస్ట్ చేయడంలో ప్రతిభ కనబర్చిన సిబ్బందిని డిసిపి అభినందించారు.

# శ్రమదానంతో రోడ్డుగుంతలు పూడ్చిన ఆటో యూనియన్

**కొయ్యూరు, డిసెంబర్2, ప్రభాతవార్త**



మండలకేంద్రం కొయ్యూరు నుండి కాకరపాడు వరకుగల ఆర్‌అండ్‌బి రోడ్డు గుంతలు గామారి ప్రయాణీకులకు ఇబ్బందులు ఎదురవు తుండటంతో స్పందించిన ఆటో యూనియన్ సభ్యులు శుక్రవారం శ్రమదానంతో గుంతలు పూడ్చారు. గతకొంతకాలంగా ఈ గుంతలుతో ప్రయాణీకులు ఎన్నో ఇబ్బందులు పడుతూ, పూడ్చాలని ఆర్‌అండ్‌బి అధికారులకు విన్నవించినా ఫళితంలేకపోవడంతో చేసేదిలేక ఆటోల యజమానులు, డ్రైవర్లు ముందుకొచ్చి గుంతలను పూడ్చుడం గమనార్హం.

# అధ్యాపకుల కోసం మొబైల్ యాప్ క్లాస్‌ప్లస్

**అల్లిపురం, డిసెంబర్ 2, ప్రభాతవార్త**

భారతదేశంలోని చాలా ఎడ్‌టెక్ సొల్యూషన్‌లకు భిన్నంగా, క్లాస్ ప్లస్ అనేది అధ్యాపకులకు వారి సొంత బ్రాండ్‌తో మొబైల్ యాప్‌ను అందిస్తుంది. దీని ద్వారా వారు వారి సందేశాలు ఆన్‌లైన్ పరీక్షలు డిజిటల్ చెల్లింపులు, వీడియో లెక్చర్‌లు, ఆన్‌లైన్ లెర్నింగ్ ప్రోగ్రామ్‌లను అమలు చేయగలరు. దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థల కోసం ఇది కొత్త-యుగం కెంటెంట్ పంపిణీ ఛానెల్‌ను కూడా తెరుస్తుంది. అధ్యాపకులు వారి ఆన్‌లైన్ అసెస్‌మెంట్‌లు డిజిటల్ కంటెంట్‌తో డబ్బు ఆర్జించే అదనపు అవకాశాలను రూపొందించడానికి అనుమతిస్తుంది. సాధారణ ఆల్ ఇన్ వన్ లెర్నింగ్ మేనేజ్‌మెంట్ యాప్ ద్వారా అధ్యాపకులకు సాధికారత కల్పించడం అనేది క్లాస్‌ప్లస్‌కు ముందు భారరతదేశంలోని ఏ కంపెనీ కూడా చేయలేని పని, ప్లాట్ ఫారమ్ ఉపయోగించడానికి సులభమైనది ఎలాంటి సాంకేతిక నైపుణ్యాలు అవసరం లేదు, ఇది అధ్యాపకులు కెంటెంట్ సృష్టికర్తలు ఆన్‌లైన్‌కి వచ్చి వారి పరిధిని పెంచుకోవడానికి శీఘ్ర, అతుకులు లేని అనుభవాన్ని అందిస్తుంది. అంతేకాకుండా అధ్యాపకులు, సృష్టికర్తలు బహుళ ప్లాట్‌ఫారమ్‌లను ఉపయోగించడం, నేర్చుకునే సాంకేతికతపై సమయాన్ని వెచ్చించడం వంటి సమస్యల నుంచి రక్షించబడ్డారు. తద్వారా వారు తమ విద్యార్థులకు మెరుగైన అభ్యాస అనుభవాన్ని అందించడంపై దృష్టి పెట్టవచ్చుక విద్యలో డిజిటల్ విప్లవం వచ్చి చాలా కాలం అయ్యింది. మహమ్మారి ఈ ప్రక్రియను వేగవంతం చేసింది. ఇప్పుడు మొబైల్ పరికరాలలో అందుబాటులో ఉన్న ఇంటర్నెట్‌తో విద్యార్థులు ఆన్‌లైన్ లెర్నింగ్ సౌలభ్యం స్థోమతలో చాలా విలువను కనుగొంటుఆరు టైర్ 2, టైర్ 3 నగరాల్లో కూర్చొని వారు ఇప్పుడు దేశంలో ఎక్కడివ నుండైనా అత్యుత్తమ ప్రఖ్యాత విద్యావేత్తల నుంచి నేర్చుకోగలుగుతున్నారు. ఇటీవల వరకు తమ పొరుగు ప్రాంతాలకే పరిమితమైన ఉపాధ్యాయులు కూడా ఈ ప్రవర్తనా మార్పుతో ప్రయోజం పొందుతున్నారు. తమ భౌగోలిక స్థానాలకు మించి బోధించగలరు ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రవర్తనలో మార్పు నోట్ల రద్దు సమయంలో డిజిటల్ చెల్లింపులు స్వీరించినట్లే వారు దానిలో చాలా విలువ, సౌలభ్యాన్ని చూస్తారు కావున అది ఇప్పుడు తిరగబడదు, ఆ కారణంగానే అధ్యాపకులు వారి కోచింగ్ కార్యకలాపాలను ప్రారంభించడానికి, స్కేల్ చేయడానికి క్లాస్‌ప్లస్ ఆన్‌లైన్ లెర్నింగ్ యాప్ ద్వారా అధ్యాపకులకు సాధికారత కల్పించడం అనేది క్లాస్‌ప్లస్‌కు ముందు భారతదేశంలోని ఏ కంపెనీ కూడా చేయలేని విషయాం ప్రారంభించిన 4 సంవత్సరాలలో క్లాస్‌ప్లస్ జాతీయంగా అంతర్జాతీయంగా విస్తరించి విభ్యాగంలో అగ్రగామిగా మారింది. మేము 3వేల నగరాలలో 1లక్షకు పైగా ఎడ్యుప్రెన్యూర్‌లను డిజిటలైజ్ చేశాము. వారు 30ఎంప్లస్ విద్యార్థులకు బోధించడానికివారి సమీప పరిసరాలకు మించిన విద్యార్థులు చేరుకోవడం ద్వారా వారి ఆదాయాలను 10ఇంటు వరకు పెంచడానికి క్లాస్ ప్లస్ ద్వారా ఆధారితమైన యాప్‌ను ఉపయోగిస్తున్నారు. 2018లొ ప్రారంభింమైనప్పటి నుంచి స్టార్టప్ టైగర్ గ్లోబల్ సీక్వోయాస్ సర్జ్ జీఎస్‌వి వెంచర్స్ ఆర్‌టిపి గ్లోబల్, బ్లూమ్ వెంచర్స్ అనేక ఇతర గ్లోబల్ మార్పు ఇన్వెస్టర్లు నుంచి సుమారు 160 మిలియన్లను సేకరించింది తరచుగా సూనికార్న్ అని పిలుస్తురు. క్లాస్‌ప్లస్ విలువ 600 మిలియన్లకు పైగా ఉంది ఇది కొత్త యుగం కంటెంట్ పంపిణీ ఛానెలను కూడా తెరుస్తుంది, అధ్యాపకులు వారి ఆన్‌లైన్ అసెస్‌మెంట్‌లు డిజిటల్ కంటెంట్‌తో డబ్బు ఆర్జిచే అదనపు అవకాశాలును రూపొందించడానికి అనుమతిస్తుంది. ఫోటోగ్రఫీ, స్టాక్ ట్రేడింగ్ ఇంటర్వ్యూ పోటీ పరీక్షల తయారీ ఫిట్‌నెస్ డ్యాన్స్ మరెన్నో వివిధ సృజనత్మాక రంగాలకు చెందిన అకడమిక్ నాన్ అకడమిక్ అధ్యాపకులు కెంటెంట్ సృష్టికర్తలను వారి కోచింగ్ కమ్యూనికేషన్ అసెస్‌మెంట్‌లు చెల్లింపులు విద్యార్థులను అమలుచేయడానికి అనుమతిస్తాము. మీరు టెక్-అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం లేని పూర్తి స్టాక్ మొబైల్ సొల్యూషన్ ద్వారా ఎంగేజ్‌మెంట్ ప్రోగ్రామ్‌లు.

## విజయానందపురం జడ్పీహెచ్ స్కూల్ విద్యార్థిని ప్రతిభ

పద్మనాభం, డిసెంబర్ 2 ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం నేరెళ్ల వలస గ్రామపంచాయితీ విజయా నంద పురంలో ఉన్న జడ్పీహెచ్ స్కూల్లో ఏడవ తరగతి చదువుతున్న రేవల్ల అలేఖ్య అనకాపల్లి జిల్లా పరవాడ మండలం లేమర్తి గ్రామంలో జరిగిన జిల్లాస్థాయి అండర్-14 కోకో పోటీల నుండి రాష్ట్ర స్థాయిలో జరిగిన అండర్-14 కోకో పోటీలకు ఎంపికైనది ఈ ఎంపిక పట్ల విజయానందపురం హైస్కూల్ హెచ్ఎం పి.నిర్మల పిఈటి టీచర్లు డి.వరలక్ష్మి రెడ్డిపల్లి శంకర్రావు ఇతర ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తోటి విద్యార్థినీ విద్యార్థులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

## అనంత పద్మనాభ స్వామి ఆదాయం రూ.4,74,747

పద్మనాభం, డిసెంబర్ 2 ప్రభాతవార్త



జిల్లా పద్మనాభం మండలం పద్మనాభంలో వెలసిన శ్రీ అనంతపద్మనాభ స్వామి దేవాలయం నకు 2022 సం.లో హుండీల లెక్కింపు ద్వారా గత సం. కంటే ఈ సం. రూ.1,75,896 అదనంగా వచ్చిందని ఆలయ ఈవో కీర్తి శ్రీనివాసరావు తెలిపారు. ఈ ఆదాయంలో టిక్కెట్ల ద్వారా, విరాళాల ద్వారా వచ్చినదని తెలిపారు. కార్తీకమాసంలో జరిగిన అనంత పద్మనాభ స్వామి దీపోత్సవం అంగరంగ వైభవంగా జరుగుటకు సహకరించిన గ్రామ ప్రజలకు, భక్తులకు, నాయకులకు అన్ని డిపార్ట్మెంట్ల వారికి అధికారులకు సిబ్బందికి స్వచ్ఛందంగా సహకరించిన స్వచ్ఛంద సంస్థలకు దేవుని సేవకు వచ్చిన సేవకులకు అనంత పద్మనాభ స్వామి స్వామి ఆశీస్సులు ఉండాలని కోరుచున్నామని తెలిపారు.

## ఎస్‌బిఐ యూనియన్ ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

గొలుగొండ, డిసెంబర్ 2 ప్రభాతవార్త



స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ అమరావతి సర్కిల్ జనరల్ సెక్రటరీ కామ్రేడ్ ఎల్.చంద్రశేఖర్ జన్మదిన సందర్భంగా అనకాపల్లి రీజనల్ సెక్రటరీ పైలా ప్రసాద్ ఆధ్వర్యంలో గిరిజన వృద్ధులకు దుప్పట్ల పంపిణీ చేశారు. వృద్ధులు అదేవిధంగా గ్రామంలోని ప్రజలు యూనియన్ నాయకులు సేవా కార్యక్రమంలో ఉండాలని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. బ్యాంకు యూనియన్ సభ్యులు వినోద్, లింగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు ఇళ్ళు నిర్మించుకొనేందుకు ప్రభుత్వమే రూ.5 లక్షలు ఇవ్వాలి

**పూర్తిగా తయారైన టిడ్కో ఇళ్ళు తక్షణమే లబ్ధిదారులకు స్వాధీనం చెయ్యాలి -5న లబ్ధిదారులచే జీవీఎంసీ జోనల్ కమిషనర్‌లకు వినతిపత్రాలు సమర్పణ -సిపిఐ జిల్లా కార్యదర్శి మరుపిళ్ల పైడిరాజు**

పీఎం పాలెం, డిసెంబర్ 2 ప్రభాతవార్త




శుక్రవారం సాయంత్రం తగరపువలస సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పాల్గొని పైడిరాజు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రూ.700 కోట్ల ఖర్చుతో 34 లక్షలు మందికి ఇంటి పట్టాలు మంజూరు చేసిన జగనన్న కాలనీలు ఇప్పటికీ చాలా చోట్ల నిర్మాణాలు ప్రారంభం కాలేదని దీనికి కారణం పట్టణానికి దూరంగా స్థలాలు మంజూరు చెయ్యడం ఒక కారణమైతే, ఇంటి నిర్మాణ ఖర్చులు బాగా పెరగడంమని ప్రభుత్వం ఇస్తున్న 250 కేజీల ఉక్కు, 90 బస్తాలు సిమెంట్, ఇటుకు సరిపోవని కనీసం 1500 కేజీల ఉక్కు 300 సిమెంట్, నాలుగు వేలు ఇటుకు అవసరం అవుతుందని, అందుకు నిపుణులు అంచనా ప్రకారం రూ.ఎనిమిది లక్షలు అవుతుందని ప్రభుత్వం మంజూరు చేసిన రూ.ఒక లక్ష ఎనభై వేలు చాలక నిర్మాణాలు ప్రారంభం కాలేదని ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్క లబ్ధిదారులకు రూ.5 లక్షలు ఉచితంగా సహాయం చెయ్యాలని, ఇప్పటికే పూర్తిచేసిన టిడ్కో ఇళ్ళు లబ్ధిదారులకు వెంటనే స్వాధీనం చెయ్యాలని సిపిఐ జిల్లా కార్యదర్శి మరుపిళ్ల పైడిరాజు డిమాండ్ చేశారు. ఈనెల 5న పై రెండు డిమాండ్స్ సానుకూలంగా ప్రభుత్వం స్పందించి ఉచితంగా సహాయం చెయ్యాలని లబ్ధిదారులతో కలిసి జీవీఎంసీ పరిధిలో జోనల్ కమిషనర్లకు సిపిఐ ఆధ్వర్యంలో వినతిపత్రాలు ఇస్తామని లబ్ధిదారులు పాల్గొని జయప్రదం చెయ్యాలని పైడిరాజు కోరారు. నూలు ఆదినారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఐ నాయకులు అల్లు బాబురావు, కానూరి రాంబాబు, చిల్ల అప్పలసూరి, శరగడ ఈశ్వరరావు, జల్లు సూర్యనారాయణ, అల్లం గోవిందరావు, రంగూరి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## స్వాధీన పరుచుకున్న ఆటోల వేలం

హుకుంపేట, డిసెంబర్ 2 ప్రభాతవార్త

8.9 తేదీలలో హుకుంపేట పోలీస్ స్టేషన్‌లో నాలుగు ఆటోలకు వేలంపాట నిర్వహిస్తున్నట్టు హుకుంపేట ఎస్సై బి.సతీష్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ ఉత్తర్వుల మేరకు ఈ వేలంపాట నిర్వహిస్తున్నామన్నారు. ఎక్సైజ్, పోలీస్ కేసులో స్వాధీన పరుచుకున్న ఈ ఆటోలను వేలం నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఆసక్తి గలవారు ఈ ఆటో వేలంపాటలో పాల్గొనవచ్చునని ఆయన అన్నారు.

## లారీ, బైక్ ఢీకొని యువకుడికి తీవ్ర గాయాలు

హుకుంపేట, డిసెంబర్ 2 ప్రభాతవార్త

మండలంలోని తీగలవలస పంచాయితీ పరిధిలో ఆంధ్ర-ఒడిశా సరిహద్దు గ్రామమైన పాములాయిలో లారీ, బైక్ ఢీకొని యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. శుక్రవారం కామయ్యపేట గ్రామం వైపు నుంచి ఒడిశా ప్రాంతం వైపు వెళ్తున్న లారీ పాములాయి నుంచి వస్తున్న బైక్‌ను ఢీ కొట్టింది. ఈ ఘటనలో పాములాయి గ్రామానికి చెందిన మర్రి కామరాజు అనే 25ఏళ్ల యువకుడికి కుడి కాలు విరిగి తీవ్ర గాయాలైంది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు కొంత మేరకు హుటా హుటిన ప్రైవేటు వాహనంపై తీసుకు వెళ్లి అక్కడ నుంచి 108వాహనం ద్వారా పాడేరు జిల్లా ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగా ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## సైకో పాలన వద్దు- సైకిల్ పాలన ముద్దు

**ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం ప్రారంభించిన గిడ్డి ఈశ్వరి**

జి.మాడుగుల, డిసెంబర్ 2 ప్రభాతవార్త



రాష్ట్ర వ్యాప్తంగా టిడిపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి.. కార్యక్రమాన్ని పాడేరు నియోజకవర్గ జి.మాడుగుల మండలం కె కొడుపల్లి, సింగర్ల, జి మాడుగుల పంచాయితీలలో తెలుగుదేశం పార్టీ పాడేరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి శుక్రవారం ప్రారంభించారు. ప్రతి ఇంటికి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్న ప్రజా సమస్యలతో కూడిన కరపత్రాలతో టిక్కులు పెట్టి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ పాలన బాగుందా..? చంద్రబాబు నాయుడు ప్రభుత్వ పరిపాలన బాగుందా..? అని అడిగి తెలుసుకుని వారి చేత 14 అంశాలతో కూడిన కరపత్రంలో నమోదు చేసుకున్నారు. గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ మన్యంలో ఎక్కడ చూసినా నిరుద్యోగ సమస్యతో పాటు రోడ్లు రహదారులు శిథిలావస్థకు చేరుకుని అడ్డగోలుగా నిత్యావసర ధరలు పెంచి సామాన్య మానవుడు బ్రతకలేని స్థితికి ఈ రాష్ట్ర ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి తీసుకొచ్చారని రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కూడా రావడంలేదని ఆమె వాపోయారు.

## 15 ఫైనాన్స్ నిధులు తీసుకోవడం తగదు

**బిజెపి ఉత్తరాంధ్ర సోషల్ మీడియా కన్వీనర్ ప్రసాదరావు పట్నాయక్**

ఆనందపురం డిసెంబర్ 2, ప్రభాతవార్త



గ్రామ పంచాయితీలకు రావలసిన 15 ఫైనాన్స్ నిధులు రాష్ట్ర ప్రభుత్వం ఖాతాలో వేసుకోవడం తగదని బిజెపి కిసాన్ మోర్చ ఉత్తరాంధ్ర జోన్ సోషల్ మీడియా కన్వీనర్ పి.వి.వి. ప్రసాదరావు పట్నాయక్, జాతీయ హ్యూమన్ రైట్స్ కార్యదర్శి కె.శివ ప్రసాదరావు పేర్కొన్నారు. శుక్రవారం విశాఖపట్నం జిల్లా పార్టీ కార్యాలయంలో రాజ్యసభ సభ్యులు జివిఎల్ నర్సింహారావును మర్యాదపూర్వకంగా కలిసి, ఆనందపురం మండలం వెల్లంకి గ్రామ పంచాయితీ 15 ఫైనాన్స్ నిధులు మళ్లింపుపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయితీ నిధులు 31,41,676, రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తీసుకుందని, ఈ నిధులు లేకపోవడం వెల్లంకి గ్రామ పంచాయితీ అభివృద్ధి కుంటు పడిందన్నారు. తక్షణమే వెల్లంకి గ్రామ పంచాయితీకి 15 ఫైనాన్స్ 2021-2022 సంబంధించిన నిధులు మంజూరు చేయించాలని కోరారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ గ్రామ పంచాయితీ నిధులు వెనక్కి తీసుకుని అధికార రాష్ట్ర ప్రభుత్వానికి లేదని, అధికారులతో మాట్లాడి వెనక్కి వెళ్లిన నిధులు తక్షణమే మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు పి.వి.వి. ప్రసాదరావు పట్నాయక్ ఆత్మనిర్భర కింద ఈ-శ్రమ్ కార్డులు, ప్రధానమంత్రి ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు ముద్ర రుణాలు, హెల్త్ కార్డులు, నిరుపేద కుటుంబాలకు, బిజెపి పార్టీ తరఫున సేవలు అందించారని అభినందనలు తెలిపారు.

## పాడేరు, అరకులలో సిపిఐ పార్టీ జెండా రెపరెపలాడిస్తాం

**సిపిఐ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి సత్యనారాయణమూర్తి**

చింతపల్లి డిసెంబరు 2 ప్రభాతవార్త




మన్య ప్రాంతంలో పార్టీని మరింత బలోపేతం చేసి రానున్న సార్వత్రిక ఎన్నికలలో పాడేరు, అరకు తదితర నియోజకవర్గాలలో కమ్యూనిస్టు పార్టీ జెండాను రెపరెపలాడించేందుకు పార్టీ శ్రేణులు ఇప్పటినుంచే సమాయత్తం కావాలని ఆ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవీ సత్యనారాయణమూర్తి అన్నారు. స్థానిక గిరిజన ఉద్యోగ భవనంలో శుక్రవారం ఆ పార్టీ మండల కార్యదర్శి పేట్ల పోతురాజు ఆధ్వర్యంలో నిర్వహించిన జనరల్ బాడీ సమావేశానికి ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాలేపల్లి వెంకటరమణ అల్లూరి జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణలతో కలసి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ తరతరాలుగా కేంద్ర, రాష్ట్రాలలో ఏ ప్రభుత్వాలు అధికారంలో ఉన్నా మన్య ప్రాంతంలో భారత కమ్యూనిస్టు పార్టీకి ఎంతో ఆదరణ ఉందన్నారు. చింతపల్లి, జికె వీధి, కొయ్యూరు మండలాలలో అనేక గ్రామాలు భారత కమ్యూనిస్టు పార్టీ ఉద్యమాల వల్లనే ఏర్పడ్డా యని ఆయన గుర్తు చేశారు. ఈ పార్టీలో ఉద్దండులైన ఉద్యమ నాయకులు మేక సూరిబాబు, కంకిపాటి వీరన్నపడాల్, కొర్రు మల్లయ్య, గంధం నరసింగరావు తదితర ఎంతోమంది ప్రము ఖులు ప్రజల కోసం ఉద్యమాలు కొనసాగించారన్నారు. ఇందులో భాగంగానే చింతపల్లి శాసనసభ నియోజకవర్గంగా ఉన్న సమయంలో రెండు పర్యాయాలు గొడ్డేటి దేముడు పార్టీ తరపున శాసన సభకు ప్రాతినిధ్యం వహించారన్నారు. నేడు రాష్ట్రవ్యాప్తంగా వైకాపా గాలి వీచినప్పటికీ అంజలి శనివారం పంచాయితీని భారత కమ్యూనిస్టు పార్టీ ఖాతాలో వేసుకోవడం అదే క్రమంలో ఎర్ర బొమ్మల ఎంపీటీసీ స్థానాన్ని కైవసం చేసుకోవడం సిపిఐ పార్టీపై గిరిజన ప్రజానీకానికి ఉన్న నమ్మ కానికి నిదర్శనం అన్నారు. అటువంటి మన్య ప్రాంతంలో పార్టీని మరింత బలోపేతం చేసేం దుకు సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టి గ్రామాలలో పార్టీ పునర్నిర్మాణాన్ని చేపట్టాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా ముఖ్యంగా గ్రామస్థాయి నుంచి శాఖల ఏర్పాటును వేగవంతం చేయడంతో పాటు అధికార పార్టీల వైఫల్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని తద్వారా రాబోవు సార్వత్రిక ఎన్నికలలో పాడేరు, అరకు తదితర చోట్ల సిపిఐ పార్టీ అభ్యర్థులు విజయం సాధించి పార్టీ జెండా రెపరెపలాడేందుకు పార్టీ శ్రేణులు సైనికుల్లా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొట్టడం రాజబాబు, చింతపల్లి, జికె వీధి, కొయ్యూరు మండలాల పార్టీ కార్యదర్శులు పి పోతురాజు కంకిపాటి సత్తిబాబు, ఇరువాడ దేముడు, డి సతీష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాయకరావుపేటలో వ్యక్తి హత్య

పాయకరావుపేట డిసెంబర్ 2 ప్రభాతవార్త



స్థానిక దుర్గ కాలనీలో చిరుకూరు అప్పారావు(45) అనే వ్యక్తిని గుర్తు తెలియని వ్యక్తులు రాయితో కొట్టి హత్య చేశారు. మృతుడు అప్పారావు రోడ్డుమీద చెత్తాచెదారం ఏరుకుని బ్రతుకు జీవనం సాగిస్తున్నాడు. మృతుడు అప్పారావు గురువారం రాత్రి తన కుమార్తె అయిన ఇంజరపు శ్రీదేవి ఇంటికి వచ్చాడు. కాగా మృతుడు మేనల్లుడు రమేష్ ఓ గంజాయి కేసులో ఇరుక్కున్నాడు. రమేష్ విడిపించాలంటే రూ.50వేలు కావాలని మృతుడు అప్పారావుకు శ్రీదేవి చెప్పింది. ఆ మాటలు విన్న మృతుడు అప్పారావు భోజనం చేసి దుర్గా కాలనీలో ఒక బిల్డింగ్‌లో పడుకునేందుకు వచ్చాడు. అదే రోజు అర్ధరాత్రి సమయంలో మృతుడు పెద్ద ఎత్తున అరుపులు వేయడంతో పక్కనే ఉన్న రవికుమార్ అనే వ్యక్తి వచ్చి చూడగా అప్పారావు తలపై తీవ్రంగా గాయాలు తగిలి మృతి చెందాడు. పక్కనే పెద్ద రాయి బండ ఉంది అప్పారావును ఎవరో రాతిబండతో కొట్టి చంపినట్లు పోలీసులు భావిస్తున్నారు. నర్సీపట్నం డిఎస్పి ఆధ్వర్యంలో డాగ్ స్క్వాడ్ క్లూస్ టీం వచ్చి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. పాయకరావుపేట సీఐ అప్పలరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పురుగుల మందు తాగి రైతు ఆత్మహత్య

పాయకరావుపేట డిసెంబర్ 2 ప్రభాతవార్త



పురుగులు మందు తాగి అనకాపల్లి జిల్లా పాయకరావుపేట మండలం మంగవరం గ్రామానికి చెందిన దేశం శెట్టి సన్యాసి(32) ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసుల సమాచారం ప్రకారం సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. దేశం శెట్టి సన్యాసి వ్యవసాయం చేసుకుని జీవనం సాగిస్తుంటాడు. ఇతనికి మండలంలోని గోపాలపట్నం గ్రామంలో పంట పొలం ఉంది. గత నెల 26వ తేదీన పొలంలో పురుగు మందు తాగి ఇంటికి వచ్చి వ్యవసాయం బాగా నష్టం వస్తుందని ఆ బాధ భరించలేక పురుగుమందు తాగానని కుటుంబ సభ్యులకు సన్యాసి చెప్పారు. దీంతో వెంటనే సన్యాసి భార్య శ్రీదేవి కుటుంబ సభ్యులు తుని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సన్యాసి చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందాడు. మృతుడి భార్య శ్రీదేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సిఐ అప్పలరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సచివాలయంలోని తనిఖీ చేసిన ఈవోపీఆర్డి

నక్కపల్లి, డిసెంబర్ 2 ప్రభాతవార్త



మండలంలోని బంగారమ్మ పేట సచివాలయాన్ని శుక్రవారం ఈవో పీఆర్డి వెంకట్ నారాయణ తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. కార్యదర్శి నరసింగరావు సచివాలయం పరిధిలో జరుగుతున్న పలు కార్యక్రమాలు ఇంటి పన్నులు సంబంధించి వివరించారు. కార్యదర్శి పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. సర్పంచ్ గోసల పలు వివరాలను తెలియజేశారు. అనంతరం చెత్త నుంచి సంపద తయారు చేసే కేంద్రాన్ని పరిశీలించారు.

## అన్నల వారోత్సవాలతో వారపు సంతలో విస్తృత తనిఖీలు

**అణువణువు తనిఖీలు నిర్వహిస్తూ, అనుమానితుల వివరాలు తెలుసుకుంటున్నాం: సిఐ అశోక్ కుమార్**

గూడెంకొత్తవీధి డిసెంబర్ 2 ప్రభాతవార్త



గూడెంకొత్తవీధి మండలంలో ఏజెన్సీ వ్యాప్తంగా మావోయిస్టుల పిఎల్‌జిఏ వారోత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు చింతపల్లి సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్ ప్రతాప్ శివ కిషోర్ సూచనల మేరకు శుక్రవారం పెదవలస వారపు సంతలోజీకేవీధి సర్కిల్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్, కొయ్యూరు సీఐ స్వామి నాయుడు, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ 234 బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ దేవేంద్ర నాయుడు ఆధ్వర్యంలో భద్రతాపరమైన చర్యల్లో భాగంగా పెట్రోలింగ్ నిర్వహించి వాహనాల తనిఖీలు చేపట్టి క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది. వారపు సంతలో అనుమానితులుగా, అపరిచితులుగా ఉన్నటువంటి వ్యక్తులను పరిశీలించి వారి చిరునామా వివరాలు తెలుసుకోవడం జరిగిందన్నారు. అనంతరం ప్రజలతో సిఐ అశోక్ కుమార్ మాట్లాడుతూ సంఘ విద్రోహ చర్యలలో భాగమైనటువంటి మావోయిస్టు వారోత్స కార్యకలాపాలకు గిరిజన ప్రజలెవరు సహకరించవద్దని అన్నారు. అభివృద్ధి పథంలో ముందుకు దూసుకుపోతున్నటువంటి గిరిజన ప్రాంతాలను అనగదొక్కి మావోయిస్టులు తమ ఉనికిని చాటుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. గిరిజన ప్రాంతాల అభివృద్దే లక్ష్యంగా ప్రభుత్వం గానీ పోలీసు శాఖ గాని పనిచేస్తుందని అన్నారు. అనేక అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో పోలీసు శాఖ ఎంతో చిత్తశుద్ధితో పనిచేస్తుందని అది ప్రజలందరూ గమనించి చట్టవిరోధమైన చర్యలకు పాల్పడకూడదని కోరారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## పెదవలస సంతలో వెలిసిన శాంతిస్థూపం .. అన్నల అరాచక చిహ్నం

**-మావోయిస్టుల చేతుల్లో హతమైన గిరిజన సోదరులకు జోహార్ అంటూ అన్నలకు వ్యతిరేకంగా వెలిసిన శాంతి స్థూపం**

గూడెంకొత్తవీధి డిసెంబర్ 2 ప్రభాతవార్త



గూడెంకొత్తవీధి మండలం పెదవలస వారపు సంతలో పిఎల్‌జిఏ వారోత్సవాల సందర్భంగా మావోస్టులకు వ్యతిరేకంగా శాంతి స్థూపాలు వెలిశాయి. వివరాల్లోకి వెళితే చింతపల్లి, జీకేవీధి పరిధిలో సుమారు 25మంది గిరిజన సోదరులు గడిచిన కొన్ని సంవత్సరాలలో మావోయిస్టుల రక్తదాహానికి బలికాబడ్డారని, గిరిజనుల కోసమే పోరాటం చేస్తున్నామని చెప్పుకునే మావోయిస్టులు వారి యొక్క దోపిడీ సిద్ధాంతాలకు అడ్డు తగిలిన అమాయక గిరిజనులను చంపి గిరిజన ప్రజల కుటుంబాలలో తీరని విషాదాన్ని నింపడం విచారకరమైన సంఘటనలని ఆ కుటుంబాలను ప్రభుత్వమే ఆదుకుంది తప్ప మావోయిస్టులు గాని మావోయిస్టు సానుభూతిపరులు గాని ఆ కుటుంబాల వైపు కన్నెత్తి చూసి కనికరించిన దాఖలాలు లేవని స్థూపాలలో వెలసిన ఫ్లెక్సీలలో వ్రాయబడి ఉంది. ప్రభుత్వం పోలీస్ వారి చొరవతో మారుమూల గ్రామాలకి సైతం రహదారులు, చరవాణి సాంకేతిక నిర్మాణాలతో ఇప్పుడిప్పుడే గిరిజన ప్రాంతం అభివృద్ధి చెందుతుందని బూటకపు మాటలు చెప్పి దోపిడీ చేస్తూ గిరిజన ప్రాంత అభివృద్ధిని అడ్డుకునే మావోయిస్టులు మా ప్రాంతానికి రావొద్దని, మీ చేతిలో బలికావడానికి గిరిజనులు ఎవరు సిద్ధంగా లేరని, మావోయిస్టుల చేతిలో మావోయిస్టులకు బలైన చింతపల్లి, జీకేవీధి పరిధిలో 25 మంది గిరిజన బిడ్డల ఫోటోలు, పేర్లతో జోహార్లు అర్పిస్తూ మావోయిస్టులకు వ్యతిరేకంగా శాంతి స్థూపలు వెలిశాయి. పెదవలస వారపు సంతలో వెలసిన శాంతి స్థూపాలను కొయ్యూరు జికేవీధి పరిధిలో వారపు సంతకు వచ్చిన ప్రజలు ఆసక్తిగా తిలకిస్తున్నారు.

## బైక్ ఢీకొట్టడంతో పాదచారుడు మృతి

యలమంచిలి, డిసెంబర్ 2 ప్రభాతవార్త



పట్టణ పరిధిలో గల తెరువుపల్లి గ్రామానికి చెందిన జాజుల రత్నాకర్ స్వామి(63) అను వ్యక్తిని బైక్ ఢీకొట్టడంతో మృతి చెందారు. ఈ ఘటనపై టౌన్ ఎస్సై కె.పాపినాయుడు తెలిపిన వివరాల ప్రకారం గురువారం తెరువుపల్లి గ్రామానికి చెందిన జాజుల రత్నాకర్ అనే వృద్ధుడు తన వరిపోలానికి నీరు తోడుటకు గాను డీజిల్ కొనుక్కుని యలమంచిలి నుంచి పెంజెరువు గట్టుపై నుండి నడుచుకుంటూ తన గ్రామానికి వెళ్తుండగా జంగులూరు నుంచి యలమంచిలి వైపు వస్తున్న ఎపి39 హెచ్ ఏ6793 నెంబర్ గల బైకు వెనుక నుంచి అతనిని ఢీకొట్టడంతో ప్రథమ చికిత్స కోసం యలమంచిలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అనంతరం అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందారన్నారు. మృతుని బంధువులు శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## హౌస్ కీపింగ్, ఫుడ్ అవుట్ లెట్ కోర్సులో శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

పాడేరు, నవంబర్ 2, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ప్రతి పార్లమెంట్ నియోజకర్గస్థాయిలో ఒక స్కిల్ కాలేజ్ ప్రారంభిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సుమీత్ కుమార్ తెలిపారు. ఇందులో భాగంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడప్ వారి సహకారంతో జిల్లాలో అరకు పార్లమెంట్ నియోజకవర్గంలో అరకు వ్యాలీలో స్కిల్ కాలేజ్ యువజన శిక్షణ కేంద్రం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ స్కిల్ కాలేజ్‌లో హౌస్ కీపింగ్ మేనేజర్, ఫుడ్ ఔట్లెట్ మేనేజర్ కోర్స్ లలో శిక్షణ ఇవ్వనున్నారు. ఈ కోర్సులు చేరుటకు ఏదైన డిగ్రీ పూర్తిచేసిన వారు అర్హులని కలెక్టర్ చెప్పారు. ఈ స్కిల్ కాలేజ్‌లో ఉచిత శిక్షణ, ఉపాధితో పాటు ఉచిత వసతి, భోజన సదుపాయం కల్పించడం జరిగిందన్నారు. శిక్షణ కాలం 5 నెలలు నుండి 6 నెలలు వుంటుందని, శిక్షణ అనంతరం సర్టిఫికేట్, ఉపాధి చూపుతారని కలెక్టర్ వివరించారు. డిగ్రీ చదివిపై చదువులు చదవలేని వారికి ఇది సువర్ణావకాశమని, ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కలెక్టర్ కోరారు. డిశంబరు రెండవ వారం నుంచి శిక్షణా కార్యక్రమం ఉంటుందని, ఈలోగా ఆసక్తి ఉన్న అర్హత గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు 9014767230, 9398338105 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

## రెండు రోజులు ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమం

పాడేరు, డిసెంబరు 2 ప్రభాతవార్త



ఆంధ్ర ప్రదేశ్ ముఖ్య ఎన్నికల అధికారి వారి ఆదేశాల మేరకు 9 నవంబర్‌న ముసాయిదా ఓటర్ల జాబితా అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రచురణ చేసిన తరువాత సదరు ప్రచురణలోని అంశాలను తెలియజేటకుగాను శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అన్ని రాజకీయ పార్టీలతో జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డిఆర్‌ఓ మాట్లాడుతూ ఈ నెల 3,4 తేదీల్లో జిల్లాలోని 1008 పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక కాంపెయిన్ ద్వారా ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అందరు బిఎల్‌ఓలు ఓటర్ల జాబితాలతో ఉదయం 8 గం.లు నుండి సాయంత్రం 5 గం.లు వరకు తప్పక హాజరై ఓటరు నమోదు చేపట్టాలని జిల్లా కలక్టరు ఆదేశించారన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని డిఆర్‌ఓ కోరారు. ముసాయిదా ప్రచురణ చేసిన తరువాత చేర్పులు, మార్పులు, తొలగింపులు, ఓటరు వివరాల్లో సవరణ కొరకు అందిన క్లెయిమ్ దరఖాస్తుల వివరాలు జాబితా వివిధ రాజకీయ ప్రతినిధులకు అందజేయడం జరిగిందన్నారు. యువ ఓటర్లు, ముఖ్యంగా ఆదిమ తెగనివాసం ఉండే ఆవాసాలలో ప్రత్యేకంగా సర్వే నిర్వహించి వారందరి పేర్లు నూరు శాతం ఓటర్ల జాబితాలో నమోదు అయ్యే విధంగా తహసీల్దార్లకు ఆదేశాలు జారీ చేశామన్నారు. సదరు కార్యక్రమములో అన్ని రాజకీయ పార్టీల వారు సహకరించ వలసినదిగా కోరారు. ఓటర్ల జాబితా పరిశీలించగా డెత్ కేసులు, షిఫ్టెడ్ కేసులు డబల్ ఎంట్రీలు ఉన్నట్లు గుర్తించడం జరిగిందని వాటిని సవరించాలని ఆదేశించారు. ఈ నెల 8 వరకు క్లెయిమ్స్, అభ్యంతరాలకు దరఖాస్తు చేసుకోవచ్చని, 26వ తేదీలోగా పరిష్కరించి తుది జాబితా జనవరి 5న ప్రచురించడం జరుగుతుందన్నారు. ఎస్ఎస్ఆర్-2023 సం.కు గాను అందరు ప్రజాప్రతినిధులు తహశీల్దార్లతో ఇంటరాక్ట్ అవ్వాలని, తహశీల్దార్ల సమావేశాలు ఏర్పరిచి ఓటర్లకు అవగాహన కల్పించాలని అన్నారు. అన్ని కాలేజీలకు తహశీల్దార్లు వెళ్లి ఆన్‌లైన్‌లో ఓటరు నమోదుకు ఏ విధంగా అప్లై చేయాలో తెలియజేయాలని అన్నారు. ఈ సమావేశానికి వైఎస్సార్‌సీపీ, బీజేపీ, కాంగ్రెస్, సీపీఐ, సీపీఐఎం, టీడీపీ తదితర రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

## వాల్మీకి తెగపై తప్పుడు ఆరోపణలు తగవు

రాజవొమ్మంగి, డిసెంబరు2, ప్రభాతవార్త

ఆదివాసీ డివిజన్‌లో ఉన్న వాల్మీకి తెగపై ఆదివాసీ సంక్షేమ పరిషత్, ఆదివాసీ సాంస్కృతిక, ఉద్యోగుల సంఘం చేసిన తప్పుడు ఆరోపణలను రాజవొమ్మంగి మండల వాల్మీకి సంఘం తీవ్రంగా ఖండించింది. రాజవొమ్మంగిలో శుక్రవారం వాల్మీకి సంఘం మండల అధ్యక్షులు వజ్రపు అప్పారావు సమావేశం జరిగినట్లు పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. 1956సం. పూర్వం నుండి గిరిజన ప్రాంతాల్లో అన్ని తెగలతో కలిసి వాల్మీకి తెగ సంబంధం కలిగి వుందన్నారు. ఆనాటి మద్రాస్ గవర్నమెంట్ వారు 1930సం.లో జిఓ 28 నందు వాల్మీకి తెగ ఉందని గుర్తిం చారని గుర్తు చేశారు. వాల్మీకితెగపై నిరాధారమైన ఆరోపణలు చేస్తే చట్టపరంగా పోరాడడానికి వెనుకాడమని జిల్లా కార్యదర్శి రాళ్లగడ్డ అర్జున్ అన్నారు. మండల అధ్యక్షులు వజ్రపు అప్పారావు, కార్య దర్శి బండి చిట్టిబ్బాయి, జుర్రా జాన్‌బాబు, జిల్లా వాల్మీకి కార్యదర్శి రాళ్ళగడ్డ అర్జున్ పాల్గొన్నారు.

## రైతు భరోసా కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు

భీమునిపట్నం, డిసెంబర్ 2, ప్రభాతవార్త

ప్రతి రైతు భరోసా కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందని దీని యొక్క బాధ్యత రైతు భరోసా కేంద్రం నందు ఉన్న గ్రామ వ్యవసాయ, ఉద్యానవన సహాయకులు, పి.ఏ.సి.ఎస్. ద్వారా ఏర్పాటు చేయబడిన టెక్నికల్ అసిస్టెంట్లు, సెక్రెటరీ, రైతు భరోసా వాలంటరీలకు, ప్రొక్యూరిమెంట్ వాలంటీర్లకు ఉంటుందని ఎ.డి.ఎ. తెలిపారు. రైతు తన పంటను కనీస మద్దతు ధరకు అమ్ముకోవచ్చని, దళారులు మధ్యవర్తులు వల్ల మన రైతు నష్టపోకూడదని ఎటువంటి మోసాలకు తావు ఉండకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆర్.బి.కె. ద్వారా కనీస మద్దతు ధరకు రైతులు తమ ధాన్యం విక్రయించుకోవచ్చని తెలియజేశారు. అదేవిధంగా ప్రభుత్వ మద్దతు ధర ప్రకారం ధాన్యం రకం సాధారణ రకం (కామన్) 100 కేజీలకు రూ.2040, గ్రేడ్ ఏ రకం రూ.2060 ప్రభుత్వం మద్దతుధర ప్రకటించిందని, అదే విధంగా మద్దతు ధర పొందుటకు పాటించవలసిన 5 నాణ్యత ప్రమాణాలు గురించి తెలిపారు.

## దీక్షలతో ఆధ్యాత్మికతవైపుకు యువత

భీమునిపట్నం, డిసెంబర్ 2, ప్రభాతవార్త



కలియుగంలో కలిపురుషుడిని అంతరించాలంటే అయ్యప్ప మాలలు, శివ మాలలు, భవాని మాలలు వెయ్యాలని గురుస్వామి కాళ్ల సన్యాసినాయుడు, కరుభుక్త వెంకట రమణ అన్నారు. గురు స్వామి 20 సం.గా భీమిలి మండలంలో సింగనబంద అయ్యప్ప స్వామి సేవ పీఠంలో నిర్వహిస్తూ 20 సార్లు శబరిమలై వెళ్ళిన కాళ్ళ సన్యాసి నాయుడు, వెంకటరమణ వేలమంది యువకులకు మాలవేసి వారిని తీర్చిదిద్దారు. హిందుత్వం పటిష్టతకు మనిషి ఆరోగ్యానికి క్రమశిక్షణకు దీక్షలు సహకరిస్తాయని ఆయన చెప్పారు. గ్రామంలో ఆధ్యాత్మిక ఆధ్యాత్మిక వాతావరణంలో 45 రోజులు దీక్షలు కల్పించామని చెప్పారు. చెడు వ్యసనాలకు యువకులు బలికాకుండా వారిని ఆధ్యాత్మికతవైపు నడిపించాలన్నారు. మద్దిల సూరిబాబు ఆధ్వర్యంలో దీక్ష దారులు అయ్యప్ప దీక్ష దారులు నగర సంకీర్తన నిర్వహించారు. వెంకటరమణ, తుపాకులు విజయ్, రాజేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చాపురాయి జలపాతంకు తాత్కాలికంగా ప్రవేశం నిలిపివేత

**ప్లాస్టిక్ వినియోగంపై జిల్లా కలెక్టర్ ఆగ్రహం**

అరకులోయ డిసెంబర్ 2 ప్రభాతవార్త

పర్యాటక కేంద్రమైన అరకులోయలోని ప్రముఖ సందర్శత ప్రాంతమైన చాపరాయి జలపాతం వద్ద తాత్కాలికంగా సందర్శికులు రాకపోకలను నిలిపివేశారు. చాపరాయి జలపాతం పరిసరాల్లో ప్లాస్టిక్ వినియోగం విపరీతంగా ఉండడం, వ్యర్థ పదార్థాలు ఎక్కడపడితే అక్కడే పడి వేయడంతో ఆరోగ్య రీత్యా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ జలపాతం ప్రవేశాన్ని రెండు రోజులపాటు తాత్కాలికంగా నిలిపి వేసి, అక్కడ పారిశుధ్యం పనులు చేపట్టాలని పంచాయితీ అధికారులను ఆదేశాలు జారీ చేశారు. దీంతో గత రెండు రోజులుగా చాపురాయి జలపాతం ప్రవేశం నిలిచి పోయింది. కాగా జిల్లా కలెక్టర్ ఆదేశాలతో గురువారం, శుక్రవారం రెండు రోజులపాటు చాపరాయి వద్ద పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు తొలగించే కార్యక్రమం చేపట్టారు. అయితే ఈ విషయం తెలియక దూరప్రాంతాల నుంచి డుంబ్రిగుడ జలపాతంకు విచ్చేస్తున్న పర్యాటకులు కొంత నిరాశ చెందారు. పర్యటక ప్రాంతంలో ప్లాస్టిక్ పేరుకుపోతే గిరిజనులకు నష్టం జరుగుతుందని కలెక్టర్ తీసుకున్న నిర్ణయం సరైందని స్థానికులు అంటున్నారు. మరోవైపు ప్లాస్టిక్ వ్యర్థాలను జలపాతం పరిసరాల్లో తొలగింపు ప్రక్రియ సాగుతుంది ఆ ప్రక్రియ పూర్తి కాగానే కలెక్టర్ ఆదేశాలతో పర్యాటకలను యథావిధిగా చాపరాయి వద్ద అనుమతి ఇస్తామని సిబ్బంది చెప్తున్నారు.

**వెంకట రమణ - సంతోషి ( పర్యాటక దంపతులు )**



పెళ్లిరోజు కావడంతో అరకులోయ సందర్శనకు వచ్చామని, అయితే డుంబ్రిగుడ చాపరాయి జలపాతం ప్రవేశానికి అనుమతి లేకపోవడంతో నిరాశ చెందామన్నారు. ప్లాస్టిక్ వినియోగం, వ్యర్థ పదార్థాల పారవేత కారణంగా జిల్లా కలెక్టర్ డుంబ్రిగుడ చాపురాయి జలపాతం ప్రవేశాన్ని తాత్కాలికంగా నిలిపి వేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని తాము స్వాగతిస్తున్నామని వారు చెప్పారు. సందర్శిత ప్రాంతాలను తిలకించడానికి విచ్చేసి పర్యాటకులు కూడా ప్లాస్టిక్ నిర్మూలనకు సహకరించాలని కోరారు. పర్యాటకులు ప్లాస్టిక్‌ను వినియోగించకుండా ఉండి ఉన్నట్లయితే ఈరోజు ఈ పరిస్థితి వచ్చేది కాదని వారు పేర్కొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను సన్మానించిన నాయీబ్రాహ్మణ సంఘం



**వీరఘట్టం, డిసెంబర్ 2 ప్రభాతవార్త :** పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్‌ను శుక్రవారం కలెక్టర్ చాంబర్‌లో నాయిబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. నాయి బ్రాహ్మణులు ఐక్యత కోసం కృషి చేయడమే కాకుండా వారికి అన్ని విధాలుగా చెదోడు వాదోడుగా ఉండే విధంగా గట్టి సంకల్పంతో ముందుకు సాగుతున్నామని రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ సిహెచ్.రామారావు అన్నారు. తమ సంరక్షణ కోసం ఇటీవల ప్రభుత్వం తీసుకు వచ్చిన జీఓ వలన తామంతా సంతోషంగా ఉన్నామని చెబుతూ ఈ సందర్భంగా కలెక్టర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తమ సంఘానికి అన్ని విధాలా సహకరించాలని, ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలన్ని అర్హులైన తమ కులానికి అందే విధంగా సహకరించాలని వారు కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయిబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి.రవిశంకర్, తొత్తరపుడి వరప్రసాద్, బి.రమణ, కె.సాగర్, జి.శంకరరావు, శ్రీను, చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## వాలీబాల్‌లో ప్రతిభ కనబర్చిన సత్యవరం హైస్కూల్ బాలికలు



**నరసన్నపేట, డిసెంబర్ 2 ప్రభాతవార్త :** నరసన్నపేట మండలంలోని ఉర్లాం జెడ్పీహెచ్ స్కూల్ నందు జరుగుతున్న మండలస్థాయి గ్రిగ్స్ ఆటల పోటీల్లో సీనియర్ వాలీబాల్ విభాగం నుంచి స్థానిక సత్యవరం హైస్కూల్‌కు చెందిన విద్యార్థినులు విజేతలుగా నిలిచారు. సత్యవరం పాఠశాలకు చెందిన పిఇటి టి.ఆనంద్‌చే శిక్షణ పొందిన సౌజన్య, హారిక, రమ్య, వసుంధర, అనిత, సుస్మితలు మంచి ప్రతిభను కనబర్చి విజేతలుగా నిలిచారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణంరాజు, విద్యాకమిటీ చైర్మన్ బాలరాజు, ఉపాధ్యాయులు విద్యార్థులను, పిఇటిని అభినందించారు.

## అర్హులైన మహిళలందరికీ మూడవ విడత వైఎస్సార్ ఆసరా



**ఆమదాలవలస, డిసెంబర్ 2 ప్రభాతవార్త :** స్వయంశక్తి సంఘాల్లో అర్హులైన మహిళలందరికీ ప్రభుత్వం మూడవ విడత వైఎస్సార్ ఆసరా మొత్తాలను విడుదల చేసే నిమిత్తమై సంఘాల పనితీరు, పుస్తక నిర్వహణతో పాటు సభ్యులందరి బయోమెట్రిక్‌ను తీసుకుంటున్నట్లు వైఎస్సార్ క్రాంతి పదం అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు తెలిపారు. తొగరాం పంచాయతీ ఇసకలపేట సంఘాల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి గత రెండు విడతల మొత్తాలను సంఘాల ద్వారా సభ్యులకు చెల్లించిన విషయం మీ అందరికీ తెల్సిందే. ప్రభుత్వం మీకు అందిస్తున్న ఆసరా మొత్తాలతో పాటు మీ జీవన పాదులను మెరుగుపరుచుకునే నిమిత్తం అవసరమైన ఆస్తులను కొనుగోలు చేసే నిమిత్తం కావల్సిన అప్పులను కూడా మైక్రో క్రెడిట్ ప్లాన్ ప్రకారం, గ్రామసంఘాల ద్వారా శ్రీనిధి రుణాలు, బ్యాంకు లింకేజీలు ఇవ్వనున్నట్లు తెలిపారు. సంఘ సభ్యులు ఐదు లక్షల లోపు రుణాలను గడువు దాటకుండా బకాయిలు లేకుండా చెల్లించిన అన్ని సంఘాలకు వైఎస్సార్ సున్నా వడ్డీ పథకాన్ని అమలు చేస్తున్నట్లు వివరించారు. మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న అన్ని రకాల పథకాలను సద్వినియోగం చేసుకుని మీమీ పిల్లలను చక్కగా చదివించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సంఘం ప్రతినిధులు అధ్యక్షురాలు తమ్మినేని ధనలక్ష్మితో పాటు క్లస్టర్ కోఆర్డినేటర్ చంద్రరావు, విఏ ఎ.కుమారి తదితరులు పాల్గొన్నారు.

## వాసుదేవపట్నం సచివాలయం ఎంపిడిఓ సందర్శన



**సంతకవిటి, డిసెంబర్ 2 ప్రభాతవార్త :** మండలంలో వాసుదేవపట్నంలో శుక్రవారం ఎంపిడిఓ రఘునాథ ఆచారి సచివాలయంను విజిట్ చేయడం జరిగింది. ఆర్‌బికెని చూశారు. ధాన్యం తడివా పొడివో ఎలా ఉన్నాయో మిషన్ ఎలా పని చేస్తుందో, లేదో చెక్ చేయడం జరిగింది. రైతులు ఇబ్బంది పడకుండా చూడాలని చెప్పారు. ట్రాక్టర్లు, రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని చెప్పారు. ధాన్యం ఇబ్బంది లేకుండా వాలంటీర్ల ద్వారానే అమ్మకాలు జరగాలని చెప్పారు. అలాగే ఎంజిఎన్‌ఆర్‌జిసి బిల్డింగులు చెక్ చేయడం జరిగింది. అలాగే సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తగా ఉండాలని చెప్పారు.

## జోనల్ పోటీలకు పొత్తంగి, సిరిపురం విద్యార్థులు



**మందస, డిసెంబర్ 2 ప్రభాతవార్త :** కరోనా మహమ్మారి వలన రెండేళ్ల విరామం అనంతరం మొదలైన మండలస్థాయి బాలబాలికల పోటీల్లో మండలంలోని పొత్తంగి సిరిపురం విద్యార్థులు సత్తా సాటి జోనల్ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు విశ్వనాధం తెలిపారు. గెలుపోటములకి అతీతంగా విద్యార్థులు ఆటల్లో పాల్గొని శారీరక, మానసిక ఆరోగ్యం పొందేందుకు ప్రతి ఒక్క విద్యార్థి కృషి చేయాలని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు బాబూరావు తెలిపారు. ఆటల్లో పాల్గొన్న విద్యార్థులకు, ప్రధానోపాధ్యాయులు మరియు మిగతా ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంలో పంటకోత ప్రయోగం



**కొత్తూరు, డిసెంబర్ 2 ప్రభాతవార్త :** కొత్తూరు మండలానికి చెందిన శోభనాపురం గ్రామంలో మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రకృతి వ్యవసాయ పొలంలో పంటకోత ప్రయోగం నిర్వహించారు. ఈ ప్రయోగం ద్వారా 18 రకాల నవధాన్యాలు వేసిన ఎకరా పొలంలో 18420 కేజీల రాగులు (36 బస్తాలు) వస్తాయని అంచనా వేశారు. అలాగే 16 రకాలు వేసిన రైతుకు 16,550 (32 బస్తాలు) దిగుబడి వస్తుందని తెలిపారు. వీటితో పాటు ప్రకృతి వ్యవసాయానికి రసాయనిక వ్యవసాయానికి మధ్య ఉన్న తేడాను కూడా గుర్తించవచ్చని ఈ సందర్భంగా రైతులకు తెలిపారు. కార్యక్రమంలో మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ, ఐసిఆర్‌పిలు చిన్నమ్మి, సింహాచలం, రామారావు, శ్రీనివాసరావు, రైతులు పాల్గొన్నారు.

## కొత్తమ్మతల్లి ఆదాయం రూ.5,61,204



**కోటబొమ్మాళి, డిసెంబర్ 2 ప్రభాతవార్త :** కోటబొమ్మాళిలో వేంచేసియున్న కొత్తమ్మతల్లి హుండీని లెక్కించగా 63 దినములు గాను 5లక్షల 61వేల 204 రూపాయలు సమకూరినట్లు ఆలయ ఇఓ సూర్యనారాయణ తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో జివిబిఎస్ రవికుమార్, సీనియర్ సహాయకులు దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో జరిగిందన్నారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బోయిన మాధవి కృష్ణారావు, కమిటీ సభ్యులు ఎం.అప్పోజి, డి.వెంకటేశం, దేవాలయ సిబ్బంది, గ్రామపెద్దలు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## మత్స్యకారులకు చేపపిల్లలు పంపిణీ



**పాతపట్నం, డిసెంబర్ 2 ప్రభాతవార్త :** పాతపట్నం మండలానికి చెందిన మత్స్యకారులు మరియు గిరిజన మత్స్యకారులకు ఎమ్మెల్యే రెడ్డి శాంతి శుక్రవారం చేపపిల్లలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తన క్యాంప్ కార్యాలయంలో మత్స్యకారులకు చేపపిల్లలను అందజేసి మాట్లాడుతూ రాష్ట్రంలో మత్స్యకారులకు చేపపిల్లలను పంపిణీ చేసి చిన్న, మధ్య తరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆర్థిక భరోసాని కల్పిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల పార్టీ అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్, ఎఎంసి చైర్మన్ వైస్ చైర్మన్లు కె.అర్జునరావు, ఎం.తాతయ్య మాస్టర్, వాణిజ్య విభాగ రాష్ట్ర డైరెక్టర్ ఎరుకల వెంకటరమణ, ఎంపిపి ప్రతినిధి దొర పార్వతీశం, ఎజిపి గేదెల సూర్యం, గిరిజన సంఘ నాయకుడు కోదురు అప్పన్న, వైసిపి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గోకవలస రాము, ఉపాధ్యక్షుడు ఏనుగుతల సూర్యం, బొంగు శ్రీరాములుతో పాటు వైసిపి కార్యకర్తలు, మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

## రాయితీపై మొక్కజొన్న, పొద్దుతిరుగుడు విత్తనాలు పంపిణీ



**మెళియాపుట్టి, డిసెంబర్ 2 ప్రభాతవార్త :** కొసమాల రైతు భరోసా కేంద్ర పరిధిలో రైతులకు రాయితీపై మొక్కజొన్న, పొద్దుతిరుగుడు విత్తనాలు పంపిణీ చేయడం జరిగింది. ముఖ్యంగా రైతు సోదరులు పంట మార్పిడి విధానం పైన ఆసక్తి చూపించాలని మండల వ్యవసాయాధికారి దానకర్ణుడు కోరారు. పంట మార్పిడి విధానం అవలంభించడం వలన నేల సారవంతం అవడంతో పాటుగా పంట దిగుబడులు కూడా పెరిగే అవకాశం ఉన్నదని తెలిపారు. మొక్కజొన్న పంటలో అవసరమైనటువంటి పురుగుమందులు, తెగులు మందులు కూడా రాయితీపై అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ బాలరాజు, సర్పంచ్ రవికుమార్, గ్రామ వ్యవసాయ సహాయకులు యమున, రైతులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## వలసల నివారణ ఉపాధి పథకం అంతిమ లక్ష్యం



### – డ్వామా పీడీ జీవి చిట్టిరాజు

**సారవకోట, డిసెంబర్ 2 ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాల్లోని కూలీలకు ఉపాధిని చూపించడం ద్వారా వలసలు నివారించడం, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, జలవనరులను పునరుద్ధరించడం, భూగర్భ జలమట్టాన్ని పెంపొందించడం ఉపాధిహామీ పథకం ముఖ్య ఉద్దేశ్యమని జిల్లా నీటి యాజమాన్య సంస్థ పాదక సంచాలకులు జీవి చిట్టిరాజు పేర్కొన్నారు. శుక్రవారం సారవకోట మండల ఎంపిడిఓ కార్యాలయంలో ప్రజాప్రతినిధులు మరియు ఉపాధిహామీ పథకం సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, ఉపాధిహామీ పథకం సిబ్బంది సమన్వయం చేసుకుని గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన పనులను గుర్తించి అంచనాలను రూపొందించాలన్నారు. అన్ని గ్రామ పంచాయతీల్లోనూ పనులు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. పని ప్రదేశాల్లో వేతనదారులకు వారు చేయవల్సిన పనిపై అవగాహన కల్పించాలని, కొలతల మేర పనులు చేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు యద్ల అసిరయ్య, జి.రామారావు, ఎంపిడిఓ డి.విశ్వేశ్వరరావు, ఎపిఓ సత్యమూర్తి, ఇతర ఉపాధిహామీ పథకం సిబ్బంది, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## జగనన్న తోడు రుణాల మంజూరుకు చర్యలు




**ఇచ్ఛాపురం, డిసెంబర్ 2 ప్రభాతవార్త :** స్వయంశక్తి సంఘ మహిళలకు 10వేల రూపాయలు చొప్పున జగనన్న తోడు రుణాల మంజూరుకు చర్యలు తీసుకోవాలని వైఎస్సార్ క్రాంతిపదం ఎపిఎం ప్రసాదరావు చెప్పారు. ఈ మేరకు స్టేట్‌బ్యాంక్ ఆవరణలో స్వయంశక్తి సంఘ ఆర్‌పిలు, సిఎఫ్‌లతో సమావేశం నిర్వహించారు. సంఘాల పొదుపు ఆదాయ కార్యక్రమ అవసరాలకు వెంటనే ఇవ్వాలని, బ్యాంకు సేవలు సత్వరం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ ప్రధాన్, టపిలు రామకృష్ణ, మోహనరావు పాల్గొన్నారు.

## నియామక పత్రాలు అందజేసిన పిఓ



**సీతంపేట, డిసెంబర్ 2 ప్రభాతవార్త :** విభిన్న ప్రతిభావంతుల కోటాలో ఆఫీస్ సబార్డినేట్, కుక్, కమాటీ ఉద్యోగాలకు ఎంపికైన ముగ్గురు అభ్యర్థులకు ఐటిడిఎ పిఓ బి.నవ్య శుక్రవారం నియామక ఉత్తర్వులు అందజేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చినబగ్గ ఆశ్రమపాఠశాలలో కుండంగి మజ్జయ్య ఆఫీస్ సబార్డినేట్‌గాను, మల్లి ఆశ్రమ పాఠశాలలో కమాటీగా పాలక ప్రభాకరరావు, దోనుబాయి ఆశ్రమ పాఠశాలలో కుక్‌గా సవరపాపారావులకు నియామక ఉత్తర్వులు అందజేశారు. కార్యక్రమంలో డిడి, సెక్షన్ సూపరింటిండెంట్ దేశ్ తదితరులున్నారు.

### ఇంటింటికి సిరిపురం కార్యక్రమంలో

## హోరెత్తిన గిరిజన గ్రామాలు



**కొత్తూరు, డిసెంబర్ 2 ప్రభాతవార్త :** కొత్తూరు మండలం గొట్టిపల్లి ఏరియాలో గల గొట్టిపల్లి, గేసరిగూడ, ఇసపాడు, పుల్లగూడ తదితర గిరిజన గ్రామాల్లో శుక్రవారం ఇంటింటికి సిరిపురం కార్యక్రమంలో భాగంగా సిరిపురం యువసేన అనుచరులు మిత్ర బృందం కలిసి గిరిజన గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం జరిపి హోరెత్తించారు. ఈ నేపథ్యంలో గ్రామాల్లోని ప్రతి ఇంటికి వెళ్లి రానున్న ఎన్నికల్లో పోటీ చేయనున్న ప్రముఖ పారిశ్రామికవేత్త, విద్యావేత్త విషయపరిజ్ఞాని, సౌమ్యులు, అజాత శత్రువు సిరిపురం తేజేశ్వరరావు సేవలు పాతపట్నం నియోజకవర్గానికి ఎంతో అవసరమన్నారు. కావున మనమంతా కలిసి సిరిపురం తేజేశ్వరరావును గట్టిగా బలపర్చి మద్ధతును ప్రకటించి అసెంబ్లీకి పంపించాల్సిన అవసరం, ఆవశ్యకత ప్రస్తుత పరిస్థితుల్లో ఎంతైనా ఉందని ఈసందర్భంగా తెలిపారు. తాను గెలిచిన వెంటనే నియోజకవర్గంలోని అన్ని గిరిజన గ్రామాల్లో మౌళిక వసతులను కల్పిస్తారని భరోసా ఇచ్చారు. గ్రామాల్లోని చదువుకున్న నిరుద్యోగ యువతకు వివిధ నైపుణ్యాభివృద్ధి శిక్షణలు ఇస్తారన్నారు. నియోజకవర్గ అభివృద్ధిలో తన కంటూ నిర్దిష్టమైన ప్రణాళిక విజన్ ఉన్న నేత మన సిరిపురం అని విస్తృత ప్రచారం చేస్తూ గిరిజన గ్రామాల్లో సిరిపురం బృందం ఇంటింటా తిరిగి ప్రచారం చేశారు. సిరిపురం లాంటి నిస్వార్ధ నేత నియోజకవర్గానికి ఎంతో అవసరమని గుర్తు చేశారు. అలాగే సిరిపురం విధి విధానాలు గురించి ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి అవగాహన కల్పించారు. మనమంతా మన తరపున అసెంబ్లీకి పంపిస్తే పాతపట్నం నియోజకవర్గాన్ని అభివృద్ధిబాటలో పరుగులు పెట్టించడానికి అవసరమైన ఐదు మంత్రాలు సిరిపురం వద్ద ఉన్నాయన్నారు. ఇదిలా ఉండగా ఇంటింటికి సిరిపురం కార్యక్రమంలో పాల్గొన్న సిరిపురం సేనకు మిత్రబృందానికి గిరిజన గ్రామాల ప్రజలు ఘన స్వాగతం పలుకుతూ బ్రహ్మరథం పట్టడం విశేషం. ఇంటింటికి సిరిపురం కరపత్రాలను పెద్దఎత్తున పంచారు. కార్యక్రమంలో పడాల షణ్ముఖరావు, గెడ్డం తారకేష్, పడాల తిరుపతిరావు, మామిడి మోహనరావులతో పాటు సిరిపురం యువసేన సభ్యులు, మిత్రబృందం పాల్గొన్నారు.

శ్రీకాకుళం విజయనగరం పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త
శనివారం, 03 డిసెంబర్ 2022

## దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

### – జిల్లా కలెక్టర నిషాంత్‌కుమార్



**పాలకొండ, డిసెంబర్ 2 ప్రభాతవార్త :** ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ఆర్‌బికె కేంద్రాలు ద్వారా ప్రభుత్వం నేరుగా రైతుల వద్ద నుండి కొనుగోలు చేస్తుందని, రైతులు దళారులు, మిల్లర్లును నమ్మి మోసపోవద్దని పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ నిషాంత్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం పాలకొండ వచ్చిన సందర్భంగా తుమరాడలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించారు. రైతుల కష్టపడి పండించే ప్రతి గింజను మద్దతు ధరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. గోనెసంచులతో సహా రైతు ఎవరినీ ఆశ్రయించాల్సిన పనిలేదన్నారు. ధాన్యం కొనుగోలు సక్రమంగా జరుగుతుందని, అయితే రైతులు ధాన్యం ఆరవేసేందుకు సరైన సదుపాయాలు లేకపోవడం వల్ల ఇంతవరకు మందకొడిగా సాగిందని రైతు వెంకటనాయుడు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. అయితే ప్రతి రైతు పండించిన పంటను వీలు కల్పించుకుని ఆర్‌బికె కేంద్రాలను వినియోగించుకుని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయన వెంట సబ్‌కలెక్టర్ నూరుల్ కమర్, పౌరసరఫరా సంస్థ జిల్లా మేనేజర్ ఎం.దేవుళ్ల నాయక్, రైతులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని పరిరక్షించాలంటే మొక్కలు నాటాలి



**పలాస, డిసెంబర్ 2 ప్రభాతవార్త :** కాశీబుగ్గ సాయికాలనీ ఎంపియుపి స్కూల్‌లో ట్రీ ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా ఆర్ట్స్ సంస్థ మహీంద్రా ఫైనాన్స్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం మాట్లాడుతూ ఆధునిక యుగంలో పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలంటే మొక్కలు నాటడం ఒకటే అన్నారు. అలాగే ఆర్ట్స్ సిబ్బంది భాగ్యవతి మాట్లాడుతూ పర్యావరణాన్ని హాని చేసే వాయువులను ప్రజలందరూ తగ్గించాలని పౌరలను సంరక్షించే వాయులు పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటడం చేయాలి. వాటిని సంరక్షణ బాధ్యతలను తీసుకుని అప్పుడే వాతావరణ సమతుల్యత ఏర్పాటు చేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, మహేంద్ర ఫైనాన్స్ సిబ్బంది, ఆర్ట్స్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్వింటాకు ధాన్యం మద్దతుధర రూ.2,040లు



**జలుమూరు, డిసెంబర్ 2 ప్రభాతవార్త :** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ధాన్యం మద్దతుధర క్వింటాకు 2040 రూపాయలు కలదని సమావేశంలో రైతులకు తెలపాలని మండల ప్రత్యేకాధికారి రాజగోపాలరావు తెలిపారు. మండలంలో 20 పాడి సెంటర్లు ద్వారా ఒక్కొక్క పిపి సెంటర్‌కు విఎఎ, టెక్నికల్ అసిస్టెంట్, విఆర్వో, ముగ్గురు వాలంటీర్లు కలిసి రైతుల వద్దకు వెళ్లి నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగాధాన్యం సిద్ధం చేస్తే మద్ధతు ధర వస్తాదని రైతులకు అవగాహన చేస్తారని మండల ప్రత్యేకాధికారి రాజగోపాలరావు తెలిపారు. రైతులు దగ్గర ధాన్యం కొనుగోలు చేసే ఏజెన్సీలు ఎఎంసి ఎఫ్‌పిఓ మన్యం సహా పిఎసిఎస్ వీరితో పాటు టెక్నికల్ అసిస్టెంట్, డేటా ఎంట్రీ, విఆరోలు, విఎఎలు ఉండి రైతులు వద్ద పిపి సెంటర్లు వద్ద ప్రభుత్వం నిర్ణయించిన మద్ధతు ధర 2040 రూపాయలకు కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రవికుమార్ ఎమ్మార్వో బి.సత్యం, సివిల్ సప్లయ్ డిటి గణేష్, అల్లాడ సిఇఓ గిరిధర్, ఎఓ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి పాలనలో మన రాష్ట్రానికి ఇదేం ఖర్మ



**బూర్జ, డిసెంబర్ 2 ప్రభాతవార్త :** వైసిపి పాలనలో దుర్భరమైన జీవితాన్ని అనుభవిస్తున్న రాష్ట్ర ప్రజలు ఇదే ఖర్మ మన రాష్ట్రానికి అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారని శ్రీకాకుళం పార్లమెంటేరియన్ జిల్లా అధ్యక్షుడు కూన రవికుమార్ అన్నారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు బూర్జ మండలంలోని ఎపిపేట, కె.ఎ.రాజపురం గ్రామాల్లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం ఆయన ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యంగా వైసిపి పాలనలో నిత్యావసర సరుకుల ధరలు తారాస్థాయికి చేరాయని దీంతో అప్పులు బాధలు తప్పలేదని మహిళలు రవికుమార్ వద్ద మొరపెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర యువజన ఉపాధ్యక్షుడు ఆనేపు రామకృష్ణంనాయుడు, సర్పంచ్ కొరికాన వెంకట శివసాయి సీతారామ రాజు, మండల అధ్యక్షుడు వావిలపల్లి రాంజీ, టీడీపీ నాయకులు లంక జగన్నాదం నాయుడు, దేవాడ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఇఓ ఆకస్మిక తనిఖీ



**రేగిడి, డిసెంబర్ 2 ప్రభాతవార్త :** మండలంలోని గుల్లపాడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి ఎం.వి.ప్రసాదరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎఫ్ఎ 2 పరీక్షలు జరుగుతున్న తీరును చూసి సంతృప్తిని వ్యక్తం చేశారు. జగన్ విద్యాకానుక కిట్స్, బయోమెట్రిక్ అథెంటికేషన్, స్కూల్ మెయింటినెన్స్ ఫండ్ వివరాలు అప్‌లోడింగ్ మొదలగు అంశాల అమలుపై ప్రధానోపాధ్యాయులు అప్పలనాయుడును వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పి శాంతి తదితరులు పాల్గొన్నారు.

## సత్యసాయి డిగ్రీకళాశాలలో జాబ్‌మేళా

**పాలకొండ, డిసెంబర్ 2 ప్రభాతవార్త :** పాలకొండ పట్టణంలో ప్రముఖ విద్యాసంస్థ సత్యసాయి డిగ్రీకళాశాలలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్టు జిఎంఆర్ సంస్థ మేనేజర్ అగ్గాల హనుమంతరావు తెలిపారు. శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ డిసెంబర్ 4 ఆదివారం జిఎంఆర్‌రక్ష సెక్యూరిటీలో సెక్యూరిటీ గార్డుల ఎంపిక నిర్వహిస్తామన్నారు. 10వ తరగతి చదువుకున్న నిరుద్యోగులకు సెక్యూరిటీ గార్డులుగా ఉద్యోగాల కోసం జాబ్‌మేళా పట్టడం జరిగిందన్నారు. ఈ సదవాకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ట్రైనింగ్ అనంతరం ఎంఎన్‌సి కంపెనీలలో, ఎయిర్‌పోర్టులో ఈ ఉద్యోగాలు అందివ్వబడతాయని స్పష్టం చేశారు. అర్హతు 166 సెం.మీ, పదోతరగతి పాస్ అయిన ధృవీకరణ పత్రాలతో హాజరుకావాలని, 18 నుండి 35 సంవత్సరాల లోపు వారు అర్హులుగా పరిగణిస్తామని వెల్లడించారు. జాబ్‌మేళాపై వివరాలకు ఫోన్‌నెం. 828619287, 9573043507 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

## ఫ్యామిలీ ఫిజీషియన్ ఉచిత వైద్య శిబిరం



**పార్వతీపురం, డిసెంబర్ 2 ప్రభాతవార్త :** పార్వతీపురం మండలం వెంకంపేట గ్రామంలో శుక్రవారం బందలుప్పి పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో ప్యామిలీ ఫిజీషియ్ ప్రోగ్రాం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ ఫ్యామిలీ ఫీజీషియన్ ప్రోగ్రాం ముఖ్య ఉద్దేశ్యం ఇంటిలో కదలలేని స్థితిలో అనారోగ్యంతో ఉన్నా, మంచానికి పరిమితమైన వారికి ఇంటి వద్దకు వెళ్ళి వైద్యసేవలు అందించడం అని అన్నారు. అలాగే అంగన్వాడీ కేంద్రాలకి వెళ్ళి పిల్లల ఆరోగ్యం వివరాలు సేకరించారు. అలాగే గ్రామంలో ఉన్నటువంటి రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి తగు సూచనలతో పాటు రోగులకు మందులు అందించారు. గ్రామస్తులందరూ ఈ వైద్య సేవలు వినియోగించుకోవాలని డాక్టర్ శ్రీకాంత్ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తీల్లు కృష్ణారావుతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ర్యాగింగ్‌తో భవిష్యత్ నాశనం చేసుకోవద్దు : డిఎస్పీ



**గరివిడి, డిసెంబర్ 2 ప్రభాతవార్త :** ర్యాగింగ్‌కి పాల్పడి విద్యార్థులు తమ బంగారు భవిష్యత్‌ని నాశనం చేసుకోవద్దని బొబ్బిలి డిఎస్పీ డి.మోహనరావు విద్యార్థిలోకానికి సూచించారు. స్థానిక అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో ర్యాగింగ్ నిరోదంపై ప్రత్యేక అవగాహన సదస్సు కళాశాలలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డిఎస్పీ మోహనరావు మాట్లాడుతూ విద్యార్థుల దిశ దశ మారేది విద్యార్థి దిశేనని ఆ దశను చదువు సంస్కారం, ఆనందాలతో విరభూయాలన్నారు. ర్యాగింగ్ అనే భూతంకి దూరంగా ఉండాలని ఆకాంక్షించారు. ర్యాగింగ్ రహిత కళాకారుగా అవంతీస్ సెయింట్‌థెరిస్సా కళాశాలగా నిలుస్తుందని కళాశాల యాజమాన్యం ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎ.ఒ జి.ఎ.కుమార్, వైస్ ప్రిన్సిపాల్ బి.వి.రమణ, ఎన్.ఎస్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ ఎస్.సత్యం తదితరులు పాల్గొన్నారు.

## దోమల నివారణకు ప్రత్యేక శ్రద్ధ వహించాలి



**గంట్యాడ, డిసెంబర్ 2 ప్రభాతవార్త :** దోమల నివారణకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని డిఎంఅండ్‌హెచ్ఒ రమణ కుమారి అన్నారు. ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని ఆరోగ్యశాఖ సిబ్బంది పకడ్బందీగా గ్రామాల్లో నిర్వహించాలన్నారు. దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అప్పటికప్పుడు ప్రజలకు అవగాహన కల్పించాలని పొడి చెత్త, తడిచెత్త సేకరణపై దృష్టిసారించాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. ప్రస్తుతం అన్ని మందులు అందుబాటులో ఉన్నాయని ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గంట్యాడ పిహెచ్‌సి డాక్టర్ సీతల్ వర్మ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



**గుర్ల, డిసెంబర్ 2 ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాల్లో చెత్తచెదారం, కాలువలు తీసి పారిశుద్ధ్య కార్మికులు గ్రీన్ అంబాసిడర్ కార్మికుల వేతనాలు కోసం కేటాయించిన నిధులను ఉచిత పథకాలకు మళ్ళించి కార్మికులను ఆకలితో చంపుతారా అని ప్రభుత్వంపై ఎఐటియుసి జిల్లా ప్రదాన కార్యదర్శి బుగత అశోక్ మండిపడ్డారు. శుక్రవారం ఎ.పి.గ్రీన్ అంబాసిడర్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సమస్యల పరిష్కార చేయాలని డిమాండ్ చేస్తూ యూనియన్ జిల్లా కన్వీనర్ పురం అప్పారావు నేతృత్వంలో గుర్ల ఎంపిడిఒ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం జరిగిందని అనంతరం ఎంపిడిఒ కల్యాణికి వినతి పత్రం అదజేశారు. ఈ నేపథ్యంలో బుగత అశోక్ మాట్లాడుతూ ఎఐటియుసి జిల్లా సమితి తరపున మీ న్యాయమైన డిమాండ్ల సాదన కోసం జరుగుతున్న పోరాటానికి సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. ఇప్పటికైనా కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే దశలవారీ పోరాటాలు తప్పవని వారు హెచ్చరించారు. ఈ సందర్భంగా గుర్ల మండల అద్యక్షుడు దాసరి పూడయ్య, ప్రదాన కార్యదర్శి బొత్స పోలిరాజు, ఉపాధ్యక్షుడు గంగరాజు, సహాయ కార్యదర్శి అచ్చప్పడు, కోశాధికారి సీతారాం, మెంబర్లు బంగారి అప్పలరాజు, నాగరాజు, వద్దాది రమణ తదితరులు పాల్గొన్నారు.

### జాతీయ స్థాయి ఇంటర్ యూనివర్శిటీ
## కబడ్డీ పోటీలకు నితిన్‌కుమార్ ఎంపిక



**నెల్లిమర్ల, డిసెంబరు 2 ప్రభాతవార్త :** నెల్లిమర్లకు చెందిన కబడ్డీ క్రీడా కారుడు పొట్నూరు నితిన్ కుమార్ బెంగ ళూరులో ఈ నెల 6వ తేదీ నుంచి జరుగు నున్న భారత దేశ దక్షిణాది రాష్ట్రాల స్థాయి అంతర్ విశ్వవిద్యాలయాల కబడ్డీ పోటీలకు ఎంపికయినట్లు కబడ్డీలో ఆయనకు తర్ఫీదునిచ్చిన శిక్షకుడు ఆరిపాక శోభనాచారి శుక్రవారం చెప్పారు. బెంగళూరులో జరుగునున్న కబడ్డీ పోటీల్లో నితిన్‌కుమార్ జెఎన్‌టియు (వి) జట్టుకు ప్రాతినిధ్యం వహించ నున్నట్లు చెప్పారు. లెండి కళాశాలలో జరిగిన ఎంపిక పోటీల్లో నితిన్‌కుమార్ ప్రతిభ కనబరిచి ఎంపికయినట్లు శోభనాచారి తెలిపారు. నితిన్‌కుమార్ విజయనగరంలోని జెఎన్‌టియు (వి) మెకానికల్ బ్రాంచిలో ఇంజినీరింగ్ చదువుతున్నాడు. జాతీయ స్థాయి పోటీలకు నితిన్‌కుమార్ ఎంపిక కావడం పట్ల శోభనాచారితో పాటు జెఎన్‌టియు (వి) ప్రిన్సిపాల్ ఎ.శ్రీకుమార్,ఫిజికల్ డైరెక్టర్ కె.నాగరాజు అభినందించారు.

## ఆడపిల్లలు ఈవ్‌టీజింగ్ ధైర్యంగా ఎదుర్కోవాలి



**సాలూరు, డిసెంబర్ 2 ప్రభాతవార్త :** సాలూరు అర్బన్ ఐసిడిఎస్ సిడిపిఒ బి.సత్యవతి ఆదేశాల మేరకు అంగన్వాడీ అద్యక్షురాలు బలగ రాధ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో ఉన్న రవీంద్రభారతి పాఠశాలలో విద్యార్థినీలకు ఈవ్‌టీజింగ్, లైంగిక వేదింపులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దీనికి మున్సిపల్ కమిషనర్ శంకరరావు, ఎ.ఎస్.టి ధనంజయరావు, అడ్వకేట్ గంటా శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆడపిల్లలకు పాఠశాలలోగాని, బంధువుల ద్వారా గాని లైంగిక వేదింపులు ఎదురైతే భయపడకుండా వెంటనే తల్లిదండ్రులకు తెలియజేస్తే సమస్య పరిష్కారం అవుతుందన్నారు. ఆడపిల్లలు స్కూళ్ళకు కాలేజీలకు వెళ్ళేటప్పుడు ఈవ్‌టీజింగ్ ఎదురైతే ధైర్యంగా ఎదుర్కొవాలని, మీ సెల్‌ఫోన్‌లో దిశయాప్‌ను డౌన్లోడ్ చేసుకుంటే మీకు రక్షణగా ఉంటుందన్నారు. ఎవరైనా మాయ మాటలు చెప్పిన నమ్మవద్దని బాగా చదువుకుని ఉన్నతస్థాయికి ఎదగాలని అవగాహన కల్పించారు. మెప్మా సిఎం ఎం పుష్పలత, సూపర్‌వైజర్లు భారతి, ప్రిన్సిపల్ ఆర్.శ్రీనివాస్, అడ్మిన్ శ్రీనివాసరావు, ఎ.ఎస్.ఎం గౌరి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఆధిపత్యం శృతి మించితే
## ఇలా శృంగభంగమే..!

(నిన్నటి సంచిక తరువాయి)





**విజయనగరం (ప్రభాత వార్త) :** రాజకీయాల్లో హత్యలు ఉండవు.. ఆత్మహత్యలే.. పెద్దలు చెప్పిన ఈ మాటకు సజీవ సాక్ష్యంగా ఉన్నారు అశోక్ గజపతి.. బొత్స సత్తిబాబు.. నిజానికి ఆ ఇద్దరి ప్రతిష్ట మసక బారే పరిస్థితులు ఎవరూ కల్పించలేరు. అలాంటి పరిస్థితులు ఇప్పుడు నెలకొంటున్నాయంటే నిస్సందేహంగా అందుకు బాద్యులు ఆ ఇద్దరే. ఇది నిస్సందేహం..!

అశోక్ గజపతిరాజు ఏ ముహూర్తాన రాజకీయ అరంగేట్రం చేశారో గాని అప్పటి నుంచి ఆయనది తిరుగులేని విజయాల బాట.. జనతా.. లోక్ దళ్ వంటి బలం లేని పార్టీల తరఫున పోటీ చేసినా గాని ఆయన విజయాలు నల్లేరుపై బండి నడకన సాగాయి.. ఇక తెలుగుదేశం ఆవిర్భావం నుంచి ఆయన చెప్పిందే వేదం.. చేసిందే శాసనం తీరున వ్యవహారాలు సాగాయి. అలాగే ఆయన 1978.. 83.. 85.. 89.. 94.. 99 ఎన్నికల్లో ఆరు వరస విజయాలు సాధించారు. రికార్డు ఏడో వరస విజయం ముంగిట మాత్రం అంతటి రాజూ బోర్లా పడ్డారు. రాజకీయ జీవితంలో మొదటి పరాజయాన్ని చవిచూశారు. అది కూడా అప్పటికి తన చేతిలో మూడు ఎన్నికల్లో పరాజయం పాలై.. 2004 ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన కోలగట్ల వీరభద్రస్వామి చేతిలో..!

ఈ పరాజయం వెనుక అశోక్ చేసిన తప్పులెన్నో ఉన్నాయి. 1999 ఎన్నికల్లో ఆయన బొబ్బిలి లోక్‌సభ అభ్యర్థిగా అప్పటి సిట్టింగ్ కొండపల్లి పైడితల్లినాయుడును కాదని అప్పటి వరకు మంత్రిగా ఉన్న పడాల అరుణకు టికెట్ కట్టబెట్టి ఒక్క దెబ్బకు రెండు పిట్టలు అనే లెవెల్లో పెద్ద రాజకీయం చేసాననుకున్నారు. తీరా అది బెడిసికొట్టి ఆ ఎన్నికల్లోనే సత్తిబాబు అనూహ్యంగా ఎంపీగా ఎన్నికై జిల్లా రాజకీయాలను మలుపుతిప్పి పూర్తిగా తన అదుపులోకి తెచ్చుకున్నారు.

ఇదే కథను అటు సత్తిబాబు వైపు నుంచి చదివితే.. అప్పటికి 1996..97 పార్లమెంట్ ఎన్నికల్లో ఘోర పరాజయాలు చవి చూసి బలవంతంగా మూడోసారి బరిలోకి దిగిన సత్తిబాబు అశోక్ చేసిన తప్పుడు నిర్ణయం కారణంగా గెలిచి ఒక కొత్త శక్తిగా ఆవిర్భవించారు.

శ్రీకాకుళం విజయనగరం పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త
శనివారం, 03 డిసెంబర్ 2022

ఇక ఆనాటి జిల్లా కాంగ్రెస్ పార్టీలో అన్నీ ఆయనే.. ఈలోగా వైఎస్‌తో పెరిగిన సాన్నిహిత్యం ఆయన్ను పిసిసి అధ్యక్షుడిని చేసింది. చూస్తుండగానే రాష్ట్ర రాజకీయాల్లో కీలకమైన పవర్ సెంటర్ అనేంత స్థాయికి సత్తిబాబు ఎదిగిపోయారు. ఉచ్ఛస్థితిలో ఉన్న కాలంలో అటు అశోక్ గాని.. ఇటు సత్తిబాబుగాని కొన్ని తప్పులు.. పొరపాటు నిర్ణయాలు చేయకపోలేదు.. అశోక్ గజపతి బంగ్లా రాజకీయాలు చేస్తూ ఒంటెత్తు పోకడలు అవలంభిస్తూ కోరి పతనాన్ని కొని తెచ్చుకున్నారు. పైగా సుదీర్ఘకాలం పాటు ఎమ్మెల్యేగా.. మంత్రిగా పని చేసిన అశోక్ గజపతి ఆయన సొంత నియోజకవర్గం విజయనగరాన్ని గాని.. జిల్లాను గాని అభివృద్ధి చెయ్యలేదు. పైగా ఏ దశలోనూ ఆయన ప్రజలకు అందుబాటులో లేరు. ఇక 2014లో ఎంపీ అయి ఢిల్లీ వెళ్లిపోయిన తర్వాత ఆయనకు.. జిల్లా ప్రజలకు మధ్య దూరం మరింతగా పెరిగిపోయింది. ఇక్కడి నుంచి మొన్న 2019 ఎన్నికల వరకు వచ్చేపాటికి అశోక్ గజపతి అనే ఘరానా వ్యక్తి చేసిన పెద్ద పొరపాటు నిర్ణయాన్ని ప్రస్తావించుకునే ముందు ఇటు సత్తిబాబు అదే సమయంలో వ్యవహరించిన శైలిని గురించి కూడా ఓ లుక్కేస్తే..

జిల్లాలో తిరుగులేని శక్తిగా ఆవిర్భవించిన తర్వాత సత్తిబాబు పూర్తిగా ఏకచక్రాధిపత్యం చెలాయించారు. అన్నీ తను చెప్పినట్టే జరగాలి.. తన మాటే చెల్లుబాటు కావాలి అన్నట్టు సాగిన ధోరణి జిల్లా కాంగ్రెస్ పార్టీలో ఇతర నాయకులకు భరింపరాని పెత్తనంగా అనిపించింది. సత్తిబాబు వ్యవహారశైలి కారణంగా 2014 వచ్చేపాటికి జిల్లా కాంగ్రెస్ పార్టీలో అత్యధికులు అప్పటికే రాష్ట్ర రాజకీయ యవనికపై అడుగుపెట్టిన జగన్ పురుడు పోసిన కొత్త పార్టీలోకి వలస వెళ్లిపోయారు. ఈలోగా సమైక్యాంధ్ర ఉద్యమం ఉధృతంగా సాగుతున్న సమయంలో సత్తిబాబు ఉద్యమం అణచివేత దిశగా అడుగులు వేయడం.. విజయనగరం జిల్లా కేంద్రంలో అత్యంత దారుణంగా కొన్ని రోజుల పాటు అనవసర కర్ఫ్యూ విధించడం.. ఆ సమయంలో ప్రదర్శించిన పెత్తనం.. ఇవన్నీ ఆయన్ను ప్రజల దృష్టిలో ఒక విలన్‌గా నిలబెట్టాయి. ఫలితం.. 2014 ఎన్నికల్లో చీపురుపల్లిలో ఘోర పరాజయం..!

**ఇప్పుడిక ఆ ఇద్దరు నాయకుల తాజా తప్పులు..**
**ఎదురైన పరాభవాలు..**
**2024 అవకాశాలు..**
**వీటిని రేపటి కథనంలో విశ్లేషిద్దాం..**

### విజయనగరంలో ఘనంగా ప్రారంభమైన
## సౌత్ ఇండియా షాపింగ్ మాల్





**విజయనగరం (ప్రభాత వార్త) :** సంప్రదాయాన్నీ, అధునాతన వస్త్ర శైలినీ ఇష్టపడే ఉత్తరాంధ్ర ప్రజల అభిరుచులను దృష్టిలో ఉంచుకుని సౌత్ ఇండియా షాపింగ్ మాల్‌వారు తమ 28వ షోరూమ్‌ను శుక్రవారం విజయనగరంలో శుభారాంభం చేశారు. కుటుంబంలో అన్ని తరాల వారి అభిరుచులకూ తగిన విధంగా నాణ్యతతో కూడిన వైవిధ్యభరిత వస్త్రశ్రేణిని సరసమైన ధరలలో ఒకేచోట అందుబాటులో అందించడం కోసం ఈ సౌత్ ఇండియా షాపింగ్ మాల్‌ను ప్రారంభించారు. ఈ షాపింగ్ మాల్‌ను రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ ప్రారంభించారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, విజయనగరం పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్, జిల్లా పరిషత్ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు, జిల్లా ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు, 23వ డివిజన్ కార్పొరేటర్ కె.సీతారామమూర్తి (రాంపండు) విశిష్ట అతిధులుగా విచ్చేశారు. ప్రఖ్యాత సినీ తారలు రాశిఖన్నా, పాయల్ రాజ్‌పుత్‌లు విచ్చేసి జ్యోతిప్రజ్వలన చేసి సౌత్ ఇండియా షాపింగ్ మాల్‌ను కాంతిమంతం చేశారు. అనంతరం రాశిఖన్నా, పాయల్ రాజ్‌పుత్ షోరూమ్‌లోని ప్రత్యేక వస్త్ర శ్రేణిని, కలెక్షన్స్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా రాశిఖన్నా మాట్లాడుతూ కుటుంబంలోని అన్ని తరాల వారి అభిరుచులకూ, అవసరాలకు తగిన విధంగా విజయనగరంలోని సౌత్ ఇండియా షాపింగ్ మాల్ ఈ సరికొత్త షోరూమ్‌లోని విస్తృత, వైవిధ్యభరిత వస్త్ర శ్రేణి ముచ్చట గొలపుతోందన్నారు. సౌత్ ఇండియా షాపింగ్ మాల్ డైరెక్టర్లు సురేష్ సీర్న, అభినయ్, రాకేశ్, కేశవ్ తమ బ్రాండ్ తాలూకు భావి ప్రణాళికలను, తెలుగు రాష్ట్రాలలో అదేవిధంగా దక్షిణ భారతదేశంలో ఇతర ముఖ్య నగరాలలో నంబర్-1 షాపింగ్ మాల్‌గా తీర్చిదిద్దే కార్యక్రమాన్ని మీడియాకు వివరించారు. సాటిలేని నాణ్యమైన వస్త్రాభరణాల కలెక్షన్లతో రీటైల్ వాణిజ్యంలో అగ్రశ్రేణిలో కొనసాగుతూ, మరిన్ని షోరూమ్స్‌కు శుభారంభం చేస్తూ ముందంజ వేయడమే తమ లక్ష్యమని వెల్లడించారు. ఉత్తరాంధ్ర ప్రజలు తమ సౌత్ ఇండియా షాపింగ్ మాల్ విజయనగరం షోరూమ్‌ను తప్పక సందర్శించాల్సిందిగా డైరెక్టర్లు ఆహ్వానించారు.

## ఘోషాసుపత్రి రోడ్డుకు పురిటి నొప్పులు!

- మేయర్ ఆదేశాలు భేఖతారు
- గర్బిణీలు, బాలింతలు నరకయాతన






**విజయనగరం కార్పొరేషన్, డిసెంబర్ 2 ప్రభాతవార్త :** నగరంలోని అత్యంత ప్రాధాన్యతను సంతరించుకున్న ఘోషాసుపత్రి రోడ్డు మరమ్మతు, కాలువ, కల్వర్టు నిర్మాణ పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయి. ఈ పనులకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి శంకుస్థాపన చేసినప్పటికీ అంగుళం కూడా ముందుకు కదలడం లేదు. రోడ్డు అధ్వాన్నంగా ఉండటంతో ఆసుపత్రికి వెళ్ళిన గర్బిణీలు పురిటినొప్పులతో అనేక ఇబ్బందులు పడుతున్నారు. అయినప్పటికీ ఈ రోడ్డు మరమ్మతులపై నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులు కన్నెత్తి చూడటం లేదు. ఇక్కడ పనులు వెంటనే ప్రారంభించాలని నగరమేయర్ వెంపడాపు విజయలక్ష్మి ఎప్పటికప్పుడు అధికారులను అప్రమత్తం చేసినా కనీసం ఖాతరు చేయడం లేదు. ఇక్కడ పనుల ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకుని అంబటి సత్రం జంక్షన్ నుంచి ఘోషాసుపత్రి జంక్షన్, అశోక్‌నగర్ జంక్షన్ వరకు 18 లక్షల వ్యయంతో కాలువలు, కల్వర్టులు, సీసీరోడ్డు మరమ్మతు పనులు చేపట్టాలని నిర్ణయించారు. ఈ మేరకు 15 నెలల్లో పనులు పూర్తి చేసేందుకు మార్చినెలలో కాంట్రాక్టర్‌తో ఒప్పందం కుదిరింది. అయితే తొమ్మిదినెలలు గడుస్తున్నా ఇంతవరకు పనులు ప్రారంభించలేదు. దీంతో ఘోషాసుపత్రికి వెళ్ళే గర్బిణీలు, బాలింతలు నరకయాతన పడుతున్నారు. ప్రతినిత్యం రద్దీగా ఉండే ఈ రోడ్డు మరమ్మతు, కాలువ నిర్మాణ పనుల్లో జరుగుతున్న జాప్యాన్ని దృష్టిలో పెట్టుకుని సకాలంలో పనులు ప్రారంభించి పూర్తిచేయాలని నగరపాలక సంస్థ అసిస్టెంట్ ఇంజనీరు వెంకటేశ్వరరావును గత నెల 18వ తేదీన నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి ఆదేశించారు. అయినప్పటికీ ఎటువంటి ఫలితం కనిపించడం లేదు. కాంట్రాక్టర్లతో మాట్లాడినప్పటికీ తగిన స్పందన కానరావడం లేదు. రోడ్డు, కాలువ పనులు ప్రారంభించాలని ఎఇని, కాంట్రాక్టర్లను మేయర్ ఆదేశించినా ఖాతారు చేయకపోవడం పట్ల అనేక విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రాత్రి,పగలు ఈ రోడ్డు గర్బిణీలు, బాలింతలు, రోగులతో రద్దీగా ఉంటుంది. ఈ రోడ్డును ఆనుకుని మేయర్ స్వగృహం కూడా ఉంది. ఇప్పటికైనా రోడ్డు మరమ్మతు, కాలువ, కల్వర్టు నిర్మాణ పనులు పూర్తి చేయాలని పలువురు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## మరిన్ని హంగులతో విజయనగరం సీఎంఆర్ షాపింగ్ మాల్

- సినీ తార అను ఇమాన్యుయేల్‌చే గొప్ప ప్రారంభం





**విజయనగరం (ప్రభాత వార్త) :** విజయనగరంలోని స్టేషన్ రోడ్డులో ఉన్న సీఎంఆర్ షాపింగ్ మాల్‌ను మరింత విశాలంగా మరింత వైభవంగా తీర్చిదిద్ది కొత్త కొత్త హంగులతో, సరికొత్త కలెక్షన్స్‌తో శుక్రవారం సినీతార అను ఇమ్మాన్యుయేల్‌చే రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. సీఎంఆర్ వారు ప్రారంభించిన ప్రతి కొనుగోలుపై స్పాట్ గిఫ్ట్‌ల కార్యక్రమంలో పాల్గొని పలువురి కస్టమర్లకు సినీతార అను ఇమ్మాన్యుయేల్ చేతులు మీదుగా గిఫ్ట్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఎంఆర్ ఫౌండర్, చైర్మన్ మావూరి వెంకటరమణ మాట్లాడుతూ గత నాలుగు దశాబ్దాల కాలంగా తమను తెలుగు రాష్ట్రాల్లో ఆదరిస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. తమ విజయనగరం షాపింగ్ మాల్ కస్టమర్లను ఆకట్టుకునేలా మరింత విశాలంగా (ఉత్తరాంధ్రలోనే అతిపెద్ద షాపింగ్‌మాల్‌గా) రూపుదిద్ది పున:ప్రారంభించామన్నారు. సీఎంఆర్‌లో షాపింగ్ అంటే ప్రపంచ స్థాయి షాపింగ్ అనుభూతిని పొందేవిధంగా ఉంటుందని, తెలుగు రాష్ట్రాల్లో పెళ్లి షాపింగ్ అంటే అందరికీ ముందుగా గుర్తుకు వచ్చేది సీఎంఆర్ షాపింగ్ మాల్ అని, అక్కడ అందరికీ అన్నీ అందుబాటు ధరలలో లభిస్తాయనే నమ్మకం పొందిన ఏకైక సంస్థ సీఎంఆర్ అని అన్నారు. కస్టమర్లకు ఆకట్టుకునేలా ఎప్పటికప్పుడు సరికొత్త కలెక్షన్లతో ముందుకు వస్తుందని చెప్పారు.

## వెండికాసుల హారం విరాళం



**కురుపాం, డిసెంబర్ 2 ప్రభాతవార్త :** కురుపాంలో వెలసిన కోటదుర్గ అమ్మవారి కోవెల ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా కురుపాంకు చెందిన న్యాయ వాది బరాటం చంద్రమౌళి వెండి కాసుల హారం అమ్మవారికి సమర్పించారు. శుక్ర వారం చంద్రమౌళి దంపతులు దుర్గాదేవి విగ్రహంనకు వెండి కాసుల పెరును అలంకరించారు. ఇప్పటికే పలువురు దాతలు విరాళాలు సమర్పించడం ద్వారా కోట దుర్గ సర్వాంగ సుందరంగా దర్శనం ఇస్తున్నారు.

## దిగ్విజయంగా గడప గడప కార్యక్రమం



**పాచిపెంట, డిసెంబర్ 2 ప్రభాతవార్త :** దిగ్విజయంగా పాంచాలి గడపగడప కార్యక్రమం నాలుగు రోజులు శుక్రవారంతో పూర్తయింది. కార్యక్రమానికి డిప్యూటీ సిఎం పీడిక రాజన్నదొర ఉదయం నుంచి రాత్రి అయినప్పటికీ ప్రతీ ఇంటికి వెళ్ళి ప్రజల సమస్యలు తెలుసుకోవడంలో ఆయనకు ఆయనే సాటి అని పాంచాలి ప్రజలు అభినందించారు. పాచిపెంట మండలం పాంచాలి గ్రామ సచివాలయం పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నాలుగు రోజులు పండగ వాతావరణంలో దిగ్విజయంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం రాజన్నదొర మాట్లాడుతూ సీఎం ప్రవేశ పెట్టిన నవరత్నాలు ప్రజలకు ఎంతో దోహదపడతాయన్నారు. పాంచాలి గ్రామప్రజలు మన్యం పులి డిప్యూటీ సీఎం రాజన్నదొరకు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. ఈయన వెంట జిల్లా నాయకులు డోల బాబ్జీ ఎంపిడిఒ లక్ష్మీకాంత్, ఎంపిపి ప్రతినిధి వీర నాయుడు, వైస్ ఎంపిపి రవీంద్ర, మాజీ వైస్ ఎంపిపి గౌరీశ్వరరావు, మండల వైఎస్సార్ నాయకుడు ఎస్.నారాయణరావు, పాచిపెంట ఎంపిటిసి దండి ఏడుకొండలు, మండలస్థాయి వైఎస్సార్ పార్టీ నాయకులు సచివాలయ సిబ్బంది పోలీసుశాఖపాల్గొన్నారు.

పిసిపి జెపిజి)

## రైతు భరోసా కేంద్రం ప్రారంభం

**గజపతినగరం, డిసెంబర్ 2 ప్రభాతవార్త :** మండలంలోని పురిటిపెంట సచివాలయం పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఉదయం పది గంటలకు గజపతినగరం -1 సచివాలయం, రైతు భరోసా కేంద్రం భవనాలు ప్రారంభం ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య చేతులు మీదుగా జరుగుతుందని మండల పార్టీ వైకాపా అద్యక్షుడు బూడి వెంకటరావు తెలిపారు. . ఉదయం 11 గంటలకు మన నియోజకవర్గంలో గల అన్ని మండలాల ఎంపిపిలు, జడ్పీటీసీలు, ఎంసి చైర్మన్, పిఎసిఎస్ అద్యక్షులు, పార్టీ కన్వీనర్లు, ముఖ్య నాయకులతో సమావేశం, 7వ తేదీన జరగబోయే బి.సి సదస్సు పోస్టర్ విడుదల చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.



## ఐపిఎల్‌కొత్తరూల్ 'ఇంపాక్ట్‌ప్లేయర్'

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023లో బిసిసిఐ కొత్తరూల్ ప్రవేశపెట్టనున్నది. ఇంపాక్ట్ ప్లేయర్ రూల్ అమలవుతోంది. ఇంపాక్ట్‌ప్లేయర్ అంటే ఒక ప్రత్యామ్నాయం అలాగే ఉంటుంది. అయితే ఈ ఇంపాక్ట్‌ప్లేయర్‌రూల్ నిబంధనల్లో కొన్ని మార్పులున్నాయి. ఈ కొత్తరూల్‌ను వచ్చేసీజన్‌నుంచి అమలుచేస్తున్నట్లు బిసిసిఐ ప్రకటించింది. ఐపిఎల్‌కు పరిచయం అవుతున్న ఈ కొత్తనిబంధన భిన్నంగా ఉంది. రెండు ఇన్నింగ్స్‌లోనూ 14వ ఓవర్‌ముగిసేలోపే ఈ ఇంపాక్ట్‌ప్లేయర్‌ను బరిలోకి దించాల్సి ఉంటుంది. కెప్టెన్, హెడ్‌కోచ్, మేనేజర్ ఈ సమాచారం ఆన్‌ఫీల్డ్ అంపైర్లు, లేదా నాలుగో అంపైర్‌కు చెప్పాలి. ఒకవేళ గాయపడిన ప్లేయర్‌స్థానంలో ఇంపాక్ట్‌ప్లేయర్ వస్తే ఇక గాయపడిన క్రికెటర్ మళ్లీ వచ్చే ఛాన్స్ ఉండదు. రూల్‌ప్రకారం రెండు టీమ్స్ తమ తుదిజట్టులోని ఓ ప్లేయర్‌ను మ్యాచ్ ఆడుతున్న సమయంలో మరో ప్లేయర్‌తో భర్తీచేయవచ్చు. ఇది నిర్బంధం ఏమీకాదు. వాళ్లకు ఉపయోగపడుతుందనిభావిస్తే ఆప్షన్ తీసుకోవచ్చు. ఇప్పటికే సయ్యద్‌ముస్తాక్ అలీట్రోఫీలో ఈ నిబంధనను బిసిసిఐ అమలుచేసింది. ఢిల్లీకి చెందిన 22 ఏళ్ల హృతిక్‌షోకీన్ తొలి ఇంపాక్ట్ ప్లేయర్‌గానిలిచాడు. ఆతడిని తీసుకున్న తర్వాత ఢిల్లీ టీమ్ 71 పరుగులతో గెలిచింది. ఈలెక్కన మ్యాచ్‌ఫలితాలను తారుమారుచేసే సత్తా ఇంపాక్ట్‌ప్లేయర్‌కు ఉంటుంది.

## సౌరాష్ట్రకే విజయ్ హజారే ట్రోఫీ

**ముంబయి:** విజయ్ హజారే ట్రోఫీని సౌరాష్ట్ర జట్టు సాధించింది. ఫైనల్‌లో రాణించిన జట్టు విజేతగా ట్రోఫీని సాధించింది. మహారాష్ట్రపై పోరాడి విజయంసాధించింది. సౌరాష్ట్ర బ్యాటర్ షెల్డన్ జాక్సన్‌కే గెలుపుఘనత దక్కుతుంది. మరో ఎండ్‌లో వికెట్లుపడుతున్నా ఒంటరి పోరాటంచేసి జట్టుకు విజయం సాధించాడు. 133 పరుగులుచేసాడు. 12ఫోర్లు, ఐదు సిక్స్‌లు సాధించాడు. మహారాష్ట్ర నిర్దేశించిన 249 పరుగుల లక్ష్యాన్ని సౌరాష్ట్ర 46.3ఓవర్లలో ఐదు వికెట్లునష్టంతో ఛేదించింది. చివరిసారిగా రెండేళ్ల క్రితం ట్రోఫీఫైనల్ వరకూ వెళ్లిన సౌరాష్ట్ర జట్టు ఐదేళ్ల తర్వాత తన కల నెరవేర్చుకుంది. సౌరాష్ట్ర ఇన్నింగ్స్ చివరిలో షెల్డన్ జాక్సన్‌కు చిరాగ్‌జానీ 30 పరుగులుచసి అద్భుత సహకారం అందించాడు.

# ఐపిఎల్ వేలంలో 991 మంది క్రికెటర్లు

## 277 మంది విదేశీయులే

### 714 మంది భారత క్రికెటర్లు నమోదు

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ మినీ వేలం ఈనెల 23వ తేదీ కొచ్చిలో జరగనున్నసంగతి తెలిసిందే. ఈ వేలానికి మొత్తం 991 మంది క్రికెటర్లు పాల్గొంటున్నారు. వీరిలో 714 మంది భారతీయులుకాగా 277 మంది విదేశీక్రికెటర్లు ఉన్నారు. నవంబరు30వరకూ ఆటగాళ్లవేలంకోసం రిజిస్ట్రేషన్ పూర్తి అయింది. మొత్తం పదిఫ్రాంచైజీలు కలిపి 87 మంది ఆటగాళ్లను ఎంపికచేసుకోనున్నాయి. 20 అసోసియేట్‌దేశాలకు చెందిన 185 మంది క్యాప్డ్ ప్లేయర్లు, 786 మంది అన్‌క్యాప్డ్ ప్లేయర్లు వేలంలో పాల్గొంటున్నారు. వేలానికి రానున్న 991 మంది ఆటగాళ్లలో 19 మంది భారతక్యాప్డ్ ప్లేయర్లుకాగా 166 మంది అంతర్జాతీయ క్యాప్డ్ ప్లేయర్లు. 604 మంది భారత అన్‌క్యాప్డ్ ఆటగాళ్లు, 88 మంది అంతర్జాతీయ అన్‌క్యాప్డ్ ఆటగాళ్లున్నారు. వేలంలో పాల్గొంటున్న విదేశీ క్రికెటర్ల విషయానికి వస్తే ఆస్ట్రేలియానుంచి అత్యధికంగా 57 మంది ఆటగాళ్లు ఉండగా దక్షిణాఫ్రికానుంచి 52 మంది ఉన్నారు.

ఇంగ్లండ్‌నుంచి 31 మంది పాల్గొంటుండగా వెస్టిండీస్‌నుంచి 33 మంది క్రికెటర్లు,న్యూజిలాండ్‌నుంచి 27 మంది, శ్రీలంకనుంచి 23 మంది వేలంలో పాల్గొంటున్నట్లు తేలింది. ఇంగ్లండ్ క్రికెటర్లు శామ్‌కరన్, బెన్‌స్టోక్స్, ఆదిల్‌రషీద్‌లతోపాటు సన్‌రైజర్స్ హైదరాబాద్ రిలీజ్‌చేసిన కేన్ విలియమ్సన్, ఆస్ట్రేలియా ఆటగాడు కామెరాన్‌గ్రీన్ వేలంలోప్రధాన ఆకర్షణగా ఉంటారు. టి20 ప్రపంచకప్‌లో ప్లేయర్ ఆఫ్‌ది టోర్నీగా నిలిచిన సామ్‌కర్రన్ రూ.2 కోట్ల బేస్‌ధరతో వేలంలోకి వస్తున్నాడు. భారత ఆటగాళ్లెవరకూ కూడా రూ.2కోట్ల



బేస్‌ధరతో వేలంలోకి రాలేదు. మినీవేలం క్రిస్మస్ పండుగ ముందుజరుగుతుండటం ఎక్కువశాతం ఫ్రాంచైజీల సహాయక సిబ్బంది విదేశాలకు చెందినవారు కావడంతో వేలాన్ని వాయిదా వేయాలని ఫ్రాంచైజీలు బిసిసిఐని కోరుతున్నాయి. దీనికి బోర్డు సుముఖంగా ఉంటుందని అంచనావేసారు. కానీ బోర్డు మాత్రం ముందునిర్ణయించిన తేదీల్లోనే వేలం నిర్వహించేందుకు సిద్ధం అయింది. హ్యూజ్ అడ్మిడెస్ ఆధ్వర్యంలో మినీ వేలంప్రక్రియ జరుగుతుంది. ఈ ఏడాది ఫిబ్రవరిలో నిర్వహించిన ఐపిఎల్ 2022 మెగా వేలం సమయంలో అడ్మిడెస్ కుప్పకూలడంతో ఆయనస్థానంలో చారుశర్మ వేలాన్ని నిర్వహించారు. మెగావేలం తుదిదశలో ఎడ్మిడెస్ వేలంలో పాల్గొన్నారు.

# సిఎస్కే బౌలింగ్‌కోచ్‌గా డ్వేన్‌బ్రావో



**ముంబయి:** ఐపిఎల్‌చరిత్రలో ఎక్కువ వికెట్లుతీసిన బౌలర్‌గా గుర్తింపు పొందిన కరీబియన్ ఆల్‌రౌండర్ డ్వేన్‌బ్రావో ఐపిఎల్‌కు రిటైర్మెంట్‌ప్రకటించాడు. ఇప్పటివరకూ తాను ఆడిన సిఎస్కేకు బౌలింగ్‌కోచ్‌గా వ్యవహరిస్తున్నట్లు వెల్లడించాడు. బ్రావోను బౌలింగ్‌కోచ్‌గా నియమించిన అంశాన్ని చెన్నై సూపర్‌కింగ్స్ తన వెబ్‌సైట్‌లో ప్రకటించింది. వ్యక్తిగత కారణాలతో లక్ష్మీపతి బాలాజీ ఏడాదిపాటు కోచింగ్‌కు దూరంగా ఉండనుండటంతో ఆతడిస్థానంలోబ్రావో తమ బౌలింగ్‌కోచ్‌గా వ్యవహరిస్తాడని సూపర్‌కింగ్స్ తెలిపింది. సూపర్‌కింగ్స్ అకాడమీకి బాలాజీసేవలుకొనసాగుతాయని సీఎస్కే ప్రకటించింది. ఐపిఎల్‌లో తాను ఎక్కువ వికెట్లు తీసిన బౌలర్ అనుకోవడంలేదని, ఐపిఎల్‌చరిత్రలోభాగం కావడం సంతోషంగా ఉందని బ్రావో వెల్లడించాడు. అద్భుతమైన ఐపిఎల్‌కెరీర్‌పూర్తిచేసుకున్న బ్రావోకు సిఎస్కే సిఇఒ కెఎస్‌విశ్వనాథన్ అభినందనలు తెలిపారు. దశాబ్దానికిపైగా సూపర్‌కింగ్స్ ఫ్యామిలిలో బ్రావో కీలక ఆటగాడిగా ఉన్నాడని ఆయన గుర్తుచేసారు. బ్రావోతో తమ అనుబంధం కొనసాగుతుందన్నారు. బ్రావో అనుభవాన్ని తాము ఉపయోగించుకుంటామన్నారు. ఆతడి మార్గదర్శకంలో తమ బౌలింగ్ విభాగంమరింత బలపడుతుందని విశ్వనాథన్ పేర్కొన్నారు.

161 ఐపిఎల్ మ్యాచ్‌లు ఆడిన బ్రావో 183 వికెట్లు తీసాడు. దాదాపు 130 స్ట్రైక్‌రేట్‌తో 1560 పరుగులుచేసాడు. సిఎస్కే విజయాల్లోబ్రావోకీలకపాత్రపోసించాడు. 2011నుంచి సూపర్‌కింగ్స్ తరపున ఆడుతున్న బ్రావో ఆ జట్టు 2011,2018,2021ల్లో ఐపిఎల్‌గెలిచింది. 2014లో ఛాంపియన్స్ లీగ్ టి20 గెలవడంలో కీలకం అయ్యాడు. రెండుసార్లు పర్పుల్‌క్యాప్‌సాధించిన తొలి విదేశీ బౌలర్‌గాబ్రావో రికార్డుసాధించాడు. 2013, 2015సీజన్లలో అత్యధికవికెట్లు తీసాడు. సిఎస్కే తరపున 144 మ్యాచ్‌లు ఆడిన కరీబియన్ ఆల్‌రౌండర్‌ఫ్రాంచైజీ తరపున 168 వికెట్లు తీయడంతోపాటు 1556 పరుగులుచేసాడు. ముంబయి ఇండియన్స్ కీరన్‌పోలార్డ్‌కూడా ఇటీవలే ఐపిఎల్‌కు రిటైర్మెంట్‌ప్రకటించాడు. ముంబై ఇండియన్స్ మేనేజ్‌మెంట్ వెంటనే ఆతడిని తమ బ్యాటింగ్‌కోచ్‌గా నియమించుకుంది.



# నాకౌట్‌చేరిన జపాన్, స్పెయిన్ జట్లు

**దోహా:** ఖతార్‌వేదికగా జరుగుతున్న ఫిఫా ప్రపంచకప్ పోటీల్లో సంచలనాలు నమోదవుతున్నాయి. జపాన్, స్పెయిన్‌జట్లు నాకౌట్స్‌కుచేరాయి. నాలుగుసార్లు ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచిన జర్మనీ ఇంటిదారిపట్టింది. తమ తొలిమ్యాచ్‌లో ఏడుగోల్స్ తేడాతో నెగ్గిన స్పెయిన్ జపాన్‌తో మ్యాచ్‌ను డ్రా చేసుకున్నా నాకౌట్స్ చేరుతోంది. ఇలాంటి నేపథ్యంలో మ్యాచ్‌ప్రారంభించిన స్పెయిన్‌కు అదిరిపోయే ఆరంభం లభించింది. ఆట మొదలైన పదో నిమిషంలోనే స్పెయిన్ ప్లేయర్ అల్వారో మొరాటా గోల్‌చేసాడు. దీనితో స్పెయిన్ 1:0 తేడాతో నిలిచింది. తర్వాత జపాన్‌కు గోల్‌చేసే ఛాన్స్ ఇవ్వలేదు. విజయంతోగ్రూప్ టాపర్‌గా నిలిచేందుకు యత్నించింది. సెకండాఫ్‌లో జపాన్‌దూకుడు పెంచింది. మూడోనిమిషంలోనే జపాన్ ప్లేయర్ రిత్సు డోన్ అద్భుతగోల్‌తో స్కోర్లు సమంచేసాడు. తర్వాతమూడోనిమిషానకే టనాక మరోగోల్‌చేసి జపాన్‌ను ఆధిక్యంలో ఉంచాడు. గోల్‌చేసేక్రమంలో బంతి ఆటపరిధిని దాటి బయటకువెళ్లినట్లు కనిపించింది.

కానీ వీడియో అసిస్టెంట్ రిఫరీ టనాకచేసిన గోల్‌ను లెక్కలోకి తీసుకున్నాడు. దీనితో జపాన్ 2:1 ఆధిక్యంలో నిలిచింది. ఈ మ్యాచ్‌లో విజయం సాధించిన జపాన్‌గ్రూప్ టాపర్‌గా నాకౌట్స్‌లోకి వచ్చింది. జపాన్ ఇకపై గత వరల్డ్‌కప్ రన్నరప్‌లు క్రోయేషియాతో తలపడుతుంది. తొలినాకౌట్ మ్యాచ్‌లో మొరాకోను ఢీకొనేందుకు స్పెయిన్ సిద్ధం అవుతోంది.

# ఆసుపత్రిలో చేరిన రిక్కీపాంటింగ్



**పెర్త్:** ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రిక్కీపాంటింగ్ ఆసుపత్రిలో చేరారు. పెర్త్‌వేదికగా ఆస్ట్రేలియా, వెస్టిండీస్‌మధ్య టెస్టుమ్యాచ్ జరుగుతుండగా మూడోరోజు లంచ్ సమయంలో గుండెసంబంధిత సమస్య కారణంగా ఆయన ఆసుపత్రిలో చేరాల్సి వచ్చింది. ఛానెల్7 తరపున వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న ఆయన ముందు జాగ్రత్తగా టెస్టులు చేయించుకోవడంకోసం ఆసుపత్రిలో చేరారని చెపుతున్నారు. తొలిటెస్టు మిగతా రెండురోజుల్లో పాంటింగ్ అందుబాటులో ఉంటాడా లేదా అన్నఅంశంపై స్పష్టత రాలేదు. మూడోరోజు లంచ్ సమయంలో పాంటింగ్ వ్యాఖ్యాతగా రాలేదు. దీనితో ఆరాతీస్తే ఆయన ఆసుపత్రిలో చేరినట్లు చెపుతున్నారు. తాను సజావుగానే ఉన్నానని, సహచరులకు పాంటింగ్ చెప్పినట్లు తెలుస్తోంది. ముందు జాగ్రత్తల కోసమే ఆసుపత్రికివెళ్లినట్లు చెపుతున్నారు. 1974లో జన్మించిన రిక్కీపాంటింగ్ భారత దిగ్గజక్రికెటర్ సచిన్ టెండూల్కర్‌కు సమకాలికుడు. ప్రపంచక్రికెట్‌లోనే అత్యంత విజయవంతమైన సారథిగా పాంటింగ్ గుర్తింపుపొందాడు. 324 మ్యాచ్‌ల్లో ఆస్ట్రేలియాకు కెప్టెన్‌గా వ్యవహరించిన రిక్కీ 220 మ్యాచ్‌ల్లో జట్టును గెలిపించాడు. ఆతడి విజయాలశాతం 67.91కావడం గమనార్హం. ఆధునిక క్రికెట్‌లో ఉత్తమ బ్యాటర్లలో ఒకడిగా గుర్తింపుపొందిన పాంటింగ్ టెస్టుల్లో ఆస్ట్రేలియా తరపున అత్యధికశతకాలుబాదిన ఆటగాడిగా రికార్డు సాధించాడు. పాంటింగ్ ఆసీస్‌కు రెండు ప్రపంచకప్‌లుఅందించాడు. 2012లోనే అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్మెంట్‌ప్రకటించిన రిక్కీప్రస్తుతం కామెంటేటర్‌గా, కోచ్‌గా సేవలందిస్తున్నారు. ఐపిఎల్‌లో ఆయన ఢిల్లీకేపిటల్స్ హెడ్‌కోచ్‌గా ఉన్నారు.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, డిసెంబరు 2:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా ఎనిమిది రోజులుగా లాభపడ్డాయి. శుక్రవారం ఆ లాభాలను పోగొట్టుకుని నష్టాల్లో ముగిసింది. ఉదయమే నష్టాలతో ప్రారంభమైన సూచీలు రోజంతా అదే ధోరణిలో పయనించాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు మార్కెట్లపై ప్రభావం చూపాయి. మరోవైపు వరుస లాభాల నేపథ్యంలో గరిష్టాల వద్ద ఇన్వెస్టర్లు లాభాలను స్వీకరించారు. చివరికి సెన్సెక్స్ 415.69 పాయింట్లు నష్టపోయి 62,868.50 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 116.40 పాయింట్లు క్షీణించి 18,696.10 పాయింట్ల వద్ద నిలిచింది. డాక్టర్ రెడ్డీస్, టాటా స్టీల్, టెక్ మహీంద్రా, ఇండస్ ఇండ్ బ్యాంకు, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, భారతీఎయిర్‌టెల్, యాక్సిస్ బ్యాంకు, బజాజ్ ఫిన్‌సర్వ్, ఎన్‌టిపిసి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, హిందుస్థాన్ యూనిలీవర్, మారుతీ సుజుకి, నెస్లే ఇండియా, హెచ్‌డిఎఫ్‌సి, ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఐసిఐసిఐ బ్యాంకు, సన్‌ఫార్మా, టిసిఎస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.81.33వద్ద నిలిచింది. వీనస్ పైప్స్ షేరు శుక్రవారం 5.10 శాతం పెరిగి రూ.715 వద్ద స్థిరపడింది. హిమాలయన్ ఫైనాన్స్ ఓపెన్ మార్కెట్‌లో 5 మిలియన్ల షేర్లను కొనుగోలు చేయడమే ర్యాలీకి కారణంగా చెప్పవచ్చు. టాటా స్టీల్ గత నాలుగు రోజుల్లో ఆరు శాతానికిపైగా పెరిగి 3 నెలల గరిష్టానికి చేరింది. ఇటీవల కేంద్ర ప్రభుత్వ ఉక్కు ఎగుమతులపై సుంకాన్ని తొలగించిన విషయం విదితమే. అయితే శుక్రవారం ఈ షేరు ఒకశాతం పెరిగి రూ.111.95 వద్ద నిలిచింది. బ్లాక్ డీల్ ద్వారా 5శాతం షేర్లు చేతులు మారిన నేపథ్యంలో పాలసీబజార్ మాతృ సంస్థ పిబి ఫిన్‌టెక్ షేరు ఇంట్రాడేలో 6శాతానికిపైగా పెరిగింది. చివరికి 5.10శాతం పెరిగి 485.60 రూపాయల వద్ద స్థిరపడింది.





## పాలసీబజార్‌లో సాఫ్ట్‌బ్యాంకు వాటాల అమ్మకం!

**ముంబై, డిసెంబరు 2:** గత కొన్ని వారాలుగా పెద్ద ఇన్వెస్టర్లు స్టార్టప్ కంపెనీల్లోని తమ వాటాలను క్రమంగా తగ్గించుకుంటున్నాయి. బ్లాక్ డీల్స్ రూపంలో తమకు ఉన్న వాటాలను విక్రయిస్తున్నాయి. అయితే ఈ సారి పాలసీ బజార్ వంతు వచ్చినట్లు ప్రముఖ బిజినెస్ సంస్థలు వెల్లడించాయి. తాజా వివరాల ప్రకారం డిసెంబరు 2న బ్లాక్ డీల్ రూపంలో సాఫ్ట్‌బ్యాంకు తన వాటాలను విక్రయిస్తున్నాయని మార్కెట్ వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం సాఫ్ట్‌బ్యాంకుకు పాలసీబజార్‌లో 10శాతం వాటాను కలిగి ఉంది. ఈ క్రమంలో ఫిన్‌టెక్ కంపెనీలో తన వాటాలను సగానికి తగ్గించుకుంటున్నట్లు తెలుస్తోంది. సాఫ్ట్ బ్యాంకు విక్రయిస్తున్న వాటాల విలువ దాదాపు రూ.వెయ్యి కోట్లు ఉంటుందని సమాచారం. బ్లాక్ డీల్‌లో ఒక్కో షేరును రూ.440 బేస్ ధరకు విక్రయించనున్నట్లు నివేదికలు చెబుతున్నాయి. ఈ వార్తల నేపథ్యంలో పిబి ఫిన్ టెక్ లిమిటెడ్ స్టాక్ ఎన్ఎస్ఇలో 2.30శాతం పెరిగి రూ.471.65 వద్ద ట్రేడవుతోంది. సిటి బ్యాంకు ఈ డీల్‌కు ఏకైక బ్రోకరేజ్‌గా ఉన్నట్లు తెలుస్తోంది.

## మారుతీ కార్ల ధరల పెంపు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 2:** దేశీయ అతిపెద్ద ప్యాసింజర్ వాహన తయారీ సంస్థ మారుతీ సుజుకి కొత్త యేడాదిలో కార్ల ధరలను పెంచనున్నట్లు తెలిపింది. దేశవ్యాప్తంగా ద్రవ్యోల్బణ పరిస్థితులు కొనసాగుతుండడం, ఇటీవల ఖర్చులను నియంత్రించే క్రమంలో ఒత్తిడి కారణంగా జనవరి నుంచి తమ వాహనాల ధరలను పెంచాలని భావిస్తున్నట్లు కంపెనీ శుక్రవారం ఓ ప్రకటనలో వెల్లడించింది. వ్యయాన్ని తగ్గించేందుకు కంపెనీ అవసరమైన అన్ని చర్యలు తీసుకునే ప్రయత్నాలు చేస్తోందని, వీలనంత తక్కువగా ధరలను పెంచేందుకు చూస్తున్నామని, ఈ క్రమంలో ఇటీవల పరిణామాల కారణంగా వినియోగదారులపై కొంతమేరకు ప్రభావం పడక తప్పదని కంపెనీ ఓ ప్రకటనలో పేర్కొంది. అయితే మోడల్‌ని బట్టి కార్ల ధరల పెరుగుదల ఉంటుందని స్పష్టం చేసింది. ప్రస్తుతానికి ఎంతమేరకు ధరలను పెంచాలనే దానిపై సమీక్షిస్తున్నామని, త్వరలో వివరాలను వెల్లడించనున్నట్లు తెలిపింది.


## మార్కెట్లోకి బెంజ్ ఎలక్ట్రిక్ ఎస్‌యువి

**ముంబై, డిసెంబరు 2:** లగ్జరీ కార్ మేకర్ మెర్సిడెస్ బెంజ్ మరో కొత్త 'ఈక్యూబీ' ఎలక్ట్రిక్ కారును భారతీయ మార్కెట్లలో లాంచ్ చేసింది. బెంజ్ ఈక్యూబీ ఎలక్ట్రిక్ కారు కోసం బుకింగ్‌లను కూడా ప్రారంభించింది. ఆసక్తి ఉన్న కస్టమర్లు కేవలం రూ.1.5 లక్షలు చెల్లించి ముందస్తుగా బుక్ చేసుకోవచ్చు. మెర్సిడెస్ బెంజ్ ఈక్యూబీ 300, మెర్సిడెస్ బెంజ్ ఈక్యూబీ 350 అనే రెండు వేరియంట్లలో స్పోస్ బ్లాక్, రోజ్ గోల్డ్, డిజిటల్ వైట్, మౌంటైన్ గ్రే, ఇరిడియం సిల్వర్ అనే 5 కలర్ ఆప్షన్స్‌లో లభ్యం. దీంతోపాటు జిఎల్‌బి త్రి-రో ఎస్‌యువిని కూడా తీసుకొచ్చింది. బెంజ్ ఈక్యూబీ ఎలక్ట్రిక్ ఎస్‌యువిలో 66.5కెడబ్ల్యూహెచ్ బ్యాటరీని జోడించింది. ఈ బ్యాటరీ ప్యాక్ 225బిహెచ్‌పి, 390 ఎన్ఎం టార్క్ ఉత్పత్తి చేస్తుంది. ఎసి, డిసి ఛార్జింగ్ రెండింటినీ సపోర్ట్ చేసే మోడల్, డబ్ల్యూఎల్‌టిపి-సర్టిఫైడ్ బ్యాటరీ ఫుల్ ఛార్జ్‌తో గరిష్టంగా 423 కిలోమీటర్ల రేంజ్ అందిస్తుంది.

# వాణిజ్యం

## ఆరా ఎయిర్‌తో విప్రో టైఅప్

**ముంబై, డిసెంబర్ 2:** వేగంగా అభివృద్ధి చెందుతున్న భారతదేశంలో పట్టణీకరణ కూడా అంతే వేగంగా జరుగుతోంది. దీనికి తగినట్లుగానే ఎయిర్ పొల్యూషన్ కూడా పెరుగుతోంది. అయితే చాలా కారణాల వల్ల తగ్గుతున్న గాలి నాణ్యత మనుషుల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తూ, ఆయుర్థాయాన్ని తగ్గిస్తోంది. ఈ క్రమంలో ఎయిర్ క్వాలిటీకి సంబంధించిన పరికరాల వ్యాపారం ఊపందుకుంటోంది. గాలి నాణ్యత సమస్యలకు పరిష్కారాలను అందించేందుకు విప్రో లైటింగ్ ఇటలీకి చెందిన ఆరా ఎయిర్ కంపెనీతో జత కడుతోంది. ఈ ఒప్పందం దేశవ్యాప్తంగా కంపెనీ వ్యాపార విస్తరణకు ఎంతగానో ఉపయోగపడనుంది. దీని ఫలితంగా కంపెనీ తన వ్యాపార పోర్ట్‌ఫోలియోకు ఇండోర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ వ్యాపారాన్ని జోడిస్తోంది. ఈ కారణంగా ఇకపై రెండు కంపెనీలు సంయుక్తంగా దేశీయ మార్కెట్లో తమ సేవలను అందించనున్నాయి. మొబైల్ యాప్ ద్వారా గాలి నాణ్యతను గ్లోబల్ స్టాండర్డ్స్‌లో పర్యవేక్షించే సర్వీస్‌ను ప్రారంభించనున్నట్లు విప్రో వెల్లడించింది. ఈ వ్యాపారాన్ని బహుళ రంగాల్లోకి విస్తరించనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు లైటింగ్, సీటింగ్ సేవల్లో ఉన్న విప్రో, ఆరా ఎయిర్‌తో జతకట్టి మరిన్ని సేవలను అందించడానికి సిద్ధమవుతోంది. ఈ రోజుల్లో మెరుగైన ఇండోర్ గాలి అవసరాలు ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్నాయి. నగరాల విస్తరణతో పాటు ఎత్తైన భవనాలు పెరగటంతో స్వచ్ఛమైన గాలి కోసం పరిష్కారాలు వసరం అవుతున్నాయి. దీనికి తోడు ప్రజలు ఎక్కువ సమయం ఆఫీసుల్లో గడపాల్సి రావడంతో అందుకు అవసరమైన పరిష్కారాలకు ప్రాథమిక అవసరాల్లో ఒకటిగా ఉంది. ఇది కంపెనీ వ్యాపారానికి, వేగంగా విస్తరించడానికి అపారమైన అవకాశాలు ఉన్నాయని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి.





## ఎస్ బ్యాంకు వాటాలకు ఆర్‌బిఐ గ్రీన్ సిగ్నల్

**ముంబై, డిసెంబరు 2:** ఎస్ బ్యాంకులో 9.99 శాతం వరకూ వాటాలు కొనుగోలు చేయడానికి ప్రైవేట్ ఈక్విటీ దిగ్గజాలు ది కార్లైల్ గ్రూప్, యాడ్వెంట్‌లకు రిజర్వ్ బ్యాంకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఎస్ బ్యాంకులో రూ.8వేల కోట్ల వరకు ఇన్వెస్ట్ చేయనున్నట్లు ఈ యేడాది జులైలో ఈ రెండు సంస్థలు ప్రతిపాదించాయి. నిబంధనల ప్రకారం బ్యాంకులో 5శాతానికి మంచి వాటాలు తీసుకోవాలంటే ఆర్‌బిఐ అనుమతి తప్పనిసరి. కార్లైల్, యాడ్వెంట్ ప్రతిపాదనలపై రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా రెండు వేర్వేరు లేఖల ద్వారా నవంబరు 30న షరతులతో కూడిన ఆమోదం తెలిపినట్లు బ్యాంకు వెల్లడించింది.





## ప్రీ-ఫైలింగ్‌తో ఐపిఒకు టాటా ప్లే!

**ముంబై, డిసెంబరు 2:** ప్రి-ఫైలింగ్ మార్గాన ఐపిఒకి దరఖాస్తు చేసుకున్న తొలి కంపెనీగా టాటా ప్లే నిలిచింది. నవంబరు 29న ఈ కంపెనీ రహస్యంగా సెబీకి ఐపిఒకు సంబంధించిన ముసాయిదా పత్రాలను అందించింది. ఐపిఒకి సంబంధించిన కొన్ని నిబంధనల్ని సెబి గత నెలలోనే సవరించింది. అందులో భాగంగా కంపెనీలు పబ్లిక్ ఇష్యూకి సంబంధించిన వివరాలను బహిర్గతం చేయాల్సిన అవసరం లేదు. ఐపిఒకి సంబంధించిన అన్ని అంశాల్లో కంపెనీకి స్పష్టత వచ్చే వరకు ఈ వివరాల్ని రహస్యంగా ఉంచొచ్చు. ముసాయిదా పత్రాలు కేవలం సెబికి మాత్రమే అందుబాటులో ఉంటాయి. ఈ ప్రత్యామ్నాయ విధానాన్ని రహస్య ఫైలింగ్‌గా పేర్కొంటున్నారు. ఇది అమెరికాలో ఇప్పటికే అమల్లో ఉంది. ఐపిఒ దరఖాస్తుపై సెబి తమ పరిశీలనలను సంస్థకు తెలియచేస్తుంది. తదనుగుణంగా కంపెనీలు మార్పులు చేసి మరోసారి పత్రాలు సమర్పించాలి. అప్పుడు మాత్రం వివరాల్ని బహిర్గతం చేయాల్సి ఉంటుంది. ఐపిఒకి వెళ్లేందుకు కంపెనీలు కచ్చితంగా నిర్ణయించుకునే వరకు వ్యాపార పరమైన రహస్యాలు బహిర్గతం కాకుండా ఉండాలనే ఉద్దేశంతోనే సెబి ఈ విధానాన్ని ప్రవేశ పెట్టింది.





## దేహాత్‌కు రూ.486 కోట్ల నిధులు

**న్యూఢిల్లీ, డిసెంబరు 2:** అగ్రిటెక్ స్టార్టప్ దేహాత్ రూ.486 కోట్ల నిధులను సమీకరించింది. సోఫినా వెంచర్స్, టెమసెక్‌తో పాటు ఇప్పటికే కంపెనీలో పెట్టుబడులు పెట్టిన ఆర్‌టిపి గ్లోబల్ పార్ట్‌నర్స్, ప్రోసస్ వెంచర్స్, లైట్‌రాక్ ఇండియా ఈ మొత్తాన్ని సమకూర్చాయి. కంపెనీ నిధులు సమీకరించడం గడచిన రెండేళ్లలో ఇది మూడోసారి. 2012లో దేహాత్ ఏర్పాటైంది. 10వేలకు పైచిలుకు దేహాత్ సెంటర్ల ద్వారా దేశవ్యాప్తంగా 11 రాష్ట్రాల్లో 15 లక్షల మంది రైతులను డిజిటల్ వేదికగా కొనుగోలుదార్లతో అనుసంధానించింది.





Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14 Air Surcharge: Delhi : 40 Ps.